ఆంధ్రప్రదేశ్ శాసనసభ కార్యకలాపాలు

# ANDHRA PRADESH
# LEGISLATIVE ASSEMBLY DEBATES

అధికార నివేదిక

**OFFICIAL REPORT**

గురువారము, ఆగస్టు **28, 2008**

**12** వ శా. స. **XIV** స. వాల్యూం -- **VII** నంబరు -- **4**

శక సంవత్సరము - **1930,** భాద్రపదం - **6**

**THURSDAY, THE 28th AUGUST, 2008**

**12 L.A. XIV S. VOL-- VII No. - 4**

**6 - Bhadra, 1930 - S.E.**

#

శాసనసభ సచివాలయము

పబ్లిక్ గార్డెన్స్

హైదరాబాదు - **500 004.**

**LEGISLATURE SECRETARIAT**
**PUBLIC GARDENS**
**HYDERABAD**
**500 004.**

# ఆంధ్రప్రదేశ్ శాసనసభ

## ప్రధాన అధికారులు

| | | |
|---|---|---|
| సభాపతి | : | శ్రీ కె. ఆర్. సురేష్‌రెడ్డి |
| ఉప సభాపతి | : | డా. (శ్రీమతి) జి. కుతూహలమ్మ |
| అధ్యక్షుల పేర్ల పట్టిక | : | శ్రీ గురునాథ రెడ్డి |
| | | శ్రీ బి. వేదవ్యాస్ |
| | | శ్రీ నాదెండ్ల మనోహర్ |
| | | శ్రీమతి వి. సునీతా లక్ష్మారెడ్డి |
| | | శ్రీ డి.నరేంద్రకుమార్ |
| | | శ్రీ కె. నగేష్ |
| కార్యదర్శి | : | శ్రీ కె. తుల్జానంద్ సింగ్ |
| ప్రత్యేక కార్యదర్శి | : | శ్రీ కె. గోపాలకృష్ణయ్య |
| సంయుక్త కార్యదర్శులు | : | శ్రీ ఎన్. అంజయ్య |
| | | శ్రీ డి.శివరావు |
| ఉప కార్యదర్శులు | : | శ్రీ ఎం. పాండురంగాచార్య |
| | | శ్రీ పి. సీతారాములు |
| | | శ్రీ కె.ఎ.నర్సింహరాజు |
| | | శ్రీ డి. నర్సింహులు |
| | | శ్రీ పి. సత్యనారాయణ |
| సహాయ కార్యదర్శులు | : | శ్రీ కె. సుభాష్ చంద్రబోసు |
| | | శ్రీ డి. సత్యనారాయణ |
| | | శ్రీ ఎ. రామిరెడ్డి |
| | | శ్రీ ఎస్. జయరాం |
| | | శ్రీ కె. జగన్నాధరావు |
| | | శ్రీ మహ్మద్ జహీరుద్దీన్ |
| | | శ్రీ కె. సత్యనారాయణరావు |
| | | శ్రీమతి ఎ.సాయిలక్ష్మి |
| | | శ్రీమతి ఎస్.ఎ.జ్యోతి |
| | | శ్రీ జి.వెంకట కృష్ణ |
| | | శ్రీ జి.ఎల్. నర్సింహారావు |
| చీఫ్ రిపోర్టర్ | : | శ్రీమతి టి. సుశీల |

------------

ఆంధ్రప్రదేశ్ శాసనసభ చర్చలు
అధికార నివేదిక

( పన్నెండవ శాసనసభ)
( పదునాల్గవ సమావేశము : నాల్గవ రోజు)
గురువారము, ఆగస్టు **28, 2008**
సభ ఉ. గం. **8.30** లకు ప్రారంభమైనది
( గౌ. సభాపతి అధ్యక్ష స్థానములో వున్నారు )

----------

## విషయ సూచిక

1. సభా కార్యక్రమము

   వాయిదా తీర్మానములను గురించి

2. నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు - వా(గూప సమాధానములు(అనుబంధము-1)

3. ప్రభుత్వ బిల్లు

   2008, ఆంధ్రప్రదేశ్ న్యాయ విశ్వ విద్యాలయం బిల్లు

   (ప్రతిపాదించబడినది)

4. ప్రకటన

   280808 తేదీ సాయంత్రపు సమావేశంలో చేపట్టబడు బిల్లులకు ఎమెండ్‌మెంట్స్ యిచ్చు గడువు గురించి

5. సభాసమక్షంలో ఉంచిన పత్రములు

6. లఘుచర్చ

   విత్తనాలు, ఎరువుల పంపిణీకి సంబంధించి రైతులు ఎదుర్కొంటున్న సమస్యలు, వ్యవసాయ రుణాల మాఫీ, కొత్తగా రుణాల పంపిణీతోబాటుగా ఇటీవల సంభవించిన వరదల కారణంగా వాటిల్లిన నష్టం, ప్రభుత్వం తీసుకున్న సహాయ, పునరావాస చర్యల గురించి

7. ప్రభుత్వ బిల్లులు

   2008, ఆంధ్రప్రదేశ్ విలువ ఆధారిత పన్ను (రెండవ సవరణ) బిల్లు

   (2008/ఎల్.ఎ.బిల్లు నెం.23 )

   2008, ఆంధ్రప్రదేశ్ స్థానిక ప్రాంతాలలోనికి మోటారు వాహనాల ప్రవేశం పై పన్ను (సవరణ) బిల్లు (2008/ఎల్.ఎ.బిల్లు నెం.24 )

   మరియు

   2008, ఆంధ్రప్రదేశ్ వినోదపు పన్ను (సవరణ) బిల్లు

   (2008/ఎల్.ఎ.బిల్లు నెం.25 ) (ఆమోదించబడినవి)


--------------

మిస్టర్ స్పీకర్: ఈ రోజు ఆగస్టు 28, శ్రీ ఎస్. గంగారామ్‌గారు ఓం శాంతి. సభ తరపున మీ పుట్టినరోజు శుభాకాంక్షలు.

## సభా కార్యక్రమం

## వాయిదా తీర్మానములను గురించి

I have received Adjournment Motions today.

The first Adjournment Motion given notice of by Sri Kadiyam Srihari garu and others regarding allocation of works on nomination basis to the Congress Party workers denying the elected Representatives of Local Bodies and thus misusing the public money and making them ineffective is disallowed.

The second Adjournment Motion given notice of by Sri E. Rajender garu and others regarding allocation of works on nomination basis and thus misusing the public money and making Local Bodies ineffective instead of strengthening them is disallowed.

The third Adjournment Motion given notice of by Sri Nomula Narasimhaiah garu and others regarding non-allocation of funds and duties to Local Bodies against the spirit of Constitutional 73rd and 74th Amendments and allocation of works on nomination basis and thus misusing public money and making the Local Bodies ineffective is disallowed.

The fourth Adjournment Motion given notice of by Sri Chada Venkat Reddy garu and others regarding devolution of powers to Local Bodies in accordance with the Constitutional 73rd and 74th Amendments is disallowed.

The fifth Adjournment Motion given notice of by Sri G. Kishan Reddy garu regarding the need to solve various problems of artisans by providing sufficient funds in the Budget is disallowed.

The sixth and last Adjournment Motion given notice of by Sri Komireddy Ramulu garu regarding arrangement to bring the dead -bodies of the persons belonging to Metpalli and other places who died in Dubai in Fire Accident on 26th August, 2008 and payment of exgratia and providing employment to their family members is disallowed.

Kindly avail other opportunities under different rules and give me notice.

( టిడిపి ఎమ్ఎల్ఏలు స్థానిక సంస్థలకు చోటు లేదు, కాంగ్రెస్ అవినీతికి లోటు లేదు. స్థానిక ప్రజాప్రతినిధులకు అధికారాలు నిల్, కాంగ్రెస్ కార్యకర్తలకు నిధులు ఫుల్. ప్రజా ప్రతినిధులకు ప్రజా ఓట్లు, కాంగ్రెస్ కార్యకర్తలకు ప్రభుత్వ నోట్లు అనే ప్లకార్డులను సభలో ప్రదర్శిస్తూ సభకు అంతరాయం కలిగించసాగారు.)

కడియం శ్రీహరిగారు, నర్సింహయ్యగారు, వెంకటరెడ్డిగారు, రాజేందర్‌గారు అడ్జర్న్‌మెంట్ మోషన్స్ సిమిలర్ సబ్జెక్ట్ మీద ఇచ్చారు. You have the option of giving me a Notice. It will be taken up. అది ఎప్పుడు టేకప్ చేయాలో you come to my Chambers and tell me.

శ్రీ చాడా వెంకటరెడ్డి (ఇందుర్తి): చట్టాలు అమలుపరచాలి. రాజ్యాంగాన్ని అమలుపరచమంటున్నాము.

శ్రీ నోముల నర్సింహయ్య (నక్రెకల్): అధ్యక్షా............

శ్రీ ఇ. రాజేందర్ (కమలాపురం): అధ్యక్షా ............

(అంతరాయం)

మిస్టర్ స్పీకర్: నర్సింహయ్యగారు నిన్న కూడా చెప్పాను. అడ్జర్న్‌మెంట్‌మోషన్స్ ఇచ్చినవన్నీ చదివి వినిపించాను. ఏ పద్ధతిలో రావాలో సూచించాను. దీని మీద మాట్లాడతామంటే ఎలా? రూల్సు , ప్రొవిజన్సు ఏవి కూడా అలా చేయవు. ఈ రోజో, రేపో మీరే సూచించండి. మీరందరూ అడ్జర్న్‌మెంట్ మోషన్స్ ఇచ్చారు. They have been spelt out. అడ్జర్న్‌మెంట్ మోషన్ డిజెలో చేస్తూ , I asked you to come under different rule. ఎప్పుడు ఏ రోజు కావాలో చెబితే, I will agree for that. మీరు కూర్చుని డేట్ , టైమ్ ఫిక్స్ చేయండి.

శ్రీ కడియం శ్రీహరి(ఘనపూర్): ఈ సెషన్‌లో ఇస్తామని చెప్పండి కూర్చుంటాము.

MR. SPEAKER: Srihari garu, you are very keen on the subject. You give me notice. మీ కన్‌సల్టేషన్‌తో టేకప్ చేస్తాము. ఈ సెషన్‌లో ఎప్పుడనేది మీతో డిస్కస్ చేసి చేస్తాను. మీతో మాట్లాడిన తరువాత చేస్తాను. ఇంతకంటే స్పష్టత ఏమి కావాలి? ఇమ్మీడియట్‌గా టీ బ్రేక్‌లో కలవండి. ఫిక్సప్ చేస్తాను in consultation with all the Floor Leaders. స్పష్టంగా తెలుగులో ఇంగ్లీషులో చెప్పాను.

శ్రీ కడియం శ్రీహరి: ఈ రోజు సర్పంచ్‌లు అందరూ ఛలో అసెంబ్లీకి వస్తున్నారు. రోశయ్యగారిని చెప్పమనండి.

శ్రీ ఇ. రాజేందర్: గవర్నమెంట్‌ను స్పందించమనండి.

మిస్టర్ స్పీకర్: టీ బ్రేక్‌లో ఐ విల్ కాల్ ది ఫ్లోర్ లీడర్స్. ఈ రోజు అందరూ అడ్జర్న్‌మెంట్ మోషన్స్ ఇచ్చారు. అడ్జర్న్‌మెంట్ మోషన్సు చదివాను. డిఫరెంట్ రూల్ కింద నోటీస్ ఇవ్వమని చెప్పాను. The Floor Leaders or their Representatives can kindly meet me to fix up the items whatever they have raised in the Adjournment Motions to take up when and under what rule and on which date.

ఉ 8.40

( అంతరాయం )

శ్రీ కడియం శ్రీహరి : ఏ రోజు అయినా సరే ఈ సెషన్‌లోనే తీసుకోమని చెప్పండి.

మిస్టర్ స్పీకర్ ః మిమ్ములను పిలిపించి మాట్లాడి మీరు ఏ రోజు, ఏ అంశం, ఏ రూలు క్రింద టేకప్ చేయాలో మీతో చర్చించి అజెండాను ఫిక్స్ చేస్తాను. ఈ రోజే టీ-బ్రేక్‌లో మీతో మాట్లాడతాను. అజెండా ఫిక్స్ అప్ చేసే దానిలో ప్రభుత్వానికి సంబంధం లేదు. అది మీతో సంప్రదించి నేను ఫిక్స్ అప్ చేస్తాను. They will be taken up in consultation with all the Floor Leaders. టీ బ్రేక్‌లో నిన్న మీరు రెయిజ్ చేసిన అంశాలను కూడా నేను మళ్లీ మీకు రిమైండ్ చేశాను. ఈ రోజు టీ బ్రేక్‌లో మీరు రండి. మీతో సంప్రదించి we will take up.

( అంతరాయం )

టేకప్ చేసిన తరువాత ఇంకా దానిపైన బేదాభిప్రాయం ఏముంది? ఇందులో రెస్పాండ్ అయ్యేటటువంటిది ఏముంది? రెండో అభిప్రాయం లేదు కదా. టేకప్ చేసిన తరువాత ఇంకా దానిలో బేదాభిప్రాయం ఏమి వుంది?

( అంతరాయం )

శ్రీ జి. కిషన్ రెడ్డి ః చేనేత, గీత కార్మికుల సమస్య సార్.

( చనిపోయిన వారికి సాయం అందించాలంటూ శ్రీ కొమిరెడ్డి రాముల గారి నుండి అంతరాయం )

మిస్టర్ స్పీకర్ ః చేనేత కార్మికులది కానివ్వండి. దుబాయ్‌లో చనిపోయిన వారికి సంబంధించి మినిష్టరు గారితో మాట్లాడి లెటరు పంపారు. మీరు లోకల్ సాయం రావాలన్నారు. You meet me in my Chambers to give me a Notice for discussion, otherwise you meet the Hon'ble Minister and sort it out. Please be seated Ramulu garu. కిషన్ రెడ్డి గారూ, మీ ఇష్యూ చేనేత కార్మికులకు సంబంధించినది. ఈ సమస్యపైన మీరు కూడా కలవండి. అది ఏ రోజు, ఏ విధంగా ..........

( అంతరాయం )

శ్రీ కొమిరెడ్డి రాములు (మెట్‌పల్లి)ః ఇది ప్రజా సమస్య సార్.

మిస్టర్ స్పీకర్ ః అవునండీ, అదే చెప్పాను. మినిష్టరు గారితో మాట్లాడి .....

( అంతరాయం )

మినిష్టరు గారు వ్రాశారు. ఈ రోజు కూడా మినిష్టరు గారితో మాట్లాడి వర్కవుట్ చేయండి.

( అంతరాయం )

మిస్టర్ స్పీకర్ ః అవునండీ, సభలో వచ్చింది అంటే .......

(శ్రీ చాడా వెంకట రెడ్డి గారి నుండి అంతరాయం)

వెంకట రెడ్డి గారూ, what is this? ఇప్పుడు నేను మీకు ఏమి చెప్పాను. You can meet me in my Chambers. ఇప్పుడు ఇమ్మిడియట్‌గా రండి.

శ్రీ చాడా వెంకట రెడ్డి ః కుటుంబాలు రోదిస్తున్నాయి అధ్యక్షా. దాని పైన సీరియస్‌గా స్పందించండి. గవర్నమెంట్‌ను స్పందించమనండి.

( శ్రీ కొమిరెడ్డి రాములు గారి నుండి అంతరాయం )

మిస్టర్ స్పీకర్ ః రాములు గారూ, మీరు వినండి. ఇప్పుడు మీరు ఒక ఇంపార్టెంట్ ఇస్యూ రెయిజ్ చేశారు. దయచేసి వినండి. మీరు లేవనెత్తిన అంశం ఇంపార్టెంట్. I am not disputing it. మినిష్టరు గారు వున్నారు. మీరు ఇమ్మీడియట్‌గా కలసి దాని పైన గవర్నమెంట్ ఏమి యాక్షన్ తీసుకుంటుంది అనేది తెలుసుకోండి. They will inform you. లేదు, దాని పైన చర్చ కావాలని మీరు భావించితే దానిని ఇస్యూగా తీసుకోండి. That issue, the Minister will take up.

( శ్రీ ఇ. రాజేందర్ నుండి అంతరాయం )

శ్రీ ఇ. రాజేందర్ ః ఎన్ని రోజులలో డెడ్ బాడీస్ వస్తాయనేది మంత్రిగారిని అడగండి సార్.

మిస్టర్ స్పీకర్ ః రాములు గారూ, రాజేందర్ గారూ .....

( అంతరాయం )

మినిష్టరు గారూ, ఒక్క నిమిషం. Minister will find out the status and inform you immediately. They will take necessary action in this regard. He assured us yesterday itself in front of you. అదే చెప్పాను కదా. ఇప్పుడు సాయం ఎంత చెయ్యాలి, ఏమేమి చర్యలు తీసుకోవాలి అనేటటువంటిది మీతో కన్‌సల్ట్ చేసిన తరువాత he will take it up అని చెప్పాను కదా. You have to understand. He will take up.

DR. P. SHANKAR RAO (Shadnagar): Sir, I understand that 'No Confidence Motion' against the Hon'ble Speaker has been given. …….

MR. SPEAKER: Yes. Somebody has moved 'No Confidence Motion' against the Chair. I have received it. Now, the matter is before me. It is a matter which I have to examine. It is the matter where the rule position and Constitutional provisions have to be looked into. I feel that once I received against myself, it will not be proper for me to continue to run the House. However, the rule says - 14 రోజులు అవసరమని చెబుతారు. 14 days is mandatory period which is not only in the rules but it is also the statutory provision. That aspect is being examined. నా పైన ఏదైతే నోటీసు ఇచ్చారో వారితో కూడా నేను వారి సలహాలు, సూచనలు తీసుకుంటాను. I would like to bring it up at the earliest.

## నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు – వాగ్రూప సమాధానములు

## రాష్ట్రంలో సాఫ్ట్‌వేర్ కంపెనీలకు భూమి కేటాయింపు

ప్రశ్న నెం.22(9719)

సర్వశ్రీ టి. హరీష్ రావు(సిద్దిపేట), ఇ. రాజేందర్, కె. ప్రతాప రెడ్డి(చేర్యాల), ఎస్. రామలింగా రెడ్డి (దొమ్మాట), కె. నగేష్(ఆలేరు) కె. ఈశ్వర్ (మేడారం), టి. లక్ష్మీకాంతారావు (హుజూరాబాదు) – గౌరవనీయులైన ఇన్‌ఫర్మేషను టెక్నాలజి, కమ్యూనికేషన్ల శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా:

(అ) రాష్ట్రంలోని సాఫ్ట్‌వేర్ కంపెనీలకు కేటాయించిన భూమి విస్తీర్ణం ఎంత? సంవత్సరం వారీగా వివరాలను తెలియజేస్తారా,

(అ) నిబంధనల ప్రకారం ఆ కంపెనీలు వాటి పనులను ఎప్పటికి పూర్తి చేయాల్సి వుంది?

(ఇ) నిబంధనలను పాటించని కంపెనీల సంఖ్య ఎంత, అట్టి కంపెనీల వివరాలేమిటి?

(ఈ) ప్రభుత్వం అట్టి కంపెనీలకు భూమి కేటాయింపును రద్దు చేస్తుందా?

(ఉ) 100 కిలోమీటర్ల పరిధిలో ఒకే కంపెనీకి భూమిని రెండు సార్లు కేటాయించకూడదని నిబంధిస్తున్న 34–జి చట్టాన్ని ఉల్లంఘిస్తూ ఎన్ని కంపెనీలకు భూమిని కేటాయించారు, అందుకు గల కారణాలేమిటి?

**ఇన్‌ఫర్మేషను టెక్నాలజి, కమ్యూనికేషన్ల శాఖ మంత్రి ( శ్రీ ఆర్. దామోదర రెడ్డి )**

(అ) రాష్ట్రంలో ఇప్పటివరకు సాఫ్ట్‌వేర్ కంపెనీలకు సుమారు 1320 ఎకరాల భూమిని కేటాయించడమయింది. సంవత్సరం వారీగా వివరాలను దిగువ పేర్కొనడమయింది.

| సంవత్సరం | కేటాయించిన భూమి విస్తీర్ణం |
|---|---|
| 1996 | 10.044 |
| 1997 | 1.501 |
| 1998 | -- |
| 1999 | 0.502 |
| 2000 | 30.30 |
| 2001 | 10.00 |
| 2002 | 34.47 |
| 2003 | 79.164 |
| 2004 | 61.484 |
| 2005 | 202.57 |
| 2006 | 239.66 |
| 2007 | 641.73 |
| 2008 | 9 |
| మొత్తం | 1320.42 |

---

(ఆ) పనులను పూర్తిచేసే కాలవ్యవధి కేటాయింపు షరతులపై ఆధారపడి ఉంటుంది. సాధారణంగా, నిర్మాణం పనిని పూర్తి చేయడానికి 18 నెలల సమయాన్ని ఇవ్వడం జరుగుతుంది. అంగీకరించిన ఉపాధిని కల్పించడం వంటి కేటాయింపు నియమ, నిబంధనలను పాటించడానికి మూడు సంవత్సరాల సమయాన్ని ఇవ్వడం జరుగుతుంది. ఏపిఐఐసి/హుడా వంటి కేటాయింపు సంస్థలు నిర్ధిష్టపరచిన అన్ని నియమ నిబంధనలను పాటించిన తర్వాత మాత్రమే విక్రయ దస్తావేజును వ్రాసుకోవడం జరుగుతుంది.

(ఇ) కేటాయింపు నిబంధనలను పాటించనందుకు మెసర్స్ విజెఐఎల్ విషయంలో కేటాయింపును రద్దు చేయడమయింది.

(ఈ) కేటాయింపు షరతులను పాటించని కంపెనీల విషయంలో కేటాయింపు నియమ నిబంధనలను ఆధారంగా చేసుకొని భూమి కేటాయింపును రద్దు చేసి ఆ భూమిని తిరిగి తీసుకోవడం జరుగుతుంది. లేదా డిఫాల్టింగు కంపెనీ నుండి వడ్డీతో పాటు దామాషా ప్రకారం భూమి ధరను వసూలు చేయడం జరుగుతుంది.

(ఉ) దిగువ పేర్కొన్న సాఫ్ట్‌వేర్ కంపెనీల విషయంలో, రాష్ట్రంలో వాటి విస్తరణ ప్రణాళికలను, ఏర్పడే భారీ ఉపాధి అవకాశాలు, ఎగుమతులను రాష్ట్ర సమగ్ర సామాజిక, ఆర్థికాభివృద్ధిని దృష్టిలో ఉంచుకొని ఐసిటి విధానం క్రింద నిర్వచించిన విధంగా ఈ కంపెనీలు మెగా ప్రాజెక్టులు అయినందున ఒక ప్రత్యేక కేసుగా ఐసిటి విధానంలోని 34 (జి) ఖండాన్ని సడలిస్తూ రంగారెడ్డి జిల్లాలో భూములను కేటాయించడమయింది.

1. విప్రో
2. టిసిఎస్
3.ఇన్ఫోసిస్
4. ఇన్ఫోటెక్ ఎంటర్‌ప్రయిజెస్
5. జెన్‌ప్యాక్ట్
6. విజువల్ సాఫ్ట్
7. కాగ్నిజంట్
8. అనంత్ టెక్నాలజీస్

ఉ.8.50

శ్రీ టి. హరీష్‌రావు: అధ్యక్షా, మేము ప్రశ్నలు అడిగే ముందు మంత్రి గారి స్పష్టమైన సమాధానం ఇవ్వాలి. సి ప్రశ్నకు సమాధానంగా కేటాయింపు నిబంధనలను పాటించనందుకు మెసర్స్ విజెఐఎల్ విషయంలో రద్దు చెయ్యడం జరిగిందని అన్నారు. ఈ విధంగా ఒకే కంపెనీ ఉందా? కంపెనీలు చాలా ఉన్నాయని మా దగ్గర సమాధానం ఉంది. మేము రైట్ టు ఇన్ఫర్మేషన్ యాక్ట్ క్రింద సమాధానం తెప్పించుకున్నాము. ఆ కంపెనీల వివరాలు చెప్పాలని మంత్రి గారిని అడుగుతున్నాను. ఆ కంపెనీలను ఎందుకు రద్దు చెయ్యలేదు? విజెఐఎల్ విషయంలో వాళ్లు వద్దని లెటర్ ఇస్తే రద్దు చేసారా లేక నిబంధనలను పాటించనందుకు రద్దు చేసారో మంత్రి గారిని చెప్పమనండి. అప్పుడు నేను మిగతా ప్రశ్నలు అడుగుతాను.

MR. SPEAKER: You can continue.

శ్రీ టి. హరీష్‌రావు: సమాధానం పూర్తిగా వచ్చిన తరువాత అడుగుతాను.

శ్రీ ఆర్. దామోదర్‌రెడ్డి: అధ్యక్షా, వారు అడిగిన ప్రశ్నలకు పూర్తి సమాచారం ఇవ్వడం జరిగింది. రాష్ట్రంలోని సాఫ్ట్‌వేర్ కంపెనీలకు కేటాయించిన భూమి విస్తీర్ణం ఎంత, నిబంధలను పాటించని కంపెనీల సంఖ్య ఎంత, కంపెనీల వివరాలు ఏమిటి అని అడిగారు. ఒక కంపెనీ అని చెప్పాను. విజఐఎల్ కంపెనీ విషయంలో కేటాయింపును రద్దు చెయ్యడం జరిగిందని చెప్పాను.

శ్రీ టి. హరీష్‌రావు: ఇది చాలా ముఖ్యమైన విషయం. తెలంగాణా ప్రాంతంలో అతి విలువైన భూములను ఐటి కంపనీల పేరుతో కొల్లగొట్టడం జరుగుతోంది. ఐటి కంపెనీల ద్వారా ఈ రాష్ట్ర ప్రజలకు ఏ విధమైన న్యాయం జరగాలో అది జరగడం లేదు. ఐటి కంపెనీలకు ఈ రాష్ట్రప్రభుత్వం తమ దగ్గర వారికి భూములను కట్టబెట్టడం జరుగుతోంది. దీని మీద పూర్తి స్థాయిలో చర్చ జరగలా.

మిస్టర్ స్పీకర్: క్వశ్చన్ అవర్‌లో పూర్తి స్థాయిలో చర్చ జరగదు.

శ్రీ టి. హరీష్‌రావు: మనకు ఉ.9.30 వరకూ టైం ఉంది.

మిస్టర్ స్పీకర్: ఉ.9.30 వరకూ ఒకే ప్రశ్నను కొనసాగిద్దామా?

శ్రీ టి. హరీష్‌రావు: ఇదివరకూ ఎన్నిసార్లు జరగలేదు సార్?

MR. SPEAKER: You always have to take good example.

శ్రీ టి. హరీష్‌రావు: ప్రశ్న యొక్క ప్రాముఖ్యతను బట్టి మనం తీసుకుందాము.

మిస్టర్ స్పీకర్: మీరు ప్రశ్నలు అడగండి.

శ్రీ టి. హరీష్‌రావు: అధ్యక్షా, కొన్ని లక్షల మంది ఇంజనీర్లకు ఉద్యోగాలు దొరకడం లేదు. ఐ.టి కంపెనీలకు తక్కువ దరకు భూములు ఎందుకు ఇస్తున్నారు? కొన్ని లక్షల విద్యార్థుల భవిష్యత్తుకు సంబంధించిన ప్రశ్న ఇది.

మిస్టర్ స్పీకర్: అందుకే ప్రశ్నలు అడగమని చెబుతున్నాను.

శ్రీ టి. హరీష్‌రావు: అధ్యక్షా, మంత్రి గారు సమాధానం చెప్పారు. సాధారణంగా నిర్మాణం పనిని పూర్తి చేయడానికి 18 నెలల సమయాన్ని ఇవ్వడం జరుగుతుంది. అంగీకరించిన ఉపాధి కల్పించడం వంటి కేటాయింపు నియమ నిబంధలను పాటించడానికి మూడు సంవత్సరాల సమయాన్ని ఇవ్వడం జరుగుతుందని మంత్రి గారు అన్నారు. మేము ఐ.టి సెక్రటరీ గారి దగ్గర నుండి ఇన్‌ఫర్మేషన్ తెప్పించాము. అది మీకు కూడా

పంపిస్తాను. టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ లిమిటెడ్ కంపెనీకి 18.06.2007న 75 ఎకరాలు కేటాయించారు. ఇప్పటికీ రెండు సంవత్సరాలు దాటిపోయింది. మంత్రి గారు 18 నెలలు అన్నారు. ఇప్పటి వరకూ వాళ్ళు కన్స్ట్రక్షన్ కూడా స్టార్ట్ చెయ్యలేదు. ఇప్పటికీ కన్‌స్ట్రక్షన్ పూర్తి చెయ్యాలి. కాగ్నిజెంట్ సాఫ్ట్‌వేర్ కంపెనీ లిమిటెట్ 34(g) ని ఉల్లంఘించారని చెప్పారు. రెండు సార్లు భూములను కేటాయించారని చెప్పారు. మొదటిసారి ఇచ్చిన భూమిలోనే వారు కన్‌స్ట్రక్షన్ స్టార్ చెయ్యలేదు. రెండవ సారి ఆ కంపెనీకి భూమిని ఏ విధంగా కేటాయించారు? HCL, హిందూ టెక్నాలజీ ప్రైవేట్ లిమిటెడ్, బ్రాహ్మణి ఇన్‌ఫోటెక్ లిమిటెడ్ ఇవన్నీ కూడా ఉన్నాయి. ఈ విధంగా రెండు సంవత్సరాలైనా పనులు స్టార్ట్ చెయ్యలేదు. నాలుగు సంవత్సరాలైన కంపెనీలు కూడా ఉన్నాయి. వారి పై ఎలాంటి చర్య ఈ ప్రభుత్వం తీసుకోలేదు. సాఫ్ట్‌వేర్ కంపెనీల పేరుతో నాన్ ఐ.టి కంపెనీలకు భూములు కట్టబెడుతున్నారు. నానక్‌రామ్ గూడాలోని ఐ.టిపార్క్‌కు ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత 89 ఎకరాల భూమి కేటాయించారు. నాన్ ఐ.టి కంపెనీలకు 47 ఎకరాలు, ఐ.టి కంపెనీలకు 42 ఎకరాల భూమిని ఇచ్చారు. అంటే 57 శాతం భూమిని నాన్ ఐ.టీ కంపెనీలకు ఇచ్చారు. ఆ భూమిని ఏ విధంగా కేటాయించారు? మొత్తం 16 కంపెనీలకు నానక్‌రామ్ గూడాలో జాగాను కేటాయించారు. నూ ల్యాండ్ ల్యాబరేటరీస్ లిమిటెడ్ ఇది ఐ.టి కంపెనీ కాదు. దీకి అయిదు ఎకరాల భూమిని కేటాయించారు. అదే విధంగా పోర్టల్ ప్లేయర్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్‌కు 5 ఎకరాల 18 గుంటలు, ఇష్టా హోటల్‌కు 14 ఎకరాల 94 గుంటలు, దక్షిణ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ప్రాజెక్ట్ లిమిటెడ్‌కి ఒక ఎకరం 35 గుంటలు, భూవి తేజ ఎంటర్‌ప్రైజెస్‌కి ఒక ఎకరం, వరుణ్ మోటర్స్‌కి ఒక ఎకరం, ఓఎన్‌జిసికి రెండు ఎకరాల అరవై గుంటలు కేటాయించారు. ఐ.టి కంపెనీలకు కేటాయించే భూములు నాన్ ఐ.టి కంపెనీలకు ఏ విధంగా కేటాయిస్తారు? వారికి ప్రభుత్వం తక్కువ ధరలకు భూములు కేటాయించవలసిన అవసరం ఏమి వచ్చింది? ఐ.టి కంపెనీల భూములను నాన్ ఐ.టి కంపెనీలకు ఎందుకు కేటాయించారు? వారి దగ్గర మార్కెట్ రేట్‌ను ఎందుకు కలెక్ట్ చెయ్యలేదు? రెండు సంవత్సరాల కాలపరిమితి దాటినా వారికి ఎందుకు నోటీసులు ఇవ్వలేదు? ఎందుకు ఆ కంపెనీలను రద్దు చెయ్యలేదు? ఐ.టి కంపెనీలకు భూ కేటాయింపు చేసినప్పుడు మనం ఉద్యోగాలు వస్తాయని అనుకున్నాము. ఎంప్లాయ్‌మెంట్ జనరేట్ అవుతుందని వారికి భూములు కేటాయించాము. ఉద్యోగాలు ఇస్తామని ఆ కంపెనీలు agree అయ్యాయి. ఆ కంపెనీలు ఉద్యోగాలు ఇవ్వడం లేదు. తెలంగాణా ప్రాంతంలోని హైదరాబాదులో ఉన్న భూములను ఐ.టి కంపెనీలకు ఎక్కువ కేటాయించారు. తెలంగాణా ప్రాంతంలో ఉద్యోగాలు దొరకక వేలాది మంది ఇంజనీర్లు రోడ్ల మీద పడుతున్నారు. ఆ ఉద్యోగాలు రావాలి, ఉద్యోగాలలో తెలంగాణా వారికి ప్రయారిటీ ఇవ్వాలి.

శ్రీ ఆర్. దామోదర్‌రెడ్డి: గౌరవసభ్యులు, కొన్ని కంపెనీలు నిబంధనలను ఉల్లంఘించాయని సభ దృష్టికి తీసుకొచ్చారు. ఒకొక్కసారి ఎగ్జెంప్షన్ ఇవ్వలసిన అవసరం ఉంటుంది. హైదరాబాద్‌లో సాఫ్ట్‌వేర్ ఇండస్ట్రీస్ రావడంతో ప్రపంచంలోనే పేరు వచ్చింది.

ఉ.9.00

అందులో మెగా కంపెనీలను ఆహ్వానిస్తున్నాం. కొన్ని కంపెనీలకు ఎగ్జెంప్షన్ ఇచ్చారని చెప్పారు. Wipro is a Multi-National Company, Infosis is a Multi National Company. Infotech is a Multi National Company. Genpact is a Multi National Company. Cognizant is a Multi National Company. ఇవన్నీ మల్టీ నేషనల్ కంపెనీలు కావున వాటిని మన రాష్ట్రానికి, నగరానికి తీసుకరావలసిన అవసరం కూడా ఉంది. మనం వారిని ఆహ్వానించినపుడు వారికి కొన్ని రాయితీలను కల్పించవలసిన అవసరముంది. ఎకనామిక్ గ్రోత్, ఎంప్లాయ్‌మెంట్ జనరేషన్ కావాలన్నప్పుడు మనం పెద్ద పెద్ద కంపెనీలను తప్పక

ఆహ్వానించాలి. మల్టీ నేషనల్ కంపెనీలు వచ్చినపుడే ఎంప్లాయ్‌మెంట్ జనరేషన్ జరుగుతుంది. తెలంగాణ ప్రాంతంలో ముఖ్యంగా హైదరాబాదు, రంగారెడ్డి జిల్లాల్లో ఐటీ కంపెనీలు రావడంవలన ఇక్కడున్న ప్రజల ఆర్థికస్థోమత పెరిగిందని గౌరవసభ్యులకు తెలియజేస్తున్నాను. హైదరాబాదులో ఐటీ కంపెనీలు రాకముందు భూముల ధరలు ఏవిధంగా ఉన్నాయి, ఇక్కడి ప్రజల ఆర్థిక పరిస్థితి ఏవిధంగా ఉందో ఒకసారి ఆలోచించాలి. తెలంగాణ ప్రాంతంలో అభివృద్ధి కార్యక్రమాలు చేయగలమని చెప్పగలుగుతాము. అదే విధంగా ఈరోజు భారతదేశంలోనే ఆంధ్రప్రదేశ్‌కు అందునా హైదరాబాదుకు ఎక్కువ ఐటీ కంపెనీలు వచ్చే అవకాశముంది. మేం చేస్తున్న విధి విధానాలవలన ఈరోజు ఐటీ కంపెనీలు ఎక్కువ వచ్చే అవకాశముందని ఈ సందర్భంగా గౌరవసభ్యులకు మీద్వారా తెలియజేస్తున్నాను. 1997 నుంచి 2004వరకు ఏడు సంవత్సరాల కాలంలో ఐటీ పరిశ్రమలో 85,945 మందికి మాత్రమే ఉద్యోగాలు కల్పించడం జరిగింది. డా.రాజశేఖరరెడ్డిగారి నాయకత్వంలో మా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ఈ నాలుగు సంవత్సరాలలో 1,53,000 మందికి సాఫ్ట్‌వేర్ రంగంలోనే ఉపాధి కల్పించడం జరిగింది. ఒక్కో సాఫ్ట్‌వేర్ ఉద్యోగికి నలుగురు అదనంగా ఉపాధి దొరుకుతుంది. అనగా దాదాపు 7.5 లక్షల మందికి పైగా సాఫ్ట్‌వేర్ రంగంవలన ఇక్కడ ఉద్యోగావకాశాలు కలుగుతాయి.

( శ్రీ నాగం జనార్ధనరెడ్డి నుంచిఅంతరాయం)

జనార్ధనరెడ్డిగారూ, మీరు ప్రచారం చేసుకొన్నారు, మేం పని చేసి లెక్కలు చూపెడుతున్నాం.

MR. SPEAKER : Minister garu, you kindly address the Chair.

శ్రీ ఆర్.దామోదరరెడ్డి : అధ్యక్షా, వారు అధికారరలో ఉండగా 7 సంవత్సరాలలో 87,000 మందికి ఉద్యోగావకాశాలు కల్పిస్తే, మేం అధికారంలోకి వచ్చిన తరువాత నాలుగు సంవత్సరాల కాలంలో లక్షా యాభై మూడు వేల మందికి సాఫ్ట్‌వేర్ రంగంలో ఉద్యోగాలు కల్పించాం. రాబోయే ఆరు మాసాలలో అదనంగా ఇంకొక లక్ష ఉద్యోగాలు సాఫ్ట్‌వేర్ పరిశ్రమలో వస్తున్నాయి. ఎక్కువ రాయితీలు కల్పిస్తూ ఐటీ కంపెనీలు రాష్ట్రంలో పెట్టేందుకు మెగా కంపెనీలను ఆహ్వానిస్తున్నాం. అందు గురించి కొన్ని నిబంధనలను సడలించడం జరిగింది. ఆ విధంగా 34 "G" నిబంధన కింద సడలించడం జరిగింది. ఎన్ని కంపెనీలు నిబంధనలను పాటించడంలేదని గౌరవసభ్యులు అడిగారు. మేం కేటాయించిన కంపెనీలలో ఒక్క కంపెనీ నిబంధనలను పాటించలేదు. కొన్ని సందర్భాలలో పొడిగింపు ఇవ్వడం కూడా జరిగింది. వారు కంపెనీలను ప్రారంభించడంలో కొన్ని సమస్యలు ఉన్నాయి.

కోకాపేట ప్రాంతంలో మైనింగ్ సమస్య ఉంది. అక్కడ పది ఐటీ కంపెనీలను స్థాపించేందుకు భూములు కేటాయించడం జరిగింది. అక్కడ జరుగుతున్న మైనింగ్ వల్ల వారు నిర్మాణాన్ని ప్రారంభించలేకపోయారు. మైనింగ్‌ను ఆపివేసి పనులు ప్రారంభించడం జరిగింది. ఈ మధ్యనే అన్ని శాఖల అధికారులతో మాట్లాడి, వారిని సమన్వయపరచి ఆక్రమణలు ఉన్నవాటిని తొలగించి పనులు సవ్యంగా జరిగేందుకు చర్యలు చేపట్టడం జరిగింది. ఎక్కడైనా ఇబ్బందులుంటే అందుకోసం ఎక్స్‌టెన్షన్ ఇవ్వడం జరిగింది తప్ప మిగిలిన అన్ని కంపెనీలు నిబంధనలు పాటిస్తున్నాయి. ఎంప్లాయ్‌మెంట్ ఇస్తామని ముందు చెప్పిన దానికన్నా తరువాత ఎక్కువ సంఖ్యలో ఉపాధి కల్పించడం జరిగింది. ఒప్పందం చేసుకొన్న విప్రో సంస్థ గానీ, ఇన్ఫోసిస్ గానీ ఎకరాకు కనీసం 500 మందికి ఉపాధి కల్పించాలి, కానీ నిర్మాణాలు పూర్తయిన తరువాత ఇంకా ఎక్కువ మందికే ఎక్కువ ఉద్యోగాలు కల్పించారు.

(డా. ఎన్. జనార్ధనరెడ్డి మాట్లాడే అవకాశమివ్వాలని కోరసాగారు)

MR.SPEAKER : Janardhan Reddy garu, who can satisfy you?

DR. N.JANARDHANA REDDY (Nagarkurnool) : You can satisfy by giving me opportunity.

శ్రీ టి.హరీష్‌రావు : అధ్యక్షా, నానక్‌రాంగూడలో నాన్ ఐటీ కంపెనీలకు భూమి ఎందుకు కేటాయించారని నేను చాలా స్పష్టంగా అడిగాను. ఆయా సంస్థలకు ఏ బేసిస్‌లో భూములు కేటాయించారు? ఆ కంపెనీలనుంచి మార్కెట్ ధర ప్రకారం ఎందుకు వసూలు చేయలేదని అడిగాను. ఆ విషయమై మంత్రిగారు ఒక్క మాట కూడా చెప్పలేదు. ఐటీ లేఔట్‌లో యాభై రెండు శాతం భూమి హోటళ్లకు, సినిమా థియేటర్లను పెట్టేందుకు వారి అనుయాయులకు కేటాయించారు. ఐటీ కంపెనీలకు ఇచ్చింది నలభై ఎనిమిది శాతం మాత్రమే. అలా ఎందుకు కేటాయించారు? అలా కేటాయించినవారినుంచి మార్కెట్ ధర ప్రకారం ఎందుకు వసూలు చేయలేదు? వారికి ఏ ప్రాతిపదికన కేటాయించారని అడుగుతున్నాను. ఈ తెలంగాణాకు ఆదాయం రావలసిన భూములు అయినందున వారి దగ్గర మార్కెట్ ధర వసూలు చేయవలసిన అవసరముంది. మంత్రిగారు మాట్లాడుతూ, కొన్ని కంపెనీలకు ఎక్స్‌టెన్షన్ ఇచ్చామని వారి సమాధానంలో ఎక్కడా చెప్పలేదు. ఉద్యోగాల విషయంలో జేపీ హోల్డింగ్స్‌కు 2005లో భూమి కేటాయించినపుడు పద్నాలుగు వేలమందికి ఉద్యోగాలు ఇస్తామన్నారు. కానీ ఇంతవరకు నిర్మాణమే మొదలుకాలేదు. 2005నుంచి 2008వరకు మూడు సంవత్సరాలు పూర్తయింది. వారి అగ్రిమెంట్‌లో పద్దెనిమిది నెలల్లో నిర్మాణం పూర్తిచేస్తామన్నారు. ఇంతవరకు నిర్మాణం ప్రారంభం కాకపోవడాన్ని మంత్రిగారు వారి సమాధానంలో ఎక్కడా చెప్పలేదు. ఇది చాలా ముఖ్యమైన సమస్య. ఐటీ కంపెనీలకు భూములు ఎందుకు కేటాయించారని మేం అడగడంలేదు. ఐటీ కంపెనీల ముసుగులో భూములను మీ అనుయాయులకు కేటాయించారు కావున ఆ కేటాయింపులను మీరు రద్దుచేయాలి. వేల సంఖ్యలో ఉద్యోగాలు కల్పిస్తామన్నారు కానీ వందల సంఖ్యలో కూడా ఉద్యోగాలు ఇవ్వలేదు.

మరొకవైపు చాలా మంది నిరుద్యోగులు సాఫ్ట్‌వేర్‌లో శిక్షణ పొంది, ఉద్యోగాలకోసం రోడ్లమీద తిరుగుతున్నారు. మీరు ఆ కంపెనీలను వత్తిడి చేసినట్లయితే తెలంగాణా ప్రాంతంలోని ఐటీ నిరుద్యోగులకు ఉద్యోగాలు దొరకుతాయి. నేను మీద్వారా మంత్రిగారిని ఒకటి కోరుతున్నాను. ఈ విషయంలో వాస్తవాలు వెలుగులోకి రావాలంటే హౌస్ కమిటీని వేయవలసిన అవసరముంది. హౌస్ కమిటీని వేసి, అక్రమాలను వెలికి తీసి, నిరుద్యోగులకు ఉద్యోగాలు కల్పించాలి. ఐటీ కంపెనీల ముసుగులో హోటల్స్‌కు, సర్వీస్ అపార్ట్‌మెంట్లకు, సినిమా థియేటర్లకు, పెట్రోలు బంకులకు భూములు కేటాయించారు.

MR.SPEAKER: Harish Rao garu, you have made your point. He will give you reply. Please sit down.

డా.నాగం జనార్థనరెడ్డి : అధ్యక్షా, గత ప్రభుత్వం ఐటీ కంపెనీలకు 200 ఎకరాలు కేటాయించిన విషయంపై మూడున్నర గంటలకు పైగా ఇదే సభలో చర్చ జరిగింది. దానిపై విచారణకు కేబినెట్ సబ్‌కమిటీ వేశారు. గత ప్రభుత్వ హయాంలో 1996 నుంచి 2004వరకు రెండు వందల ఎకరాల భూమిని ఐటీ కంపెనీలకు కేటాయిస్తే దానిపై ఈ సభలో సుమారు నాలుగు గంటల చర్చ జరిగింది. వీరు ఇప్పుడు దాదాపు 1100 ఎకరాలు ఐటీ కంపెనీలకు కేటాయించారు. గతంలో మా ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు మేం ఇచ్చిన కంపెనీలద్వారా వచ్చిన ఎంప్లాయ్‌మెంట్‌ను ఈ ప్రభుత్వం క్లెయిం చేసుకుంటుంది గానీ వీరిచ్చిన కంపెనీలు ఇప్పటివరకు ప్రారంభం కాలేదు. మేం ఇచ్చిన కంపెనీల ఎంప్లాయ్‌మెంట్ గురించి వీరు తాము

చేసినట్లుగా చెప్పుకోవడ ఏమిటి? ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత 1100 ఎకరాలలను ఏ ఏ కంపెనీలకు కేటాయించారు? ఎంత భూమి కేటయించారు? ఏ తేదీన కేటాయించారు? ఆ కంపెనీలు ఎంతమందికి ఉపాధి కల్పిస్తామని ఎంఓయూ కుదుర్చుకున్నారు? ఇంతవరకు ఎంతమందికి ఉద్యోగాలు కల్పించారో స్పష్టంగా చెప్పమని కోరుతున్నాను. మిత్రులు హరీష్‌రావు మాట్లాడుతూ ఐటీ కంపెనీల పేరుమీద నాన్ ఐటీ కంపెనీలకు ఎందుకు ఇచ్చారని అడిగారు. ఆ విధంగా ఎందుకిచ్చారని అడుగుతున్నాను. మీ ఇష్టం వచ్చినట్లు, మీ ఇష్టారాజ్యంగా భూములను కేటాయించే అధికారం వీరికి ఎవరిచ్చారో చెప్పాల్సిందిగా కోరుతున్నాను.

ఉ.9.10

SRI AKBARUDDIN OWAIS (Chandrayangutta)I: Sir, it is only one specific question which I would like to know from the Hon'ble Minister because I am raising this question since long time. My only question is that I totally agree with the detailed list of non I.T. Companies who were allotted the land,submitted by my learned friend Sri T.Harish Rao, and also Dr.Sri Janardhan Reddy. They have missed out one thing which I would like to bring to your kind notice and also read out Sir. This land was allotted to one company dated 17-8-2005. Subject APIC development of I.T. Park. The first paragraph I will read out. I am happy to inform you after due evaluation of your request and proposal of containing technical and financial aspect of development of I.T. Park at Manikonda. You have been selected for awarding the projects subject to the following terms and conditions. There are many conditions. In that there is one more condition that the project implementation period is five years for the entire development of total land is Ac.100.00 in two phases. Phase-I 50% of the total land Ac.50.00 should be developed with the build up space as I.T. Park within three years from the date of execution of development agreement. Phase-II the balance 50% of the total of Ac.50.00 will be handed over for the development of I.T. Park with lay out plots providing inter infrastructure for the developer on the completion of phase-wise. This land allotment to Lanco. Is Lanco developing and I.T. Park is there Sir? He is very well enjoying having a posters publicity campaigning of making apartments over there Sir. What is the Government doing?

MR.SPEAKER : He will respond to it.

SRI AKBARUDDIN OWAISI: I have not completed Sir. Not only this Sir. Ac.420.00 of land was allotted to the I.T. Park Sir. Where is the Lanco making the I.T. Park Sir. If they are making I.T. Park I will give resign Sir. Not only myself Sir, my entire party will resign. I f the Lanco is making an I.T. Park over there. It is also not the Government land. It is a Wakf land Sir.

శ్రీ ఆర్.దామోదర్‌రెడ్డి : గౌరవ సభ్యులు చెప్పినట్లు ఎక్కడైతే ఐటి పార్కు, గానీ, సాఫ్ట్‌వేర్ ఇండస్ట్రీ వచ్చిన దగ్గర మనం చూస్తున్నాం. మనకు చాలా అనుభవం ఉంది. గత ప్రభుత్వం ఒక ప్రణాళిక లేకుండా మాదాపూర్ లోగానీ, గచ్చిబౌలి ప్రాంతంలో అక్కడ ఐటి ఇండస్ట్రీకి ఇస్తే ఈనాడు ట్రాఫిక్ సమస్యలు వచ్చాయి. అక్కడ రెసిడెన్షియల్ ఏరియా లేక ఎన్నో ఇబ్బందులు పడుతున్నారు. కమర్షియల్ కాంప్లెక్సులు లేక, అక్కడ పనిచేసే ఉద్యోగస్థులకు ఎక్కడో వేరే ప్రాంతంలో నివాసం ఏర్పరచుకునే పరిస్థితి ఉంది. అందువల్ల ఎక్కడైతే ఐటి పార్కు, సాఫ్ట్‌వేర్ ఇండస్ట్రీ వస్తుందో అక్కడ రెసిడెన్షియల్ గానీ కమర్షియల్ గానీ total social infrastructure has to be created along with the office space also. అదే విధంగా ప్రభుత్వం కాన్సెప్ట్ ట్రాఫిక్ సమస్య గానీ, రెసిడెన్షియల్ సమస్య గానీ ఇవన్నీ తీరాలంటే walk to work అని creation of social

infrastructure in the IT area is very important. అందువలన ఎక్కడైతే సాఫ్ట్‌వేర్ ఇండస్ట్రీ వస్తుందో అక్కడ సాధ్యమైనంత వరకు నివాసం తోపాటు వారికి కావలసిన సదుపాయాలు స్కూల్సు, హాస్పటల్స్ మొదలైనవి కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వం మీద ఉంది. అందు గురించి సోషల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కొరకు వారికి కొంత భూమి కూడా ఇవ్వబడుతుందని ఈ సందర్భంగా గౌరవ సభ్యులకు తెలియచేస్తున్నాను.

MR.SPEAKER : Now, the Question No.9578. We have taken more than half an hour for only one question.

(ప్రతిపక్ష సభ్యులచే అంతరాయం)

SRI AKBARUDDIN OWAISI : Where it was mentioned that it was given for residential purpose. It is only mentioned as I.T. purpose and there are no amendments or changes therein.

MR.SPEAKER: You may not agree with the Government. I do not dispute that. But, the fact of the matter is the Minister has responded to two queries. One is on the I.T. allotment, and another is non I.T. allotment. For non I.T. allotment the reasons for allotment he has quoted. Now, we will leave it here.

(అంతరాయం)

SRI AKBARUDDIN OWAISI: You are absolutely right Sir. I want to tell you that I have not been convinced. But, I want to know from you Sir whether you are convinced with the reply given by the Hon'ble Chief Minister. You have come to the rescue of the house. All the big companies are enjoying. We should get proper answer from the Government.

MR.SPEAKER : That is the reason why I quote. Kindly listen to me Owaisi Saab. You can forward that to me no problem. You kindly bear it up and listen to me. The question here is I am not getting into your subject. The question here is we have taken more than half an hour. Will you please be seated? Harish Rao is asking one supplementary . Harish Rao garu it should be very specific now.

శ్రీ టి.హరీష్‌రావు : అధ్యక్షా, మంత్రి గారు, నాన్ ఐటి కంపెనీలకు మౌలిక సదుపాయం కొరకు భూములను కేటాయించామన్నారు. నేను నేరుగా అడుగుతున్నాను, నాన్ ఐటి కంపెనీలకు కేటాయించాలంటే అక్కడ ఇచ్చేటువంటి 89 ఎకరాల్లో 47 ఎకరాలు నాన్ ఐటి కంపెనీలకు ఇచ్చారు. 42 ఎకరాలు ఐటి కంపెనీలకు ఇచ్చారు. అంటే ఐటి కంపెనీలకు తక్కువ, నాన్ ఐటి కంపెనీలకు ఎక్కువ ఇచ్చారు ఇది ఎంత వరకు న్యాయం? రెండవ విషయం, నాన్ ఐటి కంపెనీలకు ఇచ్చే భూమిని మీరు ఏ విధంగా కేటాయిస్తారు? ఐటి కంపెనీలకు భూమిని, ఐటి కంపెనీలను ఎంకరేజ్ చేయడానికి ఇస్తారు. నాన్ ఐటి కంపెనీలకు ఇచ్చే భూములను ఓపెన్ ఆక్షన్ ద్వారా మార్కెట్ రేటు కలెక్ట్ చేయాలి గానీ మీరు ఐటి కంపెనీలకు ఇచ్చే రేటును ఏ విధంగా ఇచ్చారు. మూడవ విషయం, చాలా దురదృష్టకర విషయం నేను చాలా స్పష్టంగా అడుగుతున్నాను. ఐటి కంపెనీకి ఎక్కువ రేటుకి ఇచ్చారు, నాన్ ఐటి కంపెనీకి తక్కువ రేటుకిచ్చారు. ఎలాగంటే 09.12.2004 నాడు Virtyusa India a soft ware company was allotted Ac.6.32 in IT Park at Nanakramguda Rs.60 lakh per acre. Whereas New Land Lab Limited which is a non I.T. Company was allotted Ac.5.00 on 14.12-2004 అంటే 5 రోజుల తరువాత న్యూలాండ్ లేబరొటరీస్ కంపెనీకి ఇచ్చారు. ఎకరం రు.35 లక్షల చొప్పున ఇచ్చారు. అంటే VIRTYUSA I.T కంపెనీకి ఎకరం రు.60 లక్షల చొప్పున, నాన్ ఐటి కంపెనీ అయిన

న్యూలాండ్ లేబరొటరీస్‌కి ఎకరం రు.35 లక్షలకు ఇచ్చారు. అంటే నాన్‌ఐటి కంపెనీలకు ఎకరం రేటు తక్కువకు, ఐటి కంపెనీలకు ఎకరం రేటు ఎక్కువకు ఇచ్చారు. 5 రోజుల తేడాలోనే ఇంత తేడా ఎందుకు వచ్చింది?

MR.SPEAKER : Now, you have made it clear. All of you have expressed your concern by giving a few examples. Every one of you have given examples, that's enough. Now, Minister garu, please tell. Let him react to that. మినిస్టర్ గారిని సమాధానం ఇవ్వనీయండి.

(అంతరాయం)

శ్రీ ఆర్.దామోదర్‌రెడ్డి : సార్, Government of India SEZ policy చూస్తే 60% processing area and remaining non-processing area is allowed. 50% దేనికైతే ఇస్తామో దానితో పాటు remaining non-processing area కి కూడా 50 శాతం ఉంది. అందుకని Government of India యొక్క SEZ policy 50% processing area and remaining is the 50% non-processing area. ఎంప్లాయ్‌మెంటు సరిగా ఇవ్వడం లేదని గౌరవ సభ్యులు అడిగారు. విప్రోలో చూస్తే రు.2364.48 కోట్లు టర్నోవర్ ఉంది. Present employment is 13200.

ఉ.9.20

ప్రస్తుత ఎంప్లాయిమెంట్ 13,200. టిసిఎస్ రు. 974.47 లక్షలు టర్నోవర్. ప్రెజెంట్ ఎంప్లాయిమెంట్ 5680, ప్రొజెక్టెట్ ఎంప్లాయిమెంట్ తరువాత ఈ రెండు కంపెనీలకు పదివేలు, పదిహేను వేలు వుంది. ఇన్ఫోసిస్ చూస్తే రు. 2 వేల, 25 వేల కోట్లు టర్నోవర్ కాగా, ప్రస్తుత ఎంప్లాయిమెంట్ 10,750. ఇంకా 25 వేలు ఎంప్లాయిమెంట్ క్రియేట్ చేయవలసిన అవసరం వుంది. ఇన్ఫోటెక్ రు. 256 కోట్లు టర్నోవర్ సార్. అదేవిధంగా ప్రజెంట్ ఎంప్లాయిమెంట్ 4,710 సార్. ఇంకా వాళ్లు 3,633 మందికి ఎంప్లాయిమెంట్ క్రియేట్ చేయవలసిన అవసరం వుంది. జెన్‌ప్యాక్ట్ రు. 688 కోట్లు టర్నోవర్ సార్. 8,024 మందికి ప్రస్తుతం ఎంప్లాయిమెంట్ వుంది. 9 వేల మందికి ఎంప్లాయిమెంట్ వాళ్లు క్రియేట్ చేస్తున్నారు. విజువల్‌సాఫ్ట్ రు. 39.5 కోట్ల టర్నోవర్ వాళ్లది. 1151 మంది ఎంప్లాయీస్ వున్నారక్కడ, 5450 మందికి ఎంప్లాయిమెంట్ క్రియేట్ చేస్తున్నారు. కాగ్నిజెంట్ రు. 281 కోట్ల టర్నోవర్ వుంది. 2,699 మందికి ప్రస్తుతం ఎంప్లాయిమెంట్ కల్పించారు, 15,663 మందికి ఎంప్లాయిమెంట్ క్రియేట్ చేస్తున్నారు. అనంత్ టెక్నాలజీస్ టర్నోవర్ రు. 82 కోట్లు, 1300 మంది ఎంప్లాయీస్ వున్నారు, 10 వేల మందికి ఎంప్లాయిమెంట్ క్రియేట్ చేస్తారు. ఒక్కసారి మీరు చూసినట్లైతే... మేము గర్వంగా చెప్పుకోగలుగుతాము.

మిస్టర్ స్పీకర్: వారు నాన్ ఐటీ కంపెనీలకు అలాట్‌మెంట్ గురించి అడుగుతున్నారు. అది మీరు రెసిడెన్షియల్ పర్పస్ అన్నారు కదా! అది.

శ్రీ ఆర్. దామోదరరెడ్డి : కొన్ని ఎస్‌ఈజడ్‌లకు సంబంధించి....వారు చెప్పే క్వశ్చన్ ద్వారా వస్తే వారికి జవాబు చెబుతాను సార్. ఎందుకంటే ఐటీ కంపెనీలకు నేను అలాట్ చేసేది కాదు. దానికి ఇంకొక శాఖ వున్నది. స్పెసిఫిక్ క్వశ్చన్ ద్వారా వారు వస్తే దానికి జవాబు తప్పకు వున్నది. నేను గర్వంగా చెబుతున్నాను సార్..

ఈ రాష్ట్రంలో వై.ఎస్. రాజశేఖర్‌రెడ్డి గారు ముఖ్యమంత్రి అయిన తరువాత మనం చూస్తే, నేషనల్ గ్రోత్ 32 శాతం వుంటే, మనది 41 శాతం వుంది.

(అధికార పక్ష సభ్యులు బల్లలు చరిచారు )

అదేవిధంగా సార్, మన ఎగుమతులు చూస్తే, రు. 26,122 కోట్ల ఎగుమతులు చేసాము. మీరు ఆలోచిస్తే, ఇందులో ఇతర ఉత్పత్తులు, అగ్రికల్చర్ గాని, ఫార్మా గాని, మినరల్స్ గాని, వీటన్నింటిని కంపేర్ చేస్తే మనము ఎక్స్‌పోర్టు చేసే ఉత్పత్తుల్లో ఐటీ ఉత్పత్తులు 52.9 శాతం వున్నాయి. అంటే మేము గర్వంగా చెబుతున్నాం సార్. మా ప్రభుత్వం వచ్చిన తరువాత ఇన్ని ఎగుమతులు జరుగుతున్నాయి. ఈ రోజు ప్రపంచంలో వున్న మల్టీ నేషనల్ కంపెనీలన్నీ మనవైపే చూస్తున్నాయి.

(ఎంఐఎం పార్టీ ఫ్లోర్ లీడర్ శ్రీ అక్బరుద్దీన్ ఒవైసీ గారిచే అంతరాయం )

అందుగురించే గౌరవ సభ్యులు చెప్పారు సార్...మా దగ్గర ఉన్నాయని చెప్పారు సార్..

SRI. AKBARUDDIN OWAISI : Speaker Sir, we are asking one question but a different reply is being given for it. Lanco Hills have violated all the terms and conditions of the agreement but, the agreement has not been cancelled. All the Wakf Lands are being given away. Nothing would come out by constituting the House Committee in this regard.

(ఈ దశలో తెలంగాణ రాష్ట్ర సమితి గౌరవ సభ్యులు శ్రీ టి. హరీష్‌రావు, డా. కె. నగేష్ మరియు ఇతర సభ్యులు పోడియం వద్దకు రాసాగారు )

మిస్టర్ స్పీకర్ : ఆయన్ని పూర్తి చేయనివ్వండి. మీరు సమాధానం పూర్తి కాకముందే ఇక్కడకు వస్తే ఎట్లా? అడగడమే ఇక్కడకు వచ్చి అల్లరి చేస్తే ఎట్లా? రిప్లై పూర్తి అయిన తరువాతే ఎవరైనా అడుగుతారు. Let him complete his reply. మీరు సమాధానం అయిన తరువాత మీరు అడగండి. If you are not happy, there are ways and means questioning the Minister, but not like this.

(ఈ సందర్భంలో తెలంగాణ రాష్ట్ర సమితి పార్టీ గౌరవ సభ్యులు శ్రీ టి. హరీష్ రావు, డా. కె. నగేష్ మరియు ఇతర సభ్యులు పోడియం వద్ద నిలబడి, హౌస్ కమిటీ వేయాలి అంటూ నినాదాలు చేయ సాగారు)

MR. SPEAKER : Minister garu... anything else you would like to add? Now, they have demanded for a House Committee. Will you have a House Committee?

SRI. R. DAMODAR REDDY: No.

MR. SPEAKER: O.K. you have not agreed for a House Committee.

శ్రీ ఆర్. దామోదరరెడ్డి : హౌస్ కమిటీ అవసరమే లేదు సార్. ఒక్కటి సార్... గౌరవ సభ్యులు అన్నారు సార్, వారిదగ్గర నిబంధనలకు విరుద్ధంగా కొన్ని కుపెనీలు నడుస్తున్నాయి అని అన్నారు. లిస్టు పంపించమనండి, నేను విచారణ చేయిస్తాను.

(ఈ సందర్భంలో ' ఐటీ కంపెనీల మీద హౌస్ కమిటీని వెంటనే – వేయాలి' అంటూ తెలంగాణ రాష్ట్ర సమితి గౌరవ సభ్యులు స్పీకర్ పోడియం వద్ద నిలబడి నినాదాలు చేస్తూ, సభకు అంతరాయం కలిగించసాగారు)

(ఎంఐఎం పార్టీ ఫ్లోర్ లీడర్ శ్రీ అక్బరుద్దీన్ ఒవైసీ గారు తమ స్థానం వద్ద నిలబడి సభకు అంతరాయం కలిగించసాగారు)

MR. SPEAKER : Now, this question pertains to land being allocated to Software companies. On that the Minister has replied. Now, some of the members have demanded a House Committee on that. On that the Government says that they are not coming forward, there is no need. If you have anything more on the question.

SRI. AKBARUDDIN OWAISI : Lanco is not an I.T. Company. On an LAQ which was posted on 15.6.2007, it was also replied that the said land was given for development of I.T. Park only.

MR. SPEAKER : So, it doesn't come under the purview of this question.

(INTERRUPTIONS)

This question relates to Software companies. Please, go back now.

(INTERRUPTIONS FROM SRI AKBARUDDIN OWAISI)

(ఈ సందర్భంలో తిరిగి తెలంగాణ రాష్ట్ర సమితి పార్టీ గౌరవ సభ్యులు శ్రీ టి. హరీష్ రావు, డా. కె. నగేష్ మరియు ఇతర సభ్యులు పోడియం వద్ద నిలబడి, We demand a House Committee. అంటూ నినాదాలు చేయ సాగారు)

MR. SPEAKER: It is not an I.T. Company.

SRI AKBARUDDIN OWAISI: It also comes under its purview. Software also comes under I.T. How can software be different from I.T.?

(INTERRUPTIONS FROM TRS PARTY HON'BLE MEMBERS)

MR. SPEAKER: See, Owaisi Saab, let the House first come to the order, then there will be some kind of reply... There is no one party I have to tackle. Owaisi Saab, you please be seated.

(ఈ దశలో ప్రధాన ప్రతిపక్షమైన తెలుగు దేశం పార్టీ గౌరవ సభ్యులు తమ స్థానాల వద్ద నిలబడి "ఇదేమి రాజ్యం, ఇదేమి రాజ్యం – దోపిడి రాజ్యం" అంటూ నినాదాలు చేస్తూ, సభకు అంతరాయం కలిగించసాగారు )

MR. SPEAKER : Harish Rao garu... the Government has not agreed for the House Committee. On this, if you want to register your protest, you can go and register your protest. Please, go to your seats. The matter is closed.

('సమాధానం చెప్పకే ఇక్కడకొచ్చాం సార్' అంటూ తెలంగాణ రాష్ట్ర సమితి పార్టీ సభ్యులు స్పీకర్ పోడియం వద్ద నిలబడి అంతరాయం కలిగించసాగారు)

మిస్టర్ స్పీకర్ : మీరు అడగండి వారు చెబుతారు. You see, they have not agreed to your demand, on that if you want to register your protest, I will permit you. లేదూ... ఇట్లాగే హౌస్ కావాలంటే, ఇప్పుడు 09.30 అవుతోంది, it will begin with single supplementary. 10 am or 10.30 am is our limit, the entire question hour will be closed అనేది మీకు తెలుసు, అది బిఏసీలో అయిన నిర్ణయం. ప్రతిరోజు ఒక ప్రశ్న మీద హౌస్ అయిపోవడం అనేది బాగుండదు. నేను మీకు మార్గాలు చూపించాను. మీరు నాలుగు సార్లు అడిగారు, వారు మీకు చెప్పారు. You are not satisfied, I do not blame you for that, but then you register your protest, I am not blaming you for that. I am giving that option. Let the House has to move forward. ఇప్పుడు మొదటి ప్రశ్నపైనే చర్చలో వున్నాం, ఇంకా 9 ప్రశ్నలున్నాయి. If you are not satisfied, you kindly register your protest, that is the procedure. అదేగదా ఈ హౌస్‌లో పద్ధతి, సాంప్రదాయం. మీరు అడిగిన దానికి వారు ఒప్పుకోవాలి, లేక వారు అడిగిన దానికి మీరు ఒప్పుకోవాలి అనేదేమీ లేదు కదా. You please register your protest. Otherwise, if you don't want the house to move forward......

SRI. AKBARUDDIN OWAISI: Sir, you please send us out. You please throw us out. Send everybody out of the House. Let them run the House themselves. Can they not give an assurance that they would cancel the Lanco's agreement on account of violation of the terms and conditions.

MR. SPEAKER: Dr. Nagesh, please leave your team back.

(At this juncture, TRS Party Hon'ble Members raised slogans - WE DEMAND FOR HOUSE COMMITTEE )

MR. SPEAKER : Nagesh garu, Harish Rao garu... ఒక్క నిమిషం కూర్చోండి.

డా. నాగం జనార్థన రెడ్డి : నిన్న ఎరువుల గురించి ముఖ్యమంత్రి గారు మాట్లాడుంటే బాగుండేది, నిన్న మాట్లాడమంటే మాట్లాడలేదు.

డా. వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి : అధ్యక్షా, జనార్థనరెడ్డి గారూ... మీరు ఎప్పుడు మాట్లాడమంటే అప్పుడు మాట్లాడాలా, ఎప్పుడు నోరు మూసుకోమంటే అప్పుడు మూసుకోవాలా.. మీ ఇష్టం సార్.. మీ దయాదక్షిణ్యాల మీద మేమున్నాం సార్ ఇక్కడ... అట్లా చెబితే ఎట్లా? అధ్యక్షా, మంత్రి గారు చాలా విశదంగానే చెప్పారు. నిజానికి నాకర్థమైన మేరకు ప్రధానంగా ఐటీ ఎస్‌ఈజడ్‌లలో లేదా ఐటీ కొరకు కేటాయించిన భూమిలో how can residences are coming అనే విధంగా మాట్లాడారు. అక్బర్ మాట్లాడుతూ, వక్ఫ్ ల్యాండ్స్, ల్యాంకో హిల్స్‌కు సంబంధించిన పార్కు, అక్కడంతా పెద్ద పెద్ద అడ్వర్టయిజ్‌మెంట్లు హౌసింగ్‌కు సంబంధించినవి ఎక్కువగా కనపడుతున్నాయనే పద్ధతిలో మాట్లాడారు.

ఉ.9.30

శ్రీ అక్బర్ గారు వక్ఫ్ లాండ్స్, ల్యాంకో హిల్స్ కు సంబంధించిన పార్క్ గురించి మాట్లాడారు. అక్కడ పెద్ద పెద్ద అడ్వర్‌టైజ్‌మెంట్లన్నీ ఎక్కువ హౌసింగ్‌కు సంబంధించి కనబడుతున్నాయని అన్నారు. అధ్యక్షా, బేసిక్‌గా ఈ ఎస్‌ఈజడ్ అనే కాన్సెప్టే చాలా మంచి కాన్సెప్ట్. ఇటువంటి కాన్సెప్ట్స్ ద్వారా ఇంకా ఎక్కువ గ్రోత్ తీసుకువచ్చేందుకు ప్రయత్నం చేయండని చంద్రబాబునాయుడు గారు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ఆ రోజు కేంద్ర ప్రభుత్వానికి ఉత్తరాలు రాయడం కూడా జరిగింది. Somehow, అప్పుడున్న ఎన్.డి.ఏ గవర్నమెంట్ పర్మిషన్ ఇవ్వలేదు. యూపీఏ గవర్నమెంట్ వచ్చిన తరువాత ఎస్‌ఈజడ్ కాన్సెప్ట్ బాగా ముందుకు పోయింది. ఈ ఎస్‌ఈజడ్‌లో ఇచ్చే మంచి రాయితీల వల్ల గ్రోత్ బాగా వుంటుంది. లాట్స్ ఆఫ్ ఇన్‌కం టాక్స్ కన్సెషన్స్ వస్తున్నాయి. అంతకు ముందు ఐటీకి ఇచ్చిన ఇన్‌కంటాక్స్ కన్సెషన్స్ ఏవో కొన్ని ఫిక్స్‌డ్ నెంబర్ ఆఫ్ ఇయర్స్ ఉండడం వలనా, అవి అయిపోయేటప్పటికి, మరల ఎస్‌ఈజడ్‌ల ద్వారా అయితేనే అటువంటి రాయితీలు కొనసాగించుకోవడానికి అవకాశం వుంటుదనే ఉద్దేశ్యంతో ఎస్‌ఈజడ్ కాన్సెప్ట్ has taken good roots. బాగా పికప్ అయింది. మేము కొంత కష్టపడి ఎక్కువగా పనిచేశాం కాబట్టి మా గవర్నమెంట్..

(తెలుగుదేశం పార్టీ శాసనసభ్యుల నుండి అంతరాయం. "అవును బాగా కష్టపడుతున్నారు' అని శ్రీ ఎన్. జనార్దన రెడ్డిగారు వ్యంగ్యంగా నవ్వారు. )

జనార్దన రెడ్డిగారు విషయాలన్నీ తెలిసికూడా వెకిలిగా నవ్వవద్దు. ఎందుకు ఆ వెకిలి నవ్వు? అధ్యక్షా, మేము కష్టపడితే వచ్చిన రిజల్ట్స్ అవునా కాదా ఫిగర్స్ చూపిస్తాను.

(శ్రీ నాగం జనార్ధన రెడ్డి గారు నవ్వుతున్న సందర్భంగా కాంగ్రెస్ సభ్యుల నుండి అంతరాయం.)

చంద్రబాబునాయుడు గారు ఎస్‌ఈజడ్ ఇవ్వమంటే అప్పటి గవర్నమెంట్ ఆఫ్ ఇండియా ఒక్కటి కూడా ఇవ్వలేదన్నాను కదా. మేము అధికారంలోకి వచ్చిన తరువాత ఇప్పటికి 53 ఎస్‌ఈజడ్‌లు వచ్చినాయి. ఈ 53 అనేది highest in the country.

(తెలుగుదేశం పార్టీ సభ్యుల నుండి భూములన్నీ దోచి పెట్టడానికా అని విమర్శలు చేశారు.)

ఈ 54 ఐటీ ఎస్‌ఈజడ్‌లు మాత్రమే. ఇవి కాకుండా ఇండస్ట్రియల్ ఎస్‌ఈజడ్‌లు ఇంకా చాలా చాలా డిఫరెంట్ ఎస్‌ఈజడ్‌లు వచ్చినాయి. I am only confining myself to I.T.SEZs. ఐటీ ఎస్‌ఈజడ్‌లు ఇప్పటికి 53, 54 వచ్చినాయి. ఈ ఎస్‌ఈజడ్‌ల వలన వచ్చే లాభాలు ఏమిటంటే ట్యాక్స్ కన్సెషన్స్ మొదలైనవి. బాగా మేము మంచి పాలసీ పెట్టాము. బాగా ఎక్కువగా ప్రొమోషన్ చేసే ప్రయత్నం చేశాం కాబట్టి అధ్యక్షా, 2003-04 వ సంవత్సరంలో తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉన్న చివరి సంవత్సరంలో టోటల్ ఐటీ ఎక్స్‌పోర్ట్స్ మన రాష్ట్రం నుండి 5025 కోట్ల రూపాయలు ఉన్నది . తరువాత సంవత్సం 34 % పెరుగుదలతో.. సారీ,

(తెలుగు దేశం పార్టీ శాసనసభ్యుల నుండి అంతరాయం)

దేవుడి దయ మాకు దండిగా వున్నది. వర్షాలు ఈ నాలుగు సంవత్సరాల నుండి బాగా పడుతున్నాయి. ఆంధ్రప్రదేశ్ చరిత్రలో ఎప్పుడైనా ఐదు సంవత్సరాలు కంటిన్యూయస్‌గా సక్రమంగా వర్షాలు పడిన సందర్భం ఎప్పుడైనా వున్నదా?

(తెలుగుదేశం పార్టీ సభ్యుల నుండి అంతరాయం.)

అంతకు ముందు 9 సంవత్సరాలు అధికారంలో పాపిష్టి ప్రభుత్వం వున్నది కాబట్టి వర్షాలు పడలేదు. మేము మేలు చేస్తున్నాం కాబట్టి దేవుడు దయ మా మీద బాగా వున్నది.

శ్రీ నాగం జనార్ధన రెడ్డి : ప్రభుత్వం పాపిష్టిదా సార్?

MR.SPEAKER: Let the reply be completed. జనార్ధన రెడ్డి గారు దయచేసి కూర్చోండి.

డా. వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి : మేము అధికారంలోకి వచ్చిన తరువాత ఈ నాలుగు సంవత్సరాలలో వచ్చిన గ్రోత్‌ను చూస్తే, తెలుగుదేశం పార్టీ అధికారంలో వున్న చివరి సంవత్సరంలో రూ.5025 కోట్ల రూపాయలు ఐటీ ఎక్స్‌పోర్ట్స్ అయితే మేము అధికారంలోకి వచ్చిన మొదటి సంవత్సరంలో 8270 కోట్ల రూపాయలు, రెండవ సంవత్సరం లో 12,521 కోట్ల రూపాయలు, మూడవ సంవత్సరంలో 18,582 కోట్ల రూపాయలు నాల్గవ సంవత్సరం అంటే 2007-08 సంవత్సరానికి 26,122 కోట్ల రూపాయలు మన రాష్ట్రం నుండి ఐటీ ఎక్స్‌పోర్ట్స్ జరిగినాయి.

(ట్రెజరీ బెంచెస్ నుండి హర్షధ్వానాలు )

శ్రీ కిషన్ రెడ్డి : అధ్యక్షా, పాయింట్ ఆఫ్ ఆర్డర్ సార్.

డా. వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి : వాళ్ళు అధికారంలో వున్న చివరి సంవత్సరంలో ఐదు వేల కోట్ల రూపాయలు అయితే పోయిన సంవత్సరంలో 26 వేల కోట్ల రూపాయలు. ఐదు వేల కోట్ల రూపాయలు ఎక్కడా? ఇరవై ఆరు వేల కోట్ల రూపాయలు ఎక్కడా?

(శ్రీ నాగం జనార్ధన రెడ్డి: మేము అధికారంలో వున్నప్పుడు పెట్టినవే కదా? మీరేమైనా కొత్తగా పెట్టినవా?)

చంద్రబాబు నాయుడు గారికి I.T. SAVVY ముఖ్యమంత్రి అని పేరు. ఐటీ రంగాన్ని బాగా ఉద్దరించారని బాగా పేరు. హైటెక్ ముఖ్యమంత్రి అని ప్రత్యేకమైన పేరు వున్నది ఆయనకు.

(INTERRUPTIONS FROM SRI G.KISHAN REDDY)

MR.SPEAKER: Please sit down Kishan Reddy Garu.

డా. వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి : వాళ్ళు 9 సంవత్సరాలు అధికారంలో వుంటే, 9 సంవత్సరాలు తరువాత కూడా భారతదేశంలో టోటల్ ఐటీ ఎక్స్‌పోర్ట్స్ లో ఆంధ్రప్రదేశ్ వాటా కేవలం 9 శాతం మాత్రమే. భారతదేశం చేస్తున్న మొత్తం ఐటీ ఎక్స్‌పోర్ట్స్ లో ఆంధ్రప్రదేశ్ వాటా కేవలం 9 శాతం. మన జనాభాలో మొత్తం జనాభా కూడా దాదాపు 8 1/2 శాతం ఉంది. ఆ 8 ½ శాతానికి సంబంధించి 9 శాతం ఐటీ ఎక్స్‌పోర్ట్ వున్నది.

(శ్రీ జి. కిషన్ రెడ్డి గారు తన స్థానంలో నిలబడి వున్నారు.)

MR.SPEAKER: How can there be clarification now? Kishan Reddy Garu, please sit down.

డా. వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి : హైటెక్ ముఖ్యమంత్రి అనిపించుకున్న తరువాత కూడా భారత దేశంలో జనాభా ఎంత వున్నదో మన ఐటీ ఎక్స్‌పోర్ట్స్ శాతం కూడా అంతే వున్నది. అంత కన్నా ఎక్కువ ఏమీ లేదు. Just average. కాని, మన రాష్ట్రానికి సంబంధించి ఆ రోజు 9 శాతం ఐటీ ఎక్స్‌పోర్ట్స్ వుంటే, అదే ఈ రోజు 14 ప్లస్ వున్నది.

(కాంగ్రెస్ పార్టీ శాసనసభ్యుల హర్షధ్వనాలు)

భారతదేశంలో టోటల్‌గా ఐటీ ఎక్స్‌పోర్ట్స్ జరిగే మొత్తం పర్సంటేజ్‌లో మనకు 14.3% వచ్చింది. సారీ 15 %. 14 ప్లస్ అని అధికారులు అంటున్నారు. టోటల్‌గా 15 శాతం వున్నది. 9 శాతం ఎక్కడా? 15 శాతం ఎక్కడా? ఐటీ గ్రోత్ రేట్ కూడా చూస్తే , ఏ ఒక్క సంవత్సరంలో కూడా దేశ సగటు గ్రోత్ కంటే మనది 10 శాతం, 15 శాతం, 20 శాతాని కన్నా ఎక్కువ గానే వున్నది కాని తక్కువ లేదు. జనరల్‌గా కూడా మనం ఇంకా ఇతర దేశాలు ఇచ్చేటంత రాయితీలు మనం ఇవ్వడం లేదు. ఇతర దేశాలలో మన కంటే చాలా ఎక్కువగా రాయితీలు ఇస్తున్నారు. ఉదాహరణకు చైనాలో ఈ మధ్యనే సత్యం కంప్యూటర్స్ వాళ్ళు they have started a facility China . చైనాలో సత్యం కంప్యూటర్స్ వాళ్ళు అక్కడ ఫెసిలిటీస్ స్టార్ట్ చేసినప్పుడు ఒక్క సంవత్సరానికి సగం శాలరీ అక్కడ ఎంత మందికైతే ఉద్యోగాలు ఇస్తారో, ఎంత మందైతే ఉద్యోగస్థులు పని చేస్తారో, అంత మంది ఉద్యోగస్తుల శాలరీలో సగం శాలరీ పూర్తిగా ఉచితంగా అక్కడి ప్రభుత్వం ఇస్తుంది. అంతే కాకుండా మొత్తం ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ అంటే బిల్డింగ్స్ కట్టిస్తుందీ, ఆ బిల్డింగ్స్‌లో కూడా accommodation ఫ్రీగా ఇచ్చే ఏర్పాటు చేస్తుంది.

(INTERRUPTIONS FROM SRI G.KISHAN REDDY)

MR.SPEAKER: Let the Chief Minister complete. First listen to the reply Kishan Reddy Garu.

(INTERRUPTIONS FROM SRI E.RAJENDER)

MR.SPEAKER: Rajender Garu, please sit down. Let the Chief Minister complete. Will you please sit down? Let the Chief Minister complete his reply. మీరు సమాధానం వినండి.

ఉ.9.40

డా. వై.యస్. రాజశేఖరరెడ్డి : అధ్యక్షా, ఐటికి సంబంధించిన రాయితీలు, ఇండస్ట్రీస్‌కు సంబంధించిన రాయితీలు మనం చైనా వంటి దేశాలు ఇచ్చినట్లుగా 50 శాతం, 20 శాతం ఇవ్వడంలేదు. కానీ, మనకున్న పరిస్థితుల దృష్ట్యా మనం ఎంత వీలుంటే అంత, ఇతర రాష్ట్రాలకంటే బాగానే ఇస్తున్నాము. గ్రోత్ విషయానికి వస్తే employment is very very important. తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉన్న 9 సంవత్సరాల కాలంలో మొత్తం ఐటి ఎంప్లాయిమెంట్ 85,945 మంది అంటే దాదాపు 86,000 అయితే, గత నాలుగేళ్ల మా పాలనలో 1, 53,055 ఇచ్చాము. వాళ్ల 9 ఏళ్ల పాలనలో 86,000 ఎక్కడ, మా పాలనలో 4 సంవత్సరాలలో 1,53,055 ఎక్కడ? అధ్యక్షా, ఇవన్నీ కాకుండా ఐటి కంపెనీలకు ఇచ్చిన ఎస్ఇజడ్‌లలో హౌసింగ్ ఎలా ఉంటుంది అంటున్నారు? ఐటి కాన్సెప్ట్‌లోనే ప్రాసెసింగ్ జోన్, నాన్ ప్రాసెసింగ్ జోన్ ఉంటాయి. ఎక్కడైనా కూడా ఐటిలో గానివ్వండి, లేదా ఇండస్ట్రీలో గానివ్వండి ఈ విధంగా ఉంటుంది. మా

ఉద్దేశ్యమేమంటే  ఒకచోట పనిచేస్తూ, దానికి మళ్లా 20 కిలోమీటర్ల  దూరంలో రెసిడెన్స్ ఉంటే అక్కడనుండి రావడానికి పోవడానికి చాలా కష్టమైన పని.

శ్రీ కడియం శ్రీహరి : చాలా గొప్ప పని చేశారండీ.

డా. వై.యస్. రాజశేఖరరెడ్డి : అయ్యా, శ్రీహరి రావు మేము బాగా పని చేశాము కాబట్టే క్రిందటి సంవత్సరం స్టేట్ గ్రాస్ డొమెస్టిక్ ప్రొడక్ట్ గ్రోత్ రేటు ఎంతో తెలుసా  10.64.  నేషనల్  యావరేజ్ గ్రోత్ రేటు

( శ్రీ కడియం శ్రీహరి  వైపు నుండి అంతరాయం)

మిస్టర్ స్పీకర్ : శ్రీహరి గారు దయచేసి మీరు కూర్చోండి. ముఖ్యమంత్రిగారిని పూర్తి చెయ్యనివ్వండి.

డా. వై.యస్. రాజశేఖరరెడి : గడచిన  నాలుగు సంవత్సరాల కాంగ్రెస్ పార్టీ హయంలో యావరేజ్ గ్రోత్ రేటు 9 శాతం  దాటింది.  అంతకు ముందు 9 సంవత్సరాల తెలుగుదేశం పార్టీ పాలనలో యావరేజ్ గ్రోత్ రేటు తీసుకుంటే  it was just 5.5 %.  మీరు అధికారంలో ఉన్న తొమ్మిది సంవత్సరాలలో నేషనల్ యావరేజ్ గ్రోత్ రేటుతో పోల్చి చూసుకుంటే మేము  ఇవాళ దానికంటే పెరిగామండీ.  నిజంగా మేము కష్టపడ్డాము. మీరు కేవలం పబ్లిసిటీలు చేసుకున్నారు. మేము పబ్లిసిటీలు చేసుకోకుండా కష్టపడుతున్నాము.  మేము మీ కంటే బెటర్ గవర్నమెంటును ఇస్తాము.  మీ గవర్నమెంటులో ఏం చేశారండీ?

( తెలుగుదేశం పార్టీకి సంబంధించిన కొందరు సభ్యులు న్యూస్ పేపర్లలో  కాంగ్రెస్ పార్టీకి  సంబంధించిన క్లిప్పింగ్స్  చూపించసాగారు. )

(నవ్వుతూ)  మాకు కూడా ఈ మధ్య పబ్లిసిటీ కొంచెం మెరుగైంది.  తెలుగుదేశం వాళ్లు అంత పబ్లిసిటీ ఇచ్చేవాళ్లు, మీరసలు పబ్లిసిటీ చెయ్యడంలేదని  అందరూ అంటుంటే  ఈ మధ్యనే మిమ్మల్ని చూసి కొంచెం కొంచెం నేర్చుకుంటున్నాము.

(అంతరాయం)

కర్నాటక రాష్ట్రం ఐటి రంగంలో మన కంటే చాలా అడ్వాన్స్డ్ రాష్ట్రం.  2007-08 సంవత్సరానికి వస్తే కర్నాటకలో అంతకు ముందు సంవత్సరంలో  నలభై, యాభై వేల కోట్ల రూపాయలు ఐటి ఎక్స్‌పోర్ట్స్ ఉన్నాయి. ఆ నలభై యాభై వేల కోట్లరూపాయలనుండి వాళ్లు పెరిగింది  ఎనిమిది వేల అయిదు వందల కోట్ల రూపాయలకు అయితే  మనం  రు. 18వేల కోట్ల నుండి రు.  26వేల కోట్లకు పెరిగాము.  కర్నాటక వాళ్ల నెట్ ఐటి ఎక్స్‌పోర్ట్స్  8,500 కోట్లు అయితే, మనకు సంబంధించిన నెట్ ఐటి ఎక్స్‌పోర్ట్స్ కూడా 8,500. Karnataka is supposed to  be the  leader of  IT in the  entire country.  అయినా వాళ్లతో సమానంగా మనం ఉన్నాము.  అధ్యక్షా, అక్బరుద్దీన్ గారు వక్ఫ్‌లాండ్ గురించి మాట్లాడారు.  ఐటి ఎస్ఇజడ్‌కు వక్ఫ్ ల్యాండ్ ఇచ్చామనే విషయం,  ఇచ్చినప్పుడు మాకు తెలియదు.  We were not aware. అంతకు ముందు తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉన్నప్పుడు కొన్ని వందల ఎకరాలు ఏవిధంగా ఇచ్చారో, అదే పద్ధతిలో మేము కూడా ఇచ్చాము తప్ప మరొకటి కాదు.  వాటికి సంబంధించి కోర్టులో కేసు వచ్చినప్పుడు కూడా  మేము ఇచ్చినప్పుడు  అది వక్ఫ్‌ల్యాండ్ అవునా, కాదా అనే విషయం మాకు తెలియదు. As it is, it is being disputed that it is Wakf land.  తరువాత వక్ఫ్ ల్యాండ్ అని తెలిసిన రోజున  if the Court gives

direction, equal amount of land దానికి పక్కనే, లేదా అత్యంత సమీపంలో మేము ఇస్తామని చెప్పాము. That is we can say. అయినా అది వక్ఫ్ ల్యాండ్ అనేది ఇంకా నిర్ధారణకు రాలేదు. వక్ఫ్‌ల్యాండ్ అని డిస్ప్యూట్ ఉన్నది . ఎప్పుడైనా కూడా ఇది వక్ఫ్ ల్యాండ్ అని తేలితే దానికి సమానమైన ల్యాండ్ మేము ఇస్తామని చెప్పాము. అంతకంటే మేము చేయగలిగిందేముంది అధ్యక్షా. వక్ఫ్‌ల్యాండ్ విషయంలో సంపూర్ణమైన న్యాయం చేయడానికి మాకు చిత్త శుద్ధి ఉన్నది. అందులో ఏమాత్రం తేడా లేదు. ఐటి ఎక్స్‌పోర్ట్సులో గానీ, ఐటి గ్రోత్‌లో గానీ ఇంతకు ముందు ఉన్న గవర్నమెంట్ కంటే మేము చాలా చాలా బాగా చేస్తున్నాము. ఇవాళ భారతదేశంలో మిగిలిన అన్ని రాష్ట్రాలకంటే నెంబర్‌వన్ గ్రోత్ రేటులో మనం ఉన్నాము. ఇంకొక విషయం ఏమంటే, ల్యాండ్ అలాట్‌మెంట్ విషయాలకు వస్తే పద్ధతి ప్రకారం, పాలసీల ప్రకారం వెళ్లాము తప్ప ఏ ఒక్క చోట కూడా చిన్న పొరపాటు కూడా చెయ్యలేదు. బాగా పనిచేశాము కాబట్టి గ్రోత్ రేటు మొదలైనవి కళ్లకు కట్టినట్టు కనబడుతున్నది. హౌస్ కమిటీ అనేది కేవలం ఇష్యూని రాజకీయం చేయడానికి పనికి వస్తుందే తప్ప , హౌస్ కమిటీలో ఏమీ తేలదు అధ్యక్షా. ప్రతి చిన్న పనిలో కూడా పొరపాటు అనిపించినా కూడా ప్రతిపక్షాలు, మరొకరు కూడా కోర్టుకు వెడుతున్నారు. ఈ విషయాలన్నీ కూడా కోర్టులలో ఉన్నాయి. కోర్టులు ఎప్పుడూ పరిశీలన చేస్తూ ఉన్నాయి. కాబట్టి "కోర్టులు చేసే ఎన్క్వైరీల కంటే కూడా ఇంకేదీ ఎక్కువగా పరిశీలన చెయ్యలేదనే భావనతో హౌస్‌కమిటీకి ఒప్పుకోవడం లేదు అధ్యక్షా. ''

( అంతరాయం )

హౌస్ కమిటీ వెయ్యాలనేది వీళ్లు కేవలం రాజకీయం చెయ్యడానికే తప్ప మరొకటి కాదు. హౌస్ కమిటీ మీటింగ్‌కు వచ్చినప్పుడల్లా మీడియా వాళ్లు కెమెరా, మైక్ గొట్టాలు పెట్టినప్పుడు వచ్చినవాళ్లు అది బాగాలేదు, ఇది బాగాలేదు అని నాలుగు మాటలు చెప్పుకోడానికే తప్ప హౌస్ కమిటీల వల్ల ప్రయోజనం ఈ రాష్ట్రంలో రావడం లేదు.

(అంతరాయం )

నాకు తెలిసినంతవరకు ఇంతకు ముందెన్నడూ హౌస్ కమిటీ ఎన్క్వైరీల గురించి బయట మాట్లాడేవాళ్లు కాదు. కానీ, ఇప్పుడు హౌస్ కమిటీ ఎన్క్వైరీలు పబ్లిక్ ఎన్క్వైరీలైపోతున్నాయి. House Committee enquiries were always used to be incamera enquiries. హౌస్ కమిటీలో జరిగింది బయటకు వచ్చి మాట్లాడే ఆనవాయితీ ఇంతకుముందెన్నడూ లేదు. హౌస్ కమిటీలను పబ్లిసిటీ కోసం వాడుకుంటున్నారు కాబట్టి we are not in favour of House Committee. Please understand.

(అంతరాయం )

ఉ. 9.50

శ్రీ నారా చంద్రబాబునాయుడు: అధ్యక్షా, మీరు కూడా ముఖ్యమంత్రిగారి వ్యాఖ్యలను ఆమోదిస్తున్నారు, మాకు అయితే అర్థం కాలేదు. మీరు ప్రొటెక్టరు మాకు అందరికి, మొట్టమొదటిసారిగా డిసైడ్ కావలసింది హౌస్‌యొక్క పవిత్రత కాపాడవలసిన బాధ్యత మీపైన వుంది. ముఖ్యమంత్రిగారు మాట్లాడింది హౌస్ కమిటీలు పబ్లిసిటీకి పనికి వస్తాయి తప్ప ఇంకా దేనికి కాదు, కాబట్టి అవసరం లేదని చెప్పి మాట్లాడినారు. ఆయనకు హౌస్ మీద నమ్మకంలేదు. ప్రతిపక్షం మీద నమ్మకం లేదు. రాజ్యాంగంపైన నమ్మకంలేదు. హౌస్ కమిటీస్ పైన నమ్మకంలేదు. మీరు ఇది కాపాడగల్గుతారా లేదా అనేది చెప్పండి. ఒక

రూలింగ్ ఇవ్వండి. ఇవి అన్ని పబ్లిసిటికి ఉన్నాయి అంటే ఇంకా హౌస్ కమిటిలు రద్దు చేయండి. ఆయన (ముఖ్యమంత్రిగారు) ఏదన్నా చెబితే ఆ కమిటిలు మీరు వేయండి. ఆయన చెప్పింది క్లారిఫై చేయండి తరువాత సబ్జెక్టుకు వస్తాము.

శ్రీ ఎన్.కిరణ్‌కుమార్‌రెడ్డి (వాయల్పాడు): అధ్యక్షా, ముఖ్యమంత్రిగారు చెప్పింది, హౌస్ కమిటిస్ ముందర ఇన్‌కెమెరా ఉండేటటువంటివి, అవి వాస్తవాలు వెలికి తీసే దానికి హౌస్ కమిటిలు వేశారు. ఇప్పుడు ఆ హౌస్ కమిటిస్ మెంబర్సు,

( తెలుగు దేశం పార్టీ సభ్యులు నుంచి అభ్యంతరాలు)

(Addressing Sri Kadiam Srihari) నీవు, నిన్న, మొన్న అసెంబ్లీలోకి వచ్చావు కూర్చో, you do not know the role of Government Chief Whip. ముఖ్యమంత్రిగారు స్పష్టంగా హౌస్ కమిటీలు వాస్తవాన్ని వెలుగుతీసే దానికి వేస్తావున్నాము. ఇప్పుడు పబ్లిసిటీ కోసం కొందరు సభ్యులు ఈ హౌస్ కమిటిస్ వేస్తే రాజకీయ అంశంగా దానిని దుర్వినియోగం చేస్తున్నారు. అందుకని బ్యాడ్ పబ్లిసిటి రాకూడదు. హౌస్ కమిటిస్ వల్ల కొందరు సభ్యులు ఆ విధంగా చేస్తున్నారని చెప్పడం జరిగింది. That is what is happening. బయట ప్రెస్‌లో ఎప్పుడు అయినా హౌస్ కమిటిస్ విషయాలు మాట్లాడే వాళ్లం కాదు. కాని ఇప్పుడు పరిస్థితి ఆ విధంగా లేదు. ఓపెన్‌గా కమిటిలో జరిగే దానిని సభ్యులు వచ్చి అది బయట చెబుతున్నారు. It attracts breach of privilege. అయినా కూడా సభ్యులు చెబుతున్నారు కాబట్టి the Hon'ble Chief Minister has brought it to the notice of the House.

శ్రీ నోముల నర్సింహయ్య: అధ్యక్షా, ఈ అంశం ఏమో చాలా ప్రాధాన్యతకల్గినటువంటి అంశం . ఒక ఎకరా భూమి 4,5, 10 కోట్ల రూపాయల దాకా పోయినటువంటి పరిస్థితి. ఈ విలువ ఎవరికి పెరిగింది? ఎవరైతే ఆ భూమిని తీసుకున్నాడో వారికి పెరిగిపోయింది. ఈ భూములు ఐ.టి. కంపెనీలకు ఇచ్చామని అంటున్నారు. సుమారు 8 కంపెనీల పేర్లు చెప్పినారు. ఈ కంపెనీలు అన్నీ కూడా 30 వేల మందికి ఉద్యోగాలు ఇచ్చారని చెబుతున్నారు. తీసుకున్న భూమి విలువ లక్షల కోట్ల రూపాయలు దాకా వస్తుంది. వేల మందికి ఉద్యోగాలు ఇచ్చారు. మేము అడిగేది ఏమంటే, ఉద్యోగాలు వచ్చినా బయట రాష్ట్రాల నుంచి వచ్చారు. బయట ప్రాంతాల నుంచి వచ్చిన వాళ్లు ఉన్నారు. స్థానికంగా ఉన్న వాళ్లకు ఉద్యోగాలు అసలు లేనే లేవు. ఈ భూములకు సంబంధించి, ఇచ్చిన భూమి ఎప్పుడు ఇచ్చినారు, ఈమధ్య కాలంలో ఇచ్చిన భూమి కూడా ఐ.టి. కంపెనీ వాళ్లు తీసుకొంది ఒకళ్లు, ఐ.టి. కంపెనీ నడిపేది ఒకళ్లు, భూమి పోయింది ఒకనికి, అందుకని మేము అడిగేది ఏమంటే ఈ భూములు ఎవరు తీసుకున్నారో వాళ్లు కంపెనీలు పెట్టలేదు. కంపెనీ నడుపుతున్న వాడు ఒకడు, ఉద్యోగం ఇస్తున్నవాడు ఒకడు, భూమి తీసుకున్నవాడు ఒకడు, ఇది దుర్మార్గం కాదా, ఈ ప్రభుత్వం ప్రజుల ఆస్థిని కాపాడాలి. మేము అడుగుతున్నాము సభ మీద అత్యంత గౌరవం ఉంచాల్సిన అవసరం వుంది. కోర్టులు, కోర్టు పని చేస్తుంది. చట్ట సభ కమిటి అంటే మీకు తెలియంది కాదు. మీకు అన్ని విషయాలు తెలుసు. ముఖ్యమంత్రిగారు ప్రతిపక్షంలో వున్నప్పుడు హౌస్ కమిటిలు వేసినాము. ఎన్నో విషయాలు తేల్చినాము. అధికార పక్షంలోకి వచ్చారు కాబట్టి మీకు ఇబ్బంది వుండవచ్చు. హౌస్ కమిటి విషయంలో ఏదో రకమైనటువంటి, 610 జి.ఒ. ఏమి అయినది? 610 జి.ఒ.కి హౌస్ కమిటి వేయలేదా? వేసిన తరువాత దానిని ఏమి అమలు చేశారు? మీ వైఫల్యాలు అక్కడ ఉన్నాయి. భూములకు సంబంధించి అతి కిరాతకంగా తింటున్నారు. భూబకాసురులు ఉన్నారు. ఈ అంశాలు తెలియడానికి తప్పు ఏమి వుంది, హౌస్ కమిటి వేయాల్సిందే. హౌస్ కమిటి వేస్తే వాస్తవంగా విషయాలు మేము బయటకు తీసుకొస్తాము.

మిస్టర్ స్పీకర్: ఇప్పుడు దానిపైన Government has not agreed for constituting the House Committee. (Addressing Sri Nomula Narasimhaiah) If you want to register your protest then you can kindly do that.

శ్రీ నోముల నర్సింహయ్య: అధ్యక్షా, ముఖ్యమంత్రిగారు చాలా అనుభవం ఉన్న వారు. ప్రతిపక్షనాయకుడుగా వున్నప్పుడు వీరోచితంగా హౌస్ కమిటిలకి సంబంధించి సమస్యలకు సంబంధించి అడిగినవాడు. మేము అడిగేది ఏమంటే ఈ భూములు కోట్ల రూపాయల విలువైన భూములు, పూర్తిగా దారాదత్తం చేయబడుతున్నాయి కొంతమందికి, ఈ అంశాలు బయటకు రావాలంటే జ్యుడిషియల్‌గా అన్ని విషయాలు బయటకు తీయలేవు. అందుకే ఖచ్చితంగా హౌస్ కమిటి వేస్తే ఎన్ని లక్షల ఎకరాలు భూములు రైతుల దగ్గర నుంచి తీసుకున్నాము అనేది తేలుతుంది.

MR. SPEAKER: The Government has not agreed for the House Committee. Please conclude. Now, I will close the matter.

శ్రీ నోముల నర్సింహయ్య: అధ్యక్షా, ఎంప్లాయిమెంటు ఇతరులకు పోయింది.

మిస్టర్ స్పీకర్: హరీశ్వరరావుగారు, ఇప్పుడు నర్సింహయ్య గారు గవర్నమెంటు హౌస్ కమిటికి అగ్రిమెంటు కానప్పుడు మీకు ఉన్న మార్గాలు మీకు ఉన్నాయి

శ్రీ నోముల నర్సింహయ్య: అధ్యక్షా, హౌస్ కమిటికి సంబంధించి అనేక అంశాలు, భూములకు సంబంధించి బయటకు రావడానికి వీలు వుంది. ప్రజలకు లాభం రావడానికి వీలు వుంది. ముఖ్యమంత్రిగారు ఆ చైర్ నుంచి ఆ రకమైనటువంటి మాట మాట్లాడడం, గొట్టాల కోసం హౌస్ కమిటి ఎట్లా వుంటుంది? మనం గొట్టాల కోసం లేము. గొట్టాలు ప్రతిపక్షాలు అంతో ఇంతో ఎక్కడెక్కడో జరిగే వాస్తవాలు చెబుతున్నప్పుడు ప్రభుత్వం స్వీకరించి తప్పు వుంటే తప్పుగా, ఒప్పు వుంటే ఒప్పుగా చెప్పాల్సిన బాధ్యత వుంది. అందుకే ఖచ్చితంగా హౌస్ కమిటి వేయాలని, ఇది గొట్టాలనో, మరొక రకంగా ఇంటర్‌ప్రిట్ చేయడం అంటే ఇది మన హౌస్‌ని డిగ్రేడ్ చేయడం అవుతుంది. ఖచ్చితంగా హౌస్ కమిటి వేయాలి. ఈ అంశానికి సంబంధించి ముఖ్యమంత్రిగారు పరిశీలన చేసుకోవాలి, గొట్టాల కోసం లేము మనం . గొట్టాలు మంచి చెబుతున్నాయి, చెడు చెబుతున్నాయి. ఆ రోజున కూడా చెప్పినాయి వారు ప్రతిపక్షంలో ఉన్నాడు, అందుకనే హౌస్ కమిటి వేసి భూ బకాసురులు ఎవరు, ఎవరు తింటున్నారు. ఏ రకంగా వుందో తేల్చాలి, సర్.

**ఉ.10.00**

శ్రీ టి. హరీష్ రావు : అధ్యక్షా, ఇప్పటి దాకా ముఖ్యమంత్రిగారు ఇంత పెరిగింది, అంత పెరిగింది అని చెప్పారు. పెరిగింది పెరగవలసిందే. పెరగడాన్ని ఎవరూ వద్దనరు. మేము ఐ.టి. కంపెనీలకు వ్యతిరేకం కాదు. ఈరోజు మన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో చాలా మానవ వనరులు ఉన్నాయి. సాఫ్ట్‌వేర్ ఇంజనీర్లు ఇంకా వస్తున్నారు. ఈ ఐ.టి. గ్రోత్ మరో 300 టైమ్స్, 400 టైమ్స్ పెరగడానికి ఈ రాష్ట్రంలో అవకాశం ఉంది. అయితే ఐ.టి. ముసుగులో జరుగుతున్న అవకతవకలు ఆ అన్యాయాల మీద మేము మాట్లాడుతున్నాము. దాని మీద మాకు సూటిగా సమాధానం రావాలి తప్ప వేరే కాదు. ఈ విషయం నేనే చెప్పడం లేదు అధ్యక్షా,

2006-07 సంవత్సరానికి చెందిన కాగ్ రిపోర్టులోనే ఏపిఐఐసి సంస్థ సాఫ్ట్‌వేర్ కంపెనీలకు భూములను కేటాయించడంలో జరిపిన అవకతవకల వల్ల రూ.308 కోట్లు నష్టం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి జరిగిందని అంటూ తప్పు పట్టింది. ఇది నేను చెప్పడం లేదు. అయితే ఈ రోజు మేము అడుగుతున్నది ముఖ్యమంత్రిగారు ఏమంటున్నారంటే చాలా పద్ధతిగా పాలసీగా, ట్రాన్సపరెంట్‌గా చేశామంటున్నారు. నేను సూటిగా అడుగుతున్నాను. నాకు స్ట్రెయిట్ ఆన్సర్ కావాలి తప్ప మేము అడిగేది ఒకటి ముఖ్యమంత్రిగారు చెపుతున్న సమాధానం మరొకటి. మేము అడుగుతున్నాము -- నానక్‌రామ్‌గూడాలో మీరు 52 శాతం నాన్ ఐ.టి. కంపెనీలకు కేటాయించడం తగునా? నాన్ ఐటి కి కూడా కేటాయించవచ్చు. ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కోసం, స్టాఫ్ ఇండ్ల కోసం ఇస్తామంటున్నారు. మనం ఇన్ఫోసిస్ కంపెనీలకు 500 ఎకరాలు దాకా ఇచ్చాము. దాన్ని మేము తప్పు పట్టడం లేదు. నాన్ ఐ.టి. కంపెనీలకు, ఐ.టి. తో ఏ మాత్రం సంబంధం లేని వాటికి మీరు 52 శాతం కేటాయించారు. నాన్ ఐటి కంపెనీలకు మీరు ఇచ్చే భూమిని బహిరంగ వేలం ద్వారా అమ్మాలి కాని, ఐ.టి. కంపెనీలకు కేటాయించినట్లు తక్కువ ధరకు ఏ విధంగా కేటాయించారు అని అడుగుతున్నాను. దానికి నేను ఆధారాలతో సహా చెపుతున్నాను. ఈ రోజు New Land Laboratories అనే నాన్ ఐ.టి. కంపెనీకి ఒకే నెలలో ఎకరం 35 లక్షల రూ.ల చొప్పున ఇచ్చారు. Virtusa Software Company కి ఎకరం రూ. 60 లక్షలకు ఇచ్చారు. ఇది ట్రాన్స్‌పరంటా అని మిమ్మల్ని అడుగుతున్నాను. అంతేకాదు అధ్యక్షా, గవర్నమెంట్ ఆఫ్ ఇండియాకు చెందిన ఓ.ఎన్.జి.సి. కంపెనీకి జూన్, 12,2006వ తేదీన ఎకరం రెండు కోట్ల రూ.లకు ఇచ్చారు. అదే ఒక నాన్ ఐ.టి. కంపెనీ Portal Player India Private Limited అనే సంస్థకు ఎకరం 85 లక్షలకు ఇచ్చారు. అంటే గవర్నమెంట్ కంపెనీకి రెండు కోట్ల రూ.లకు ఇస్తారు, ఒక నాన్ ఐ.టి. కంపెనీకి 85 లక్షలకు ఇచ్చారు. ఈ విధంగా చెప్పుకుంటూ పోతే నా దగ్గర చాలా ఆధారాలున్నాయి. మేము ఎందుకు అడుగుతున్నామంటే, మీరు అనుమతి ఇస్తే చెపుతాను, ఇక్కడ చాలా మంది సభ్యులు నాన్ ఐ.టి. కంపెనీల పేర్ల మీద స్థలాలు తీసుకున్న వారు ఉన్నారు. పార్లమెంటులో కూడా ఉన్నారు. అది సభా హక్కుల ఉల్లంఘన కిందకు వస్తుంది కాబట్టి అవన్నీ ఇప్పుడు చెప్పడం లేదు. కాబట్టి మీరు ఒక హౌజ్ కమిటీ వేస్తే, బయటకు తెస్తాము, నా దగ్గర పూర్తి ఆధారాలున్నాయి. సభా సమయం చాలదు కాబట్టి, మేము ముఖ్యమంత్రిగారిని నేరుగా అడుగుతున్నాము --మీరు ఈ విధంగా హౌజ్ కమిటీలను కించపరచడం తగదు. మీరు ప్రతిపక్ష నాయకుడుగా ఉన్నప్పుడు ఎన్నోసార్లు హౌజ్ కమిటీలు వేయాలని అడిగారు. వేసారు. హౌజ్ కమిటీలు గొట్టాలకే పనికి వస్తాయని ముఖ్యమంత్రిగారు అన్నారు. ఆ వ్యాఖ్యలు ఉపసంహరించుకోవాలి. సభా సాంప్రదాయాలను మనకు మనం తగ్గించుకున్న వాళ్లమవుతాం. ముఖ్యమంత్రిగారు అంత నిస్పక్షపాతంగా, ట్రాన్సపరెంట్‌గా ఉంటే హౌజ్ కమిటీ వేయడానికి ముందుకు రావాలని మీ ద్వారా కోరుతున్నాము అధ్యక్షా.

శ్రీ చాడా వెంకటరెడ్డి : ప్రశ్న ఏమో సాఫ్ట్‌వేర్ కంపెనీలకు భూముల కేటాయింపుకు సంబంధించిన అవకతవకలు జరిగాయని, వారికి ఏ ఉద్దేశ్యంతో కేటాయించబడ్డాయో ఆ ఉద్దేశ్యం నెరవేర్చకుండా ఇతర అవసరాలకు ఉపయోగించుకుంటున్నారని, రియల్ ఎస్టేట్ వ్యాపారాలు చేస్తున్నారని రకరకాలుగా దుర్వినియోగానికి పాల్పడుతున్నారని ఇక్కడ సభ్యులు ఆందోళన చెందుతున్న పరిస్థితి ఉంది. దానికి సంబంధించి ముఖ్యమంత్రిగారు మాట్లాడుతూ, ఈ గవర్నమెంట్ వచ్చిన తర్వాత బాగా జరిగింది, బ్రహ్మాండమైన పద్ధతుల్లో -ఐ.టి. పనిచేస్తున్నదని అన్నారు. అది ఇంకా పెరగవలసిందే. రోజు రోజుకు ఇన్‌కమ్ పెరుగుతున్నది. వ్యాపారం బాగా పెరగవలసిన అవసరం ఉంది. సాఫ్ట్‌వేర్ ద్వారా ఇంకా ఉపాధి అవకాశాలు పెరగవలసిందే. అదొక భాగం. ఈ రోజు దీనికి సంబంధించి, భూములకు సంబంధించి ఏదయితే దుర్వినియోగం జరుగుతున్నదో కొన్ని కంపెనీలకు మనం కేటాయించాము. ఆ వివరాలు కూడా ఇప్పుడు గౌరవ

సభ్యులు సభ ముందు ఉంచారు. ఆ వివరాలకు సంబంధించి కూడా ఒక హౌజ్ కమిటీ వేస్తే బాగుంటుంది. అయితే హౌజ్ కమిటీలు కేవలం గొట్టాలకే వా డుకుంటున్నారు అని ముఖ్యమంత్రి స్థాయిలో ఉండి ఆ పదాన్ని వాడటం అంటే ఈ సభను మనం మనమే అగౌరవపరచుకున్నట్లు అవుతుంది. వారు ప్రతిపక్షంలో ఉన్నప్పుడు అనేకసార్లు హౌజ్ కమిటీలు వేసిన సందర్భాలు ఉన్నాయి. ఈ గవర్నమెంట్ వచ్చిన తర్వాత కూడా అనేక హౌజ్ కమిటీలు వేశారు. అవన్నీ గొట్టాల కొరకే పనిచేస్తున్నాయా? అన్నీ గొట్టాలకు పని చేయడం లేదు. ఎవరు గొట్టాల కొరకు పనిచేస్తున్నారు అనేది వేరే విషయం. మేము అనేది ఏమిటంటే, ఇప్పుడు ప్రభుత్వానికి ఎలాంటి ఇబ్బంది లేదు. మేము కేటాయించిన భూములన్నీ కూడా సద్వినియోగం అవుతున్నాయి సాఫ్ట్ వేర్ కంపెనీలు వాడుకుంటున్నాయి నాన్ ఐ.టి. కి కేటాయించినవి కూడా దుర్వినియోగం కావడం లేదు అనే అభిప్రాయం మీకు ఉంటే, హౌజ్ కమిటీ వేయడానికి ముందుకు వస్తే ప్రజలకు చెప్పుకోవడానికి అవకాశం ఉంటుంది. కాబట్టి హౌజ్ కమిటీ వేయమని మీ ద్వారా కోరుతున్నాము.

SRI AKBARUDDIN OWAISI: Hon'ble Speaker sir, the Hon'ble Chief Minister while giving his reply has stated two things. The most important point is that the lands allotted for the I.T. Companies are not being used for the I.T. Development work. But the I.T. Companies are using these lands for residential activities over there. Another interesting point is that the lands allotted to these so-called I.T. Companies are not a government lands but they belong to the Wakf Board.This matter is now sub judice and the court will decide whether it is a wakf land or a government land. In this connection, I would like to know from the Chief Minister as to who is the custodian of the wakf land? The government is the custodian of the wakf land. Who should go for the protection of the wakf land? The Advocate General should fight for the protection of the wakf land. But the Advocate General appeared in the court for the protection of the Government rights and argued that it is not a wakf land and he argued against the claim of the Wakf Board. The Hon'ble Chief Minister once said that equivalent land would be given to the Wakf Board. Now, I would like to know from the Hon'ble Chief Minister whether the government gives equivalent land to the Wakf Board only after the judgement coming in favour of Wakf Board or now itself will the government proposes to give equivalent land to the Wakf Board.

Secondly, the Hon'ble Chief Minister has mentioned that when a land is allotted for an I.T. Company, they can take it up for residential activities of I.T. demands and needs. I would like to know again from the Hon'ble Chief Minister whether all the lands allotted on the name of I.T. Companies, can they go ahead with the construction of residential buildings? Does this mean that if a land is allotted to the I.T. Company, they can take up a residential township?

Thirdly, the Hon'ble Chief Minister was saying that in S.E.Z. agreements, it was clearly stated that 50% processing, residential activity and accommodation has to be

created. I would like to know from the Hon'ble Chief Minister whether Gachibowli has been declared as I.T. Special Economic Zone? As far as my knowledge goes, it is not so far declared as S.E.Z. Then how can they violate the conditions of land allotment? The Hon'ble Chief Minister was saying that I.T. growth has risen in the state. There is no dispute about it. It has really risen and we are far ahead. But at the same time when Andhra Pradesh is going ahead, Andhra Pradesh has become number one state in India for allotting wakf lands to the I.T. Companies. And the misuse of wakf land has reached to such an extent wherein Andhra Pradesh State has allotted 11000 acres of wakf lands to the I.T. and other Companies.

Lastly, the Hon'ble Chief Minister has stated that he never knew that lands were allotted during the year 2006-07.

HON’BLE SPEAKER: Owaisi Sab, I will call you and the Hon’ble Minister for a meeting to discuss on this issue immediately.

SRI AKBARUDDIN OWAISI: The land which was given to Infosys is a wakf land, and the matter is sub judice but still the government allotted the lands to Infosys Company. The land, which was earmarked to "Emmar Hills Township" was for development of residential apartments. The Lanco is not an I.T. Company but it is a construction company. However, it is taking up construction activities. It is violating the conditions of the agreement. Sir, I would like to request you to please decide on this aspect. .On 15th February, 2007 a question (L.A.Q.) was admitted in this House, and the reply was given that the land was allotted to Lanco for I.T. Park only.

ఉ.10.10

It has been made clear that the land allotted for Lanco was for establishment of IT Parks only. Now the Hon'ble Chief Minister says that they can take up construction works also. Why is this Agreement Madam? It is wrong. Has any amendment been brought? Has there been any fresh GO issued?.

As far as the remarks on House Committee is concerned, it is very sad. Passing of such a remark by a senior Legislator that too Leader of the House and the Hon'ble Chief Minister is very sad. The House Committees play very important role. The House Committees are known as Mini Assemblies. The language used in respect of such Mini Assemblies is very bad. I, therefore, request the Hon'ble Chief Minister to withdraw those words.

However, I would like to make it clear that we don't want House Committee because the present House would be replaced after six months. What I want is that immediate action should be taken against those companies which have violated the Agreements and allotment should be cancelled and the land should be taken back.

శ్రీ జి. కిషన్ రెడ్డిః అధ్యక్షా, గాంధీ మెడికల్ కాలేజీ స్థలాన్ని, సెక్రటరియేట్ దగ్గర 6 ఎకరాలు వుంటే, అందులో వేయ్యి గజాలు సబ్ స్టేషన్ కొరకు ఇస్తామని, ఇదే అసెంబ్లీలో ఒక క్వశ్చన్‌కు సమాధానంగా రోశయ్య

గారు మంత్రిగా చెప్పారు. ఈ రోజు ఆ స్థలాన్ని కలెక్టర్ ఆఫీసుకు ఇవ్వమంటే ఇవ్వలేదు. బీసీ హాస్టల్స్‌కు గాని, యస్సీ హాస్టల్స్‌కు గాని ఆ స్థలాన్ని ఇవ్వలేదు. అది బ్యూటిపార్లర్స్‌కు, మసాజ్ సెంటర్లకు, సూపర్ బజార్లకు అమ్ముకున్నారు. ఇది అన్యాయం సార్. ప్రభుత్వానికి ఇవ్వమన్నాం. గవర్నమెంట్ స్కూల్స్‌కు గజం భూమి లేదు. ఈ రోజు హైదరాబాద్ నగర నడ్డిబొడ్డున అది గాంధీ గారి పేరుతో వున్నటువంటి భూమిని, ఈ రోజు మసాజ్ సెంటర్లకు అమ్ముకుంటోంది ప్రభుత్వం. సార్, ఆలోచన చేయండి. ఈనాడు శిధిలా వ్యవస్థలో బాల సదన్ వుంది. అనాథ అమ్మాయిల విషయంలో మీరు హాస్టల్స్‌కు విజిట్‌కు పోమ్మన్నారు. మేము యస్సీ బాల సదనం అమ్మాయిల హాస్టల్‌కు వెళ్లితే, అక్కడ ఎలుకలు, పంది కొక్కులు వున్నాయి. అక్కడ అమ్మాయిలు వుండలేని పరిస్థితిలో వుంటే, అలాంటి దానికి ల్యాండ్ ఇవ్వమంటే, ఈ రోజు హైదరాబాద్ నగర నడ్డిబొడ్డున ఆ భూమిని ఇవ్వకుండా, మీరు రియల్ ఎస్టేట్ కంపెనీలకు, బ్యూటీపార్లర్స్‌కు లేకపోతే మసాజ్ సెంటర్లకు ఈ భూములు అమ్ముకొని, ఈ రోజు మీరు ఉపన్యాసాలు ఇస్తారు. నేను ముఖ్యమంత్రి గారిని సూటిగా అడుగుతున్నాను. మేము రాకమునుపు 9 శాతం వున్నటువంటి growth, ఈ రోజు 15 శాతం అయిందని అన్నారు. నేను ఒకటే అడుగుతున్నాను. మీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఏ భూములు అయితే ఎలాట్‌మెంట్ చేశారో, ఆ భూముల్లో ప్రొడక్షన్ అయి ఈ 15 శాతం వచ్చిందా చెప్పవలసిందిగా నేను కోరుతున్నాను. లేకపోతే మీ ప్రభుత్వం రాకమునపు వున్న ఈ ప్రైవేటు స్థలాలు గాని, ఆ యొక్క కంపెనీలు వున్నటువంటి ఎగ్జిస్టింగ్ ఫ్లోర్స్ ఇచ్చినటువంటి ప్రొడక్షనా? మీరు కొత్తగా ఇచ్చినటువంటి భూములలో వచ్చిన ప్రొడక్షన్ 15 శాతం పెరిగిందా? ముఖ్యమంత్రి గారు దీని మీద వివరాలు సేకరించి చెప్పాల్సిందిగా నేను ఛాలెంజ్ వేస్తున్నాను. ఈ రోజు ప్రభుత్వానికి సంబంధించినటువంటి organisations అన్ని కూడా ఏ.పి.ఐ.ఐ.సి., అదే విధంగా టూరిజం, హుడా, హౌజింగ్ బోర్డు ఏమి చేశారు? వీటన్నింటిని కూడా రియల్ ఎస్టేట్ బ్రోకర్స్..........

మిస్టర్ స్పీకర్: కిషన్ రెడ్డి గారు మీరు దీన్ని బాగా జనరలైజ్ చేస్తున్నారు. You are generalizing the whole thing. That is enough. దీని పైన స్పెసిపిక్‌గా అడగండి.

శ్రీ జి. కిషన్ రెడ్డి: అధ్యక్షా, మీరు మసి పూసి మారేడు కాయ చేసే ప్రయత్నం చేస్తున్నారు. అధ్యక్షా, ఒక సభ నాయకుడుగా, ఈ స్థానానికి సంబంధించిన విషయం, ఈ అసెంబ్లీకి సంబంధించిన విషయం. మీరు ఈ రోజు రూలింగ్ ఇవ్వవల్సినటువంటి అవసరం వుంది. అది ఇటువంటి ఒక సభ నాయకుడే ప్రజాస్వామ్య వ్యవస్థ పట్ల, పార్లమెంట్ వ్యవస్థ పట్ల ప్రజల్లో విశ్వాసం సన్నగిల్లే విధంగా ఈ రోజు హౌజ్ కమిటీల గురించి ఆ రకంగా ఇది ఎందుకు గొట్టాలకు పనికి వస్తాయా? పబ్లిసిటీకి పనికి వస్తాయా అనడం ఎంత వరకు సమంజసంగా వుందో సభా నాయకుడే చెప్పాలి.

మిస్టర్ స్పీకర్: కిషన్ రెడ్డి గారు పూర్తి చేయండి.

శ్రీ జి. కిషన్ రెడ్డి: అధ్యక్షా, ఈ యొక్క సభను డిక్టేట్ చేయడం, ఈ యొక్క పార్లమెంట్ వ్యవస్థను ఇది ఏదో నక్సలైట్లు చెబుతున్నారు. ఇది ఏదో పార్లమెంట్ వ్యవస్థ కాదు. ఇది ★★* అని అంటున్నారు. ముఖ్యమంత్రి గారు దీనికైనా అంగీకరిస్తారా? పార్లమెంట్ వ్యవస్థ కారణంగా, ప్రజాస్వామ్య వ్యవస్థ కారణంగా మీరు ముఖ్యమంత్రి అయ్యారు. మీరు అధికారంలోకి వచ్చారు. ఈ రోజు పదవిలో వున్నారు. ఆ

* Expunged as ordered by the Chair

రకమైనటువంటి వ్యవస్థను మీరు ఈ రోజు అవమానం చేయడం ఎంత వరకు న్యాయం? ఈ రోజు స్పీకర్‌గా మీరు చెప్పవలసిన అవసరం వుంది. ఈ రోజు ఈ పార్లమెంట్ వ్యవస్థలో బషీర్‌బాగ్‌లో జరిగినటువంటి ఉద్యమాన్ని అమృత్‌సర్‌లోని జిలియన వాలా బాగ్ ఉదంతంతో పోల్చి ప్రభుత్వ ధనంతో మీరు ఈ రోజు ఇటువంటి ప్రకటనలు ఇస్తారా? ఎంత సిగ్గు చేటు ఇది? ప్రభుత్వ ధనంతో ప్రజాస్వామ్య వ్యవస్థలో ఉద్యమం చేస్తే దానికి బ్రిటిష్ వాళ్లతో .....

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడుః అధ్యక్షా, మీరు కూడా నాకు 5 నిమిషాల టైమ్ ఇవ్వాలి. ఎందుకంటే అధ్యక్షా, ఒక ముఖ్యమంత్రి వాళ్ల ప్రభుత్వం ఏదైనా సాధించి చెప్పుకుంటే నాకు ఏమి అభ్యంతరం లేదు. కాని ఇంకొక్క ప్రభుత్వం లేకపోతే గత ప్రభుత్వాన్ని విమర్శించేటప్పుడు హౌజ్‌లో వున్నాము. కాబట్టి మాకు కూడా అవకాశం ఇవ్వాలి. ఈ రోజు రాష్ట్రంలో మొట్టమొదటి సారిగా ఐటీ విషయం ఆలోచిస్తే ఈ ముఖ్యమంత్రి గారు ఐటీ గురించి మాట్లాడుతున్నారు. ఈ దేశములో ఐటీ వల్ల ఉద్యోగాలు వస్తాయని ప్రపంచానికి మొత్తం చాటి చెప్పింది ఇండియాలో ఐటీ ఫంక్షన్‌లో బ్రహ్మాండంగా పని చేస్తారని ప్రపంచం మొత్తం చాటి చెప్పింది బిల్‌గేట్స్ అధ్యక్షా, ప్రపంచములోనే మీరు చూస్తే, బిల్‌గేట్స్‌ని మీరు చూసినప్పుడు అమెరికాలో యల్‌ఆర్‌టి టౌన్‌లో ఆయన ఆఫీసు వుంటే, ఫస్టు టైమ్ ప్రపంచములోనే ఎక్కడైన బయటకు వచ్చాడంటే హైదరాబాదుకు తీసుకొని వచ్చిన ఘనత తెలుగు దేశం పార్టీది. 30 ఎకరాలు ఇచ్చాము. ఈ రోజు ముఖ్యమంత్రి గారు మాట్లాడుతున్నారు. ఏదో మరి తెలియనట్లు అని ఆయనకే తెలిసినట్లు బ్రహ్మాండంగా మాట్లాడుతున్నారు. మంత్రి గారు కూడా ఎన్నో చెప్పారు. ఇదే అగ్రిమెంట్‌లో మీరు ఒకసారి ఇన్ఫోసిస్ అగ్రిమెంట్ ప్రకారం 30 ఎకరాలు 25,000 మందికి ఉద్యోగాలు ఇవ్వాలి. 25,000 మందిలో ఇప్పుడు మీరు చెప్పుతూ 10,000 మందికి ఉద్యోగాలు ఇచ్చామనన్నారు. ఇంకా 15,000 మందికి ఉద్యోగాలు ఇవ్వాలి. ఈ రోజు మీరు 447 ఎకరాలు ఇచ్చారు. మీరు ఎవరికి చెబుతున్నారని అంటున్నాను. ఆ రోజు ఎకరం భూమి విలువ లక్ష రూపాయలు, రెండు లక్షల రూపాయలు. ఈ రోజు ఎకరం భూమి విలువ 10 కోట్లు, 20 కోట్లు, 30 కోట్ల రూపాయలు. ఆ విధంగా మీరు ఈ రోజు చూస్తే ఇంతకు ముందు చాలా మంది అడిగారు. ఆ రోజు హైదరాబాదులో ఏదో వీరే చేసినట్లు, మొత్తం వీరి వల్ల అభివృద్ధి అయినట్లు చెబుతున్నారు. ఇంటర్నేషనల్ ఎయిర్ పోర్టు తెచ్చింది తెలుగు దేశం పార్టీ. సైబరాబాద్ కట్టించింది తెలుగు దేశం పార్టీ. ఈ బయోటెక్నాలజీ తెచ్చింది తెలుగు దేశం పార్టీ. మెట్రో కూడా ఎప్పుడో ఆ రోజు ఇన్‌క్లూడ్ చేయాలంటే, ఇప్పుడు మీరు ఆ క్రెడిట్ తీసుకునే పరిస్థితికి వచ్చారు. హైదరాబాదులో ముఖ్యమంత్రి గారు నేను ఈ రోజు చెప్పనక్కర లేదు. హైదరాబాదులో ఐటీకి ఉద్యోగాలు వచ్చాయంటే అది తెలుగు దేశం పార్టీ వల్ల వచ్చిందని ప్రపంచం చెప్పగలుగుతారు. మీరు చెప్పలేకపోవచ్చు. కాని, మామూలుగా చదువుకునే ఒక కుర్రవాడిని అడుగు చెప్పుతారు. నేను అమెరికాకు పోయి పని చేస్తున్న ఆ కుర్రాళ్లను అడిగితే వాళ్లు చెప్పుతారు. నేను మాట్లాడడం లేదు. అధ్యక్షా, ఇచ్చిన ఇష్యూ అంత మీరు చూస్తే ఆయన ఏదో పెద్ద డిస్కవర్ చేశాడు. ఐటీ పార్క్‌లు కట్టుకొనక మునుపు ఐటీ పార్క్‌లు ఆంధ్రప్రదేశ్‌కు 9 శాతం వస్తే, ఆయన వచ్చిన తర్వాత ఐటీ పార్క్‌లు పెట్టి processing and non processing కొత్తగా తీసుకొని వచ్చారంటే అంతకు మునుపు ఐటీ పార్క్‌లకు బ్రహ్మాండంగా వచ్చి ఉద్యోగాలు అన్ని కూడా ఎకరానికి ఇంత అని ఇచ్చాం. ఈ రోజు రియల్ ఎస్టేట్ వ్యాపారం తయారు చేపించారు. so called అన్ని కంపెనీలు కూడా రియల్ ఎస్టేట్ వ్యాపారం చేసుకోవడానికి ఐటీ పేరుతో మీరు ఈ రోజు ఐటీ పార్క్‌లను ఎస్టాబిలిష్ చేశారు. లక్ష కోట్ల రూపాయల విలువ చేసే ఆస్తులు నేను అడుగుతున్నాను. మీరు గొప్పలు చెప్పుకున్నారు. మీరు ఇచ్చిన ఐటీ కంపెనీలలో మీరు ఇచ్చిన ల్యాండ్‌లో ఈ 4 సంవత్సరాలలో ఎన్ని వేల ఉద్యోగాలు వచ్చాయో చెప్పండి. ముఖ్యమంత్రి గారు ఒక ఉద్యోగం రాలేదు.

ఏదో మీరు ప్రమోట్ చేశామని, ఇంజనీరింగ్ కాలేజీలు మీరు ఇవ్వ లేదు. నేను ఇస్తానంటే అడ్డు వచ్చారు. కాని, నేను ఆ రోజు ఇచ్చాను. ఆ విధంగా ఐటీ ఉద్యోగాలు వచ్చాయి తప్ప, ఇది ఏదో మా గొప్ప తనం. మేము ఏదో బ్రహ్మాండంగా ప్రమోట్ చేసుకుంటున్నాము అని చెప్పారు. ఈ రోజు వీరు చెప్పిన దాని ప్రకారం చూస్తే 14 శాతం కాదు, ఇంకా ఎక్కువ వస్తాయని చెప్పాం. అమెరికాలో ప్రతి ఒక్క నలుగురికి ఒకరో, ఇద్దరో ఇండియా నుంచి పోయినటువంటి వాళ్లు ఐటీ ప్రొఫెషనల్స్‌గా వున్నారు. ఆ ఒకరి, ఇద్దరిలో 33 శాతం, 40 శాతం ఆంధ్రప్రదేశ్ నుంచి పోయిన ఐటీ ప్రొఫెషనల్స్ వున్నారు తప్ప, ఇంక్కొకటి కాదు.
ఉ. 10.20

ఇది అంతా మేము సాధించాము, నా వల్లఅని కాదు. ఇక్కడ కాదు. బెంగుళూరులో మన వారు పని చేస్తున్నారు. అన్ని పట్టణాల్లో పని చేస్తున్నారు. ప్రపంచం మొత్తం పని చేస్తున్నారు. వారి వల్ల రాలేదు కానీ, ఒక చెట్టు పెట్టినప్పుడు, విత్తనం వేసినప్పుడు, చె ట్టు పండ్లను ఇస్తే, ఆ పండ్లు మీరు అనుభవించి, దుర్వినియోగం చేస్తున్నారు తప్ప మరొకటి కాదు. రాష్ట్రాన్ని దోచుకునే పని తప్ప ఇంకొకటి కాదు. మేము ఆ విషయాలు అడుగుతున్నాము. ఈ రోజు కష్ట పడ్డారు. ఎదో ఫైల్స్‌మోసినట్లు ప్రపంచం అంతా తిరిగినట్లు వీరి కష్టంతో ఐ.టి వచ్చినట్లు మాట్లాడుతున్నారు. ఇవన్నీ ఎక్కడ నుండి వచ్చాయి అధ్యక్షా? ఈ రోజు గొప్పలు చెప్పుకుంటున్నారు. ఐ.టిలో వారు ఇచ్చిన కంపెనీలు చూస్తే, ఒక్క కంపెనీ కూడా ఇంతవరకూ పనులు ప్రారంభించలేదు. ఉదాహరణకు____Tata Consultancy is yet to start construction. J.T. Technologies is yet to start construction. You name any company. అన్ని కంపెనీలు కన్‌స్ట్రక్షన్ ఇంకా ప్రారంభించవలసిన అవసరం ఉంది. నాలుగున్నర సంవత్సరాలు అయింది. వారు ఇచ్చిన ల్యాండ్‌లో మాత్రం బ్రహ్మాండంగా రియల్ ఎస్టేట్ వల్ల డబ్బులు మాత్రం వచ్చాయి. విపరీతంగా ముందుకు పోతున్నారు. ఎస్.ఇ.జడ్., గురించి పొగుడుతున్నారు. నేను ఏదో లెటర్ వ్రాసానంటూ, అది ఆదర్శంగా తీసికొని ఎస్.ఇ.జడ్ ఇచ్చానని అన్నారు. ఒకటా, రెండా అధ్యక్షా, ఆయన ఇచ్చింది, మొత్తం చూస్తే 94 ఎస్.ఇ.జడ్‌లు ఇచ్చారు. ఒక ఎకరం రు.20 లక్షలు, రు.30 లక్షలు ఉంటే, ఆయన రు.1.00 లక్షకి ఇచ్చారు. రైతుకు రు.15 లక్షల వరకూ నష్టం చేకూరింది. వారికి మాత్రం కమీషన్, ముడుపులు వచ్చాయి. కేంద్రంలో 1 ఎకరానికి రు.25.00 లక్షల వరకూ ఎస్.ఇ.జడ్‌కి తీసుకొని వీరు అక్కడ అమ్ముకునే పరిస్థితి వచ్చింది. ఈ రోజు రైతు ఎందుకు ఈ బాధలు పడుతున్నాడు. ఎందుకు వీరి ల్యాండ్ తీసుకొని ఇలా చేస్తున్నారు. పశ్చిమ బెంగాల్‌లో చూస్తే, ఎంత గొడవ అయిందో తెలిసింది. కొన్ని వేల ఎకరాలు వీరు మాట్లాడుతున్నారు. నెల్లూరు నుండి శ్రీకాకుళంలోని ఇచ్ఛాపురం వరకూ మొత్తం చూస్తే తడ నుండి ఇచ్ఛాపురం వరకూ ఒక ఫిషర్‌మెన్ అక్కడ ఉండడానికి వీలు లేదు. రైతులు ఎవరు ఉన్నారో, ఆ సముద్రం ప్రక్కన ఉంటే ఆ భూములన్నీ వీరు లాక్కోవాలి. కాకినాడ నుండి విశాఖపట్టణం వరకూ అంతే. ఈ రోజు హైదరాబాద్‌లో ఐ.టిలు వచ్చాయి. రైతుల ల్యాండ్ అప్పుడు మేము తీసుకోలేదు. ఆ రోజు ప్రభుత్వ ల్యాండ్‌లో ఐ.టి పార్క్‌లు పెడితే ప్రక్కనే రియల్ ఎస్టేట్ డెవలప్ అయింది. ఆస్థుల విలువలు పెరిగాయి. ఇదే హైదరాబాద్‌లో హైటెక్ సిటి వద్ద రు.1.00 లక్ష ఎకరం కూడా లేదు. అటువంటిది రు.30 కోట్ల వరకూ ల్యాండ్ విలువ పెరిగింది. ల్యాండ్ విలువ అలా పెరిగింది. రైతులకు ల్యాండ్ విలువ పెంచాము. కాకినాడ నుండి విశాఖపట్టణం వరకు చూస్తే, ఆనాడు తెలుగుదేశం పార్టీ ఆలోచించింది, నేషనల్ హైవేకి ప్యారలల్‌గా ఒక రోడ్డు వేయాలనుకున్నాము. అలా అలా ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ క్రి యేట్ చేస్తే కంపెనీలు ల్యాండ్ కొంటాయని అనుకుంటే, ఈ ముఖ్యమంత్రిగారు ఓ.ఎన్.జి.సి,కి ఇచ్చిన ల్యాండ్, ఆయన ఇష్ట ప్రకారంగా ఇచ్చుకుంటారు. పెట్రో కారిడార్ పెడతారు. 40,000 ఎకరాలు కెమికల్ కారిడార్‌కు పెడతారు. ఎకరం రు.50 లక్షలు, ఒక కోటి రూపాయలు ఉంటే ఒక లక్ష రూపాయలకే ల్యాండ్ అక్విజిషన్ చేస్తారు.

ఇవ్వకపోతే వారిని బెదిరించి జైళ్లలో పెడతామంటున్నారు. ఇది ఎక్కిడి అన్యాయం? వీరి ఇష్ట ప్రకారంగా జరిగింది జరిగినట్లు, లేకుంటే లేదు. ఈ హైదరాబాదులో పేదవారికి రెండు ఎకరాల అసైన్డ్ ల్యాండ్ ఎస్.సిలకు ఇస్తే, ఆ రెండు ఎకరాలు ఈయన తీసుకొని హోటెల్‌కి, ఐటి కంపెనీలకు ఇస్తారు. సిగ్గు పడవలసిన పని లేదా? ఎవరు ఈ అధికారం ఇచ్చారు? మేము అందుకే అడుగుతున్నాము. ఇంత దారుణం జరుగుతోంది. వీరి పార్టీ లీడర్, పార్టీ అధ్యక్షురాలు మేము ఎక్కడా కూడా ఐ.టి కంపెనీలకు వెట్ ల్యాండ్ ఇవ్వడం లేదన్నారు. ఇరిగేటెడ్ ల్యాండ్ ఇవ్వలేదన్నారు. ఆమె స్పష్టంగా చెబుతోంది. వ్యవసాయం చేసే ల్యాండ్ కూడా ఇవ్వలేదు. బ్యారన్ ల్యాండ్ ఇచ్చామని అంటున్నారు. ఈ రోజు వీరు ఇచ్చిన భూమిలో రెండు పంటలు పండుతున్నాయి. ఇరిగేషన్ ఉంది. అటువంటి భూమిని ఎదిరించి, దబాయించి అవసరం అయితే ఎవిక్ట్ చేయించి వారు డబ్బు తీసుకోకపోతే ఎదురుగా త్రెటెన్ చేసి తీసుకోవడం జరిగింది. కాకినాడ దగ్గర జైలుకు కూడా పంపించారు. ఊరూరా తిరగబడ్డారు. కొన్ని చోట్ల వీరి మనుషులు వచ్చి వారిని కట్టేస్తామని చెప్పే పరిస్థితి వచ్చింది. గదులలో పెట్టారు. ఇప్పుడు వారు మాట్లాడుతున్నారు. మాకూ ఏమీ అవసరం లేదు.ఒక ఐ.టి పార్క్ పెడితే మరొకటి పెడితే ప్రజలకు లాభం కలగాలి. కానీ ఆ లాభం వారికి కలిగింది. ముడుపులు వారికి వస్తున్నాయి. వీరి ప్రభుత్వానికి వస్తున్నాయి. రైతుల పొట్ట కొడుతున్నారు. దానిని మేము అపోజ్ చేస్తున్నాము. ఆ విషయాన్ని బాధతో నేను చెబుతున్నాను. మేము అందరం, ఐ.టి కంపెనీఅని అంటే మాకు నేర్పుతున్నారు. మాకు నేర్పిస్తూ హౌజ్ కమిటి అంటే ఆ గొట్టాల దగ్గర పోతారు, వీరు ఏదో మాట్లాడతారు, పబ్లిసిటి కోసం వస్తారని అంటే, మేము పబ్లిసిటీకి ఉన్నాము. వారు మాత్రం బ్రహ్మాండంగా పనిచేయడానికి ఉన్నారు. బాధ పడుతూ చెబుతున్నాము. ఒక్క రోజులో వీరు ఇచ్చిన పేపర్ అడ్వర్‌టైజ్‌మెంట్ చూసినట్లయితే రు.1.50 లక్షలు ఉంది. అంత ఇచ్చారు. అంటే అడ్వర్‌టైజ్‌మెంట్ కోసం పబ్లిసిటి కోసం వీరు బ్రతుకుతున్నారు. మేము కాదు. ఒక పూర్తి పేజి ఇచ్చారు. ఈ అధికారం ఎవరిచ్చారని బాధ కలుగుతోంది. అక్కడ ఆయన నవ్వుతున్నారు. ( ముఖ్యమంత్రి) చివరకు ఆయన పెట్టుకున్న పేపర్‌కి 6 నెలల ఎక్స్టెంషన్ ఇచ్చుకుని దానికి కూడా కోట్లాది రూపాయల అడ్వర్‌టైజ్‌మెంట్ ఇచ్చుకున్నారు. మాకు అడ్వర్‌టైజ్‌మెంట్ అవసరం లేదు. మేము పని చేస్తున్నాము. పేద వారి కోసం పని చేస్తున్నాము. ఆ రోజు పేపర్లో వీరు పెట్టుకున్నారు. వీరికి అడ్వర్‌టైజ్‌మెంట్ ఇవ్వలేదని ఒక పేపర్‌ను అవినీతితో పెట్టుకున్నారు, ఒక ఛానల్ పెట్టుకున్నారు. ఎక్కడ నుండి డబ్బులు వచ్చాయండీ? ఈ ఐ.టి కంపెనీల పేరుతో రియల్ ఎస్టేట్‌కి ఇచ్చి ఆ డబ్బులు దోచుకుని వారు చేసుకుంటున్నారు తప్ప మరొకటి కాదు. ఈ రోజు వక్ఫ్ బోర్డ్ గురించి మాట్లాడారు. ఓవైసీ అడిగితే, ఎప్పుడు కోర్ట్‌లో వస్తే అప్పుడు కావాలంటే మీకు ల్యాండ్ ఇస్తామంటున్నారు. ఏమి అంత మమకారం వారికి. ఆ రోజు అగ్రిమెంట్ ఏముంది? అందులో ఏమి కండీషన్ మాట్లాడారు. ఒరిజినల్ అగ్రిమెంట్ ప్రకారంగా ఫాలో అయ్యారా, మీరు ఫాలో అయి ఉంటే, నేను నా శాసన సభ్యత్వానికి రాజీనామా చేస్తాను. లేదంటే ముఖ్యమంత్రి వారు చేస్తారాఅని అడుగుతున్నాను. ఎందుకు అంత మమకారం, వారి ఎం.పి కంపెనీ కాబట్టి ఏ లాలూచీ లేకుండా చేశారా? అధికార దుర్వినియోగం కాదా? వారి ఎం.పి కంపెనీకి వక్ఫ్ బోర్డ్ ల్యాండ్ ఇస్తే, కోర్ట్‌లో స్టే ఇస్తే, దానిని వెకేట్ చేయించి అడుగడుగునా వాయిలేట్ చేసారు. అధికార దుర్వినియోగం జరిగింది. ఇది వారి ఆధ్వర్యంలో జరిగింది. మేము బాధపడుతున్నాము. వక్ఫ్ బోర్డ్ ల్యాండ్అని ఒకప్పుడు తెలయకుండా చేశామన్నారు. వీరి ప్రభుత్వం వచ్చిన తరువాత నోటిఫికేషన్ వచ్చింది. తరువాత వీరు ఏ మాత్రమూ సిగ్గు పడకుండా కోర్ట్‌కి వక్ఫ్ బోర్డ్‌కి వ్యతిరేకంగా పోతారా? ఓవైసిగారు చెప్పాలి. వక్ఫ్ బోర్డ్‌కి వ్యతిరేకంగా ప్రభుత్వం పోతుందా, వక్ఫ్ బోర్డ్ ప్రైవేట్ ఆస్థా? ప్రభుత్వం కాదా? ప్రభుత్వం కస్టోడియన్ కాదా? వక్ఫ్‌బోర్డ్‌కి ఎందుకు ఇవ్వరాదు? విజయవాడలో వక్ఫ్ బోర్డ్ ల్యాండ్ పోతే ఇదే ముఖ్యమంత్రి మీద మేము పోరాడితే, వీరు లాలూచిపడి సుప్రీం కోర్ట్‌కి అపీల్ చేసి వారి పేరు పెట్టుకునే పరిస్థతికి వచ్చారు. వారి క్రింద ఉంది. ఈ రోజు

అన్ని ప్రూవ్ చేస్తాము. ఇవన్నీ వారు మన దగ్గర ఇక్కడ మాట్లాడడం, ప్రైవేట్ వారిని కోర్ట్‌కు పొమ్మనడం, కోర్ట్‌లో సపోర్ట్ చేయడం, కోర్ట్‌లో లాలూచి పడడం అన్నీ చేశారు. అందుకు నేను ఒకటే అడుగుతున్నాను. మొత్తం ఎస్.ఇ.జడ్.,లు అన్నీ రెవ్యూ చేయాలి. సమీక్ష చేయాలి. దీని వల్ల ఈ ముఖ్యమంత్రికి లాభం, కేంద్రంలో ఉండే కాంగ్రెస్ ప్రభుత్వానికి లాభం తప్ప మరేమీ కాదు. రైతుల పొట్ట కొట్టారు. ఎస్.ఇ.జడ్.,లు కాదు. స్పెషల్ ఎక్స్‌ప్లాయిటేషన్ జోన్స్. చాలా స్పష్టంగా చెప్పాము. ఆల్ ఇండియా లెవెల్‌లో అందరూ చెబుతున్నారు. వీరు మాత్రం ఆనందంగా ముందుకు పోతున్నారు. 40,000 ఎకరాలు పెట్రో కారిడార్‌కి, 30,000 ఎకరాలు కెమికల్ కారిడార్‌కి ఇస్తారా? ఇలా రైతు తరతరాలుగా ఉన్నా కూడా వారంతా ఇక్కడ ఉండవలసిన పని లేదా? ఈ ఎస్ఇజడ్ పరిస్థితి ఇలా ఉంది. వారు అక్కడ 10 ఎకరాల భూమి పెట్టుకొని వీరు ఎక్వైర్ చేసుకున్న తరువాత ఆ ప్రాంతంలో ఒక్క హౌజ్ సైట్ వచ్చే పరిస్థితి లేదు. ఎక్స్‌ప్లాయిట్ చేసి దారుణంగా చేసి రైతులు ఎవరూ ఎదురుమాట్లాడలేకపోతున్నారు. ఇంకొకటి కాదు. ఇవన్నీ చూసిన తరువాత నేను ఒకటే అడుగుతున్నాను. చాలా బ్రహ్మాండంగా చేసామంటున్నారు. మేము అన్ని పార్టీలు అడుగుతున్నాము. హౌజ్ కమిటిని వేయమంటున్నాము. ఐ.టి.పార్క్ కాదు. ఐ.టికి ఇచ్చింది కాదు. ఎస్.ఇ.జడ్‌లకు ఇచ్చింది ఇవ్వమనండి. రియల్ ఎస్టేట్‌కి ఇచ్చింది ఇవ్వమనండి, తమ దృష్టికి తెస్తాము. ముఖ్యమంత్రిగారు ఇష్టం వచ్చినట్లు మాట్లాడడానికి ఈ సభ లేదు. తమరు మా కస్టోడియన్. అధ్యక్షులు ఆయన కాదు. తమరు. హౌజ్ కమిటి వృధా అనే విధంగా హజ్ కమిటిని కించపరచే విధంగా ముఖ్యమంత్రిగారు మాట్లాడుతున్నారు. భేషరతుగా ఆయన క్షమాపణ చెప్పాలి. లేకుంటే తమరు ఒక రూలింగ్ ఇవ్వాలి. ఇది మంచిది కాదు. ఏది ఏమి జరిగినా, నా ఇష్టప్రకారంగా చేస్తానని ముఖ్యమంత్రిగారు అనుకుంటారు.

ఉ. 10.30

మందబలం చాలదు. ప్రజా బలం కావాలి. ఈ హౌస్‌లో మేమడుగుతున్నాము. ప్రజలు మొత్తం వాచ్ చేస్తున్నారు. ఆయన అనుకుంటున్నారు. నేను ముషారఫ్ అనుకుంటున్నారు. పాకిస్తాన్‌లో ముషారఫ్ పరిస్థితి ఏమిటివాళ? నియంతలుప్రపంచంలో ఎక్కడ కూడా ప్రజాస్వామ్యంలో మనుగడ సాగించలేదు. అది లేకుండా ఇది జరగదు. మీరు అధికారంలో వుండొచ్చు. కాని మీరు ఏమీ చేయలేరని తెలియజేస్తున్నాను.

(తెలుగుదేశం పక్షం వైపు నుంచి హర్షధ్వానాలు)

శ్రీ కె.రోశయ్య: అధ్యక్షా, జనరల్‌గా ఇది ఒక క్వశ్చన్ మీద ప్రారంభమైంది.(తెలుగుదేశం సభ్యులనుద్దేశించి ) మీ నాయకుడు ఏది మాట్లాడినా మేం సావధానంగా వింటున్నాము. మీరు చూడటం లేదా? లేక మీ చూపేమైనా మందగించిందా లేక మీ చెవులకేమైనా వినికిడి శబ్దం తగ్గిపోయిందేమో ఆలోచించండి. క్వశ్చనవర్‌లో క్వశ్చన్‌కే పరిమితం కావాలి. ఒక ప్రధానమైన ప్రశ్న అయితే తమరు ఒకరికి బదులు నలుగురికి కూడా ఉప ప్రశ్నలు వేయటానికి అవకాశమిస్తారు.

(శ్రీ కె.అచ్చన్నాయుడు గారినుంచి అంతరాయం )

శ్రీకె.రోశయ్య: అధ్యక్షా, నేను మీ ద్వారా అచ్చన్నాయుడు గారికి మనవి చేసేది ఒకటే. రాను రాను మీరేమీ మాట్లాడరు. అబ్బే మీరెప్పుడు తప్పు మాట్లాడారు? మీకున్న అలవాటేమిటంటే ఈ వైపు నుంచి ఎవరైనా మాట్లాడుతుంటే రన్నింగ్ కామెంటరీ చేయటం మీ అలవాటు. అది మీ విజ్ఞతకే వదిలేస్తున్నాను. అది వదిలేసుకుంటే పైకొస్తారు. మీ అన్నయ్య స్థాయికొస్తారు. అంతేకాని ఇక్కణ్ణుంచి మండల స్థాయికెళ్లే ప్రయత్నం చేయబాకండి. అధ్యక్షా, ఇది ప్రశ్నమీద ప్రారభమైంది. ముఖ్యమంత్రి గారు మాట్లాడుతూ ప్రశ్నకు సమాధానం కొంచెం వివరంగా ఇస్తూ ఒకటి రెండు విషయాలు అదనంగా మాట్లాడారు. దానిని ఆసరాగా

తీసు కొని ప్రతిపక్షనాయకులు ఇక్కడ మనం మొట్టమెదట్లో రైతాంగ సమస్యలు, ఎరువుల కొరత వంటి విషయరాలను చర్చిచాలనుకున్నాము కాబట్టి అవన్నీ లేకుండా చేసేందుకు ఈ అవకాశాన్ని ఉపయోగించుకొని చేస్తున్నారు. మీరు చేసిందేమిటి? వారు వంద సమస్యలు ప్రస్తావించారు. వారు అన్నీ మాట్లాడారు. ముఖ్యమంత్రి గారిని ఏకవాక్యంగా మాట్లాడారు. అది నేను తప్పు పట్టటం లేదు. అది మీ ఇష్టం. మీకు వున్న పద్ధతి అది. నేను మాత్రం మిమ్మల్ని గౌరవప్రదంగా ఒకటే అడుగుతున్నాను. మీరు ఐఎమ్‌జి భారత్ అనే సంస్థకు ఎకరం రు. 50 వేల చొప్పున 900 ఎకరాలు ఇచ్చారు. అది మీరు ఎట్లా ఇచ్చారు? మీరు అధికారంలో ముఖ్యమంత్రిగా వున్నప్పుడు ఇచ్చారా? రెండవ అంశమేమంటే దాని మీద వివాదమొస్తే లండనర్ కోర్టుకు వెళ్లాలనే కండిషన్‌ను ఎవరు అంగీకరించారు? ఎట్లా అంగీకరించారు? మీరు కేర్ టేకర్ గవర్నమెంటుగా వుండి ఎకరం పాతిక వేల చొప్పున భూములు పంచిపెట్టి ఏడు స్టేడియంలకు ఉచితంగా వాటర్ ఇచ్చి, ఉచితంగా విద్యుత్ ఇచ్చి, గచ్చిబౌలి కాంప్లెక్స్ అన్నీ మీరు వాడుకోండని సంవత్సరానికి రెండున్నర కోట్లు మెయింటెనెన్స్ క్రింద ఇచ్చారంటే ఎంత దారుణం? మొత్తం నాలుగేళ్లలో మీదృష్టిలో తప్పులు జరిగాయనుకున్నా అవన్నీ కూడా కలిపితే మీఐ ఎమ్‌జి భారత్ అంశలో 1/4వ వంతు వుండదు. అవినీతి అంటే అవినీతికి మారు పేరు ఎవరో తెలియదనుకోకండి. దయచేసి చర్చను ఈ విధంగా తీసుకురావటం సమంజసం కాదు. ముఖ్యమంత్రి గారు చేసిన విమర్శలన్నింటిని కూడా మీరు ప్రస్తావించారు. వివాదమొస్తే లండన్ కోర్టుకు వెళ్లాలన్న కండిషన్‌కు ఎందుకు అంగీకరించారో చెప్పండి. ఐఎమ్‌జి భారత్ వాళ్లు నలుగురు స్పోర్ట్స్‌మెన్‌ను తయారు చేయటానికి మీరు 900 ఎకరాల భూమిఇచ్చి , దానిపై వివాదమొస్తే లండన్ కోర్టుకి వెళ్లాలని ఎందుకు అంగీకరించారోచెప్పండి.

శ్రీ ఆర్.దామోదర్ రెడ్డిః అధ్యక్షా, గౌరవ సభ్యులు అడిగిన ప్రశ్న వేరు. వారు లేవనెత్తుతున్న అంశాలు వేరు. వారడిగిన ప్రశ్న ఏమంటే.......... రాష్ట్రంలోని సాఫ్ట్‌వేర్ కంపెనీలకు కేటాయించిన భూమి విస్తీర్ణ మెంత, సంవత్సరం వారీగా వివరాలు తెలియజేస్తారా అని అడిగారు. దానికి సమాధానంగా 1320 ఎకరాల భూమిని కేటాయించడం జరిగిందన్నాను. 1996లో పది ఎకరాల 44 సెంట్లు,1997లో ఒక ఎకరం 50 సెంట్లు అని చెప్పాను.

(తెలుగు దేశం సభ్యుల నుంచి అంతరాయం )

మిస్టర్ స్పీకర్ః లెట్ హిం కంప్లీట్...... ప్రశ్నకు ప్రశ్నసమాధానం కాదు.

(ఈ దశలో కొంతమంది తెలుగుదేశం గౌరవ సభ్యులు పోడియం దగ్గరకు వెళ్లారు.)

చంద్రబాబు నాయుడు గారు మాట్లాడుతూ అనేక అంశాలు రెయిజ్ చేశారు. దానిపై ఐటి మినిస్టర్ గారు సమాధానం చెబుతున్నారు.

(పోడియం వద్దనున్నతెలుగుదేశం గౌరవ సభ్యులచే తీవ్ర అంతరాయం )

మినిస్టర్ గారూ, ఒక్క నిమిషం ఆగండి. (ఈ సందర్భంగా మినిస్టర్ గారు తన సమాధానం ఆపివేసి కూర్చున్నారు.)

ఇప్పుడు ఈ అంశం పై అనేక ఇష్యూస్‌వచ్చాయి. వారు మాట్లాడారు. వీరు మాట్లాడారు. వారు మాట్లాడుతూ అనేక అంశాలు లేవనెత్తారు. దానికి మంత్రి గారు సమాధానం చెబుతున్నారు. వారి సమాధానం

పూర్తి చేయనివ్వండి. వారు  మాట్లాడిన తరువాత  మీకు అవకాశమిస్తాను.   దయచేసి వెళ్లిపోండి. (ఈ దశలో తెలుగుదేశం సభ్యులు పోడియం విడిచి వెళ్లిపోయారు. )

శ్రీ ఆర్ దామోదర్‌రెడ్డిః  సర్, గౌరవ సభ్యులు అడిగిన ప్రశ్న వేరు. ఈ రోజు చర్చ చేస్తున్నది వేరు. వారడిగిన ప్రశ్న   రాష్ట్రంలోని సాఫ్ట్‌వేర్ కంపెనీలకు కేటాయించిన భూమి విస్తీర్ణమెంత, సంవత్సరం వారీగా వివరాలు తెలియజేస్తారా అంటే దానికి జవాబుగా రాష్ట్రంలో ఇప్పటివరకు సాఫ్ట్‌వేర్ కంపెనీలకు సుమారు 1320 ఎకరాల భూమిని కేటాయించామని, సంవత్సరం వారీగా వివరాలు దిగువ పేర్కొన్నట్లు 1996లో  10 ఎకరాల 40 సెంట్లు, 1996లో  1 ఎకరం 50 సెంట్ల చొప్పున ఇచ్చినట్లు వివరాలు  ఇచ్చాము.  నిబంధనల ప్రకారం ఆ కంపెనీలు వాటి పనులను ఎప్పటికి పూర్తి చేయాల్సి వుంటుందన్న ప్రశ్నకు  పనులను పూర్తి చేసేకాల వ్యవధి కేటాయింపు షరతులపై ఆధారపడి వుంటుందని సమాధానం చెప్పాను. సాధారణంగా నిర్మాణం పనిని పూర్తి చేయటానికి 18 నెలల సమయాన్ని ఇవ్వటం జరుగుతుందని, అంగీకరించిన ఉపాధిని కల్పించడం వంటి కేటాయింపు నిబంధనలను పాటించడానికి మూడు సంవత్సరాల సమయం ఇవ్వడం జరుగుతుందన్నాను. ఎపిఐఐసి/హుడా వంటి కేటాయింపు సంస్థలు నిర్దిష్టపరచిన అన్ని నియమనిబంధనలను పాటించిన తరువాత మాత్రమే విక్రయ దస్తావేజును వ్రాసుకోవడం జరుగుతుందన్నాను. నిబంధనలను పాటించని కంపెనీల సంఖ్య ఎంత, అట్టికంపెనీల వివరాలేమిటి, అట్టికంపెనీలకు భూమి కేటాయింపు రద్దు చేస్తుందా అన్న ప్రశ్నకు జవాబుగా కేటాయింపు నిబంధనలు పాటించనందుకు మెసర్స్ విజెఐఎల్ విషయంలో కేటాయిపును రద్దు చేసినట్లు చెప్పాను.  34 -  జి చట్టాన్ని ఉల్లంఘిస్తూ ఎన్ని కంపెనీలకు భూమిని కేటాయించారు, అందుకు గల కారణాలేమిటన్నప్రశ్నకు      34 - జి  ఖండాన్ని సడలిస్తూ రంగారెడ్డి జిల్లాలో  విప్రో, టిసిఎస్, ఇన్‌ఫోసిస్, ఇన్‌ఫోటెక్ ఎంటర్‌ప్రైజెస్, జన్‌ప్యాక్ట్, విజువల్ సాఫ్ట్, కాగ్నిజంట్, అనంత్ టెక్నాలజీస్  కంపెనీలకు  రంగారెడ్డి జిల్లాలో  భూములను కేటాయించడమైందని చెప్పాను.  వారడిగిన అన్ని అంశాలకు  చాలా వరకు  సమాధానం ఇచ్చాను.

ఉ. 10.40

సంతృప్తిపరచే ప్రయత్నం చేశాం .   యస్ఇజడ్  లకు సంబంధించి గవర్నమెంట్ ఆఫ్ ఇండియా వారి పాలసీ ప్రకారం 50 శాతం ప్రాసెసింగ్ ఏరియాగా వుంటుంది,  remaining non processing area గా వుంటుంది.   Walk to Work  అన్నది Social Infrastructure concept తో తీసుకోబడింది.    అదే విధంగా ఒక బాధ్యత . Total infrastructure has to be created alongwith office space. దాని కొరకు చేయబడింది .   గౌరవ సభ్యులు  చాలా విషయాలు ప్రస్తావించారు.   వక్ఫ్ భూముల గురించి ప్రస్తావించారు. అది ఈ ప్రశ్నకు సంబంధం లేదు.   గౌరవ సభ్యులు బ్యూటీ ప్యార్లర్ల గురించి కూడా ప్రస్తావించారు.   ఇతర అంశాలు కూడా  తీసుకొచ్చారు.   ఈ సందర్భంగా ప్రతిపక్షనాయకులు మాట్లాడుతూ,  ఐటి సెక్టారులో తానేదో గొప్పగా చేసినట్లు, ఈ రాష్ట్రంలోనే కాదు ఈ దేశంలోనే  చేసినట్లుగా చెప్పారు.   ఈ దేశంలో కంప్యూటర్ యుగం రాబోతోందని చెప్పిన నాయకుడెవరు సార్?  కీర్తిశేషులు రాజీవ్‌గాంధీగారని ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను.   ఈ దేశంలో కంప్యూటర్ యుగం తీసుకరావాలనే ఆలోచనతో ఒక బృహత్తరమైన కార్యక్రమాన్ని చేపట్టింది శ్రీ రాజీవ్‌గాంధీగారు . ఈరోజు మేము గర్వంగా చెప్పుకుంటాం, గౌరవ నీయులైన రాజశేఖర్ రెడ్డిగారి ప్రభుత్వ హయాంలో ఎన్ని ఇంజినీరింగ్ కాలేజీలు వచ్చాయి సార్?   చాలా ఇంజినీరింగ్ కాలేజీలను తీసుకొచ్చాం .      ఈ మధ్య Jawaharlal Nehru Technological University ని మూడు యూనివర్శిటీలుగా విభజించాం .  అవసరమైతే ప్రతి జిల్లాకు ఒక యూనివర్శిటీని తీసుకొస్తామని ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను.

అధ్యక్షా, ఈ రాష్ట్రంలో ఐటి ని అభివృద్ధి చేయాలనే ఆలోచనతో, రాష్ట్రంలో మూడు IIIT లను తీసుకొచ్చాం . గ్రామీణ ప్రాంతాలలో చదువుకునే విద్యార్థినీ విద్యార్థులకు మంచి అవకాశాలు ఇవ్వాలనే ఆలోచనతో ఈరోజు మూడు ప్రాంతాలలో మూడు IIIT లను తీసుకొచ్చాం . ఒక్కొక్క ఇనిస్టిట్యూషన్‌లో రెండు వేల మంది విద్యార్థులకు అడ్మిషన్స్, యస్సీ, యస్టీ, బిసి విద్యార్థులకు ఫీజులను మేమే ఇస్తున్నాం . పదవ తరగతి పాసైన విద్యార్థులకు మెరిట్ ప్రాతిపదికన రాష్ట్రంలో ఆరువేల మందికి ఆరు సంవత్సరాల కోర్సుకు ఈ IIIT లలో అడ్మిషన్స్ ఇచ్చాం . మెగా కంపెనీలు ఏవైతే ఉన్నాయో వాటికి సంబంధించి వారు చెప్పింది తప్పుడు సమాచారం . తొమ్మిది సంవత్సరాలు ముఖ్యమంత్రిగా వుండి వారు సమాచారం తెలుసుకోవలసిన అవసరం వుందని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను. ఇన్ఫోసిస్‌తో చేసుకున్న యంఓయు ప్రకారం వాళ్లు 2500 మందిని రిక్రూట్ చేసుకోవలసి వుండగా, 10750 మందిని రిక్రూట్ చేసుకున్నారు. మాకు పూర్తి విశ్వాసం వుంది, అది పూర్తయితే లక్ష ఉద్యోగాలు ఇన్ఫోసిస్‌లో ఇస్తారనే నమ్మకంతో కొన్ని రాయితీలు వారికి ఇవ్వడం జరిగింది. ఈరోజు మెగా కంపెనీలే గాకుండా small and medium enterprises ను కూడా మేము ఎంకరేజ్ చేస్తున్నాం . వారికి ఎన్నో రాయితీలు ఇస్తున్నాం . భూమి కొనుగోలు విషయంలో గాని, ఇతర విషయాలలో గానీ రాయితీలిస్తున్నాం . వాళ్లు అధికారంలో వున్నపుడు వున్న ఐటి పాలసీని చూస్తే major sofware companies were allotted lands during 2005-2006 on invitation basis upon entering into Memorandum of Understanding. నేను దాన్ని తప్పుపట్టడం లేదు. ఆరోజు మీరు ఫ్రీగా ఇచ్చారు. ఆరోజు ఎంప్లాయిమెంట్‌కు లింకు పెట్టి basing on the number of people employed, బ్యాంకు గ్యారంటీస్ ఇచ్చారు. వాళ్లు ఎంప్లాయిమెంటు పూర్తి చేస్తే, ఏదైతే బ్యాంకు గ్యారంటీ ఇచ్చారో దాన్ని రిలీజ్ చేస్తారు. దాన్ని మేము కాదనడం లేదు. ఈరోజు మేము ఎన్నో రాయితీలు ఇస్తున్నాం . ప్రభుత్వం ప్రైవేటు వ్యక్తుల నుంచి తీసుకునే భూములకు అవసరాన్నిబట్టి, అక్కడున్న రేట్లను దృష్టిలో పెట్టుకుని సదరు భూములకు రేట్లను ఫిక్స్ చేసి ఇస్తున్నాం . గౌరవ సభ్యులు హరీష్‌రావుగారు మాట్లాడుతూ, తన దగ్గర సమాచారం వుందని చెప్పారు. ఆయన దగ్గర ఏదైనా సమాచారం వుంటే నాకు పంపమనండి, దానిపై విచారించి చర్యలు తీసుకుంటాం . వక్ఫ్ భూముల గురించి అడిగారు. వేరే క్వశ్చన్‌తో రమ్మనండి . తప్పకుండా సమాధానం చెబుతాం . మాది పారదర్శకతతో ఉన్న ప్రభుత్వం . ఏ కార్యక్రమం చేసినా ట్రాన్స్‌పరెన్సీతో చేస్తున్నామని ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను. గౌరవ సభ్యులు మాట్లాడుతూ, హౌస్ కమిటీ వేయమని అడిగారు. అది అవసరం లేదు. ఏదైనా మీదగ్గర సమాచారం ఉంటే ఇవ్వండి . గౌరవనీయులు రాజశేఖర్‌రెడ్డిగారి ప్రభుత్వం పారదర్శక ప్రభుత్వమని ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను.

శ్రీ యన్. చంద్రబాబు నాయుడు : అధ్యక్షా, రోశయ్యగారు ఐయంజి ల్యాండ్స్ విషయం మాట్లాడారు. Human Resources development జరగాలని sports development జరగాలని ఆనాడు ఐయంజి కి భూములు ఇచ్చాం . IMG ఒక పెద్ద కంపెనీ, that is the best Sports Academy in the world. IMG Bharat పెట్టి చేస్తామంటే వారితో ఆరోజు మేము అగ్రిమెంటు చేసుకున్నాం . ఆనాడు నేషనల్ గేమ్స్ పెడితే బ్రహ్మాండమైన Infrastructure ను ఏర్పాటు చేశాం . అటువంటి infrastructure ను ఈ ప్రభుత్వం రన్ చేయలేక ఈరోజు పెళ్లిళ్లకు ఇస్తున్నారు . కాంగ్రెస్ పార్టీ ప్లీనరీ సమావేశాలకు వాడుకుంటున్నారు, మీ బంధువులు, స్నేహితుల పెళ్లిళ్లకు ఇచ్చారు. ఆరోజు ఆయా అంశాలపై 20 హౌస్ కమిటీలను వేయడం జరిగింది. 20 హౌస్ కమిటీలు వేసినప్పటికీ , ఏ ఒక్క అంశంలో కూడా తప్పులు జరిగాయని రుజువు చేయలేకపోయారు. మీరు ఈరోజు ఏమాత్రం సంకోచం లేకుండా మాట్లాడుతున్నారు. ఇటీవల చైనాలో

ఒలింపిక్ క్రీడలు జరిగాయి. ఆనాడు నేషనల్ గేమ్స్ అయిపోయిన తర్వాత ఆఫ్రో-ఏసియన్ గేమ్స్ వచ్చాయి. అవి నిర్వహించిన తర్వాత, తెలుగుదేశం పార్టీ చూపించిన చొరవ వల్ల కామన్ వెల్త్ గేమ్స్ ఢిల్లీలో జరిగాయి. 2010 లో మళ్లీ జరుగుతాయి. మనం చేసిన దాని వల్ల World Military Games మన రాష్ట్రంలో నిర్వహించాలని కోరితే , వాటిని మీరు కండక్ట్ చేయలేకపోయారు. నాలుగున్నర సంవత్సరాలుగా, international గా ఒక్క స్పోర్ట్స్ గానీ, గేమ్స్ గానీ మీరు కండక్ట్ చేయలేకపోయారు.

India is a young nation. ప్రపంచంలో ఎక్కువ యువత వున్న దేశం భారతదేశం . 59 శాతం మంది 20-22 సంవత్సరాల వయస్సుకన్నా తక్కువ వున్నవాళ్లున్నారు దేశంలో . ఈరోజు ఐ.టి. లో ప్రపంచాన్ని జయించే స్థాయికి భారత్ వచ్చిందంటే అది నాయకులు చేసింది కాదు, ఆ యువత, చదువుకున్న పిల్లలు సాధించిన ఘనత . ప్రపంచంలో మన దేశానికి కీర్తిప్రతిష్టలు తీసుకొచ్చింది భారత్‌లో వుండే యువత . అలాంటి యువత నిర్వీర్యమైపోతుంటే నేను స్పోర్ట్స్‌కు ఎక్కువ ప్రాధాన్యత ఇచ్చాను. భారతదేశంలో ఎప్పుడూ కూడా ఆ రేంజ్‌లో స్పోర్ట్స్ కండక్ట్ చేయలేదు. వాళ్ల యంపీ, ఒలింపిక్ అసోసియేషన్ ప్రెసిడెంట్ అయిన శ్రీ సురేష్ కల్మాడీగారు నన్ను పొగిడే పరిస్థితికి వచ్చారు. ఒలింపిక్స్‌లో చైనా-51 స్వర్ణపతకాలు, 21-రజతపతాకలు, కాంశ్యం-20 పతకాలు, మొత్తం .. .

మిస్టర్ స్పీకర్ : చంద్రబాబు నాయుడుగారూ, ఐయంజి మీద మాట్లాడండి, గేమ్స్ గురించి సందర్భం వచ్చినపుడు మాట్లాడుదాం , ఇప్పుడు కాదు. ఇప్పుడు ఆ రికార్డ్స్ ఎందుకు? Let us not get into a very big debate now. Please conclude now.

శ్రీ యన్. చంద్రబాబునాయుడు : ఇండియా విషయం చూస్తే, ఒలింపిక్స్‌లో 51 స్థానంలో వుంది. ఒక గోల్డ్ మెడల్, రెండు కాంశ్య పతకాలు మాత్రమే వచ్చాయి. ముఖ్యమంత్రిగారూ, ఆనాడు నేను ఒక విజన్‌తో ముందుకు పోయాను. భారతదేశంలో యువకులు అధికంగా వున్నారు, ప్రపంచాన్ని జయిస్తారు, చైనాను జయించే శక్తి భారత్‌కు వుంది. అందుకే ఆరోజు నేను ఐయంజి భారత్‌కు భూములను ఇచ్చాను. ఎందుకు ఇచ్చామంటే స్పోర్ట్స్ కోసం ఇచ్చాను. మీమాదిరిగా cash and carry కి ఇవ్వలేదు నేను. మెట్రో పెట్టుకుంటే ఇచ్చారు, రియల్ ఎస్టేట్‌కు ఇచ్చారు, బ్యూటీ ప్యార్లల్స్‌కు ఇచ్చారు . మంత్రిగారేదో హైదరాబాదులో ఐటి గురించి మాట్లాడారు. 1996-97, 97-98, 98-99, 1999-2000, 2000-01 లో 100 శాతం ఎక్స్‌పోర్ట్ గ్రోత్ వచ్చింది. మీరేదో ఈరోజు సాధించామని చెప్పుకోవడం కరెక్టు కాదు. మంత్రిగారు మాట్లాడుతూ, ఇన్ఫోసిస్ వాళ్లు 2500 ఉద్యోగాలు ఇస్తామన్నట్లుగా చెప్పారు. 2500 కాదు, 25000 ఉద్యోగాలు, వాళ్లు నాదగ్గరకు వచ్చి కన్‌ఫర్మ్ చేశారు ఆ విషయాన్ని . అగ్రిమెంట్లు పెట్టండి, అందుకే ఎంక్వైరీ అడుగుతున్నాం . ఇన్ఫోసిస్ వాళ్లు 25వేల ఉద్యోగాలు ఇస్తామన్నారు. ఐసిఐసిఐ అయితే రంగారెడ్డి జిల్లాలో ఆర్థిక మండలి పెడతామంటే, వారికి 9 ఎకరాలు ఇస్తే, పెద్ద ఆఫీసు పెట్టి, మొత్తం 25 వేల ఉద్యోగాలు ఇచ్చారు.

ఉ.10.50

ఐసిఐసిఐ గవర్నమెంట్ ఆఫ్ ఇండియా ఆర్గనైజేషన్స్‌కు 9 ఎకరాలు ఇచ్చారు. ఎకరానికి రు.25వేల చొప్పున ఇచ్చారు. అందులో కార్ పార్కింగ్ కూడా పెట్టుకున్నారు.

మిస్టర్ స్పీకర్: ఆ డిబేట్ అయిపోయింది. మీరు ఏమి మాట్లాడుతున్నారు? ఇటీజ్ ఓన్లీ సప్లిమెంటరీస్. యు వాంట్ క్లారిఫికేషన్. ఐఎమ్‌జి పైన మీరు అడగండి. మీ పార్టీ వ్యూస్ చాలా స్పష్టంగా చెప్పారు. Now, we have to close it.

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు: హైదరాబాదు కాని బయట కాని చాలా స్పష్టంగా కోరుతున్నాము. ఐఎమ్‌జి గురించి కావాలంటే ఎంక్వైరీ వేయండి. నాకు అభ్యంతరం లేదు. మీరు కంపెనీలకు, ఎస్ఇజెడ్‌లకు హైదరాబాదులో ఇవ్వడం వల్ల , హైదరాబాదులో పేద వాడికి ఇంటి జాగా ఇవ్వలేని పరిస్థితి ఏర్పడింది. ఒక్కో కంపెనీకి 500 ఎకరాలు, వెయ్యి ఎకరాలు దారాదత్తం చేశారు. ఏ ప్రాంతానికి చేశారో మీకు తెలుసు. ఏ విధంగా ముడుపులు ముట్టాయో మీకు తెలుసు. అవన్నీ బయటకు రావాలి, హౌస్ కమిటీ వేయండి. వాస్తవాలు బయటకు తీసుకువస్తాము.

MR SPEAKER: House Committee has not been agreed. Now, you put forward your demands. మీ డిమాండ్ మీరు చెప్పారు. They have not agreed your demands.

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు: ఎస్ఇజెడ్‌లకు , ఐటి పార్కులకు, కంపెనీలకు సంబంధించి ఎంక్వైరీ కాని హౌస్ కమిటీ కాని వేయండి. ఎవరు దేని ఇచ్చారో తేలుద్దాము.

శ్రీ కె. రోశయ్య: నేను లేవనెత్తిన అంశం ఒకే ఒక అంశం . మిగిలిన వాటి గురించి మాట్లాడలేదు. మిగిలిన వాటి గురించి మీరు మాట్లాడారు. ముఖ్యమంత్రిగారు రిప్లై చెబుతారు. రిప్లై చెప్పాలి కూడా. ఇప్పుడే వారు చెబుతుంటే విన్నాను. స్పోర్ట్స్ మంత్ జరుపుదామన్నారు. స్పోర్ట్స్‌మెన్‌ను తయారుచేసుకునే నిమిత్తం ఐఎమ్‌జి భారత్ అనే అంతర్జాతీయ సంస్థకు ఇచ్చానని అన్నారు. ఐఎమ్‌జికి ఐఎమ్‌జి భారత్‌కు సంబంధం ఉందా?

( ఈ దశలో తెలుగుదేశం శాసనసభ్యుడు శ్రీ పి. కేశవ్ నుండి అంతరాయం)

కేశవ్ నీలాంటి వాళ్లు కూడా ఇలాంటి పద్ధతి నేర్చుకోకండి. చంద్రబాబుగారు మాట్లాడుతుంటే మేమంతా గౌరవ ప్రదంగా వింటున్నాము. నేను మాట్లాడితే అంత గౌరవం ఇవ్వకపోయినా, తోటి సభ్యునిగా గౌరవం ఇవ్వండి. జనార్ధన్ రెడ్డిగారు ఉండనే ఉన్నారు. దయచేసి కూర్చోమని రెక్వెస్ట్ చేస్తున్నాను.

శ్రీ పి.కేశవ్: అధికారం మీ చేతిలో ఉంది.

శ్రీ కె. రోశయ్య: ఆ రోజు శాసనసభ రద్దు అయింది. ముఖ్యమంత్రిగారు లేరు. రాజ్యాంగంలో ఎక్కడ కూడా కేర్ టేకర్ ప్రభుత్వం గురించి లేకపోయినా సాంప్రదాయంగా వస్తుంది. కేర్ టేకర్ ప్రభుత్వం రొటీన్ మ్యాటర్స్ చేస్తుంది. విధానపరమైన నిర్ణయాలు తీసుకోదు. అంతేకాకుండా ఉదయం పూట 400 ఎకరాలు ఇచ్చి, మధ్యాహ్నం కలెక్టర్ వెళ్లి హ్యాండోవర్ చేసి, ఆ రోజు సాయంత్రం మూడు గంటలకు రిజిస్ట్రేషన్ చేయించారే, ఇంతకంటే విచిత్రం ఇంకొకటి ఉంటుందా? మామిళ్లపల్లిలో 500 ఎకరాలు , ఎకరం రు.25 వేల చొప్పున ఇచ్చారు. అదృష్టమేమిటంటే అది హ్యాండోవర్ చేశారు కాని రిజిస్ట్రేషన్ కాలేదు. మేము ప్రభుత్వంలోకి వచ్చిన తరువాత రెవ్యూ చేసి అది రిజిస్ట్రేషన్ కాకుండా ఆపి, రిజిస్ట్రేషన్ అయిన దానికి ఏమి చేయాలా అని తలపట్టుకొని నాలుగు సంవత్సరాలుగా అవస్థ పడుతుంటే , ప్రభుత్వ భూమిని గురించి లండన్

కోర్టులో దావా వేయడానికి అంగీకరించారే? ఇది స్పోర్ట్స్‌మెన్‌ను తయారు చేయడానికేనా? అంతకుముందు నలుగురు స్పోర్ట్స్‌మెన్‌ను మనం ఇతర రాష్ట్రాల నుండి ఖరీదు చేశామా లేదా చెప్పండి. ఎంత డబ్బు ఇచ్చి కొన్నాము? నాకు పేరు సరిగా గుర్తు లేదు. బింద్రన్‌వాలా అనే యువకుడు వరల్డ్ రికార్డు బ్రేక్ చేసి వస్తే , మనం చేసిన ప్రయత్నం వల్ల ప్రయోజనం కలిగిందంటే ఏమి చెప్పాలి? నేను ఈ వివాదంలోకి వెళ్లడం లేదు. మీరు కేర్ టేకర్ గవర్నమెంట్‌గా ఉన్నప్పుడు చేసింది మిస్‌యూజ్ ఆఫ్ పవర్ కాదా? లండన్ కోర్టులో దావా వేస్తే రాష్ట్రానికి లాభదాయకమా? నష్టదాయకమా? రాష్ట్రం సర్వనాశనం కావడానికి దోహదపడుతుందా లేదా చెప్పండి.

DR. Y.S. RAJASEKHAR REDDY: I want to make a clarification. నేను ఇంతకుముందు మాట్లాడినప్పుడు హౌస్ కమిటీ గురించి మాట్లాడలేదు. హౌస్ కమిటీలో కొంతమంది సభ్యులు .......

(ఈ దశలో టిడిపి సభ్యులు రికార్డ్స్ చూడండి అని అన్నారు.)

హౌస్ కమిటీలో కొంతమంది సభ్యులు ఈ విధంగా బిహేవ్ చేస్తున్నారు. శాంక్టిటీ పోయిందా లేదా మీరే ఆలోచించండి. 30 సంవత్సరాల నుండి నేను పార్లమెంట్, అసెంబ్లీ ఎలా నడుస్తుందో చూశాను.

(అంతరాయం)

చంద్రబాబుగారు మీ మెంబర్స్ రన్నింగ్ కామెంటరీ చేస్తున్నారంటే, వారిని ఆపే ప్రయత్నం చేస్తారనుకుంటే మీరు కూడా అదే ప్రయత్నం మొదలు పెట్టారు.

(ఈ దశలో టిడిపి సభ్యులు మాట్లాడుతూ మేమంటే ఆయనను ఎందుకు అంటారు అని అన్నారు. )

మీ డిప్యూటీ లీడర్‌గారా. గొంతు మారినట్టు ఉంటే చంద్రబాబుగారు అనుకున్నాను. మెంబర్సును కంట్రోల్ చేయలేకపోతే ప్రక్కనున్న డిప్యూటీ లీడర్‌ను అయినా కంట్రోల్ చేయండి. హౌస్ కమిటీ అని అనలేదు. దయచేసి మీరు గమనించండి.

శ్రీ కె. అచ్చన్నాయుడుః అధ్యక్షా, .......

MR SPEAKER: One minute. Let him complete. ముఖ్యమంత్రిగారు మాట్లాడుతుంటే ఏమిటండీ? దానిలో ఇబ్బంది ఏముంది? He is setting the records straight. Let him complete. What is that you want? What is that you are exhibiting?

డా.వై.ఎస్. రాజశేఖర్ రెడ్డిః వారి నాయకుడు మాట్లాడినప్పుడు ఇంతమంది సభ్యులం ఎలా బిహేవ్ చేశాము? కొంచెమైనా రెసిప్రోకేషన్ ఉండాలి కదా. సంస్కారాలు తెలుసుకోవాలి. I did not comment anything about the House Committee or the House itself. ప్రజాస్వామ్యాన్ని గురించి కాని ఇక్కడ జరుగుతున్న పరిస్థితులు ఒకసారి గమనించండి. మనం 30 సంవత్సరాల నుండి చాలామందిని చూస్తూనే ఉన్నాము. ఇక్కడ హౌస్ ఎలా జరుగుతుంది? అక్కడ పార్లమెంట్ ఎలా జరుగుతుంది? House Committee is to be an in-camera Committee. హౌస్ కమిటీలో ఏవైతే విషయాలు రాబట్టాలో ఆ

విషయాలు రాబట్టడానికి ఉపయోగపడేవి. ఈ మధ్య కాలంలో హౌస్ కమిటీలు కూర్చున్న తరువాత కొంతమంది మెంబర్స్ బయటకు వచ్చి ...........

(ఈ దశలో శ్రీ కె. రోశయ్యగారు సభ నుండి బయటకు వెళుతుంటే టిడిపి సభ్యులు వెళ్లిపోతున్నారు అని అన్నారు. )

శ్రీ కె. రోశయ్యః ప్రతి మనిషికి కొన్ని నేచర్ కాల్స్ ఉంటాయి. హ్యూమన్ బీయింగ్సుకుంటాయి. రాళ్లకు ఉండవు. నేను కూడా హ్యూమన్ బీయింగ్‌ని. నేను మీలాగా నిమిషానికి ఒకసారి పోను కాని, మూడు గంటలకు ఒకసారి అయినా వెళ్లి రావాలి. నేను బయటకు వెళ్లడానికి ప్రయత్నం చేస్తుంటే వెళుతున్నాడని అంటున్నారు. మిమ్మలను వదలిపెట్టి ఎక్కడికి వెళతాను?

ఉ 11.00

కాదు, మీకు పగలు కనబడడం కాదు, రాత్రిళ్లు కూడా కల్లో కనబడుతుంది.

డా. వై.యస్. రాజశేఖరరెడ్డి : అధ్యక్షా, ఇన్‌కెమెరా మీటింగ్ అనే యాంగిల్‌లో పోయింది ఈ మధ్య కాలంలో. కొంతమంది సభ్యులు ఈ హౌస్ కమిటీలను పూర్తిగా రాజకీయాలకు వాడుకుంటున్నారు. హౌస్ కమిటీ లోపల జరిగింది అంతా బయటకు వచ్చి చెప్పడం జరుగుతుంది. సమస్యలు పరిష్కరించాలనే ఉద్దేశ్యంతో హౌస్ కమిటీలను వేసే వాళ్లు. ఇంత పెద్ద హౌస్‌లో ఏదైనా పెద్ద సమస్యల గురించి డీటైల్డ్‌గా మాట్లాడడానికి, చర్చించడానికి కష్టంగా వుంటుంది. లేదు, అధికారులను ఇక్కడకు పిలిపించుకొని ఏదైనా చూడడానికో, వారితో మాట్లాడడానికో ఇబ్బందిగా వుంటుంది. కాబట్టి హౌస్ కమిటీలో అయితే ఇలాంటి ఇబ్బందులు లేకుండా చేసుకోవచ్చు. అల్టిమేట్‌గా ట్రూత్, అల్టిమేట్‌గా నిజాన్ని బయటకు తీసుకురావడానికి, ప్రయత్నం చేయడానికి మంచి అవకాశం వుంటుందనే ఉద్దేశ్యంతో హౌస్ కమిటీలను వేయడం జరిగింది. ఇవాల్టి కాలంలో, ఈ మధ్య కాలంలో, గడచిన మూడు, నాలుగు సంవత్సరాలుగా మరీ ఎక్కువ అయింది. హౌస్ కమిటీల లోపల మాట్లాడింది అంతా, బయటకు వచ్చి మాట్లాడడం. ఏదో ఒక విధంగా దాని వల్ల రాజకీయ లబ్ధి పొందడానికి ఉపయోగపడుతున్నాయి కాబట్టి ఆ కాంటెక్స్ట్‌లో నేను అన్నాను తప్ప ప్రజాస్వామ్యాన్ని గానీ, హౌస్‌ను గానీ లేకపోతే హౌస్ కమిటీలను గానీ కించపరిచే ఉద్దేశ్యం నాకు లేదు. అక్బరుద్దీన్ మాట్లాడుతూ Advocate General is also protecting the Wakf Properties. How can he argue against the Wakf Board on behalf of the Government? అధ్యక్షా, వక్ఫ్‌కు సంబంధించిన ల్యాండ్ ప్రొటెక్ట్ చేసేది గవర్నమెంట్. కానీ ఈ పర్టిక్యులర్ విషయంలో there was a dispute between the Wakf Board and the Government. అది గవర్నమెంట్ ల్యాండ్ అనుకొని గవర్నమెంటు ఇచ్చింది. ఇది గవర్నమెంటుది కాదు అని చెప్పి వక్ఫ్ బోర్డు తన క్లెయిమ్‌ను కోర్టులో ప్రొజెక్ట్ చేసింది. There is much problem in it. కానీ వక్ఫ్ బోర్డుకు సంబంధించి తన పాయింట్స్‌ను ప్రాపర్‌గా ప్రొజెక్ట్ చేసుకోడానికి వక్ఫ్ బోర్డు ఇంకొక అడ్వకేట్‌ను ఏర్పాటు చేసుకుంది. There are set guidelines. అధ్యక్షా, ఇంకొకటి కూడా. మేము ఇచ్చిన ల్యాండ్ ఎవరెవరికి ఇచ్చారనేది చూస్తే చాలా చాలా పెద్ద పెద్ద ఐ.టి. కంపెనీలకు తప్ప, ఎవరికంటే వారికి, దారిన పొయ్యే వారికి ఇచ్చిన పరిస్థితి లేదు కూడా. ఇంత టర్నోవర్ వుండాలి, ఈ మేరకు ఎంప్లాయిమెంట్ వుండాలి అనే లైన్‌లలో టియల్‌యస్, ఇన్ఫోసిస్ కంపెనీలకు ఇవ్వడం జరిగింది తప్ప ఏ ఒక్క చోట కూడా వేరే విధంగా జరగలేదు. మరొక విషయం ఏమంటే ల్యాంకోకు ఇచ్చిన ల్యాండ్ విషయం గురించి చాలా మంది మాట్లాడారు.

ల్యాంకోకు ఇచ్చిన ల్యాండ్ అది కాంగ్రెస్ పార్టీ యంపి., కాబట్టి ఇవ్వలేదు. It is not even allotment ల్యాంకోకు ల్యాండ్ ఇవ్వడానికి Lanco is not I.T. Company. Lanco got the land by way of open bid. It was total bidding process and Lanco quoted highest rates. ఆ విధంగా ల్యాంకోకు వచ్చింది. కాబట్టి కాంగ్రెస్ ఎంపీనో, లేకపోతే ఇంకొకటో కాదు.

( కాంగ్రెస్ గవర్నమెంటు రూ.30 కోట్ల రూపాయలు ఎగ్జెంప్షన్ ఇచ్చింది అంటూ తెలంగాణా రాష్ట్ర సమితి శాసనసభ్యుడు శ్రీ టి. హరీష్‌రావు నుండి అంతరాయం )

డా.వై.యస్. రాజశేఖర రెడ్డి : అవునండీ, ఆ విధంగా ఎగ్జెంప్షన్ Not only that, many others we did. చాలా చోట్ల పరిశ్రమలకు సంబంధించి భూములను ఇస్తున్నాము. I will quote tens of examples for giving tax exemptions for Income Tax. అది సమస్య కాదు. అధ్యక్షా, గాంధీ హాస్పిటల్ సైట్ గురించి కూడా మాట్లాడారు.

శ్రీ నారా చంద్రబాబు నాయుడు : మీరు చెప్పారు, చాలా సంతోషం. బిడ్డింగ్ వచ్చిన తరువాత ఎన్నిసార్లు వాళ్లు ఎక్స్‌టెండ్ చేసుకున్నారు. ఎన్ని కన్‌సెషన్‌లు ఇచ్చారు? ఎన్నిసార్లు వాళ్లు వయొలేట్ చేశారు. వక్ఫ్ బోర్డు ప్రాపర్టీ అని తేలిన తరువాత అది క్యాన్సిల్ చేసి వుంటే ఈ రోజు వక్ఫ్ బోర్డుకు పదివేల కోట్ల రూపాయల ఆస్తి అది. మినిమం 25,30 కోట్ల రూపాయలు అమ్ముతా వుంది. 30 ఎకరాలు మొత్తం. 30 ఎకరాలు అంటే వెయ్యి కోట్ల రూపాయలు. దానిమీద డెవలప్‌మెంట్ అంతా పది వేల కోట్ల రూపాయలని అడ్వర్టయిజ్‌మెంటులు ఇచ్చుకుంటున్నారు. వాళ్లకు ఎంత సబ్‌స్క్రిప్షన్ వచ్చింది. మీరు ఒక మాట చెప్పారు. ఎప్పుడూ protectoryగా వుండేది గవర్నమెంటు. వక్ఫ్ బోర్డు వేరే డిపార్టుమెంట్, గవర్నమెంట్ వేరే డిపార్టుమెంట్ కాదు. మీరు సియంగా ఈ రాష్ట్రంలో ఏ ప్రాపర్టీ అయినా వక్ఫ్ బోర్డు కావచ్చు, ఎండోమెంట్ కావచ్చు, క్రిస్టియన్ ప్రాపర్టీలను మీరు కాపాడాలి. కాపాడవలసిన వ్యక్తులు మీరు. గవర్నమెంటును పెట్టుకొని వక్ఫ్ బోర్డుకు వేరే అడ్వకేట్‌ను పెట్టమంటే కోర్టులో గవర్నమెంటు, గవర్నమెంటు కొట్లాడిన దృష్టాంతాలు ఎక్కడ వున్నాయి? చెప్పండి. మాకు సమాధానం లేదు. వక్ఫ్ బోర్డు వేరే కాబట్టి మేము ఇది చేస్తామని ఎందుకు మీకు మనస్సు రాలేదు. ఆ ప్రాపర్టీని వక్ఫ్ బోర్డుకు ఎందుకు ఇవ్వకూడదు. ఆ ఆస్తి పేద ముస్లింల కోసం దాతలు ఇచ్చిన ఆస్తి అండీ. ఆ ఆస్తులను మీ ఇష్టం ప్రకారం అమ్మడానికి ఎవరు హక్కు ఇచ్చారు మీకు. ఎందుకు చేస్తారు? హైదరాబాదు మొత్తం ఒకప్పుడు తెలియకుండా చేస్తే దానికి కూడా ఆల్టర్‌నేటివ్ ల్యాండ్ ఇవ్వండి. అది వేరే కథ గానీ తెలిసిన తరువాత మరలా డెవలప్‌మెంట్‌కు ఇవ్వడం ఇది నేరం, ఇది ద్రోహం, ఇది కరెక్ట్ కాదు.

డా.వై.యస్. రాజశేఖరరెడ్డి : అధ్యక్షా, ల్యాంకోకు సంబంధించి 30,40 ఎకరాలు ఈ విధంగా బిడ్డింగ్ పార్టిసిపేషన్‌లో ఇచ్చాము. అది వక్ఫ్ బోర్డు మాది అని అన్నది. ఇంతవరకూ అది వక్ఫ్ బోర్డుది అని ఎక్కడా సెటిల్ కాలేదు. ఇంతకు ముందు ఇదే మనవి చేశాను. కోర్టుకు మేము సబ్‌మిట్ చేసింది ఏమిటి?

( అంతరాయం )

SRI AKBARUDDIN OWAISI: The entire land is a wakf land. The entire jagir of Manikonda consisting of Ac 1667 of land is wakf land. There is judgment of the Hon'ble High Court. Muntakhab is also there and then the judgment was challenged where the Hon'ble High Court gave final judgment in the year 1956 that the entire extent is wakf

land. The entire Jagir is wakf land. The contempt case should have been filed because the Judgment of High Court was not implemented.

డా. వై.యస్. రాజశేఖర రెడ్డి : అధ్యక్షా, ఇదేదో మేము వచ్చిన తరువాత ఇచ్చింది కాదు. దాని పక్కనే కనీసం మూడు, నాలుగు వందల ఎకరాల ల్యాండ్ చంద్రబాబు నాయుడు గారు ముఖ్యమంత్రిగా వుండగా మిగిలిన వారందరికీ ఇచ్చారు.

( తెలుగుదేశం పార్టీ సభ్యుల నుండి అంతరాయం )

లేదు సార్. మీరు నాలుగైదు వందల ఎకరాలు ఇచ్చారు. మేము కూడా కొంత ఇచ్చాము. మీరు ఏ విధంగా వక్ఫ్ బోర్డు ల్యాండ్‌ను తెలియకుండా ఇచ్చారో, మేము అదే విధంగా వక్ఫ్ బోర్డు ల్యాండ్స్ అని తెలియకుండా ఇచ్చాము. వక్ఫ్ బోర్డు డిస్ప్యూట్ వుందని మాకు తెలియదు ఆ రోజు. కాని ఎప్పుడైతే మా నోటీసుకు వచ్చిందో if it being agitated in the Court of Law. జనరల్‌గా కోర్టుకు మేము సబ్‌మిట్ చేశాము. If it gets decided as Wakf Land, we will give all the land ఇంకొకటి అధ్యక్షా, వక్ఫ్ బోర్డుకు సంబంధించి ఒక డిస్ప్యూట్ వచ్చింది, ఆ డిస్ప్యూట్‌ను ఎవరు తేల్చాలండీ?

( '' గవర్నమెంట్ తేల్చాలండీ '' అంటూ శ్రీ కడియం శ్రీహరి నుండి అంతరాయం )

ఏం, కోర్టు తేల్చకూడదా? కోర్టు తేల్చకూడదనే చట్టం ఏమైనా వుందా? There is nothing wrong. Wakf board is a constitutional body. The Government is also a constitutional body. ఏ మాత్రం ఇబ్బంది లేదండీ. వక్ఫ్ బోర్డు అనేది దానికి సంబంధించి ఒక కాన్‌స్టిట్యూషనల్ బాడీ అది. అట్లాగే గవర్నమెంటు కూడా ఒక కాన్‌స్టిట్యూషనల్ బాడీ. వక్ఫ్ బోర్డు ఇది నాది అని అనుకున్నప్పుడు, గవర్నమెంటు ఇది నాది అని చెప్పి అనుకున్నప్పుడు ఒకవేళ నేనే తేలిస్తే రక,రకాలైన మాటలు మీరు మాట్లాడతారు.

MR. SPEAKER : Now that matter is in the Court.

డా. వై.యస్. రాజశేఖర రెడ్డి : అధ్యక్షా, గవర్నమెంటుకు సంబంధించిన ఆస్తులు ఏ విధంగా అమ్ముతున్నారు? ఏపిఐఐసి గానీ, హుడా గానీ ఇవన్నీ కేవలం ల్యాండ్ అమ్మే సంస్థలుగా తయారైపోయాయి, బ్రోకర్స్‌గా తయారైనాయని చెప్పి అంటున్నారు.

ఉ. 11.10

ఇంతకు ముందు కోఆపరేటీవ్ స్పిన్నింగ్ మిల్స్‌ను, కో ఆపరేటీవ్ షుగర్ మిల్స్‌ను, వందల కోట్ల రూపాయలు చేసే నిజాం షుగర్ ఫ్యాక్టరీలను ఆఖరికి కలెక్టరేట్స్‌ను కూటికీ, నీటికి అమ్ముకున్న వాళ్లు ఇప్పుడు మళ్లీ మాట్లాడుతున్నారు. మేము, ఏ.పి.ఐ.ఐ.సి, హుడా గవర్నమెంట్‌కి సంబంధించిన ల్యాండ్స్‌ని అమ్ముతున్నాయి అంటే yes, it is a policy which has been approved by this entire Assembly, this august Body. ఈ అగస్ట్ బాడీలో, ఈ అసెంబ్లీలో ఈ సంవత్సరం డబ్బు ప్రభుత్వానికి సంబంధించిన నిరర్థకమైన ఆస్తులను అమ్మి, 12 వందల కోట్ల రూపాయల సొమ్ము చేసుకోవాలని మనం బడ్జెట్ పాస్ చెసుకున్నాము. ట్రాన్స్‌పరెంట్‌గా బిడ్స్ కాల్ ఫర్ చేసి బిడ్డింగ్ ప్రాసెస్ ద్వారా అమ్ముతున్నాము. ఒక్క విషయం గమనించాలి. ఎక్కడైనా కూడా గవర్నమెంట్ ల్యాండ్స్ ఉంటే అవి ఎంక్రోచ్‌మెంట్‌లకు గురవుతున్నాయా, లేదా? ఎవరికి చేతనైనది వారు ఎంక్రోచ్ చేసుకుంటున్నది ఇవ్వాళ కొత్తగా వచ్చింది కాదు. గడచిన నలభై

సంవత్సరాలుగా, స్వాతంత్ర్యం రాక ముందు, వచ్చిన తరువాత గవర్నమెంట్‌కి సంబంధించిన నిరర్థకమైన ఆస్తులు .......

(తెలుగుదేశం పార్టీకి చెందిన డా.ఎన్.జనార్ధన్‌రెడ్డిచే అంతరాయం)

కూర్చో! (డా.ఎన్.జనార్ధన్‌రెడ్డిని ఉద్దేశించి)

గవర్నమెంట్‌కి సంబంధించిన నిరర్థకమైన ఆస్తులు, అవి గవర్నమెంట్‌కు ఏ విధంగా కూడా ఉపయోగపడనిచో, ఆక్రమణలకు, దురాక్రమణలకు గురి కాకుండా దానిని సొమ్ము చేసుకొని, వీకర్ సెక్షన్స్‌కు ఇళ్లు కట్టించడం తప్పా? ఆ సొమ్ముతో వృద్ధులకు, వికలాంగులకు, వితంతువులకు పెన్షన్స్ ఇవ్వడం తప్పా? ఆ డబ్బుతో పిల్లలకు స్కాలర్‌షిప్స్, కొత్తగా రెసిడెన్షియల్ స్కూల్స్, హాస్టల్స్ ఇవ్వడం తప్పా? ఏమిటండీ? ప్రభుత్వాస్తులను ఈ విధంగా అమ్మడానికి సంబంధించిన ప్రభుత్వ ఉత్తర్వులు మీరు అధికారంలో ఉన్నప్పుడు అంటే 1996-97 సంవత్సరంలో ఇచ్చిన విషయం వాస్తవం కాదా? 2002 సంవత్సరంలో మళ్లీ దానిని రీటరేట్ చేసిన విషయం వాస్తవం కాదా? మీరు చేస్తే ఒప్పు, మేము చేస్తే తప్పా? దానికి ఒక సామెత ఉంది. ఇదెక్కడి న్యాయం అండీ?

(తెలుగుదేశం పార్టీకి చెందిన డా.ఎన్. జనార్ధన్‌రెడ్డిచే అంతరాయం)

మా తండ్రులు సంపాదించిన ఆస్తులను మేము గవర్నమెంట్‌కి ఉచితంగా ఇచ్చామయ్యా పెద్ద మనిషీ! అదే చంద్రబాబు నాయుడు గారు అటువంటి అసైన్డ్ ల్యాండ్‌ను కొని ఇంకొకరికీ అమ్మేసి, అబ్బే నా దగ్గర లేదు, నా దగ్గర ఎప్పుడుంది? నాకు తెలిసి ఎప్పుడో అమ్మేసాను కదా అని ఇదే హౌస్‌లో చెప్పారు. ఆయన ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ఆయనకు తెలిసిందనుకుంట! అసైన్డ్ ల్యాండ్స్ ఆయన కొన్నాడు. ఆసైన్డ్ ల్యాండ్స్ కొనడం తప్పు అని తెలిసి ఇంకొకరికి అమ్మేసాడు. అసైన్డ్‌ల్యాండ్స్ కొనడం తప్పు అని నాకు తెలిసి మా తండ్రి ఈ పని చేసినా కూడా ,ఇవ్వాళైనా నా దగ్గర ఉండడం తప్పు అని నాకు తెలిసి నా అంతట నేనుగా ... అధ్యక్షా, మళ్లీ చెబుతున్నాను, నా అంతకు నేనుగా ఏ ఒక్కరో బయట పెడితే నేను మాట్లాడ లేదు. నా అంతట నేనుగా సరెండర్ చేసాను. ఆ ఘనత నాదండి. సిగ్గుపడాలండీ మీరు. సిగ్గుపడవలసింది ఎవరో తేల్చుకోండి!

(ఇంటరప్షన్స్)

మిస్టర్ స్పీకర్: జనార్ధన్‌రెడ్డి గారు ఈ విధంగా ఇంటరప్షన్స్ చేస్తే ఎట్లా? వారిని పూర్తి చెయ్యనివ్వండి. Let us get on to the .... మళ్లీ పర్సనల్ ఎలిగేషన్స్‌లోకి వెళ్లాలనుందా మీకు? ఇంటరప్షన్స్ వస్తే అట్లాగే ఉంటుంది. ఏమి ఇంటరప్షన్స్ అండీ? నాన్ స్టాప్‌గా you are interrupting the House. Let the Chief Minister reply..... let the reply be completed. Eventually, సభ ఎటు వెళ్తుందంటే, again now ..... మెయిన్ సబ్జెక్ట్ పక్కకు వెళ్తుంది, తరువాత మీరు ప్రొటెస్టులు, వారు ప్రొటెస్టులు అంతే సభ అయిపోతుంది. Why are you interrupting. మీరేమో ఇంటరప్ట్ చేస్తారు. హౌస్‌లో ఎన్ని ఎలిగేషన్స్, కౌంటర్ ఎలిగేషన్స్ వచ్చాయి? What is this? From both the sides allegations and counter allegations have been coming.

(ఈ సందర్భంగా సి.పి.ఐ, సి.పి.ఐ(యం) పార్టీకి చెందిన శాసనసభ్యులు " ఈరోజు అసెంబ్లీలో ముఖ్యమంత్రి గారు టీవి, మీడియాను గొట్టాలు అనడాన్ని నిరసిస్తున్నాము" అన్న ప్లకార్డులను ప్రదర్శించసాగారు)

డా.వై.ఎస్. రాజశేఖరరెడ్డి: గొట్టాలు అన్నది తప్పు ఏమీ కాదయ్యా? గొట్టాలు అన్నందుకు తప్పు అని వారు బాధ పడితే I regret for that. జనరల్‌గా ప్రింటింగ్ ప్రెస్, ఎలక్ట్రానిక్ ప్రెస్ గురించి మాట్లాడేటప్పుడు గొట్టాలు అని అంటుంటారు. గొట్టాలన్నది తప్పుగా వారు భావిస్తే I regret ....

(తెలుగుదేశం పార్టీ సభ్యులు తమ తమ స్థానాలలో లేచి నిలబడ్డారు)

MR. SPEAKER: Now, go back to your seats. రిప్లై పూర్తి కావద్దా? Is it the way? ఇప్పుడు రిప్లై కంప్లీట్ కావాలి. what is that you want.... రెండు నిమిషాలు కూడా కాలేదు మళ్లీ ఇంటరప్షన్సా? where there any ..... ఇంటరప్షన్స్ చేస్తే ఈ విధంగా పర్సనల్ అలిగేషన్స్ వస్తాయి అని చెబుతున్నాను. Kindly bear us ... let the Hon'ble Chief Minister ....

(తెలుగుదేశం పార్టీ సభ్యులచే అంతరాయం )

You have to act more matured. నా అపీల్ ఏమిటంటే, continuousగా ఇంటరప్ట్ చెయ్యకండి, సబ్జెక్ట్ డీవియేట్ అవుతుందని చెబుతున్నాను. No more on that. We will ..... what is the ruling you want?

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు: అధ్యక్షా, ఒక సభ్యుడి పేరు తీసుకొచ్చినప్పుడు ముందుగా నోటీసు ఇవ్వాలని మీరు మామూలుగా చాలా సార్లు రూలింగ్ ఇచ్చారు. ఇవ్వాళ్ల నోటీసు ఇవ్వకుండా నా పైన ముఖ్యమంత్రి గారు ఆరోపణలు చేశారు. నేను ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ముఖ్యమంత్రి గారు ఆరోపణ చేసినప్పుడు ఇదే హౌస్‌లో నేను క్లారిఫై చేసాను. క్లారిఫై చేసిన తరువాత మళ్లీ రిపీట్ చేశారు. దీనికి మళ్లీ మీరు రూలింగ్ ఇవ్వండి. ఆయన ఇష్టప్రకారం ఆరోపణ చెయ్యవచ్చు, పేరు చెప్పకుండా కూడా ఆరోపణ చెయ్యవచ్చని మీరు చెప్పండి.

MR. SPEAKER: The ruling is very clear. కొత్త రూలింగ్ అనేది అవసరం లేదు. గతంలో చెప్పాను. ఛైర్ నుండి క్లియర్ డైరెక్షన్స్ ఉన్నాయి.

ఉ.11.20

Wherever allegations are there, then the records would be looked into. They will be expunged from the record. It is very clear. It applies to all the members. ఈరోజు సభలో చర్చ మొదలైనపుడు అటువైపు నుంచి, ఇటువైపునుంచి ఆరోపణలు వచ్చాయి. We will checkup the records. Please, sit down. He is giving the clarification.

శ్రీ నారా చంద్రబాబునాయుడు : అధ్యక్షా, ఇపుడు రాష్ట్రమంతటికీ మెసేజ్ పోయింది. మీరు మాకు కూడా సమానావకాశాలు ఇవ్వాలి కదా.

డా.వై.ఎస్.రాజశేఖరరెడ్డి : అధ్యక్షా, నేను చంద్రబాబు నాయుడుగారి పేరు ప్రస్తావించలేదు. అంతకు ముందు కేశవ్‌గారు అనుకుంటాను ఇడుపులపాయ అన్నారు. మొత్తానికి అటువైపు నుంచే అన్నారు. ఇడుపులపాయ గురించి ప్రస్తావన వస్తే నేను దాని గురించి వివరణ ఇచ్చాను. శ్రీనివాస్ యాదవ్ అని అంటున్నారు. పెద్ద తేడా ఏమి లేదు. లేకపోతే వారందరి తరపున భారం నాగం జనార్ధనరెడ్డిగారు మోస్తారు.

(శ్రీ టి.శ్రీనివాస్ యాదవ్ నుంచి అంతరాయం)

మిస్టర్ స్పీకర్ : ప్రతి దానికి ఇలా మాట్లాడడం ఏమిటి?

(అంతరాయం)

(శ్రీ టి.శ్రీనివాస యాదవ్ తమ సీటునుంచి ముందుకు వచ్చారు)

శ్రీ టి.శ్రీనివాస యాదవ్ : ముఖ్యమంత్రిగారు ఇలా మాట్లాడడం పద్ధతిగా లేదు. అధ్యక్షా, మీరు చెప్పండి. పెద్ద తేడా ఉండదని ముఖ్యమంత్రి ఈ విధంగా మాట్లాడం ఏమిటి? ఇది పద్ధతా?

MR.SPEAKER : Srinivas Yadav garu, please go back to your seat.

(శ్రీ టి.శ్రీనివాస యాదవ్ తిరిగి తమ సీటుకు వెళ్లారు)

శ్రీ ఎన్.కిరణ్‌కుమార్‌రెడ్డి : అధ్యక్షా, ముఖ్యమంత్రిగారు మాట్లాడుతూ ఇడుపులపాయగురించి ప్రస్తావన వచ్చినపుడు కేశవ్ లేకపోతే శ్రీనివాస యాదవ్ ఎవరో ప్రస్తావించారని అంటూ, he is just referred to the comment made by some X,Y and Z. అటువైపునుంచి ఎవరన్నా పెద్ద తేడా ఏమీ లేదన్నారు.

(అంతరాయం)

దానిలో పొరపాటు ఏమైనా ఉన్నదా? It has come from the opposition benches. What is the wrong in that?

శ్రీ పి. కేశవ్ : అధ్యక్షా, కిరణ్‌కుమార్‌రెడ్డిగారు ముఖ్యమంత్రి మనసులోనుంచి చెబుతున్నారు.

డా.వై.ఎస్.రాజశేఖరరెడ్డి : కేశవ్ వదిలెయ్. మనసులోని మాటలను పుస్తకంలో రాసుకున్నవారు వేరే ఉన్నారు. అధ్యక్షా, ప్రభుత్వ భూములను ఎక్కడైనా అమ్మామంటే ఆ భూములు పూర్తిగా నిరర్థకమై, ప్రభుత్వానికి అవసరం లేని భూములను బడ్జెట్‌లో నిధులను మొబిలైజ్ చేయడంకోసం చేస్తున్నాం. ఈ విధంగా చేస్తున్నాం కాబట్టే వేరే చోట్ల పన్నులు వేయకుండా మేనేజ్ చేయడానికి అవకాశముంది. దయచేసి ఒక విషయాన్ని గమనించాలి. ప్రజలకు సంబంధించిన అవసరాలు బాగా పెరిగాయి. ఆ అవసరాలకు సరిపడా బడ్జెట్‌లో ఏర్పాటుచేయాలి, నిధులు సమకూర్చుకోవాలి. అందుకోసం పన్నులు వేస్తే ప్రజలకు ఇబ్బంది అవుతుంది కాబట్టి ప్రజలపై పన్నులు వేసి వారిని ఇబ్బంది పెట్టకుండా ప్రభుత్వానికి సంబంధించిన నిరర్థకమైన భూములను అమ్మినా ఫర్వాలేదని అనుకున్నాం. ఆ భూములు అలా నిరర్థకంగా పడి ఉండి ఆక్రమణలకు గురవుతుంటే, ఆక్రమణలకు గురి కాకుండా దీనిని ప్రాపర్‌గా ఉపయోగించుకొని దానినుంచి నిధులు రాబట్టి, ఆ విధంగా వచ్చే నిధులను పెన్షన్లకు, ఉపకారవేతనాలకు, పేదవారికి ఇండ్లు నిర్మించేందుకు తీసుకుంటే తప్పా అని అడుగుతున్నాను.

పేద ప్రజల సంక్షేమంకోసం నిధులు వాడుకోమని ఆంధ్రప్రదేశ్ శాసనసభ ఒప్పుకుని, బడ్జెట్ పాస్ చేస్తే దానికి సంబంధించి ప్రభుత్వం కొన్ని పనులు చేసేందుకు హుడాకు, ఏపీఐఐసి ద్వారా నిర్ణయిస్తే, రాష్ట్ర ప్రభుత్వ సంస్థలను బ్రోకర్లుగా వర్ణిస్తూ చిల్లర చిల్లరగా మాట్లాడం భావ్యమా? దయచేసి మీరు చెప్పండి. మన రాష్ట్రానికి పొరుగున ఉన్న కర్ణాటక రాష్ట్రంలో they are doing the same activity. ప్రభుత్వ ఆస్తులను మేం

అధికారంలోకి వచ్చిన తర్వాత కొత్తగా అమ్మడం మొదలుపెట్టలేదు. అంతకు ముందు అధికారరలో ఉన్న తెలుగుదేశం ప్రభుత్వం 1997లో జీవోలు జారీ చేసింది. 2002లో ఆ విషయాన్ని మరలా రీఇటరేట్ చేశారు. వారు చేస్తే కరెక్ట్ మేం చేస్తే తప్పా? వారు ఇలా మాట్లాడం న్యాయం కాదని, వారు అనుసరిస్తున్నది ద్వంద్వ వైఖరని మనవిచేస్తున్నాను. భూములకు సంబంధించి అక్విజిషన్ ఎలా చేస్తారో ఇపుడే ప్రతిపక్ష నాయకులు మాట్లాడారు. రాష్ట్రం చేపడుతున్న ప్రాజెక్టులకు లక్షల ఎకరాలు అవసరమవుతుంది.

జలయజ్ఞం గురించి మేం తీసుకున్న ప్రాజెక్టులకు దాదాపు ఆరు లక్షల ఎకరాల భూములను సేకరించాలి. రాష్ట్రంలో ఉన్న మొత్తం వ్యవసాయ యోగ్యమైన భూమి 3.5 కోట్ల ఎకరాలు, అటవీ భూమి రెండు కోట్ల ఎకరాలు, మిగిలినది దేనికీ ఉపయోగపడని భూమి సుమారు రెండు కోట్ల ఎకరాలు, ఆ విధంగా మొత్తం భూమి సుమారు ఎనిమిది నుంచి తొమ్మిది కోట్ల ఎకరాలు ఉంటే అందులో ఒక శాతం కన్నా తక్కువ భూమినే మేం ప్రాజెక్టులు కట్టడానికి అక్వైర్ చేస్తున్నాం . మీరు దయచేసి ఒక విషయాన్ని గమనించాలి. మా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత మేం చేసిన భూసేకరణలో గడచిన నాలుగు సంవత్సరాలుగా ఏ ఒక్క చోట కూడా పట్టాదారులు కోర్టుకు వెళ్లిన పరిస్థితి ఉందా అని అడుగుతున్నాను. గతంలో ఉన్న పరిస్థితికి, ప్రస్తుత పరిస్థితికి చాలా తేడా ఉంది. మేం అధికారంలోకి వచ్చిన తరువాత భూసేకరణ అంతా కన్సెంట్ అవార్డుతో మాత్రమే తీసుకుంటున్నాం, నష్ట పరిహారం కూడా ఎక్కువ ఇస్తున్నాం . తరతరాలనుంచి అనుభవిస్తున్న భూమిని లాక్కుంటే ఎవరైనా ఎంత బాధపడతారో మాకు తెలుసు. ఒకవేళ భూసేకరణలో ఒక ఎకరం భూమి పోతే, అంతకు తక్కువ కాకుండా అంతకంటే మేలైన భూమిని వేరే చోట కొనుక్కోవడానికి అవకాశం కల్పించలేకపోతే, డబ్బు ఇవ్వకపోతే తప్పు అనే విషయం మాకు తెలుసు. Our R & R policy has been acclaimed best in the court. Our R.R policy has been copied by many other schemes. ఎక్కడైనా భూమి సేకరించాల్సి వస్తే అదే పద్ధతిలో చేస్తున్నాం. ఎస్ఈజడ్‌లకోసం వీలైనంతవరకు వ్యవసాయానికి ఉపయోగపడే భూమిని తీసుకోకుండా, వ్యవసాయానికి యోగ్యంకాని భూమినే సేకరిస్తున్నాం . కానీ ఎక్కడైనా తప్పనిసరిగా సేకరించాల్సి వస్తే ఉదాహరణకు సీపోర్ట్ దగ్గర ఏదైనా భూమి కావాల్సి వస్తే ప్రత్యేకంగా ఎందుకు చెబుతున్నానంటే కాకినాడ ఎస్ఈజడ్‌కు మొత్తం ఏడెనిమిది వేల ఎకరాలు కావాలి.

డా.నాగం జనార్ధనరెడ్డి : 10,500 ఎకరాలు.

DR.Y.S.RAJASEKHARA REDDY : I am not that sure. Whatever it is. నాకు తెలిసినంతవరకు అక్కడ ఎస్ఈజడ్ డెవలపర్స్ సుమారు ఐదారువేల ఎకరాలను వారు నేరుగా రైతులనుంచే కొనుగోలు చేశారు. సరైన ధర రాకుంటే రైతులు ఎందుకు అమ్ముతారు? పది రూపాయలు అదనంగా వస్తుందంటేనే అమ్ముతారు. ఆ విధంగా వచ్చిన మొత్తాన్ని తీసుకొని ఇంకొక చోట ఎకరానికి బదులుగా రెండెకరాలు కొనుగోలు చేస్తారు. అది కూడా రైతులు స్వచ్ఛందంగా అమ్మే పరిస్థితి. ఇంతకంటె మంచి రేటు ఇంతకు ముందు వచ్చిందా అని అడుగుతున్నాను. మన రాష్ట్రంలో బాగా సమర్థవంతంగా చేయగలుగుతున్నాం కాబట్టే సింగూరు, నందిగ్రామ్ లాంటి సంఘటనలు మన ఆంధ్రప్రదేశ్ ఎక్కడా జరగడరలేదు. చిన్న చిన్న సమస్యలు ఎక్కడైనా ఎదురైనా వెంటనే వాటిని పరిష్కరిస్తున్నాం .

(సీపీయం సభ్యులనుంచి అంతరాయం)

మిమ్ములను నేనేమీ అనలేదు. గ్రామాల్లో గానీ, పట్టణాల్లో గానీ పేదలకు ఇండ్లు నిర్మించడానికి స్థలం కోసం స్థల సేకరణకు సంబంధించి కూడా సమస్యలు వస్తున్నాయి. కొన్ని చోట్ల అనగా తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లాలు, కృష్ణా, గుంటూరు జిల్లాలోని గ్రామాల్లో ముఖ్యంగా డెల్టా ప్రాంతంలో భూసేకరణ సమస్యలు వస్తున్నాయి. అటువంటి చోట్ల ప్రభుత్వ రేట్ల ప్రకారం కాకుండా, మార్కెట్ రేటు కూడా చూసి some sort of rate the Government has fixed.

ఉ.11.30

వంద శాతం ప్రభుత్వం రేటు అయితే 150 శాతం ఇవ్వమని చెప్పాం. దానికి కూడా ఇష్టపడకుండా కొంత మంది కోర్టుకెళుతున్నారు, అనవసరంగా వాళ్లు ఇబ్బంది పడుతున్నారని అంటే దాన్ని రెండింతలు పెంచమని అన్నాం, మూడింతలు కూడా పెంచమన్నాం. అది కూడా కలెక్టర్, లోకల్ మంత్రి కూర్చుని వాళ్లను పిలిపించి మాట్లాడి ఏదో విధంగా వాళ్లకు ఇబ్బంది లేకుండా weaker sections కి చెందిన ల్యాండు కూడా ఎక్వైర్ చేయమని కోరుతున్నాం. Weaker sections కి ఇళ్లు కావాలంటే ల్యాండు ఎక్వైర్ చేయకుండా ఏ విధంగా కుదురుతుంది? ఇవాళ మేము ఏ ఒక్కరూ ఊహించని విధంగా ఈ 5 సంవత్సరాల్లో 70 లక్షల ఇళ్లు కట్టించే కార్యక్రమం చేస్తున్నాం. ఇందులో భూములు లేని వాళ్లు చాలా మంది ఉంటారు. ఇళ్ల స్థలాలు కూడా ఎక్వైర్ చేయవలసిన అవసరం ఉంది. మేము ఎక్కడైనా ల్యాండు ఎక్వైర్ చేస్తున్నా చాలా జాగ్రత్తగా వ్యవహరిస్తున్నాం, చాలా సెన్సిటివ్‌గా వ్యవహరిస్తున్నాం. ప్రభుత్వ స్థలాలు ఎక్కడైనా నిరర్థకంగా ఉన్న చోట encroachment లకు గురి కాకుండా దాన్ని అమ్మి సొమ్ము చేసి ఈ విధంగా weaker sections కి ఇళ్లు గానీ, పెన్షన్లు గానీ మరొకటి గానీ ఇస్తున్నాం. ఇందులో తప్పు ఉందేమో దయచేసి చెప్పండి. ఈ విధంగా మనం రిసోర్సెస్ మొబిలైజ్ చేసుకొంటున్నాం కాబట్టే ఈ విధంగా మనం ఖర్చులు పెట్టగలుగుతున్నాం కాబట్టే లక్ష కోట్ల రూపాయల బడ్జెట్ ఈ సంవత్సరం ఈ రాష్ట్ర అసెంబ్లీకి ఇవ్వగలిగాం. లక్ష కోట్ల రూపాయల బడ్జెట్ ను ఒక్క కొత్త పన్ను వేయకుండా ఇవ్వగలిగాం. లక్ష కోట్ల బడ్జెట్ ఇవ్వడమే కాదు, ఆ లక్ష కోట్ల రూపాయల బడ్జెట్‌లో 48 వేల కోట్ల రూపాయలు ప్లాన్ బడ్జెట్. అంటే డెవలప్‌మెంట్ బడ్జెట్. మనం 48 వేల కోట్ల రూపాయలతో ఒక్క సంవత్సరంలో డెవలప్ చేసుకుంటుంటే మన కంటే చాలా పెద్ద రాష్ట్రాలు, ధనికమైన రాష్ట్రాలు కూడా ఉన్నాయి. మనది 48 వేల కోట్ల రూపాయలు ప్లాన్ బడ్జెట్ కాగా మన తరువాత నెక్స్ట్ ప్లేసు 25 వేల కోట్ల రూపాయల బడ్జెట్‌తో మహారాష్ట్ర ఉంది. ఇన్ని రకాలుగా మేము ఆలోచన చేసి చాలా జాగ్రత్తగా ప్రభుత్వానికి సంబంధించిన ప్రతి చిల్లి గవ్వ కూడా ప్రభుత్వ ఖజానాలోకి తీసుకొని రాగలుగుతున్నాం కాబట్టే ఇంత పారదర్శకంగా, ఇంత పెద్దయెత్తున అభివృద్ధి చేసుకోగలుగుతున్నాం. ఆ విధంగా చేయగలిగాం కాబట్టే ఇరిగేషన్ ప్రాజెక్టుల మీద ఇంత పెద్ద యెత్తున పెట్టుబడులు పెట్టగలిగాం. ఆ బడ్జెట్‌ల గురించి చెప్పాలా? మాటి మాటికీ చెబుతుంటే మీరు భరించుకోలేరు.

గాంధీ హాస్పటల్ సైటు బ్యూటీ పార్లర్లకి, మసాజ్ సెంటర్లకి అమ్మారని చెబుతున్నారు. ఇట్లా మాట్లాడటం ఏమి పద్ధతి? గాంధీ మెడికల్ కాలేజి షిఫ్టు చేయవలసి వచ్చినప్పుడు ఇంతకు ముందు చంద్రబాబు నాయుడు గారు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు గాంధీ మెడికల్ కాలేజీని ముషీరాబాద్ జైలుకి షిఫ్టు చేసి, ముషీరాబాద్ జైలుని ఊరి బయటకు షిఫ్టు చేశారు. It is a good decision, I am not complaining. ఇక్కడ ఒరిజినల్‌గా ఉన్న గాంధీ మెడికల్ కాలేజీ సైటు ఆరెకరాలో, ఏడెకరాలో ఉంది. దీన్ని అమ్మి గాంధీ మెడికల్ కాలేజీ కట్టడానికి పెట్టిన అప్పు తీర్చడానికి వాడుకోవాలని ఫైల్సులో ఎక్కడో ఉంది. దానికి సంబంధించిన టెండర్లు కూడా చంద్రబాబునాయుడు గారు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడే పిలవడం జరిగింది.

ఆ పిలచిన టెండర్లు మేము అధికారంలోకి వచ్చాక ఫైనలైజ్ అయ్యాయి. ముగ్గురో, నలుగురో పెద్ద పెద్ద పార్టీలు వచ్చారు. అందులో ఫైవ్ స్టార్ హోటలో, సెవెన్ స్టార్ హోటలో కడుతున్నారు. ఎవరైతే ప్రభుత్వానికి ఎక్కువ రెవిన్యూ ఇస్తామన్నారో వాళ్లు సెలక్ట్ అయ్యారు. వాళ్లు ఇప్పుడు సెవెన్ స్టార్ హోటలో, ఫైవ్‌స్టార్ హోటలో గాంధీ మెడికల్ కాలేజీ సైటులో కడుతున్నారు. ఆ విధంగా కడుతుంటే మసాజ్ పార్లర్లు ......

శ్రీ జి.కిషన్‌రెడ్డి : లిస్టులో ఉంది సార్. మీ ప్రభుత్వం మసాజ్ సెంటర్లు కావాలని అడిగింది. నేను చూపిస్తాను.

డా.వై.ఎస్.రాజశేఖర్‌రెడ్డి : ఏదన్నా మనం మాట్లాడుతుంటే ప్రజలందరూ చూస్తున్నారని గమనించుకోవాలి. ఊరికోవయ్యా, కూర్చోవయ్యా. Any five star hotel will have a Gym. ఫైవ్ స్టార్ హోటల్‌లో, సెవెన్ స్టార్ హోటళ్లలో జిమ్స్ ఉండవా? ఇది ఏమన్నా కొత్తగా వస్తున్నదా? ఏమన్నా అర్థమున్నదా? ప్రతి దానికి ప్రభుత్వాన్ని ఏదో విధంగా విమర్శించాలి, మేము చేస్తున్నది అంతా తప్పు, మీ పక్కనాయన చేసింది చాలా ఒప్పు అంటే ఎలాగ? కిషన్‌రెడ్డి గారూ అప్పుడు మీరంతా కలిసి ఉన్నారు, ఇప్పుడు మీరు కలిసి లేరు కదా.

ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్టు చంద్రబాబునాయుడు గారే మొదలు పెట్టారట. మేము కాదన్నామా? ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్టుకి సంబంధించిన ల్యాండు ఎక్విజిషన్ ఆయన టైములోనే చేశారు. కానీ దానికి సంబంధించిన ఫైల్సు క్లియరెన్సులన్నీ మేము వచ్చిన తరువాత జరిగింది.

డా.నాగం జనార్ధన్‌రెడ్డి : సార్, మొత్తం ఫైల్సు పెట్టమనండి, పర్మిషన్లు ఎవరు తెచ్చారో చూపిస్తాం.

డా.వై.ఎస్.రాజశేఖర్‌రెడ్డి : భారత ప్రభుత్వానికి సంబంధించిన క్లియరెన్సులు కూడా మేము అధికారంలోకి వచ్చాక వచ్చాయి. దానికి సంబంధించిన.....

(డా.నాగం జనార్ధన్‌రెడ్డి గారి చే సభకు అంతరాయం)

MR.SPEAKER : Janardhan Reddy garu, what is this?

డా.వై.ఎస్.రాజశేఖర్‌రెడ్డి : మా కొణతాల రామకృష్ణ గారు అంటున్నారు, చార్మినార్ కట్టించింది కూడా చంద్రబాబు నాయుడు గారేనని చెప్పమంటున్నారు. ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్టుకి సరిగ్గా మూడు సంవత్సరాల క్రితం యుపిఏ అధ్యక్షురాలు శ్రీమతి సోనియా గాంధీ గారు పునాది రాయి వేశారు. దానికి సంబంధించిన నామకరణం కూడా మేమే చేశాము. సరిగ్గా మూడు సంవత్సరాల్లో దాన్నిపూర్తి చేశాము. 9 సంవత్సరాలు అధికారంలో ఉండి చంద్రబాబునాయుడు గారు చేయకుండా ఉంటే, 9 సంవత్సరాల్లో ఆయన చేయని పనిని మేము మూడు సంవత్సరాల్లో చేశామని ఎందుకు బాధపడతావయ్యా జనార్ధన్? ఎవరి అదృష్టాలు వాళ్లకుంటాయి. మేము ఇంత బాగా చేశాము కాబట్టే ఇంత పెద్దయెత్తున ఉద్యోగావకాశాలు పెరుగుతున్నాయి. సెజ్‌ల గురించి సెత్తీ, నోరూ బాదుకున్నారే, సెజలు చాలా తప్పు, ఇవ్వకూడదని అన్నారు. ఒక్కొక్క SEZ లో చాలా ఉద్యోగావకాశాలు వస్తున్నాయి. నెల్లూరులో అపాచీ అనే SEZ కి 250 ఎకరాలు స్థలం ఇచ్చాము. ఎకరాకు లక్ష రూపాయలకో, రెండు లక్షల రూపాయలకోఇచ్చామనుకుంటా. రెండున్నర సంవత్సరాలకి ఇండస్ట్రీ

పూర్తయ్యేలా వాళ్లకు స్థలం ఇచ్చాము. సంవత్సరం లోపలనే వాళ్లు ఇండస్ట్రీ కట్టేశారు. అక్కడ ఇవాళ 6000 మందికి పైగా ఉద్యోగం చేస్తున్నారు. అందులో ఎక్కువ మంది యువకులు, 20 నుంచి 25 సంవత్సరాల్లోపల వయస్సు కలిగిన వారు. ఆ పని చేస్తున్న వాళ్లలో 60 నుంచి 70 శాతం దాకా మహిళలు ఉన్నారు. ఎంత పెద్దయెత్తున ఉద్యోగావకాశాలు వస్తున్నాయి? విశాఖపట్టణంలో విపరీతమైన గ్రోత్ వస్తున్నది. టెక్స్‌టైల్ SEZ గానీ, ఇండస్ట్రియలైజేషన్ గానీ విపరీతమైన గ్రోత్ వస్తున్నది. కాకినాడలో రిఫైనరీ వస్తున్నది. విశాఖపట్టణంలో రెండు రిఫైనరీలు వస్తున్నాయి. విశాఖపట్టణం స్టీల్ ప్లాంటు ఎక్స్‌పాన్షన్ జరుగుతున్నది. కోస్తల్ కారిడార్ అంతా because of ports, because of increasing International trade బాగా పెరుగుతున్నది. Are we not to support?

ఉ.11.40

నెల్లూరులో అయితే ఎన్ని పరిశ్రమలు వచ్చాయంటే, అది ఊహించలేము. చిత్తూరు జిల్లాలో ఒక ఎస్ఈజడ్ ఇచ్చాము. ఒకటే రోజు 10 ఎస్ఈజడ్‌లకు శంకుస్థాపనలు చేసాము. ప్రకాశం జిల్లాలో ఓడరేవు దగ్గర ఒకపెద్ద పోర్టు వస్తోంది. గుంటూరు జిల్లా నిజాంపట్నంలో ఒక పోర్టు మరియు ఇండస్ట్రియల్ జోన్ వస్తోంది. మచిలీపట్నంలో ఒక పోర్టు మొదలయ్యింది, దానికి సంబంధించి అక్కడ కూడా ఇండస్ట్రియలైజేషన్, ఒక్క పోర్టే కాకుండా ఒక పవర్ ప్లాంట్‌కు కూడా స్థలం ఇవ్వడం జరిగింది. ఇంత పెద్దఎత్తున పారిశ్రామికీకరణ జరుగుతోంది, ఇంత పెద్ద ఎత్తున ఐటీ రంగం అభివృద్ధి చెందుతోంది, ఇవన్నీ గాలిలో వస్తాయా అధ్యక్షా? ఫుడ్ ప్రాసెసింగ్ అనేది ఊహించలేని స్థాయిలో పెరుగుతోంది. ఏదైనా ఇండస్ట్రీ గాని, ఐటీ గాని వస్తేనే తప్ప ఎంప్లాయిమెంట్ బాగా పెరగడానికి అవకాశం వుండదు కదా! ఇండస్ట్రియలైజేషన్ పెరిగితే తప్ప, రాష్ట్ర ప్రభుత్వానికి ఆదాయాలు కూడా పెరగవు కదా. పరిశ్రమల్లో ఏదైనా ప్రాడక్ట్స్ ఉత్పత్తి అయితే తప్ప ట్యాక్సులు పెరగవు కదా. ట్యాక్సులు పెరగకుండా వుంటే అభివృద్ధి జరగదు కదా, సంక్షేమం జరగదు కదా. అభివృద్ధి, సంక్షేమం రెండూ జరగాలనుకున్నా కూడా ప్రభుత్వానికి ఆదాయం పెరగాలా లేదా? ఆదాయం పెరగడానికి ఇటువంటి ఎస్ఈజడ్‌లు రావాల్సిన అవసరముందా, లేదా? ఎస్ఈజడ్‌లు రావాల్సి వుంటే భూమి అవసరముందా, లేదా? కానీ ఎక్కడ భూమి ఇస్తున్నాము అంటే ఏ ఒక్కచోట కూడా తరి భూమి, వ్యవసాయానికి యోగ్యం అయిన భూమి ఇవ్వడం లేదు, తప్పనిసరి అయితే తప్ప.

( 'బీదవాళ్ల భూములను లాక్కుంటున్నారు సార్' అని సిపిఎం గౌరవ సభ్యులు శ్రీ ఎం.ఏ. గఫూర్ గారు అన్నారు)

ప్రధాన ప్రతిపక్ష పార్టీకి ఒక పెద్ద బాధేమంటే – ఇదేంది.. మేము 9 సంవత్సరాలలో అధికారంలో వున్నప్పుడు ఇటువంటి అభివృద్ధి జరగలేదూ, సంక్షేమం జరగలేదూ..ఇప్పుడే జరుగుతోందే.. మేము 9 సంవత్సరాలు అధికారంలో వుంటే, ఏడు సంవత్సరాలు కరువేనా? ఇప్పుడేంది 5 సంవత్సరాలు వరసగా వర్షాలు పడుతున్నాయే అని బాధపడితే దానికి మేమేం చెయ్యాలి అధ్యక్షా. మేమేమో అక్కడో, ఇక్కడో తప్పనిసరై ఒక ఐటీ ఎస్ఈజడ్‌కో లేకపోతే ఇన్ఫోసిస్ లాంటి కంపెనీకో, యాభై ఎకరాలో, వంద ఎకరాలో, రెండు వందల ఎకరాలో ఇస్తే, అది పెద్ద తప్పు. కానీ ఆయన ఐఎంజీకి 900 ఎకరాలు ఇస్తే అది ఒప్పు. ఇప్పుడే చెప్పుకున్నారు అధ్యక్షా, ఐఎంజీకి 900 ఎకరాలు ఇవ్వడమనేది పెద్ద ఎత్తున క్రీడాకారులను తయారుచేసే కార్యక్రమం కోసమని, చైనాతో పోటీ పడే లెవల్‌కు తీసుకుపోవడానికని.. అధ్యక్షా, ఎంత అన్యాయమైన విషయం ఇది. రోశయ్య గారు చాలా క్లియర్‌గా చెప్పారు. ఎప్పుడిచ్చారిది? అసెంబ్లీ డిసాల్వ్ అయిన తరువాత, తాను కేర్‌టేకర్ గవర్నమెంట్‌లో వుండి, 900 ఎకరాల పొలం, రు. 30 వేలకు, రు. 40 వేలకు ఇస్తాడండీ? దాని పక్కనే తన భార్య పేరుతో వున్న

పొలం, తానే రు. 2 కోట్లకు రిజిస్టర్డ్ వేల్యూకు అమ్ముకుంటాడు. రిజిస్ట్రేషన్ ప్రకారం అది రు. 2 కోట్లు. వాస్తవంగా ఎంతకు అమ్మాడో మాకు తెలియదు. అంతకంటే రెండు సంవత్సరాల క్రితం దాన్ని రు. 2 కోట్లకు అమ్ముకుని, రెండు సంవత్సరాల తరువాత దాని పక్కనే వున్న ఇంకొక భూమిని రు. 40 వేలకు, రు. 50 వేలకు ఇచ్చినాడంటే, నీతి నిజాయితీ ఆయన దగ్గర మేమందరం నేర్చుకోవాలా? మొన్నగనక మానవతావాదం నేర్చుకొన్నట్లు. మీ దగ్గర మొన్న మానవతావాదం నేర్చుకున్నామండీ, ఇవ్వాళింక నీతి–నిజాయితీ మీ దగ్గర నేర్చుకోవాలి.

(తెలుగుదేశం పార్టీ ఫ్లోర్ లీడర్ శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు తమ స్థానం వద్ద నిలబడి అభ్యంతరం వ్యక్తం చేయసాగారు, అధికార పక్ష సభ్యులందరూ కూర్చోండి అంటూ కేకలు వేయసాగారు)

అధ్యక్షా, ఇవాళ ఒక్కటి కాదు. అసలు ఎంత అన్యాయం అధ్యక్షా. గచ్చిబౌలిలో కట్టిన స్టేడియంలన్నీ వాళ్లకు ఇచ్చేసారు . I think, లాల్ బహదూర్ స్టేడియం కూడా ఇచ్చినట్లున్నారు, నాకు సరిగ్గా గుర్తు లేదు. I am subject for correction. గచ్చిబౌలి స్టేడియంతోబాటు, లాల్‌బహదూర్ స్టేడియం కూడా ఐఎంజీ వాళ్లకి ఇచ్చినారు కదా? (అధికారపక్ష సభ్యులను అడిగితెలుసుకుంటూ). లాల్ బహదూర్ స్టేడియం గాక, 14 స్టేడియంలు ఇచ్చి, ఆ విధంగా ఇవ్వడమే గాక, సంవత్సరానికి రెండున్నర కోట్లు ఆ స్టేడియం మెయింటెనెన్స్‌కు ప్రభుత్వం ఇస్తుంది, హైదరాబాదును బాగా పబ్లిసైజ్ చేయడానికి కూడా ఇంకొక రెండున్నర కోట్ల రూపాయలు వారికిస్తారు, రిజిస్ట్రేషన్ చేయించడానికి రిజిస్ట్రేషన్‌కు కూడా ఎగ్జెంప్షనే.

శ్రీ ఎం.ఏ. గఫూర్ : సార్, వాళ్లు (ప్రధానప్రతిపక్షం) ఆ విధంగా చేసి ఇవతలకు వచ్చారు, మీరు కూడా చేసి ఇక్కడకి వస్తారా?

డా. వై.యస్. రాజశేఖరరెడ్డి :మేము ఇట్లాంటివి చేయనే, చేయం గఫూర్ ... ఇబ్బందిపడకు, మేమిక్కడే వుంటాం. ఇవాళ 197 సీట్లే వున్నాయి, మాకు రేపు 230 వస్తున్నాయి. డోన్ట్ వర్రీ, చూస్తా వుండు గఫూర్. మా ప్లేస్‌లేం మారవు, మీ ప్లేస్‌లు ఎక్కడెక్కడ వుంటాయో, ఒక్కసారి ఆలోచన చేసుకోండి....చూద్దాం సార్... చూద్దాం. (శ్రీ ఎం.ఏ. గఫూర్ గారిని ఉద్దేశించి)

(ప్రతిపక్ష సభ్యుల నుంచి అంతరాయం )

అధ్యక్షా, ఒక్క ఐఎంజీనే కాదు, ఆఖరికి జూరాల దగ్గర ఒక పవర్ స్టేషను... జూరాల 40 మెగావాట్లు అనుకుంటాను. జూరాల పవర్ హౌస్‌కు సంబంధించి అడ్డగోలుగా టెండర్ల ఫైనలైజేషన్ ఎప్పుడు చేసారు అధ్యక్షా? ఎలక్షన్లు పూర్తి అయిపోయిన తరువాత, ఫలితాలు రాకముందు, ఆ మధ్యకాలంలో జూరాలకు సంబంధించిన టెండర్లు ఇర్రెగ్యులర్‌గా ఫైనలైజ్ చేసారు. రెగ్యులర్‌గా ఫైనలైజ్ చేసినా మాకు అభ్యంతరం లేదు. వాళ్లు చేసినదంతా పూర్తిగా నీతి. నిజాయితీకి చెప్పుకోవాలంటే ముందు చంద్రబాబు నాయుడినే చెప్పుకోవాలి. అధ్యక్షా, మానవీయతలో కానివ్వండి, నీతి నిజాయితీల్లో కానివ్వండి, ట్రాన్స్‌పరెన్సీలో కానివ్వండి, చెప్పినమాట నిలబెట్టుకోవడంలో కానివ్వండి, మాకు మీరు ఎక్కడ దరిదాపుల్లో కూడా వుండరు, you are no match to us. దయచేసి మీరు ఏమన్నా మాట్లాడినప్పుడు కొంచెం ఆలోచన చేసుకుని మాట్లాడండి. మీరు అలాంటివి మాట్లాడి, మళ్లా మేము మాట్లాడితే ఎదురుదాడి అంటారు. ఎదురుదాడి అంటే ఎట్లా? ఈ హౌస్‌ను వాడుకొని మీరేమో మమ్మల్ని వున్నవీ, లేనివీ వరసబెట్టి ఏదంటే అది మాట్లాడవచ్చు. కానీ మేం దానికి జవాబు చెబితే

దానిని ఎదురుదాడి అంటారు. అంటే మీరు ఏం మాట్లాడినా కూడా మేము కూర్చుని వుండాలా? ఇది తప్పు నాయనా!

(సభలో హర్షధ్వానాలు)

ఎప్పుడైనా, ఎవరినైనా అన్నప్పుడు, కొంచెం మంచిచెడు ఆలోచన చేసుకుని అంటే మంచిది. అన్న తరువాత జవాబులు వినే ఓపిక కూడా వుండాలి. మీ వాళ్లకు కూడా చెప్పండి. మీరు మాట్లాడేటప్పుడు, ఇబ్బందిలేకుండా మా వాళ్లు ఏ ఒక్కరు కూడా జవాబు చెప్పకుండా వినే ఏర్పాటుచేసుకున్నాం. కానీ మేము మాట్లాడేటప్పుడు మీ నలభై, నలభై అయిదు మందైనా కనీసం వినద్దా? మేము రెండు వందల మందిమి వుండి, మీరు మాట్లాడేదంతా పూర్తిగా వింటున్నాము కదా? తప్పిది. కాబట్టి దయచేసి, ఇవన్నీ కూడా గమనించమని కోరుతున్నాను. ఎట్టి పరిస్థితుల్లోనూ, మళ్లీ మనవిచేయాల్సి వస్తున్నదేమంటే, హౌస్ కమిటీ వేసే విషయంలో మామూలుగా అయితేవేయాల్సిందే. ఎటువంటి ఎలిగేషన్ వచ్చినా ఏముంది, ఈ హౌస్‌లో పదిమందీ పోయి ఏమైనా విషయాలుంటే చూస్తారని చెప్పి. కానీ, the way House Committees are being now run, some of the Members in the House Committee కేవలం, ఏవిధంగా దీన్ని పొలిటిసైజ్ చేసుకోవడానికి, రాజకీయ లబ్ధికి వాడుకుంటున్నారో, ఇది చాలా తప్పిది. అటువంటి పరిస్థితులున్నాయి కాబట్టే అక్బరుద్దీన్ గారు కూడా చాలా కరెక్టుగా చెప్పారు – హౌస్ కమిటీ అంటూ వేస్తే దీని రిపోర్టు వచ్చేసరికి ఆరు నెలలో, సంవత్సరమో అవుతుంది, ఇంతలోపల ఈ హౌస్‌టర్మ్ అయిపోతుందని చెప్పారు. కాబట్టి ఏ మాత్రం లాభం వుండదు.

డా. కె. నగేష్ః సార్, ఆల్ పార్టీ మీటింగ్ పెట్టండి సార్.

మీకేమైనా అనుమానాలుంటే, ఇబ్బందులుంటే, మీకు స్పెసిఫిక్‌గా ఏమైనా సమస్యలుంటే, వ్రాతపూర్వకంగా మాకివ్వండి. I will assure you that I will get it enquired....

డా.కె. నగేష్ః సార్, అఖిలపక్షం మీటింగ్ పెట్టండి సార్.

మీరు ఏమున్నా కూడా in-writing మాకివ్వండి లేకపోతే మా మంత్రి గారికివ్వండి. తప్పనిసరిగా ప్రతిదీ ఎంక్వైరీ చేయించి, మళ్లా మీకు జవాబు కూడా ఇస్తాననే విషయాన్ని మనవి చేస్తున్నాను.

(సీపీఎం ఫ్లోర్ లీడర్ శ్రీ నోముల నర్సింహయ్య గారి నుంచి సభకు అంతరాయం)

MR. SPEAKER: That is enough now. It is already 11.50 am now. One question has taken almost three hours. ఇంకా దీనిపైన చర్చ కావాలంటే కాదు. ప్రతిఒక్క గౌరవ సభ్యులు, మీ మీ పార్టీల నుంచి అభిప్రాయాలను వ్యక్తం చేసారు.

( 'ప్రొటెస్ట్‌కు అవకాశం కల్పించండి సార్' అంటూ సీపీఎం ఫ్లోర్ లీడర్ శ్రీ నోముల నర్సింహయ్య గారు గౌరవ సభాపతిని అభ్యర్థించసాగారు)

Members from each party have expressed their views. (Addressing Sri Nomula Narasimhaiah) Do you want to register your protest? No further reply will come from the

Government. The matter is closed now. If you want, you can register your protest. The subject will be closed after that.
ఉ. 11.50

మిస్టర్ స్పీకర్: సుమారు మూడు గంటలు ఒక ప్రశ్నపై సుదీర్ఘంగా చర్చ జరిగింది. మెయిన్ క్వశ్చన్ నుండి సప్లిమెంటరీ క్వశ్చన్స్ వరకు మొత్తం ఓవరాల్‌గా సెజ్‌ల గురించి, రాష్ట్ర వ్యాప్తంగా అనేక అంశాలు చర్చకు వచ్చాయి. మీరు అడిగారు. వారు సమాధానం చెప్పారు. Now I have to close the subject and then go to the next subject. స్పెసిఫిక్‌గా మీరు అదీ, ఇదీ అంటే ఫరవా లేదు. మీరు అడిగిన as far as that House Committee is concerned, the Government has taken a stand. మిగతా ఇష్యూలు ఏమైతే ఉన్నాయో.. అందరు మాట్లాడారు. మీరు వినండి. I am only advising the House. I am trying to tell my opinion. The matter is closed. దీని పైన if you want to register your protest - మరల మేము ప్రభుత్వాన్ని అడుగుతాము. మరల వాళ్ళు సమాధానం చెప్పాలనేది అయిపోయింది.

SRI AKBARUDUDDIN OWAISI: Few facts are required to be set right.

MR. SPEAKER: You have raised certain aspects. Government has replied.

(టీఆర్ఎస్ పార్టీ సభ్యుల అంతరాయం)

రాజేందర్ గారూ వినండి. ఏదో ఒక సొల్యూషన్ వస్తుంది. మీరు, నేను మాట్లాడుతూ పోతే ముగింపు రాదు. ఇది క్వశ్చన్ అవర్ లో ఫస్ట్ క్వశ్చన్ గం. 8.30 నుండి స్టార్ట్ అయింది. ఇప్పుడు అల్‌రెడీ 12 గంటలవుతుంది. Three hours the First Question has taken. The question turns to so many areas. ప్రశ్న అనేక అంశాల మీద వెళ్ళి పోయింది. ఎందుకు వెళ్ళి పోయిందో అనేది I am not faulting anyone. The situation demands like that. The CM has reacted and expressed his views and the subject is closed. Your ultimate demand is House Committee. That has not been agreed. If it is not agreed, you have your own option. You kindly pursue that - లేదా దీనితోనే కంటిన్యూ చేసి ఇదే విధంగా అల్లరి చేసి హౌస్ ఎడ్జోర్న్ చేయమంటే అలానే చేస్తాను.

శ్రీ ఈ. రాజేందర్: సమాధానం కావాలి సార్.

మిస్టర్ స్పీకర్: మూడు గంటల చర్చ తరువాత these are all unprecedented. ఏ రోజూ కూడా ఈ విధంగా జరగదు. ప్రశ్నోత్తరాలు ఒక గంట మాత్రమే వుంటాయి. ఒక ప్రశ్న మూడు గంటలు జరిగింది. I am not faulting any one, but at the same time, I am asking you to rescue the House out of the situation. The matter is closed and it is my responsibility. మీరు సంతృప్తి పొందే విధంగా సమాధానం వచ్చిందని నేను అనడం లేదు. మీరు రాలేదని అనడంలో తప్పు ఏమీ లేదు. కానీ, ఈ ప్రశ్న ఇంతటితో క్లోజ్ చేయాలి. See I am very clear. The matter is already closed. But, ఇంతసేపు సభ జరిగిన తరువాత still I am giving you the option. Please avail it. If you want to continue it - సరే, రాజేందర్ గారూ, మీకు ఇంకా చర్చ జరగాలి, ఇంకా సమాధానాలు కావాలి కాబట్టి ఇంకా you want detailed discussions as if three hours time were not sufficient.

Rest of the Questions are deemed to have been answered(అనుబంధము - 1).

SRI AKBARUDDIN OWAISI: Shall I not register my protest?

MR. SPEAKER: What did I say? Did I deny it? I am very clear. మరల ప్రభుత్వాన్ని ప్రశ్నలు, ఉత్తరాలు అంటే కుదరదు.

SRI AKBARUDDIN OWAISI: I should be given sufficient time to protest.

MR. SPEAKER: Sufficient time is given for discussion. It will not be possible for protest. Protest is because, in spite of there being sufficient discussion, you are not happy. నేను సబ్జెక్ట్ క్లోజ్ చేశాను. మీరు నిరసన తెలపాలంటే I will leave it to you. మెంబర్స్‌కు నిరసన తెలపడానికి అవకాశం ఇవ్వాలని కోరుతున్నారు. I would like to start from TDP.

(సీపీఐ, సీపీఎం సభ్యుల నుంచి అంతరాయం)

నరసింహయ్య గారూ, నేను మిమ్ములను పిలిచాను. మరల వారికి అవకాశం ఇచ్చాను. మిమ్ములను పిలిచిన తరువాత మీకు అవకాశం ఇవ్వకుండా ఉండను. మీకు తప్పనిసరిగా అవకాశం కల్పిస్తాను. ఇప్పుడు మాట్లాడండి. Please register your protest and conclude the matter. ఇంకా ఏమి చేయమంటారు చెప్పండి?

శ్రీ నోముల నర్సింహయ్య: అధ్యక్షా, ముఖ్యమంత్రి గారు తెగ అవస్థ పడ్డారు. భూములకు సంబంధించి నిరర్ధక మైన భూములు, వాటిని రక్షించలేని భూములు. ప్రభుత్వం మాత్రం ఎందుకు సార్? దానిని ఎవ్వరు రక్షి స్తారు? దానిని కూడా ఎవ్వరో ఒకళ్ళకి అమ్మి వేస్తే పోతుంది కదా. ముఖ్యమంత్రి గారు మట్లాడుతూ మనకు అవసరం లేని విషయం నందిగ్రామ్, సింగూర్ భూముల గురించి చెప్పారు. నందిగ్రామ్‌లో భూములు తీసుకోం మొర్రో అని ముఖ్యమంత్రి, అసెంబ్లీ అందరూ చెప్పినా సరే, పాలక పక్షాలు, వారి అడుగులకు మడుగులు ఒత్తుతున్న వారు మొత్తం ఊళ్ళలో లాండ్ మైన్స్ పెడితే ,ఇక్కడ అటువంటి పని ఎవ్వరైనా చేశారా? పాలక పక్షాలు ఆ పని చేసింది. అరాచక శక్తులతో కూడినవి. ఇంత కంటే కిరాతకమైనది మరొకటి లేదు. దానికి వారు అక్కడ గొడవ జరిగిందట, ఇక్కడ నాతో గొడవ జరగలేదట. ఇక్కడ వున్నటువంటి వామపక్షాలు ఆ పని చేయాలా? ఆ పని చేస్తే మీ ప్రభుత్వం మిగులుతుందా? అందుకని ఆలోచన లేకుండా చెప్పడమనేది సరైనది కాదనేది మొదటి ప్రశ్న. ఇప్పుడు ముఖ్యమంత్రి గారు ఏమో బయటకు వెళ్ళిపోయారు. మేము కోరేది ఒక్కటే సార్. మీరు భూముల కోసం, ప్రభుత్వ భూమి అనేది ప్రజల ఆస్తి.

మిస్టర్ స్పీకర్: నర్సింహయ్యగారూ, వారు చెప్పిన జవాబుకు మీ సమాధానం కాదు ఇది.

శ్రీ నోముల నర్సింహయ్య: అవును సార్. వారు అన్ని చెప్పారు. అదే మేము వివరణ ఇచ్చేటప్పుడు..ప్రొటెస్ట్ ఎందుకు చేస్తున్నామో చెబుతున్నాను.

మిస్టర్ స్పీకర్: ఏ విధంగా తెలపాలనేది మీకు తెలుసు. మీరు బ్రీఫ్‌గా చెప్పి కంక్లూడ్ చేయండి.

శ్రీ నోముల నర్సింహయ్య: మూడు, నాలుగు అంశాలున్నాయి. వాటిని చెప్పి క్లోజ్ చేస్తాను. రెండు, మూడు నిమిషాలు

మిస్టర్ స్పీకర్: The matter is closed అని చెప్పాను కదా.

శ్రీ నోముల నర్సింహయ్య: కనీసం రెండు నిమిషాలు టైం ఇవ్వకపోతే ఎట్లా అధ్యక్షా?

మిస్టర్ స్పీకర్: నర్సింహయ్య గారూ, ఈ విధంగా సభను నడపమంటారా? మీరు కూర్చోండి. ఒక్క నిమిషం. I will tell you. ఈ రోజు మొదటి ప్రశ్న స్టార్ట్ అయినప్పుడు I let all the Members to have option. My responsibility lies on all of you. While discharging my responsibility, ఈ విధంగా సభను వదలి వేస్తే ఇప్పుడు 12 గంటలైంది. My responsibility lies on all of you. మీకు కాని, వారికి కాని చెపుతూనే వస్తున్నాను. While I am trying, unless I get support from all of you, it is not possible. ఇప్పుడు మీ ప్రొటెస్ట్ ఎలా చేస్తే 1.30 నిమిషాల వరకు ఇదే నడుస్తుంది. As a Presiding Officer, I have the responsibility to the House. I have to stop it at some point. కొంచం కఠినంగా వ్యవహరిస్తే మీరు బాధ పడతారు. మీ సూచనల మేరకు నేను నడిస్తే సభ ఇలాగే కొనసాగుతుంది.

(ప్రతిపక్ష సభ్యుల నుంచి అంతరాయం)

మీరు చూడండి అన్ని విషయాలు. The time has come to react. You understand the situation. ఒక ప్రశ్నతో హౌస్ entire time అయిపోతే ఎట్లా?

మ. 12.00

శ్రీ నోముల నర్సింహయ్య : సార్, మీరు చెబుతున్నట్లు సమయాభావం ఉంది అనేది కరక్టే. మా వరకు రాగానే ఇలాంటి పరిస్థితి వస్తే ఎలా సార్? పాలకపక్షం వారేమన్నారంటే నిరర్థకమైన భూములను అమ్ముతున్నాము అన్నారు. అంతకంటే తప్పుడు మాట మరొకటి ఉందా సార్? భూమి నిరర్థకమైనదా? అధికారంలోకి వచ్చిన ప్రతివాళ్లు ఇదే విధంగా చేస్తే ఆ భూములు ఇప్పటివరకు మిగిలేవేనా? ఎన్‌క్రోచ్ అవుతున్నాయంటున్నారు. ఎన్‌క్రోచ్ అయితే మనమెందుకు? ఈ చట్టాలెందుకు? అందుకని సార్, భూములమ్ముకోవడమంటే "ఇంట్లో ఎలుకలు ఉన్నాయని ఇల్లు తగులబెట్టుకోవడమే". ఇది అత్యంత బాధాకరమైన విషయంగా నేను చెప్పదల్చుకొన్నాను. ఎస్ఇజడ్‌ల కొరకు అని తీసుకున్న భూములకు చెందిన రైతులకు అరకొరగా డబ్బులు ఇచ్చారు. వీళ్లేమో వేల కోట్ల రూపాయలు ఆర్జించి, పేద రైతులకు చిప్ప చేతికి ఇచ్చారు. అందువల్ల ఈ ఎస్ఇజడ్ ల వల్ల ఏదైనా లాభం వస్తే అది పాలక పక్షం వారికి, ప్రభుత్వానికి వచ్చిందే తప్ప మరొకరికి రాలేదు. అలాగే....

MR. SPEAKER : Narasimhaiah garu, you are a senior Member . ప్రతి ఒక్క సభ్యుడు మేము చెప్పిందే చేస్తామంటే from tomorrow, I will abide strictly by the rules. That is the only way the House can be rescued from such a situation. మీరు ఒక మాట చెప్పి వెళ్లిపోతే సరే గానీ, ప్రతి ఒక్క సభ్యుడు నేను మాట్లాడతాను, సమాధానం కావాలి అంటే ఇలానే అవుతుంది. The House should evolve some principle for better functioning. We have a responsibility నర్సింహయ్య గారు. పూర్తి చెయ్యండి.

శ్రీ నోముల నర్సింహయ్య : అధ్యక్షా, మీరు మైక్ కట్ చెయ్యకపోతే నేను రెండు నిముషాలలో ముగించేవాడిని.

మిస్టర్ స్పీకర్ : మైక్ కట్ చెయ్యకపోతే ఇరవై నిముషాలైనా పూర్తి చెయ్యరు నర్సింహయ్యగారు. నన్ను చూస్తూ మాట్లాడుతుంటే మీరు మోటివేట్ అవుతూ ఉంటారు.

శ్రీ నోముల నర్సింహయ్య : ఈ ప్రభుత్వానికి భూములను అమ్ముకోవడం తప్ప ఇంకేమీ మిగలలేదు. గత ప్రభుత్వం ఇంత అమ్మింది, ఇప్పుడు మేము ఇంత అమ్ముతున్నాము. ఇదా సార్ చెప్పేది. భూములమ్మి ముసలివాళ్లకు పెన్షన్లు ఇస్తున్నారట. ఎంత లజ్జాకరమైన విషయం సార్ ఇది? రాష్ట్రం అభివృద్ధి చెందుతోందట, అన్ని విషయాలలో ముందంజలో ఉన్నదిట, అయినా భూములమ్మి పెన్షన్లు ఇస్తారట, భూములమ్మి ఇళ్లు కట్టిస్తారట. Speaker Sir, I am not yielding మా దగ్గర ఒక మాట చెబుతారు.....

MR. SPEAKER: Now we are converting into a Full Time Debate. నర్సింహయ్యగారు ఒక్క నిముషం. మీరు మాట్లాడిన తరవాత మేము మాట్లాడవద్దా అని ఇంకొకరంటారు. ప్రొటెస్ట్ అనేది గతంలో ఎప్పుడూ లేదు. ఇది ఫస్ట్ టైం. The member who has given a notice has to express his protest. దానిని మీరు ఉపయోగించుకోండి. సాంప్రదాయమే నేను చెబుతున్నాను.

శ్రీ నోముల నర్సింహయ్య : అధ్యక్షా, I am very sorry. (ప్రతిపక్షస్థానం వైపు చూపిస్తూ) తమరు ఇటు ఉన్నప్పుడు మనం ప్రొటెస్ట్ చేసింది నిజం. ఈ హౌస్ ఎవరో ఒక్కరి ప్రాపర్టీ కాదు సార్. భూముల అమ్మకాలనేవి అందరి ప్రాపర్టీ. అందుకని అందరం అడుగుతున్నాం. దయచేసి తమరు వినాల్సిందేమంటే పేదవాడు హైదరాబాదు, ఇతర పట్టణ ప్రాంతాలలో సెంటు, అర సెంటు భూమిలో గుడిసె వేసుకుంటే రెగ్యులరైజ్ చెయ్యడానికి పాపం మంత్రిగారికి చేతులు రాలేదు. పేదవాడికి ఇళ్ల స్థలాలు ఇవ్వమంటే ఆవగింజంత ఇచ్చిన దాఖలాలు లేవు సార్. ఈ ప్రభుత్వం పేదలకు సంబంధించిన భూములను పెద్దలకు ఇస్తుంది, వారికే రక్షణ కవచంగా ఉంటుంది. అందుకని సిపిఎం పార్టీ నిరసిస్తూ వాకౌట్ చేస్తోంది.

(సిపిఎం సభ్యులు సభనుండి వాకౌట్ చేశారు. )

శ్రీ ఇ. రాజేందర్ : అధ్యక్షా, గతంలో కూడా ఈ సమస్యను ఈ వేదిక మీద ప్రస్తావించారు. ఆ సమస్యకు పరిష్కారం రా కపోతే తెలంగాణా రాష్ట్ర సమితి కోర్టుకు కూడా వెళ్లిన విషయం మీకు తెలుసు.

1. నిబంధనలకు విరుద్ధంగా ఎవరైతే టైం ప్రకారం ఇండస్ట్రీస్‌ను ఎస్టాబ్లిష్ చెయ్యలేదో వాటిని హాండోవర్ చేసుకోమని కోరాము. కానీ, ఈ ప్రభుత్వం ఆ విధంగా చెయ్యనందుకు నిరసనగా,
2. ఏ పర్‌పస్‌కైతే ఈ ల్యాండ్‌ను అలాకేట్ చేశామో, అలా కాకుండా వేరే వ్యాపార కార్యక్రమాల కోసం ఉపయోగించుకున్నందుకు నిరసనగా,
3. ఇక్కడ పెట్టినటువంటి కంపెనీలు అగ్రిమెంటులో ఎన్ని ఉద్యోగాలు ఇస్తామని చెప్పారో వాటిని ఆచరించడం లేదు. వాటిని వ్యతిరేకించవలసినదిపోయి, ప్రభుత్వం వారిని సపోర్టు చేస్తున్నందుకు నిరసనగా,
4. ఇక్కడ భూములు కోల్పోతున్న ఈ ప్రాంత ప్రజలకు ఈ కంపెనీలలో ఉద్యోగాలు ఇవ్వాలి. కానీ ఆయా కంపెనీలు ఆయా ప్రాంత ప్రజలకు ఉద్యోగాలు ఇవ్వనందుకు నిరసనగా,

5. ప్రభుత్వం ఇబ్బడిముబ్బడిగా భూములను అమ్ముతోంది. అయితే ఆ సొమ్మును తెలంగాణా ప్రాంత అభివృద్ధికి ఉపయోగించడాన్ని తుంగలో తొక్కి, బయట ప్రాంతాల అభివృద్ధికి ఖర్చు పెడుతున్నదానికి నిరసనగా,

6. అనేకమంది పేద ప్రజలు మూసీనది ఒడ్డున, మురుగు నీటి కాల్వల ప్రక్కన నివశిస్తున్నారు, వారు ఇండ్ల జాగాలు కోరినప్పటికినీ, వారికి గజం భూమి ఇవ్వకుండా, వాటిని కాపాడవలసిన బాధ్యత ఉన్న ప్రభుత్వం ఆ భూములను నిరర్థక భూములనే పదం వాడినందుకు మాకెంతో బాధ కలిగింది. అందుకు నిరసనగా,

7. ఇన్ని వేల కోట్ల రూపాయల ప్రజాధనం దుర్వినియోగం అవుతున్న సందర్భంలో ఇక వేరే మార్గంలేక హౌస్ కమిటీ వేయమని ఎన్ని సార్లు మొర పెట్టుకున్నా, ఈ ప్రభుత్వం స్పందించనందుకు నిరసనగా

8. ప్రభుత్వ భూములమ్మి పింఛనులు ఇస్తున్నామంటున్నారు. ఇది అభివృద్ధా? పింఛనులు, తెల్ల రేషన్ కార్డులు ఇవ్వడమనేది అభివృద్ధి కాదు. ఉత్పత్తిని పెంచుకొని ఇలాంటి కార్యక్రమాలు చెయ్యాలి తప్ప ఇది పద్ధతి కాదు. ఇప్పటికైనా తెలంగాణా ప్రాంత భూములని అమ్మకుండా చూడవలసిన బాధ్యత ఈ ప్రభుత్వానికి ఉంది. ఆ విధంగా ఈ ప్రభుత్వం చెయ్యనందుకు నిరసనగా తెలంగాణా రాష్ట్ర సమితి ప్రొటెస్ట్ తెలియచేస్తూ వాకౌట్ చేస్తున్నది.

( తెలంగాణా రాష్ట్ర సమితి సభ్యులు సభనుండి వాకౌట్ చేశారు. )

(మేడమ్ డిప్యూటీ స్పీకర్ అధ్యక్షస్థానంలో ఉన్నారు)

శ్రీ చాడ వెంకటరెడ్డి : అధ్యక్షా, సాఫ్ట్‌వేర్ కంపెనీలకు కేటాయించిన భూములు నియమనిబంధనలకు విరుద్ధంగా అన్యాక్రాంతమవుతున్నాయి. ఇష్టం వచ్చినట్లు అమ్ముకుంటున్నారు. ఇవన్నీ ప్రభుత్వం తక్కువధరకు ఇచ్చిన భూములని ప్రశ్న వస్తే దానికి ముఖ్యమంత్రిగారు సమాధానమిస్తూ నిరర్థక భూములు అన్నారు. నిరర్థకభూములంటే పనికి రావా? లేదా వాటివల్ల ఉపయోగం లేదా అని నేను అడుగుతున్నాను. నిరర్థక భూములంటే ప్రభుత్వం వాటిని కాపాడుకోలేని, లేదా కనీసం ప్రభుత్వ ఆధీనంలో ఉంచుకోలేని భూములని అర్థమా? అంటే రెవెన్యూ యంత్రాంగం ఎలా ఉందో దీనినిబట్టే అర్థమవుతోంది. ఐటి ద్వారా, సాఫ్ట్‌వేర్ సంస్థల ద్వారా మేము బ్రహ్మాండమైన ఎగుమతులను సాధించామని ముఖ్యమంత్రిగారు చాలా వివరంగా చెప్పారు. ఈ నాడు దళితులు, బడుగు, బలహీన వర్గాల వాళ్లు అయ్యా, మాకు 60 గజాల ఇళ్ల స్థలాలు ఇవ్వండని ఆర్తనాదాలు చేస్తున్నారు. రంగారెడ్డి జిల్లాలోనే కాదు, విజయవాడ, విశాఖపట్టణాలలో కూడా బజారులో గుడిసెలు వేసుకొని ఉంటున్నటువంటి పరిస్థితులలో 60 సంవత్సరాల స్వతంత్ర పాలనలో వారికి 60 గజాల భూమిని ఇవ్వడం లేదు గానీ, ఐటి కంపెనీలకు వందలాది ఎకరాలు ధారాదత్తం చేస్తున్నది ఈ ప్రభుత్వం . ఐటి కంపెనీలు, ఎస్ఇజడ్‌ల ద్వారా ఎక్కువగా ఎగుమతులు సాధించామని ముఖ్యమంత్రిగారు చాలా లోతుగా చెప్పారు. కానీ తీవ్ర అసంతృప్తితో రాష్ట్ర వ్యాప్తంగా రైతులు ఆందోళన చేస్తున్నారు. వాళ్లకు జరిగిన అన్యాయాలకు నిరసన తెలియచేస్తున్నాము. అదే విధంగా 12 వేల కోట్ల రూపాయలను భూముల అమ్మకం ద్వారా ఆదాయాన్ని సమకూర్చుకుంటామని చెబుతూ ప్రభుత్వమే రియల్‌ఎస్టేట్ అవతారాన్ని ఎత్తడం సిగ్గుపడవలసిన విషయమని మేము భావిస్తున్నాము. ఇటువంటి విధానాలకు నిరసన వ్యక్తం చేస్తున్నాను.

మ. 12.10

ఈ రోజున అనేక అంశాలపైన మేము, ఈ భూములు పేదలకు కేటాయించడంలో, ఈ భూములను రక్షించడంలో ప్రభుత్వం విఫలం అయినదానికి నిరసనగా, అలాగే ఈ రోజున ఐ.టి. కంపెనీల పేరుతో

భూములు దారాదత్తం చేస్తూ, హౌస్ కమిటీలు వేయమంటే హౌస్ కమిటీల్లో కొంతమంది గొట్టాల దగ్గర, ఇతరుల దగ్గర రాజకీయం చేస్తున్నారని చెబుతున్నారు. ఒక ప్రజాస్వాయ్య దేశంలో అందులో ప్రజాస్వామ్యం మీద నమ్మకం వున్నటువంటి ప్రజాస్వామ్య పద్ధతిలో పనిచేస్తున్నటువంటి మనం, అసెంబ్లీలో హౌస్ కమిటి పట్ల నిర్లక్ష్యంగా ముఖ్యమంత్రిగారి స్థాయిలో సమాధానం ఇవ్వడం అనేది అసమంజసమైనదని చెప్పి హౌస్ కమిటి వేయడానికి ప్రభుత్వం ముందుకు రానందుకు నిరసనగా, వాస్తవాలు అన్నీ బయటకు రావడానికి గాను చర్చించడానికి అవకాశం లేనందుకు, నిజంగానే సాఫ్ట్‌వేర్ కంపెనీలకు భూములు కేటాయించి భూములు అన్యాక్రాంతం జరుగుతున్నటువంటి దానికి నిరసనగా, రియల్ ఎస్టేట్‌గా అమ్ముకుంటున్నదానికి నిరసనగా, సి.పి.ఐ.పార్టీ పక్షాన వాకౌట్ చేస్తున్నామని తెలియచేస్తున్నాను.

( సి.పి.ఐ. పార్టీ శాసన సభ్యులు సభ నుంచి వాకౌట్ చేశారు)

SRI AKBARUDDIN OWAISI: Madam Deputy Speaker, I rise to lodge my strong protest on the reply given by the Hon'ble Chief Minister and the Hon'ble Minister for Information Technology.

I would like to clarify once again and say before lodging my protest. The Hon'ble Chief Minister mentioned that the Advocate General is obviously to protect the Government interests and at the same time, he mentioned that Wakf land has previously been alienated by the Telugu Desam Government. Now the question is that a decision which was taken by the Telugu Desam Government is getting implemented by Dr. Y.S. Rajasekhar Reddy Government. What is the difference between this Government and that Government? The then Telugu Desam Government was supporting the NDA. This Government - UPA Government is a secular Government. But, Madam, the Advocate General Affidavit which was filed in the Hon'ble Court, if I read out, this House would be in a shock.

> "So, if any conflict between the provisions of these regulations (Abolition of Jagirs and its promulgation and vesting in the State) and the Wakf Act 1954 is received, regulation will prevail and the Wakf Act of 1954 or 1955 in Ismail Farooqi versus Union of India Report in AIR 1995 SC 605 para 69-86 (Ayodhya Babri Masjid Land Acquisition Case), the Hon'ble Supreme Court held that even a mosque can be subjected to land acquisition. So there is no immunity to either a Dargah or to a wakf land being acquired by the State. So the concept "once a wakf, always a wakf" has no legal basis."

What is this Madam? A secular Government is giving a reference of a dispute with which India the whole country was burning. Is Babri Mazjid and Rama Janma Bhoomi issue not a shame? Is this what the Advocate General to submit? Is this the policy of a secular Government - Congress Government?

At the same time, the Hon'ble Chief Minister says that with the sale of land the Government is giving pensions and scholarships. You take away my land - wakf land and give it to Lanco. One acre is more than Rs. 20.00 crores per acre and 400 and odd acres of land has been given. That value of land itself is more than Rs.20,000 crores. You have taken my Rs. 20,000 crore worth land and saying that you are giving scholarships. Take back your Scholarships. Take back your pensions. The Wakf Board is capable enough to give scholarships and pensions to Minorities. What justification you are giving?

Madam, this House was surprised when I stood here giving out details of Wakf land and the Government went on selling the Wakf land. In the last Session I told that in

Chennai Mount Road there was spacious land of 5000 sq. yards and not only the Government was selling our State land but also sold the Chennai land. Where has that money gone? Not only that, 1122 acres of wakf land was given away to Hindujas. At what rate Madam? Rs. 3.00 lakhs per acre whereas the market value is Rs. 1.50 crore per acre. When it comes to Wakf Land - Muslim Land they give it as they like. When it is the Government land, they put it on auction. They are selling on On-line. The International Airport land is Wakf Land. IMG land is also Wakf Land. Rosaiah Saab mentioned "I don't want to interfere." Why don't you revert this land to Wakf Board? No. Nothing of that sort they are doing. All the Wakf lands have been taken away. Now they say that those people were the highest bidders. I would like to read the Agreement entered into with the Lanco. The purchase price expected by the APIIC is Rs. 4,27,00,500 per acre. The purchase price is Rs. 60.00 lakh per acre towards the land cost. Tomorrow if the Wakf Board wins the case, the Wakf Board will get only Rs. 60.00 lakhs per acre because the rest of the amount has gone towards development of the land by APIIC. Where has this money gone? Where is this Government heading?. They might be doing good for the Minorities. As far as Wakf Board land protection is concerned, this Government has totally failed.

I would like to tell before lodging protest that when this Government came into power, the entire Opposition was besides them. Slowly they lost TRS, then they lost CPI and thereafter CPI (M). They last everybody. It is only MIM that still stands besides it. If they continue to do the same thing with Wakf land, very soon, our Party will not hesitate to leave you and agitate for protection of Wakf Land. For the last four and a half years I have been requesting for protection of Wakf land, but they are not caring. Registration stamp duty was exempted for Lanco. Why this stamp duty was exempted? Rs. 38.00 crores revenue was lost because of exemption. The land was allotted for IT purpose. But they are using it for residential purpose. Hon'ble Chief Minister said that it was meant for SEZ. Is Gachi Bouli declared as SEZ? No. If it is SEZ, they are supposed to construct IT Park on half of the land. Later on, they are supposed to take up residential complexes. But are they doing this? They are violating the Agreement which has been signed. This land was allotted for IT Park. But they are making mansions over there. They are making Apartments over there. They are making shopping malls over there. But the Government says, 'No'. The Government is protecting the interests of the bidders. I would say that this Lanco is not a legal purchaser. It is a land grabber. I want to lodge my protest because Rs. 11,000 crores of Wakf land has been sold away either by this Government or by that Government. No Government has been sincere in protecting the Wakf land - Muslim land. We don't want your pensions. We don't want your scholarships. Give us back our Wakf Land. Our Wakf Board is capable enough to give pensions and scholarships to Minorities. Our Wakf Board can uplift the Minorities. I lodge strong protest on behalf of my Party. I walk out from this House.

(Then Sri Akbaruddin Owaisi and other Members belonging to MIM Party staged a walk out.)

మ. 12.20

శ్రీ జి. కిషన్ రెడ్డిః అధ్యక్షా, ఈ ప్రశ్నపైన ముఖ్యమంత్రి గారు మాట్లాడుతూ, ఎవరో స్వంత ఇల్లు అమ్ముకొని ఆదాయం బాగా వస్తుందని అనుకున్నారంట. నివాసం వుండేటటువంటి ఇల్లు అమ్ముకొని నా చేతులలో చాలా డబ్బులు వున్నాయని అనుకున్నారంట. ఈ రోజు ప్రభుత్వ వ్యవహారం కూడా ప్రభుత్వం భూములు అన్ని అమ్ముకొని, మా బడ్జెటు లక్ష కోట్లు వున్నది అని ఏదైతే చెప్పుకోవడం వున్నదో, same అదేవిధంగా వున్నది. ప్రభుత్వం ఈ రోజు పేద వాళ్లకు ఇళ్ల పట్టాలు ఇవ్వకుండా, పేదల నుంచి భూములు లాక్కొని, పెద్ద వాళ్లుకు కట్టబెట్టే ఇటువంటి సంప్రదాయం ప్రభుత్వం అవలంభిస్తున్నది. నేను ఒకటే కోరుతున్నాను. ఈ యొక్క ప్రభుత్వానికి ల్యాంకో ముఖ్యమా? వక్ఫ్ బోర్డు ముఖ్యమా? వీళ్లు ఆలోచన

చేసుకోవాలి. మేము champions of secularism అని అంటారు కదా, మరి ఈ రోజు ఒక ల్యాంకో కంపెనీకి వక్ఫ్ బోర్డు ల్యాండ్ ఇస్తామని చెప్పి అంత గొడవ పెట్టుకొని వాళ్లు అంత నిరసన తెలుపుతున్నప్పుడు ఎందుకు ఇవ్వాలో ప్రభుత్వం ఆలోచన చేసుకోవలసిన అవసరం వుంది. ముఖ్యమంత్రి గారు ఒకటి చెప్పారు. మేము మూడు సంవత్సరాల్లో ఎయిర్‌పోర్టు కట్టామని చెప్పారు. నిజమే మూడు సంవత్సరాల్లో ఎయిర్‌పోర్టు కట్టారు. కాని ఎయిర్‌పోర్టుకు వేయవలసినటువంటి 11 కిలో మీటర్ల రోడ్డు ఇంత వరకు వేయలేనటువంటి పరిస్థితి మీ పని తీరుకు అద్దం పడుతుంది. ఆ విషయం మీరు అర్థం చేసుకోవాలి. ఎయిర్‌పోర్టు మీరు కట్టలేదు. ప్రైవేటు వాళ్లు కట్టారు. మీరు కడుతున్నది 11 కిలో మీటర్ల రోడ్డు మూడున్నర సంవత్సరాలు అయింది. ఎప్పుడు పూర్తి అవుతుంది? జూన్ నెలకల్లా వేయవలసిన రోడ్డు, మీరు గొప్పలు చెప్పుకుంటున్నారు. మేము ఇంత తక్కువ సమయంలో ఎయిర్‌పోర్టు కట్టామని, మీరు రాక ముందే, మేము చెప్పినటువంటి, ఇచ్చినటువంటి కంపెనీ ఈ రోజు కడుతున్నారనేది మీరు అర్థం చేసుకోవాల్సి వుంది. ఈ రోజు హౌస్ కమిటీ విషయం గురించి ముఖ్య మంత్రి గారు అర్థం చెప్పారు. హౌస్ కమిటీలు వేయడానికి ముఖ్యమంత్రి గారికి ఇష్టం లేకపోతే వేయము అని చెప్పండి. మీ బండారం బయట పడుతుంది. కాబట్టి వేయమని చెప్పండి. మేము అర్థం చేసుకుంటాము. కాని, హౌస్ కమిటీ లాభం లేదని నిండు సభలో అనడం ఎంత వరకు న్యాయమో మీరే అర్థం చేసుకోవాలి మేడం. హౌస్ కమిటీల వలన ఏమి రాదని చెప్పి ఒక సభ నాయకుడు అనడం ఎంత వరకు న్యాయమో అర్థం చేసుకోవాల్సి వుంది. ఇది రెండు నాల్కల దోరణికి అద్దం పడుతుంది. ఇది చాలా విచారకరం. ఒక సభా నాయకుడు నిండు సభలో హౌస్ కమిటీల పట్ల ఆ రకంగా, అంత తగ్గించి మాట్లాడడం, ఇది సభకు గౌరవం కాదు. మరల రెండవ సారి కూడా చెప్పారు. చాలా మంది మన అసెంబ్లీ గురించి మాట్లాడుతారు. అసెంబ్లీకి పోయి మీరు ఏమి చేస్తారయ్యా? అసెంబ్లీలో మీరు ఏమి ఉద్ధరిస్తారు? గొడవలు పెట్టుకుంటారు. ఒకరికొకరూ ఆరోపణలు చేసుకుంటారని అంటుంటారు. కాని, అసెంబ్లీని తీసివేసుకుంటామా? ముఖ్యమంత్రి గారు వెళ్లిపోతారా? కాబట్టి ముఖ్యమంత్రి గారు చెబుతున్నది, అది జవాబు కాదు. " నేను ఈ సభ కమిటీ వేయడం ద్వారా మా బండారం బయటపడుతున్నది, కాబట్టి కమిటీ వేయడం లేదు " అని చెప్పండి. ఒప్పుకుంటా, కాని మీరు వేయకుండా కారణాలను హౌస్ కమిటీల పనితీరు బాగు లేదు. అసెంబ్లీ పనితీరు బాగు లేదని చెప్పడం న్యాయం కాదు. ఒక సభా నాయకుడుగా భావ్యం కాదని మాత్రము నేను చెప్పుతున్నాను. ఈ రోజు ఈ యొక్క విచక్షణ రహితంగా ప్రభుత్వ భూములను, పేదల భూములను, రైతుల భూములను అమ్ముకున్నటువంటిది ప్రభుత్వం ఏదైతే వుందో, అది చాలా విచారకరం. ప్రభుత్వం తెల్చుకోవాలి. పేదలకు ఇళ్లు ముఖ్యం. ఈ రోజు హైదరాబాదు, రంగారెడ్డి జిల్లాలలో పట్టాలు బ్యాన్ చేశారు. పట్టాలు ఇవ్వడం లేదు. కాబట్టి ప్రభుత్వం పేదలకు ఇవ్వరు. ఈ రోజు రాజీవ్ గృహకల్ప పథకం క్రింద ఇళ్ల కోసం 53,000 వేయిల మంది దళితులు దరఖాస్తు చేసుకుంటే, ఈ ప్రభుత్వం మూడున్నర, నాలుగు సంవత్సరాలు పూర్తి అయింది. రూ. 11,000 వేయిలు, వేయ్యి రూపాయలు తీసుకొని ఒక్క ఇల్లు ఇవ్వలేదు. ఇందిరమ్మ పేరు మీద ఇంటింటికి వెళ్లి 4 లక్షల దరఖాస్తులు ఈ ప్రభుత్వం తీసుకుంది. వాళ్లను పెద్ద భ్రమలో పెట్టి, ఇంత వరకు ఒక ఇల్లు కట్టడానికి శంఖు స్థాపన చేయలేని ఈ ప్రభుత్వం దానికి మాత్రం భూమి లేదు. ఈ రోజు పెద్ద పెద్ద ఐ.టి., కంపెనీలకు, రియల్ ఎస్టేట్ కంపెనీలకు ఈ ప్రభుత్వం ప్రజల భూములను, పేదల భూములను, ప్రభుత్వ భూములను దారదత్తం చేస్తున్నటువంటి ఈ ప్రభుత్వం ఈ రకంగా సమర్థించుకోవడం ఎంత వరకు న్యాయమో ఈ రోజు చెప్పవల్సిన అవసరం వుంది? గాంధీ మెడికల్ కాలేజీలో సబ్ స్టేషన్ కోసం వేయ్యి గజాల భూమి అడిగితే, నేను ఇవ్వను. మీరు మార్కెటు రేటు కట్టి ఇవ్వాలని అంటాడు. ఇది ఎవడి జాగీరు భూమి? ప్రైవేటు వాళ్లకు ఇచ్చేటటువంటి భూమి సబ్ స్టేషన్‌కు ఎలక్ట్రిసిటీ డిపార్టుమెంట్ మార్కెటు రేటు కట్టివ్వమని చెప్పితే, ఇది ఎంత అన్యాయమో ఆలోచన చేయవల్సిన విషయం. ఈ రోజు బీసీ హాస్టల్స్ కట్టడానికి

హైదరాబాదులో భూములు లేవు, డబ్బులు మురిగిపోతున్నాయి. యస్సీ హాస్టల్స్ కట్టడానికి భూములు లేవు. ఈ రోజు స్కూల్స్ బిల్డింగులు కట్టడానికి సర్వ శిక్షా అభియాన్‌లో కోట్లాది రూపాయలు మురిగిపోతున్నాయి. కాని, భూములు మాత్రం ఎస్ఈజడ్‌లకు, రియల్ ఎస్టేట్ కంపెనీలకు అప్పగిస్తుంది. కలెక్టర్ ఆఫీసు కట్టడానికి భూమి లేదు. కాని ప్రభుత్వం హైదరాబాదు సెంటర్‌లో వున్నటువంటి గాంధీ మెడికల్ కాలేజీ భూములు తమ అనుయాయులకు, తమ వ్యక్తులకు కట్టబెడుతున్నటువంటి విధానానికి నిరసనగా భారతీయ జనతా పార్టీ తరపున నేను ఈ ప్రభుత్వానికి పూర్తి వ్యతిరేకత తెలియజేస్తూ, మేము వాకౌట్ చేస్తున్నాం .

(శ్రీ జి. కిషన్ రెడ్డి సభ నుంచి వాకౌట్ చేశారు.)

శ్రీ ఎల్. రాజారావు (పాడేరు): స్పీకర్ మేడమ్, ప్రభుత్వం ప్రభుత్వానికి సంబంధించినటువంటి భూములను విచ్చలవిడిగా అమ్మడానికి సిద్ధ పడిందనేది ఇప్పుడు ముఖ్యమంత్రి గారు ఇచ్చినటువంటి జవాబు వలన తేలిపోయింది. దీనిలో చాలా మంది పటణాలలో నిరుపేదలు చెట్ల క్రింద, ఫుట్‌పాతుల్లో బ్రతుకుతున్నారు. వారందరికి కూడా ఇళ్ల స్థలాలు కావాలని అడుగుతున్నారు. వారు ఇళ్లు కట్టుకోవడానికి భూములు ఇవ్వ లేని ప్రభుత్వం మరి ఈ రోజు ఏమో నచ్చిన విధంగా అమ్ముకోవడమనేది, ఇది పద్దతి కాదు. ఇది పేదల వ్యతిరేక నిర్ణయం. మరి ఈ రోజు లక్ష కోట్ల రూపాయల బడ్జెటు పెట్టామని అంటున్నారు. మరి ఈ రోజు ఆ లక్ష కోట్ల రూపాయల బడ్జెటు ఎక్కడ నుంచి వచ్చింది? లక్ష కోట్ల రూపాయలు భూములు అమ్ముడం ద్వారా ఆదాయం వచ్చిందని ముఖ్యమంత్రి గారు చెప్పుతున్నారు. మరి రేపు ఒక వేళ ఈ ప్రభుత్వం అధికారంలోకి వస్తే, ఒక వేళ అమ్మడానికి భూములు లేనప్పుడు ఆదాయం కోసం అసెంబ్లీని కూడా అమ్ముతారా? మరి ఆ విధంగా యస్సీ హాస్టల్స్ కట్టడానికి భూములు ఇవ్వము అంటాడు. భూములు లేవని అంటుంది ప్రభుత్వం ఒక వైపు గిరిజన ప్రాంతాలలో వున్నటువంటి భూములు కూడా ఆ అడవి మీద ఆధారపడ్డ గిరిజనులను నిర్వాసితులను చేసి చట్ట విరుద్ధంగా జిందాల్ కంపెనీకి తాకట్టు పెట్టే ప్రయత్నం చేస్తుంది ఈ ప్రభుత్వం. వీటన్నింటికి నిరసనగా ప్రభుత్వ భూములు తనకు నచ్చిన విధంగా, చట్ట విరుద్ధంగా అమ్ముతున్నందుకు బహుజన సమాజ్ పార్టీ తరపున నేను సభ నుంచి వాకౌట్ చేస్తున్నాను.

( శ్రీ ఎల్. రాజారావు సభ నుంచి వాకౌట్ చేశారు.)

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు: అధ్యక్షా, ప్రభుత్వం కొంతవరకైన స్పందిస్తారని మేము ఎక్స్‌పెక్ట్ చేశాం. వారు స్పందించే పరిస్థితిలో లేరు. ఈ రోజు మొదటిది వక్ఫ్ బోర్డు చూశాం. ల్యాండ్స్ గురించి ఒవైసీ గారు చాలా స్పష్టంగా చెప్పారు. వక్ఫ్ బోర్డుకు సంబంధించిన ఆస్తులన్నింటిని తెలుగు దేశం పార్టీ కాపాడితే, ఏదైతే ల్యాండ్స్ గచ్చిబౌలిలో జరిగినవో వీళ్ల ఎం.పి.,కి ఇవ్వడానికి అది కూడా బిడ్డింగ్ పేరుతో పెట్టుకొని 20 కోట్ల రూపాయలు ఒక ఎకరం విలువ చేసే ఆస్థిని, వారు చెప్పిన దాని ప్రకారం చూస్తే ఆ ల్యాండ్ 10 వేల కోట్ల రూపాయల విలువ చేసే ఆస్తిని అన్యాక్రాంతం చేయడం వారి ఇష్ట ప్రకారం ఇవ్వడం, అదే విధంగా తిరిగి తెలుగు దేశం పార్టీని బ్లేమ్ చేసే పరిస్థితులు వాస్తవం కాదు. మీ ప్రభుత్వం వచ్చిన తర్వాత వక్ఫ్ బోర్డు నోటిఫికేషన్ ఇచ్చింది. ఆ తర్వాతనే మీరు ల్యాంకోకు ఇచ్చే పరిస్థితి వస్తా వుంది. అన్ని గైడ్‌లెన్స్‌లను మార్చారు. ఇష్ట ప్రకారం ఇస్తున్నారు. ఇది చాలా బాధకరం. వక్ఫ్ బోర్డు సంస్థలకు కొంత మంది దాతలు ఇచ్చారు. అది కూడా మైనారిటీ వేల్ఫేర్‌కు ఇచ్చారు. మైనారిటీ వేల్ఫేర్‌కు ఇచ్చిన ఆస్తులను మీ ఇష్ట ప్రకారం అమ్ముకోవడం, దీని ద్వారా మైనారిటీలకు చాలా పూర్తిగా, వ్యతిరేకంగా పనిచేస్తున్నారు. ఇంకొకప్రక్క వారి మనోభావాలు దెబ్బతినే విధంగా, ఎక్కడైనా వక్ఫ్ ల్యాండ్ వుంటే మీరు కావాలంటే మాస్క్‌ను ఆక్యుపై చేయవచ్చు. దర్గాలు ఆక్యుపై చేయవచ్చు. ఏమైనా చేసుకోవచ్చునని justify చేసుకొనే పరిస్థితి వచ్చింది. దీనిని మేము తీవ్రంగా

ఖండిస్తున్నాం, గర్హిస్తున్నాం, వ్యతిరేకిస్తున్నాం. అదే మాదిరిగా ఈ రోజు ముఖ్యమంత్రి గారు ఈ విషయంలో చూస్తే వక్ఫ్ బోర్డుకి, గవర్నమెంట్‌కు గవర్నమెంట్ ల్యాండ్ అని వక్ఫ్ బోర్డుకి వస్తే, దానికి కోర్టుకు వెళ్లుతారు. ఒక ప్రభుత్వాధినేతగా ముఖ్యమంత్రి వుంటే పార్టీలు వచ్చినప్పుడు వక్ఫ్ బోర్డుకి అనుకూలంగా గవర్నమెంట్ వుంటే, ల్యాండ్స్‌ను వక్ఫ్ బోర్డుకు ఇచ్చినా నష్టం లేదు. ఆ విధంగా ఇవ్వకుండా గవర్నమెంట్ తరుపున కోర్టుకు వెళ్లి ఆ ల్యాండ్ కూడా కావాలని గ్రాబ్ చేసి, మీరు ఇష్ట ప్రకారంగా చేసుకోవాలని అనుకుంటున్నారు. దీనికి కూడా నిరసనగా మేము వాకౌట్ చేస్తున్నాం. ఇదే కాదు, ఏపిఐఐసి, హౌజింగ్ బోర్డు, అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీస్ అన్నీ ల్యాండ్స్ కూడా అమ్మి వేస్తున్నారు. ముఖ్యమంత్రి గారు చరిత్రలో మొట్టమొదటిసారిగా ఒక నిర్వచనం ఇచ్చారు. నిరర్థకమైన ఆస్తులని, నిరర్థకమైన ఆస్తులు ఎకరం 20 కోట్ల రూపాయలకు పోతా వుంది. ఆయన డెఫినిషన్ నాకు అర్థం కావడం లేదు. ఒక ప్రక్క నిరర్థకమైన ఆస్తులని అంటున్నాడు. ఇంకొక ప్రక్క ఆయన చెప్పితే, ఈ యొక్క ఆస్తులు అన్నీ అమ్మి లక్ష కోట్ల రూపాయల బడ్జెటు పెట్టానని అంటున్నాడు. మనకందరికీ తెలుసు, మామూలుగా గ్రామాలలో ఎవరైనా ఆస్తులను, భూములను అమ్మి ఎక్కడైనా తిరుగుతూ వుంటే, వాడిని ఎగతాళి చేస్తారు. వీడు పనికి మాలినోడు భూములను అమ్ముతున్నాడు. భూములు అమ్మి పెత్తనం చేస్తున్నాడని ఒక పనికి మాలిన వ్యక్తిగా వాడిని చూస్తున్నారు. ఆ ఊరిలో చాలా చులకన భావంతో చూస్తారు. అలాంటిది ముఖ్యమంత్రి గారు చేస్తూ వుంటే ఏమనాలి? స్వతంత్రం వచ్చిన తర్వాత అంతకు మునుపు కూడా నిజాం వున్నప్పుడు కూడా ఈ ల్యాండ్స్ అమ్మ లేదు.

మ.12.30

స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత, నిజాం ఉన్నప్పుడు కూడా భూములను అమ్మలేదు. తర్వాత కూడా అమ్మలేదు. ఈ భూములు ప్రజల అవసరాల కోసం ఉపయోగించిన భూములు. ప్రజల అవసరాల కోసం ప్రొటెక్ట్ చేయబడిన ఆస్తులు. ఇవి నిరర్దకమైన ఆస్థులు కాదు. భవిష్యత్తు తరాలకు కావలసిన ఆస్థులు ఇవి. ఈ రోజు హైదరాబాదులో కాని, మరి ఏ ఇతర పట్టణాలలో కాని చూస్తే ఉండడానికి ఇళ్లు లేవు. ఇటీవల మలక్ పేట దగ్గర ఫ్లైఓవర్ వచ్చింది. దాని పక్కనే ఉన్న స్థలంలో ఎందరో వికలాంగులు, గుడ్డివారు ఉన్నారు. అలాంటి వారిని తీసుకుపోయి హైదరాబాదుకు 50 కి.మీ దూరంలో పెడతామంటారు. వారు టౌన్‌లో ఉండడానికి వీలు లేదా? అది ప్రజా అవసరం కాదా? ఒక హాస్పిటల్, ఒక స్కూల్ బిల్డింగ్, ఒక హాస్టల్ బిల్డింగ్, ఒక సబ్‌స్టేషన్ కావాలి. ఇవన్నీ ప్రజా అవసరాలు కాదా? అందుకే సుప్రీంకోర్టు న్యాయమూర్తి సుదర్శన్‌రెడ్డి గారు మాట్లాడుతూ ప్రత్యేక ఆర్థిక మండళ్ల వల్ల దేశ భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారే ప్రమాదం ఉంది, ప్రపంచీకరణ పేరుతో ప్రభుత్వం తన ఆస్థులను అమ్ముకోవడం వల్ల దేశానికి ఒరిగేది ఏమీ లేదు, సెజ్‌ల పేరుతో మీరు ఆస్థుల్ని విదేశీ సంస్థలకు అప్పగిస్తున్నారు. దీనితో భారతదేశంపై విదేశీ అజమాయిషీ పెరిగే ప్రమాదం ఉందని చెప్పారు. ఆస్థులను అమ్ముకోవడానికి వీలు లేదని చాలా జడ్జిమెంట్లు వచ్చాయి. నేను ఈ ప్రభుత్వాన్ని ఒ క్కటే అడుగుతున్నాను. ఈ రోజు పేదవారు ఆందోళన చెందుతున్నారు. మధ్యతరగతి ప్రజలు ఇళ్లు కట్టుకోలేకపోతున్నారు. యు.పి.ఏ గవర్నమెంటు వచ్చిన తరువాత, ఇక్కడ కాంగ్రెస్ గవర్నమెంటు వచ్చిన తర్వాత సిమెంటు, స్టీలు, బిల్డింగ్ మెటీరియల్ ధరలు పెరిగాయి. ఇంటి బాడుగలు కూడా విపరీతంగా పెరిగిపోయాయి. హౌసింగ్ బోర్డులో ఎన్నో సంవత్సరాలుగా అనేక ప్రభుత్వాలు కొన్ని వేల ఎకారాలు ఇచ్చారు. వాటన్నింటిని పేద వాళ్లకు ఇళ్లు కట్టించి ఇవ్వమన్నారు. అలాంటి ఆస్తుల్ని మీరు రియల్ ఎస్టేట్ వ్యాపారానికి ఇస్తున్నారు. ఎవరు ఇచ్చారు మీకు ఈ అధికారం అని అడుగుతున్నాను. పేద వారికి చెందవలసిన ఈ ఆస్తుల్ని , సామాన్య ప్రజలకు చెందవలసిన ఈ ఆస్తుల్ని మీరు ముడుపుల కోసం అమ్ముకుంటున్నారు తప్ప ప్రేమ కోసం కాదు. ఇంకొక ప్రక్క జస్టిఫికేషన్ కోసం మీరు మాట్లాడుతున్నారు బడ్జెట్‌లో పెట్టామని. దేని కోసం అధ్యక్షా?

వీళ్లు పెన్షన్లు యివ్వడం కోసమని, ఇళ్లు కట్టడం కోసం , స్కాలర్‌షిప్పులు ఇవ్వడం కోసం అనా అని నేను అడుగుతున్నాను. బీద వాళ్ల రక్తం తాగి ఈ రోజు ఎక్సైజ్ నుండి 10 వేల, 12 వేల కోట్ల రూ.లు, ఆదాయం గడిస్తున్నారు. పేద వాళ్లకు ఇంటి జాగా కూడా ఇవ్వకుండా, కనీసం కనికరం కూడా లేకుండా, రోడ్డు పైన పడుకొన్న వారికి మీరు ఇంటి జాగాలు ఇవ్వరు. ఆఖరకు 60 గజాల స్థలం ఇవ్వడానికి ఈ ప్రభుత్వానికి మనసు రాదు కాని, ఐటి కంపెనీలకు మాత్రం కొన్ని వందల ఎకరాలు ఇచ్చే పరిస్థితికి వస్తున్నారు. దానికి నిరశనగా ......

(కాంగ్రెస్ పార్టీ సభ్యుల నుండి అంతరాయం)

అసలు ఇష్యూ ఇదే. మీ మాదిరిగా మేము ప్రభుత్వ భూములను కొట్టేయడానికి ఇక్కడకు రాలేదు. ప్రభుత్వ ఆస్తుల్ని కాపాడవలసిన బాధ్యత మన మీద ఉంది. కాబట్టి ఇటువంటి ఆస్తుల్ని కాపాడి, భావి తరాల ప్రయోజనం కోసం ప్రజల అవసరాలకు ఉపయోగించకుండా, వీళ్ల అవినీతి కోసం, డబ్బు కోసం పెద్ద పెద్ద వాళ్లకు అప్పగిస్తున్నారు. మేము ఐ.టి. కంపెనీలకు వ్యతిరేకం కాదు. పరిశ్రమలకు వ్యతిరేకం కాదు. అయితే మీరు అవలంభిస్తున్న విధానాలకు వ్యతిరేకం. పది ఎకరాలు కావలసి వస్తే, వేయి ఎకరాలు ఇస్తారు. 60 గజాలు కావాలంటే మాత్రం మీరు ఇచ్చే పరిస్థితిలో లేరు. దీనికి వ్యతిరేకంగా. ...

అదే మాదిరిగా అధ్యక్షా, ప్రభుత్వాలు వస్తూ పోతుంటాయి. మీరేమి శాశ్వతం కాదు. మరో ఆరు నెలల్లో మళ్లా ఎలక్షన్స్ వస్తున్నాయి. ముఖ్యమంత్రి మిడిసిపడుతున్నాడు. నేను చెపుతున్నాను మీరు తిరిగి రావడం కాదు, సింగిల్ డిజిట్ సీట్లు కూడా సంపాదించలేరు. ఇది వాస్తవం. గుర్తు పెట్టుకోండి....

(తెలుగుదేశం పార్టీ సభ్యుల నుండి హర్షాతిరేకం)

ప్రభుత్వ ఆస్తులు అమ్ముకుంటూ, ఎక్కడ చూసినా అవినీతి , ప్రజలు ఛీ కొట్టే పరిస్థితికి వచ్చారు. అన్ని రాజకీయ పార్టీలు, మొన్నటి వరకు మీతో ఉన్న పార్టీలు , మొన్నటి ఎన్నికల్లో మీతో కలిసి పోటీ చేసిన పార్టీలు చెప్పినా, వినే పరిస్థితిలో లేరు. దానికి నిరశనగా .....

అదే మాదిరిగా అధ్యక్షా, జలయజ్ఞం చేస్తున్నామన్నారు. జలయజ్ఞం కాదు, మీరు ధనయజ్ఞం చేస్తున్నారు. ప్రభుత్వ ఆస్తులు అమ్ముకొని, మీరు మీ ఇడుపులపాయలో ఆస్తులు పెంచుకున్నారు తప్ప ఇంకొకటి కాదు. దానికి నిరశనగా ......

ఇంకొక పక్క, సోషల్ కారిడార్‌ను సమర్థిస్తారు. మరొక వైపు చూస్తే, మీ ఇష్టం వచ్చినట్లు చేస్తామని చెప్పుకుంటున్నారు. మీరు చేసింది ఏమీ లేదు. పేద రైతుల్ని పొట్టకొట్టారు. ఎకరం 20,30 లక్షల రూ.లు విలువ చేసే భూముల్ని రైతుల్ని నుండి లాగేసుకొని కేవలం లక్ష రూపాయలు ఇచ్చారు. వాళ్ల పొట్ట కొట్టారు. వాళ్లు రోడ్డు మీద నిలబడ్డారు. వాళ్లను బెదిరిస్తున్నారు. వాళ్లను చాలా దారుణంగా చూస్తున్నారు. అలాంటి పేద రైతులకు రక్షణ లేకుండా పోయింది. వాళ్ల ఆస్తుల్ని లాక్కొన్నారు. దానికి నిరశనగా.......

ఇంకొక పక్క చూస్తే అధ్యక్షా, గతంలో అనేక ప్రభుత్వాలు పేద వాళ్లకు అసైన్డ్ భూములివ్వడం జరిగింది. ఒకవేళ ఆ భూముల్ని గొప్ప వాళ్లకు అమ్మినట్లయితే తిరిగి అది పేద వాళ్లకే వస్తుందని , ఎక్కువ మంది ఎస్.సి.లకు వచ్చే విధంగా చట్టం తెచ్చి, మొత్తం ఇచ్చిన పట్టాలను ఎస్సీలకు ఇచ్చారు. కాని మీరు ఎస్సీలకు అన్యాయం చేశారు. కాని కోటీశ్వరులకు మాత్రం మరింత డబ్బు వచ్చే విధంగా చేస్తారు. ఎస్సీలకు ఒక్క ఎకరం

భూమి ఉన్నా మీరు భరించలేని పరిస్థితిలో ఉన్నారు. అలాంటి అసైన్డ్ భూములన్నింటిని తీసుకున్నారు. ఆ భూమిని తీసుకుని మాళ్లా డబ్బు ఉన్న వాళ్లకు అప్పజెప్పారు. దానికి నిరశనగా ......

అధ్యక్షా, ముఖ్యమంత్రిగారు చాలా సార్లు అన్నారు -- నా పేరుతో ఉన్న అసైన్డ్ ల్యాండ్స్‌ను అమ్ముకున్నానని. నేను అడిగాను ఈ ముఖ్యమంత్రిని ---మీ ప్రభుత్వం ఉంది, నాలుగున్నర సంవత్సరాల నుండి ఉన్నారు. మీరు నిద్ర పోతున్నారా? ఎందుకు ప్రాసిక్యూట్ చేయరు? చేతగాని ప్రభుత్వం గమ్మున కూర్చోవాలి తప్పా, పదే పదే ఆరోపణలు చేయడం ఈ ముఖ్యమంత్రి అసమర్థతకు ఇది తార్కాణం అని మీకు తెలియచేసుకుంటున్నాను. అసత్య ప్రచారం చేసుకుంటూ బతకాలనుకుంటున్నారు. అసత్య ప్రచారం చేస్తూ బతకలేరు. ఎక్కడో ఉన్న ల్యాండ్స్‌ను కంపేర్ చేస్తుంటారు. అవన్నీ వాస్తవం కాదు. 20 ఎంక్వయిరీలు వేశారు. ప్రూవ్ చేసుకోండి. ఐఎంజి మీద ఎంక్వయిరీ వేశారు. మీకు చేతనైతే దానికి సంబంధించిన రిపోర్టును ఈ హౌజ్‌లో పెట్టి, ధైర్యం ఉంటే మా పైన యాక్షన్ తీసుకోండి. అనవసర మాటలు మాట్లాడటం కరెక్టు కాదు. దీనికి నిరశనగా .......

అధ్యక్షా, హౌజ్ కమిటీల గురించి ముఖ్యమంత్రిగారు మాట్లాడారు. హౌజ్ కమిటీలన్నీ గొట్టాల్లాగా పనిచేస్తున్నాయని. ఈ గొట్టాలు ప్రచారం చేసుకోవడానికే పనికి వస్తాయని అన్నారు. ఆ విధంగా ఎలక్ట్రానిక్ మీడియాను మీరు అవమానపరిచే పరిస్థితికి వస్తున్నారు. వాళ్లు ఏదో గొట్టాలయినట్లు, ఆ గొట్టాలు మీకు అవసరం లేదన్నట్లు మీరు మాట్లాడుతున్నారు. ఈ రోజున ప్రచారం పైన బతుకుతున్నది మీరు. వందల, కోట్ల రూపాయలను పేద వాళ్ల సంక్షేమానికి ఖర్చు పెట్టకుండా, ఆ డబ్బును అసైన్‌మెంట్‌కు పెట్టుకుని మీ ఇష్టం వచ్చినట్లు చేస్తున్నారు. దానికి కూడా నిరశనగా .......

అదే మాదిరిగా అధ్యక్షా, హౌజ్ కమిటీలు పనికి రావనే మాట మాట్లాడుతున్నారు. హీనంగా మాట్లాడుతున్నాడు. ఈ హౌజ్‌ను కించపరిచే పరిస్థితి వచ్చింది. నిన్ననే ఇదే హౌజ్‌లో ప్రివిలేజ్ కమిటీ యొక్క రికమండేషన్స్ మీద కనీసం ఇక్కడ చర్చ కూడా జరపకుండానే, ఆ కమిటీ బ్రహ్మాండంగా పనిచేసినట్లుగా మా సభ్యుడు కరణం బలరామకృష్ణమూర్తిగారిని ఆరు నెలలు సస్పెండ్ చేస్తారు. ఇక్కడ మాత్రం హౌజ్ కమిటీ కావాలి. ఎందుకంటే అక్కడ కక్ష తీర్చుకోవాలి. ఇక్కడ మాత్రం హౌజ్ కమిటీలు పనికి రావు. ఇదే హౌజ్‌లో నా మీద వచ్చిన ఆరోపణల మీద 20 హౌజ్ కమిటీలు వేశారు. జ్యుడీషియల్ ఎంక్వయిరీలు వేశారు. అప్పుడు మాత్రం ఇవి పనికి వస్తాయి. అపోజిషన్‌లో ఉన్నప్పుడు హౌజ్ కమిటీలు కావాలి. అప్పుడు బ్రహ్మాండంగా పనిచేస్తాయి. ఇప్పుడు హౌజ్ కమిటీలన్నీ పనికి రాని కమిటీలు. వీళ్లు పబ్లిసిటీ కోసం పనిచేస్తారు అని మాట్లాడే పరిస్థితి వస్తోంది.

అధ్యక్షా, ఇంకొక మాట అన్నారు ఏయిర్‌పోర్టు గురించి. ఏయిర్‌పోర్టు ఎవరు కట్టారు? 32 మీటింగుల్లో కేంద్ర ప్రభుత్వంతో మాట్లాడి 5 వేల ఎకరాల భూమిని అక్వయిర్ చేసి, భారతదేశంలోనే మొట్టమొదటసారిగా గ్రీన్‌ఫీల్డ్‌కు తెలుగుదేశం పార్టీ నాంది పలికితే, తర్వాత వచ్చిన మీరు మీ లీడర్‌ను తీసుకుని వచ్చి, ఫౌండేషన్ వేసుకున్నారు. అసలు వారు ఏ హోదాతో వచ్చారు? వారికి ఎటువంటి హోదా లేదు. తెలుగు వారి ఆత్మగౌరవం దెబ్బ తినే విధంగా ఆవిడను తీసుకుని వచ్చి ఫౌండేషన్ వేయించుకున్నారు. ఎన్టీఆర్ పేరు ఉంటే తీయించివేశారు. ఈ రోజు మళ్లీ చెపుతున్నాము--మళ్లీ తెలుగుదేశం పార్టీ తప్పకుండా

అధికారంలోకి వస్తుంది, ఇంటర్నేషనల్ ఏయిర్‌పోర్టుకు ఎన్టీ రామారావు పేరు పెడతాం. మీ రాజీవ్ గాంధీ పేరు తీసేస్తాం. మీరు ఏదయితే ఇంటర్నేషనల్ ఏయిర్‌పోర్టు పేరు మార్చారో దానికి కూడా నిరశనగా ..

అదే మాదిరిగా అధ్యక్షా, ఈరోజు ఒకటే మాట చెపుతున్నాం. అన్ని పార్టీల వాళ్లు చెప్పారు. నేను మిమ్మల్ని కోరేది ఒక్కటే

(అంతరాయం)

మీరు వినరు. ఎప్పుడు కూడా పోగాలం వచ్చినపుడు వినరు. గుర్తుపెట్టుకోండి, పేద వాళ్ల పొట్ట కొట్టి , రైతుల పొట్ట కొట్టి ఈ రోజు మీరంతా కూడా కోటీశ్వరుల్ని బలపరుస్తున్నారు. కోటీశ్వరుల అండ కాస్తున్నారు. పేద వాళ్లు కోపం , ఉసురు ఊరికేపోదు. అది గుర్తుపెట్టుకోండి. తెలుగుదేశం పార్టీ పేద వాళ్ల తరఫున పోరాడుతుంది. మీరు ఇచ్చిన ఆస్తుల మీద అవసరమయితే ఎంక్వయిరీ చేసి మళ్లీ భవిష్యత్తులో పేద వాళ్లకు ఇచ్చి, వాళ్లను కాపాడుకుంటాం.

ఈ ప్రభుత్వం చేస్తున్న ఈ కార్యక్రమాలకు నిరశనగా తెలుగుదేశం పార్టీ సభ్యులం వాకౌట్ చేస్తున్నాం

(తెలుగుదేశం పార్టీకి చెందిన గౌ.సభ్యులు సభ నుండి వాకౌట్ చేశారు)

మ.12.40

శ్రీ ఆర్. దామోదర్ రెడ్డిః మేడం స్పీకర్, ఇది చాలా దురదృష్టకరము. ఏదయితే గౌరవసభ్యులు టి. హరీష్‌రావు ఇతర సభ్యులు వేసిన ప్రశ్నకు సరైన సమాధానం ఇచ్చాము. అయినా కూడా ఈ రోజు, గౌరవ రాజకీయ పార్టీలు తెలుగుదేశం, సిపిఐ.,సిపిఎం.,టిఆర్ఎస్.,ఎంఐఎం.,బిఎస్‌పి.,బిజెపి., ఈ పార్టీలు వాకౌట్ చేయడం నిజంగా చాలా దురదృష్టకరమైన విషయం. ఒకసారి వారు వేసిన ప్రశ్న ఏమిటని చూస్తే, దాదాపు నాలుగున్నర గంటలు ఒకేప్రశ్న మీద చర్చ జరిగింది. ప్రశ్నకు సమాధానం ఇచ్చిన తరువాత, ఉప ప్రశ్నలు వేసిన తరువాత నేను ఉప ప్రశ్నలన్నింటికి సమాధానం చెప్పాను. ప్రశ్న ఒకటయినా వేరేవి అడిగారు. ఐ.టికి సంబంధించిన భూములు సాఫ్ట్‌వేర్ కంపెనీల విషయంలో ప్రశ్నలు వేసినా కూడా ఆ ప్రశ్న కాకుండా ఉప ప్రశ్నలు, వక్ఫ్ భూముల గురించి తరువాత భూసేకరణ గురించి కూడా, ఎస్.ఇ.జడ్ కూడా వారు అన్నారు.

శ్రీ కొమిరెడ్డి రాములుః ఎంతో పెద్ద డిబేట్ జరిగింది. దీనిలో గౌరవ మంత్రిగారు గౌరవ ముఖ్యమంత్రిగారు ప్రభుత్వ స్టాండ్‌ని ట్రాన్స్‌పరెంట్‌గా క్లియర్‌గా అందరికీ అర్థమయ్యేలా చెప్పారు. ముఖ్యమంత్రిగారు చెబుతూ, చంద్రబాబునాయుడుగారు వారి ప్రభుత్వంలో అది కూడా కేర్ టేకర్ ప్రభుత్వం ఉన్నప్పుడు, 900 ఎకరాల భూమిని ఎకరం రు.30,000 చొప్పున అమ్మి ప్రక్కనున్న తన ల్యాండ్‌ని రు.2 కోట్లకు అమ్మారని ఛార్జ్ చేశారు. దానికి రిప్లై ఇవ్వకుండా కేవలం ప్రభుత్వం పొరపాటు చేసిందనో, ప్రభుత్వం ట్రాన్స్‌పరెంట్‌గా వ్యవహరించలేదని చెప్పడం దురదృష్టకరం. ఇది అందరూ విచారించదగినది. Entire House has to condemn this attitude. 900 ఎకరాల భూమిని రు.30,000 ఎకరం చొప్పున అమ్మి ప్రక్కన ఉన్న తన స్వంత భూమిని ఎకరం రు.2.00 కోట్లకు అమ్మింది అంటే ప్రభుత్వం ఏ విధంగా నడిచిందో తెలుస్తుంది. అది కూడా కేర్ టేకర్ గవర్నమెంట్ ఉండింది. The Government was not a full Government. ప్రభుత్వం రిజైన్ చేసిన తరువాత గవర్నర్ పాలన లేక ప్రెసిడెంట్ పాలన ఉంటుంది. కానీ

కేర్ టేకర్ గవర్నమెంట్ ఉండింది. అప్పుడు అదే రోజు రిజిస్ట్రేషన్ చేసిన తరువాత ఈ ప్రభుత్వం అంత ట్రాన్స్‌పరెంట్‌గా వ్యవహరించిన తరువాత ప్రతిపక్షాలందరూ కలిసి వాకౌట్ చేశారు. కేవలం ప్రభుత్వం మీద బురద చల్లడం మంత్రిగారి సమాధానం క్లియర్‌గా లేదని చెప్పడం చాలా దురదృష్టకరమైన విషయం. రాష్ట్రం యావత్తూ తెలియవలసిన అవసరం ఉంది. ఈ ప్రభుత్వంలో రాజశేఖరరెడ్డిగారి ప్రభుత్వంలో ఎక్కడా కూడా ఈ ఐ.టి రంగంలో పొరపాటు కాలేదు. ఎక్కడా లేని అభివృద్ధి జరిగింది. ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్ట్ గురించి చంద్రబాబునాయుడుగారు చెప్పారు. ఫౌండేషన్ స్టోన్ సోనియాగాంధి గారు వేసారు. వేసిన నాటి నుండి ఇనాగ్యురేషన్ మూడు సంవత్సరాల్లో జరిగింది. దానికిగాను అభినందించడంపోయి ఐ.టి. రంగంలో పొరపాటు అయిందని అన్నారు. రాజశేఖరరెడ్డిగారి ప్రభుత్వం వచ్చిన తరువాత ఎటువంటి అవకతవకలకు తావు లేకుండా చేశారు. అందుకుగాను, దామోదర్‌రెడ్డిగారిని, ఈ ప్రభుత్వాన్ని, ముఖ్యమంత్రి గారిని అభినందిస్తున్నాను. చంద్రబాబునాయుడుగారు, మిగతా అపోజిషన్ పార్టీల ఆటిట్యూడ్‌కి వ్యతిరేకంగా ప్రొటెస్ట్ చేస్తూ వాకౌట్ చేస్తున్నాను.

( గౌ.వ జనతా పార్టీ సభ్యులు శ్రీ కొమిరెడ్డి రాములు సభ నుండి వాకౌట్ చేశారు )

శ్రీ ఆర్. దామోదర్ రెడ్డి: ఉదయం వారు అడిగిన ప్రశ్న వేరు. చర్చ అయినటువంటిది వేరు. అయినా ఆ ప్రశ్నతోబాటు ఎన్నో అంశాలు చర్చించడం జరిగింది. గౌరవ ముఖ్యమంత్రిగారు, నేనూ మేము ఇద్దరం వారు అడిగిన ప్రశ్నలన్నింటికి జవాబు చెప్పాము. అయినా కూడా సంతృప్తి చెంద లేదు. అందుకు నిరసనగా వాకౌట్ చేశారు. ఏది ఏమయినా, ఆలోచించాలి. ఈ రాష్ట్రంలో ఐ.టి. సెక్టార్‌లో, ఇండస్ట్రియల్ సెక్టార్‌లో గౌరవ ముఖ్యమంత్రి రాజశేఖరరెడ్డిగారు వచ్చిన తరువాత వ్యవసాయ రంగానికి ఎంత ప్రాధాన్యత ఇస్తున్నామో, అంతకన్నా ఎక్కువ ప్రాధాన్యత ఇస్తున్నాము. పారిశ్రామికంగా, అభివృద్ధి చెందాలని ఈ రోజు ప్రభుత్వం ఎన్నో చర్యలు తీసుకొన్నదని తెలియచేస్తున్నాను. ఈ సందర్భంగా మనవి చేయదలచాను. ప్రత్యేకంగా ఐ.టి.రంగంలో , ఈ రోజు తీసుకున్న కార్యక్రమాల వల్ల ఎకనామిక్ గ్రోత్ అండ్ ఎంప్లాయిమెంట్ జనరేషన్ వచ్చిన సందర్భంగా తమ ద్వారా సభకు ప్రజలకు తెలియచేస్తున్నాను. 1997 నుండి 2004 వరకూ 7 సంవత్సరాల కాలంలో, మనం చూసినట్లయితే 85,945 మందికి ఉద్యోగావకాశాలు మాత్రమే కల్పించారు. ఈ నాలుగున్నర సంవత్సరాలలో మన ప్రభుత్వం వచ్చిన తరువత 2004 నుండి 2008 వరకూ 1,53,055 మందికి సాఫ్ట్‌వేర్‌లో ఉద్యోగావకాశాలు కల్పించాము. ఒక సాఫ్ట్‌వేర్ ఎంప్లాయికి సంబంధించి నలుగురికి అదనంగా ఉద్యోగావకాశాలు కలుగుతాయి. అంటే ఈ నాలుగు సంవత్సరాల కాలంలో డైరెక్ట్‌గా, ఇన్‌డైరెక్ట్‌గా 7,50,000 మందికి ఉద్యోగావకాశాలు కల్పించాము. అదే విధంగా 2003-04లో చంద్రబాబునాయుడుగారి ప్రభుత్వం ఉన్నప్పుడు ఎంతో ఐ.టి గురించి ప్రచారం చేశారు? ఆ రోజు చూసినట్లయితే, ఈ రాష్ట్రం రు.5,025 కోట్లు మాత్రమే ఎక్స్‌పోర్ట్ చేయగలిగారు. కానీ 2007-08లో రు.26,122 కోట్లు ఎక్స్‌పోర్ట్ చేయగలిగాము. ఇంత వ్యత్యాసం అంటే, రాష్ట్ర ప్రభుత్వం రాజశేఖరరెడ్డిగారి నాయకత్వంలో నడుస్తున్న ప్రభుత్వం ఈ ఇండస్ట్రీకి సంబంధించిన కంపెనీలను ఆహ్వానించి మెగా కంపెనీలను ఆహ్వానించి అవే కాకుండా, ఈ రోజు స్మాల్ అండ్ మీడియం ఎంటర్‌ప్రెన్యూర్స్‌ని ఆహ్వానిస్తున్నామని తెలియచేస్తున్నాను. మన రాష్ట్రానికి రావడానికి ఈ రోజు సాఫ్ట్‌వేర్‌ని అభివృద్ధి చేసిన దేశాలలోని కంపెనీలే కాదు, మల్టీ నేషనల్ కంపెనీలు కూడా మన రాష్ట్రానికి వచ్చేందుకు, అవకాశం కల్పించాలని చెప్పి ప్రభుత్వాన్ని కోరుతున్నారంటే ఏ విధంగా మన రాష్ట్ర ప్రభుత్వం ఈ ఐ.టి పైన శ్రద్ధ చూపించిందో ఆలోచించాలని కోరుతున్నాను.

**మ. 12.50**

ఈ రోజు మన ఐటి గ్రోత్‌చూసినట్లయితే 2006-07లో రు. 18,500 కోట్ల టర్నోవర్‌తో 48.4 శాతం వుంది. 2007-08లో జాతీయ స్థాయిలో 32 శాతం వుంటే మన రాష్ట్రం లో 41 శాతం వుంది. మన రాష్ట్రం నుండి జరిగే ఎక్స్‌పోర్ట్స్‌లో 52.9 శాతం ఐటి ఉత్పత్తులే వున్నాయి. అదేవిధంగా గౌరవ ముఖ్యమంత్రి గారు మాట్లాడుతూ ఎస్ఇజడ్‌ల వల్ల ఎంతో మందికి ఎంప్లాయ్‌మెంట్ గ్రోత్ వుంటుంది, ఎకనమిక్ గ్రోత్‌వుంటుందన్నారు. గణనీయమైన అభివృద్ధి ఈ రోజు రాష్ట్రంలో జరుగుతున్నది. మన రాష్ట్రంలోనే కాదు, దేశంలోనే కాదు ప్రపంచంలో కూడా ఈ రోజు అతి పెద్ద సమస్య నిరుద్యోగం. నిరుద్యోగ సమస్య వున్న కారణంగా మనం ఈ రోజు ఉద్యోగావకాశాలు కల్పించాల్సిన బాధ్యత ఏర్పడింది. అందుకే పారిశ్రామికాభివృద్ధిని చేపడుతున్నాము. పారిశ్రామికవాడల్లో ఉద్యోగావాకాశాలు కల్పించాలన్న ఆలోచనతో రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటున్నది. ఒక్క ఐటి రంగమే కాకుండా పారిశ్రామిక రంగంలోకూడా ఉద్యోగావకాశాలు కల్పించడానికి చర్యలు తీసుకుంటున్నాము. అట్లాగే భూముల విషయం చెప్పారు. భూములు అమ్ముతున్నారని ప్రతిపక్షపార్టీలు మాట్లాడుతున్నాయి. నిజంగా చెప్పాలంటే భూములు అమ్మడం లేదు. అలాట్ చేస్తున్నాము. ఎప్పుడైతే అగ్రిమెంట్ చేసుకుంటున్నామో, నియమనిబంధనలన్నీ పూర్తి చేసిన తరువాత వారికి సేల్ డీడ్ ఇవ్వడం జరుగుతున్నది. దాదాపు 69 కంపెనీలకు ఈ రోజు మన ప్రభుత్వం అలాట్‌చేసింది. కాని ఏడు కంపెనీలకు మాత్రమే సేల్ డీడ్ చేశాము. నియమనిబంధనలు పూర్తి చేసిన తరువాత వారికి రిజిస్ట్రేషన్ చేపడతామని మనవి చేస్తున్నాను. ఏదో భూములు ఇష్టమొచ్చిన ధరలకు అమ్ముతున్నారనే ఆలోచనతోనే ప్రతి పార్టీ ఈ రోజు ప్రచారం కొరకు ప్రసంగాలు చేస్తున్నాయే తప్ప వారికి కూడా తెలుసు. పారిశ్రామికంగా అభివృద్ధి చెందినప్పుడే ఉద్యోగావకాశాలు కలుగుతాయని ప్రతి ఒకరికీ తెలుసు. ఆ ప్రయత్నంలోనేమా ప్రభుత్వం చర్యలు తీసుకుంటున్నది. ఈ నాలుగు సంవత్సరాల్లో ఒక లక్షా 53 వేల మందికి డైరెక్ట్‌గా సాఫ్ట్‌వేర్ నుంచిఉపాధి కల్పించటం జరిగింది. ఇన్‌డైరెక్ట్‌గా ఒక సాఫ్ట్‌వేర్ ఉద్యోగి వలన నలుగురిరికి ఉపాధి కలుగుతుంది. ఎక్కడైతే సాఫ్ట్‌వేర్ ఇండట్రీ వుంటుందో అక్కడ హోటల్స్, సినిమా హాల్స్, కమర్షియల్ కాంప్లెక్స్‌లు, రెసిడెన్షియల్ కాంప్లెక్స్‌లు వస్తాయి. ఇవన్నీ చూస్తే ప్రతి సాఫ్ట్ వేర్ ఉద్యోగి వలన నలుగురికి ఉద్యోగావకాశలు కలుగుతాయి. ఈ నాలుగున్నర సంవత్సరాల కాలంలో దాదాపు ఏడున్నర లక్షల మందికి ఉద్యోగావకాశాలు కల్పించాలన్న ప్రణాళిక పెట్టుకున్నాము. వచ్చే సంవత్సర కాలంలో ఈ ప్రభుత్వం అదనంగా ఒక లక్షా 50 వేల మందికి సాపఫ్ట్‌వేర్ ఉద్యోగాలు ఇవ్వాలనే ఆలోచనతో వుందని ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను.

ప్రతిపక్షనాయకులు మాట్లాడుతూ కొన్ని కంపెనీలు, ప్రత్యేకంగా ఇన్‌ఫోసిస్ కంపెనీ వారు నియమనిబంధనలు పాటించకుండా పది వేల మందికి మాత్రమే ఉద్యోగాలిచ్చారంటున్నారు. ఈ సందర్భంగా మీ ద్వారా సభకు మనవి చేసేదేమంటే ఏదైనా ఒక కంపెనీకి ఒక ఎకరం భూమి అలాట్ చేస్తే 50 మందికి ఉద్యోగాలు కల్పించాల్సిన బాధ్యత ఆ కంపెనీపై వుంటుంది. అదేమాదిరిగా ఇన్‌ఫోసిస్ కంపెనీకి 50 ఎకరాలు అలాట్‌చేస్తే 2500 మందికి మాత్రమే ఉద్యోగాలివ్వాలి. కాని వారు మనం అనుకున్న దాని కంటే, వారు వాగ్దానం చేసిన దాని కంటే ఎక్కువగా 10 వేల మందికి ఉద్యోగాలిచ్చారంటే మీరే ఆలోచించుకోండి. అందుకే ఇ లాంటి కంపెనీలను మనం తప్పకుండా ఆహ్వానించాలి.

మెగా కంపెనీ అయినటువంటి ఇన్‌ఫోసిస్ మనకు వచ్చినందుకు గర్వపడాలి. ఎందుకంటే ఇటువంటి ప్రిస్టేజియస్ కంపెనీలలో మన నిరుద్యోగులకు ఉద్యోగావకాశాలు దొరకడమే కాకుండా మన ప్రభుత్వం యొక్క ప్రిస్టేజీ కూడా పెరుగుతుంది. కనుక వచ్చే రెండు సంవత్సరాల్లో ఇదేవిధమైన గ్రోత్ రేటును కొనసాగించినట్లయితే ఇప్పుడు నాలుగవ స్థానంలో వున్న మనం మొదటి స్థానంలోకి రాగలమని మనవి

చేస్తున్నాను. ఈ గ్రోత్ రేటు ఒకసారి గమనించినట్లయితే 2003-04లో 8.62 శాతం వుంటే ఈ రోజున 15 శాతానికి పెరిగిపోయింది. ఇదే స్పీడ్‌తో మనం పరిగెత్తితే వచ్చే రెండేళ్లలో మొత్తం దేశంలోనే మన రాష్ట్రం మొదటి స్థానానికి చేరుకోగలదని మనవి చేస్తున్నాను.

బీదవారి భూములు గుజుకుంటున్నారని ప్రతిపక్షనాయకులు అంటున్నారు. గత నాలుగు సంవత్సరాల కాలంలో ఈ రాష్ట్రంలో భూమిలేని పేద వారికి భూ పంపిణీ కార్యక్రమం క్రింద డాక్టర్ రాజశేఖర రెడ్డి గారి ప్రభుత్వం ఆరు లక్షల 35 వేల ఎకరాలు ఇచ్చిన విషయం గుర్తు చేస్తున్నాను. ఈ ఘనత డాక్టర్ రాజశేఖర రెడ్డి గారి నాయకత్వంలోని ఈ ప్రభుత్వానికే దక్కిందని తెలియజేస్తూ ఈ విధంగా దేశంలోనే ఏ రాష్ట్రంలోనైనా పేదలకు భూమి పంణీ చేయగలిగారా అని నేను వారిని ప్రశ్నిస్తున్నాను. అదేవిధంగా పట్టణ మరియు పల్లె ప్రాంతాలలో భూమిలేని, ఇళ్లు లేని నిరుపేదలకు భూమి ఇచ్చే కార్యక్రమం, ఇళ్లు కట్టించి ఇచ్చే కార్యక్రమంతో పాటు హైదరాబాదు మరియు హైదరాబాదు చుట్టు పక్కల ఎంతో ఖరీదైన భూమిని 4,793 ఎకరాల మేరకు పంపిణీ చేయడం జరిగిందని ఇప్పుడే మారెవిన్యూ మంత్రి గారు చెప్పారు. ఈ విధంగా పేదలకు ఇళ్ల స్థలాలు, పక్కా ఇళ్లు కట్టిస్తున్న మా ప్రభుత్వం పేద రైతుల నుండి భూమిని గుంజుకుంటుందని మాట్లాడుతున్నారు. ఇకతెలంగాణా ప్రాంతానికి అన్యాయం జరుగుతున్నదని మా తెలంగాణా రాష్ట్రసమితి సభ్యులు ప్రచారం చేస్తున్నారు. ఐటి సెక్టార్‌లో పెద్ద పెద్ద కంపెనీలు, సాఫ్ట్‌వేర్ ఇండస్ట్రీస్ కాని ఏ ప్రాంతంలో వచ్చాయని నేను వాళ్లనడుగుతున్నాను. అవన్నీ హైదరాబాదు, రంగారెడ్డి, మెదక్, నల్గొండ, మహబూబ్‌నగర్, నిజామాబాద్, వరంగల్ జిల్లాలలో రావడం లేదా? గతంలో చూసినట్లయితే కేవలం పట్టణాలకేపరిమితమైన ఐటి, సా ఫ్ట్‌వేర్ ఇండస్ట్రీస్‌ను ఈ రోజు పల్లె ప్రాంతాలకు ు కూడా తీసుకుపోతున్నాము. అంతే కాక విశాఖపట్నం, వరంగల్, తిరుపతి, కడప, కాకినాడ, విజయవాడ ఇలా ప్రతి జిల్లాకు తీసుకుపోవాలనే ఆలోచనతో ప్రభుతం పని చేస్తున్నదని ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను. ఐటి సెక్టార్‌ను గ్రామీణ ప్రాంతాలలలోకి తీసుకుపోవాలని, గ్రామీణ ప్రాంతాలలోని నిరుద్యోగులకు ఉద్యోగావకాశాలు కల్పించాలన్న ఆలోచనతో మా ప్రభుత్వం పని చేస్తున్నది. అయితే ఈ సదర్భంగా ప్రతిపక్షాల వారిని కోరేదేమంటే గౌరవ ముఖ్యమంత్రి గారు చెప్పినట్లు నియమ నిబంధనల ఉల్లంఘనకు సంబంధించిప్రతిపక్షాల వారి దగ్గర ఏదైనా స్పెసిఫిక్‌గా సమాచారం వుంటే దాని మాకు పంపినట్లయితే దానిపై యాక్షన్ తీసుకోవడానికి ప్రభుత్వం సిద్ధంగా వుందని మనవి చేస్తున్నాను. హౌస్ కమిటీ వేయాలని ప్రతిపక్షాల వారు కోరారు. హౌస్ పైన కాని, హౌస్ కమిటీ పైన కాని గౌరవం వుండాల్సిందే. అయితే హౌ స్ కమిటి పేరు మీద బైటికి పోయి ప్రచారం చేస్తారన్న ఉద్దేశాన్ని గౌరవ ముఖ్యమంత్రి గారు వ్యక్తం చేశారు. అయినా ప్రతిపక్షాల వారు సంతృప్తి చెందలేదు. మా ప్రభుత్వం పారదర్శకతతో, ఎంతో ట్రాన్స్‌పరెన్సీతో పని చేస్తున్నది.

అందుకే నేను గౌరవ సభ్యులకు మనవి చేసేదేమంటే మీకేమైనా అనుమానాలుంటే, మీ దగ్గర ఏదైనా సమాచారముంటే మాకు తెలియపరచండని మనవి చేస్తున్నాను. దానిపై తప్పకుండా విచారణ జరిపించి నియమనిబంధనలు పాటించని వారిపైన చర్యలు తీసుకుంటాము. ఇప్పటి వరకు 69 కంపెనీలకు మాత్రమే ల్యాండ్ అలాట్ చేయడం జరిగింది. దానిలో ఏడు కంపెనీలకు మాత్రమే సేల్ డీడ్ చేశాము.

మ. 1.00

నియమ నిబంధనలు పాటించని కంపెనీలపై తప్పకుండా చర్యలు తీసుకుంటాం . కొన్ని సందర్భాలలో వాళ్లు ఎక్స్‌టెన్షన్ కావాలని అడిగితే, అప్పుడు అన్ని కోణాల నుంచి ఆలోచించి, నియమ నిబంధనలు పూర్తి

చేయగలుగుతారా లేదా చూసి, ఒక్కొక్కసారి సడలింపు చేయవలసిన అవసరం వుంటుంది. అందువల్ల కొన్ని కంపెనీలకు 34-జి క్రింది కొన్ని సడలింపులు ఇచ్చామని తెలియజేస్తూ, గౌరవ సభ్యులు ఇచ్చిన సూచనలను దృష్టిలో పెట్టుకుని , అన్ని కంపెనీలు నియమ నిబంధనలు పాటించేలా చూస్తామని మరొకసారి మనవి చేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

MADAM DEPUTY SPEAKER: Now, let us take up the Bill.

## ప్రభుత్వ బిల్లు

## 2008, ఆంధ్రప్రదేశ్ న్యాయ విశ్వ విద్యాలయం బిల్లు

**(ప్రతిపాదించబడినది)**

SRI DHARMANA PRASADA RAO (Deputising the Hon'ble Minister for Law and Courts): Madam Deputy Speaker, I beg to move:

" That leave be granted to introduce the Andhra Pradesh University of Law Bill, 2008."

MADAM DEPUTY SPEAKER: Motion moved. The question is:

" That leave be granted to introduce the Andhra Pradesh University of Law Bill, 2008."

(PAUSE)

The motion was carried and the Bill was introduced.

MADAM DEPUTY SPEAKER: I have an announcement to make.

## ప్రకటన

## 28.8.08 తేదీ సాయంత్రపు సమావేశంలో చేపట్టబడు బిల్లులకు ఎమెండ్‌మెంట్స్ యిచ్చు గడువు గురించి

"I am to announce to the House that the following Bills will be taken up by the Assembly in the evening sitting today and the amendments to the Bills will be received upto 1.30 p.m.

1. The Andhra Pradesh Value Added Tax (Second Amendment) Bill, 2008 (L.A.Bill No.23 of 2008).
2. The Andhra Pradesh Tax on Entry of Motor Vehicles into Local Areas (Amendment) Bill, 2008 (L.A.Bill No.24 of 2008).
3. The Andhra Pradesh Entertainment Tax (Amendment) Bill, 2008 (L.A.Bill No.25 of 2008).

All the Papers listed in the agenda are deemed to have been laid on the Table.

## సభా సమక్షమునందు ఉంచిన పత్రములు

1. "A copy in each of the Annual Accounts and Report of the Andhra Pradesh Vaidya Vidhana Parishad for the years 1995-96 to 1999-2000, as required under Section 19(5) of the Andhra Pradesh Vaidya Vidhana Parishad Act, 1986, along with reaons for delay.
2. "A copy of the Notification issued in G.O.Ms.No.46, Law (C) Department, dated 11th April, 2008, as required under Section 24(2) of the Andhra Pradesh Advocates' Clerks' Welfare Fund Act, 1992.

Now, let us take up the matters listed under Short Discussion.

## లఘుచర్చ

### విత్తనాలు, ఎరువుల పంపిణీకి సంబంధించి రైతులు ఎదుర్కొంటున్న సమస్యలు, వ్యవసాయ రుణాల మాఫీ, కొత్తగా రుణాల పంపిణీతోబాటుగా ఇటీవల సంభవించిన వరదల కారణంగా వాటిల్లిన నష్టం, ప్రభుత్వం తీసుకున్న సహాయ, పునరావాస చర్యల గురించి

శ్రీ డి. నరేంద్రకుమార్ (పొన్నూరు): మేడమ్ స్పీకర్, ఈనాడు చివరికి రైతాంగ సమస్యల మీద చర్చ ప్రారంభించడానికి నాకు అవకాశం ఇచ్చినందుకు ముందుగా మీకు నా ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నాను. ఇది అత్యంత ప్రధానమైన సమస్య, ఈరోజు రాష్ట్రంలో వున్న రైతాంగం ..

శ్రీ జి. కిషన్ రెడ్డి : మేడమ్, వ్యవసాయం మీద చర్చ జరుగుతోంది, సంబంధిత వ్యవసాయ శాఖామంత్రిగారు సభలో లేరు.

మేడమ్ డెప్యూటీ స్పీకర్ : వ్యవసాయ శాఖామంత్రిగారు కౌన్సిల్‌కు వెళ్లారు. మినిష్టర్స్‌కు జాయింట్ రెస్పాన్సిబిలిటీ వుంటుంది, మీరు చెప్పేది ఇక్కడ వున్న మేజర్ ఇరిగేషన్ శాఖామాత్యులు పొన్నాల లక్ష్మయ్యగారు నోట్ చేసుకుని, వ్యవసాయ శాఖా మంత్రిగారికి తెలియజేస్తారు.

శ్రీ డి. నరేంద్రకుమార్ : ఇంతవరకు ఒక అభిప్రాయం ఉండేది. వ్యవసాయశాఖా మంత్రిగారు వ్యవసాయం తప్ప అన్ని శాఖల గురించి మాట్లాడతారు కాబట్టి మిగతా మంత్రులు కూడా మేమెందుకు మాట్లాడకూడదని అనుకున్నారేమో . మేడమ్, నేడు దాదాపు నాలుగున్నర సంవత్సరాల కాంగ్రెస్ పాలన పూర్తి చేసుకున్న సందర్భంలో – ఈ రాష్ట్రంలో వున్న రైతుల పరిస్థితి గానీ, రైతులయొక్క స్థితిగతులేమిటో తెలుసుకోవలసిన అవసరం ఎంతైనా వుంది. రైతు సంక్షేమం కోసం ఈ ప్రభుత్వం తీసుకున్న కార్యక్రమాల గురించి చాలా గొప్పగా చెప్పారు. పెద్ద ఎత్తున మేము కార్యక్రమాలు చేశాం, ఈ రాష్ట్రంలో ఆహారోత్పత్తి పెరిగింది, వేల కోట్ల రూపాయలు మేము ఖర్చు పెడుతున్నామని చెబుతున్న పరిస్థితుల్లో, ఒకసారి ముఖ్యమంత్రిగారు గానీ, వ్యవసాయ శాఖా మంత్రిగారు గానీ ఈరోజు రైతు స్థితిగతుల గురించి ఆలోచన చేశారా అని ప్రశ్నిస్తున్నాను. ఎందుకంటే ఈ ప్రభుత్వం యొక్క నాలుగున్నర సంవత్సరాల పాలన తర్వాత

వ్యవసాయం గురించి కొంత ఆలోచన చేస్తే – వ్యవసాయంలో వ్యయం పెరిగిందే గానీ ఈ నాలుగున్నర సంవత్సరాలలో సాయం రానురాను తగ్గిపోయింది. ఎందుకంటే ఈ ప్రభుత్వం వచ్చిన మొదటి సంవత్సరంలో వ్యవసాయానికి సంబంధించి 6.5శాతంగా వున్న బడ్జెటు కేటాయింపులు, మొన్నటి సంవత్సరం వచ్చేసరికి 3.78 శాతానికి పడిపోవడం జరిగింది. ఎప్పుడైతే మీ బడ్జెట్ పెరుగుతుందో వ్యవసాయ రంగానికి కూడా కేటాయింపులు పెరగాలి, కానీ వ్యవసాయ రంగానికి కేటాయింపులు రానురాను తగ్గిపోతున్న మాట వాస్తవం కాదా అని అడుగుతున్నాను. ఈరోజు ఒక ప్రశ్న అడుగుతున్నాను. ఈ ప్రభుత్వ హయాంలో రైతు వ్యవసాయం ఎందుకు చేయాలి అని అడుగుతున్నాను. ఎందుకంటే ఈ ప్రభుత్వం వచ్చిన తర్వాత రైతును అన్ని విధాలుగా శాపగ్రస్తున్ని చేసింది. మనమందరమూ చెబుతుంటాం, రైతే రాజు అని అంటుంటాం . రైతే అన్నదాత అంటుంటాం . అన్నం పెట్టే అన్నదాత గురించి ఒకసారి ఆలోచిస్తే, అరక దున్ని అన్నం పెట్టే అపర బ్రహ్మ – రైతును యాచకుడిని చేసింది ఈ ప్రభుత్వం, ఇది చాలా బాధాకరం . ఒకసారి ఆలోచించండి. ఈ రాష్ట్రంలో వ్యవసాయానికి కావలసిన డీజిల్ కొరకు గంటల తరబడి రైతు పెట్రోలు బంకుల దగ్గర క్యూలో నిలబడవలసిన పరిస్థితి ఉంది. ఇక రైతుకు ఎరువుల కొరత . నిన్ననే ఎరువుల కొరత గురించి సభలో మాట్లాడారు. గంటల తరబడి, కిలోమీటర్ల మేరకు క్యూలో నిలబడి, చివరికి ఇచ్చే ఒక్క బస్తా కోసం పడిగాపులుగాచే పరిస్థితి . ఈరోజు ధరలు పెరిగిన పురుగుమందులు కొనలేక, ఏమి చేయాలో అర్థం కాక రైతు కొట్టుమిట్టాడుతున్న పరిస్థితి . ఈరోజు ప్రభుత్వం ప్రకటించిన రుణ మాఫీల వల్ల రుణం దొరకక రైతులు అల్లాడుతున్న పరిస్థితి . ఆరుగాలం కష్టపడి పంట పండిస్తే, చివరికి గిట్టుబాటు ధరలు లేక రైతులు ఆత్మహత్యలు చేసుకునే పరిస్థితి . మరి ఇటువంటి పరిస్థితుల్లో రైతు ఎందుకు వ్యవసాయం చేయాలి అని ప్రశ్నిస్తున్నాను. స్వేదం చిందించి పంటలు పండించే రైతుకు, ఇవన్నీ రైతు ప్రభుత్వం మాది అని చెప్పుకునే వీళ్లు/ప్రభుత్వం ఇచ్చే బహుమతులా అని అడుగుతున్నాను. ఈ ప్రభుత్వం కోరుకున్న రైతు రాజ్యం ఇదేనా? అని ప్రశ్నిస్తున్నాను. మనందరమూ వాస్తవాలు మాట్లాడుకుందాం . ఈరోజు ప్రచారం కోసమో, అధికారం కోసమో మాట్లాడవలసిన అవసరం లేదు. చాలామంది ఇక్కడ వున్న సభ్యులం చెబుతుంటాం . ఏమయ్యా, మీరు ఎక్కడి నుంచి వచ్చారంటే –, ఇక్కడ వున్న వారిలో 70 శాతం మంది చెబుతారు, బాబూ మేము రైతు కుటుంబాల నుంచి వచ్చామని సగర్వంగా చెబుతాం . ఆవిధంగా రైతు కుటుంబాల నుంచి వచ్చామని సగర్వంగా చె ప్పుకునే మనకు, మన రైతు కుటుంబాలు, రైతులు తల్లడిల్లుతూవుంటే కనీసం వారి గురించి ఆలోచించవలసిన బాధ్యత మనకు లేదా? వారిని ఆదుకోవలసిన బాధ్యత మనకు లేదా?

మ. 1.10

వాళ్లను ఆదుకోవలసిన బాధ్యత మనకు లేదా? ఈ సంక్షోభం నుండి బయట పడవేయవలసిన అవసరం మనకుందా, లేదా అని ఆలోచన చేయాలని కోరుతున్నాను. నిన్న వ్యవసాయ శాఖామంత్రిగారు సభలో ఎరువుల కొరత లేదని, రాష్ట్రంలో కావలసినన్ని ఎరువులున్నాయని, ఇదంతా ప్రతిపక్షాల సృష్టి అని, రాజకీయం చేస్తున్నారని చెప్పారు. నిన్న మాజిల్లాలోని నర్సరావు పేటలో రైతులు ఎరువులు దొరకడం లేదని గిడ్డంగుల మీద పడి పోరాటం చేసి మార్కెట్‌యార్డ్‌ను పగుల గొట్టిన పరిస్థితి ఉంది. ఇది రైతుల ప్రభుత్వమని, రైతుల కోసం ఉన్నామని చెప్పే మీరు వాస్తవాలను ఎందుకు పరిగణనలోనికి తీసుకోరు? వాస్తవాలను ఎందుకు ఆలోచించలేరని ప్రశ్నిస్తున్నాను. నిన్న మంత్రిగారు ఎరువుల కొరత లేదని చెప్పారు. వారు ఒకసారి టివిలో చూస్తే పరిస్థితి అర్థమవుతుంది. దానిని చూసి తిట్టని వారెవరూ ఉండరు. రైతులు వేసిన పంటకు ఎరువులు వేయాలని, ఎరువుల కోసం కాళ్లు అరిగేటట్టు తిరుగుతుంటే సభలో మంత్రిగారు తప్పుడు లెక్కలు, కాకి లెక్కలు చెబితే ఎలా? కాకి లెక్కలతో రైతులకు ఎరువులు అందుతాయా? ఏదైనా తప్పు జరిగితే

సరిదిద్దుతామని ఆలోచన చేయవలసిన ప్రభుత్వం , కళ్లు ఉండి చూడలేని పరిస్థితిలో ప్రభుత్వం ఉందనేది నిన్న ఎరువుల మీద జరిగిన చర్చ ప్రత్యక్ష సాక్ష్యం అని తెలియచేస్తున్నాను.

నిన్న ముఖ్యమంత్రిగారు సభలో ఉన్నారు. మేము రైతుల కోసం ఉన్నాము, మా ఎజెండా రైతుల ఎజెండా, మా ఊపిరి రైతులు అని చెప్పే ముఖ్యమంత్రిగారు దీనిపై స్పందిస్తారని ఆశించాము. విపక్షాలు ఇంత పెద్దయెత్తున అడుగుతున్నాయి. రైతాంగం రోడ్ల మీద ఉన్నారు. ముఖ్యమంత్రిగారికి పెద్దయెత్తున సమాచార వ్యవస్థ ఉంది. ఆయన లేచి పరిష్కారం చేస్తారని ఆశించాము. ఎన్నికల పీఠం ఎక్కేవరకు రైతులు నా ఊపిరి అన్న ముఖ్యమంత్రిగారు ఎరువులు దొరకక ఊపిరాడక ఉన్న రైతుల అరుపులు, కేకలు ముఖ్యమంత్రిగారి చెవులకు వినపడలేదా అని అడుగుతున్నాను. పోలీసుల యొక్క లాఠీ దెబ్బలతో రైతులు కేకలు వేస్తుంటే వారికి వినపడలేదా? ఇంతకంటే దారుణం ఇంకొకటి ఉందా అని అడుగుతున్నాను. ఎన్నికల ముందు రైతుల కోసం ఉన్నాము, వారిని ఆదరిస్తామని, పంచకట్టుకొని, తలపాగా పెట్టుకొని కనికట్టు చేసి ప్రజల ఓట్లతో అధికారంలోకి వచ్చి రైతులను వంచించిన ప్రభుత్వం ఏదైనా చరిత్రలో ఉందంటే అది కాంగ్రెసు ప్రభుత్వం, ముఖ్యమంత్రి వై.ఎస్. రాజశేఖర్ రెడ్డిగారే నని తెలియచేస్తున్నాను. ప్రతిపక్షాలుగా మాకు బాధ్యత ఉంది. రాష్ట్రంలో ఎరువులు లేవు దాని గురించి స్పందించవలసిన అవసరం ఉందని మేము ముఖ్యమంత్రిగారి దగ్గరకు, వ్యవసాయ శాఖమంత్రిగారి దగ్గరకు వెళ్లాము. రాష్ట్రంలో ఎమ్.పి.లు లేకపోతే కేంద్రప్రభుత్వం లేదు. అందువల్ల కేంద్ర ప్రభుత్వం మీద వత్తిడిని తీసుకురమ్మంటే ఈ రోజు వరకు దిక్కులేని పరిస్థితులు ఉన్నాయి. ఇంతకంటే బాధాకరమైన పరిస్థితులు ఇంకెప్పుడూ ఉండబోవు.

నేను చాలా ఆవేదనతో తెలియ చేస్తున్నాను. ఈ సభలో జామర్స్ ఉపయోగించకపోతే, ఇక్కడున్న శాసనసభ్యుల ఫోన్లు మ్రోగుతూ ఉండేవి. ఎందుకంటే రైతులు ఎరువుల కోసం మా ఊరికి ఒక లోడు లేక రెండు లోడ్లు ఎరువులు కావాలని ఫోన్స్ వచ్చే పరిస్థితి ఉండేది. రైతు ప్రభుత్వం అని చెప్పుకునే ముఖ్యమంత్రి, రైతునని చెప్పుకునే ముఖ్యమంత్రిగారు దీని గురించి కనీసం ఎందుకు ఆలోచన చేయలేకపోయారని అడుగుతున్నాను. రైతులు వీధులలోకి వచ్చి పోరాటం చేయవలసిన పరిస్థితిని ఎందుకు తీసుకువచ్చారు? ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత రైతాంగం చాలా సమస్యలు ఎదుర్కొన్నారు. ఎరువుల కోసం పెరిగెడుతూ చనిపోయిన ఉప్పలయ్యలాంటి రైతులున్నారు. వేసిన చెరకు పంటను ఏమి చేయాలో అర్థం కాక పంటను తగులపెట్టి, ఆ మంటలలో దూకి ఆత్మహత్య చేసుకున్న గిరిజన రైతులు రాగ్యాలాంటి వారు ఉన్నారు. మా జిల్లాలో వర్షం పడుతుంటే కోసిన మిర్చి కళ్లంలో ఉంటే, దానిని ఎలా కాపాడుకోవాలో అర్థంకాక గుండెపోటుతో మరణించిన శోభనాద్రిలాంటి రైతులున్నారు. రైతాంగాన్ని ఈ ప్రభుత్వం ఏ విధంగా ఆదుకుంది?

మీరు అధికారంలోకి వచ్చిన నాలుగున్నర సంవత్సరాల తరువాత బ్రహ్మాండమైన అభివృద్ధిని సాధించామని చెబుతున్నారే, మీరు ఎంతమంది రైతుల జీవితాలను బాగుచేశారని అడుగుతున్నాను. కేవలం ప్రచారాలకే, ప్రకటనలకే పరిమితమై ఎంతో బాగుందనే భ్రమ కల్పించే ప్రయత్నం చేస్తున్నారు తప్ప ఇంకొకటి కాదు. అంకెలతో రైతాంగాన్ని మభ్యపెట్టే ప్రయత్నం చేస్తున్నారు. ఇప్పుడున్న వాస్తవ పరిస్థితులను గమనంలోకి తీసుకుని వారిని ఆదుకునే ప్రయత్నం చేయకపోవడం చాలా బాధాకరము, దురదృష్టకరం . ఈ నాలుగున్నర సంవత్సరాల పాలనలో పంట వేసిన రైతు పోరాటం చేయకుండా ఉన్నాడా చెప్పండి. మీరు గ్రామాలలోకి వెళ్లి చూడండి. వాస్తవాలు మీ దృష్టికి తెస్తున్నాము. ఇప్పుడైనా కళ్లు తెరవకపోతే రైతులు కన్నీటి వరదలో

కొట్టుకుపోవడం ఖాయం . రైతుల పేరు చెప్పి మీరు అధికారంలోకి వచ్చారు. ఆ రైతులే మీ మెడలు వంచి బయటకు గెంటే రోజులు దగ్గరలో ఉన్నాయి. రైతులకు సరైన విత్తనాలు, ఎరువులు, పురుగుమందులు, రుణాలు, గిట్టుబాటుధరలు కావాలి. అదేవిధంగా విద్యుత్ , సాగునీరు అందించాలి.

వాతావరణం బ్రహ్మాండంగా ఉంది. వర్షాలు బాగా పడ్డాయని ముఖ్యమంత్రిగారు చెప్పారు. ఏ ఐదు సంవత్సరాల్లో అయినా వర్షాలు బ్రహ్మాండంగా పడ్డాయా అని అడిగారు. డ్యామ్స్‌లో నీళ్లు ఉన్నప్పుడు 2006-07లో కెనాల్ క్రింద, కాలువల క్రింద ఆయకట్టు విస్తీర్ణం గతంగా మేము ఉన్నప్పటి కటరే ఎందుకు తగ్గిందో చెప్పాలని కోరుతున్నాను. జలయజ్ఞంలో వేల కోట్ల రూపాయలు ఖర్చు పెట్టారు. అవన్నీ ఏమయ్యాయి? వ్యవసాయ శాఖా మంత్రిగారు 190 లక్షల మెట్రిక్ టన్నుల ఆహార ధాన్యాన్ని సాధించామని అన్నారు. మొన్న 169 లక్షల మెట్రిక్ టన్నుల ఆహారధాన్యాన్ని సాధించామని అన్నారు. 2000-01లో తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉన్నప్పుడు, చంద్రబాబునాయుడుగారు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు గత సంవత్సరాలలో ఎప్పుడూ లేనంతగా 160.8 లక్షల మెట్రిక్ టన్నుల ఆహారధాన్యాలు ఆనాడు ఉత్పత్తి చేశామే, అది మా ఘనత కాదా అని అడుగుతున్నాను. మీరు అధికారంలోకి వచ్చి ఇన్ని కోట్లు ఖర్చు పెట్టిన తరువాత ఫలితం ఏమిటి? సాధించింది శూన్యం అని తెలియచేస్తున్నాను.

గతంలో విత్తనాల కోసం, ఎరువుల కోసం, పురుగుమందుల కోసం పోరాటం చేయలేదు. పురుగుమందుల ధరలు వంద శాతం నుండి 200 శాతం వరకు పెరిగాయి. ధరలను నియంత్రించడానికి ఏమైనా ఆలోచన చేశారా? ఎరువుల కొరత లేదంటున్నారు. అయితే రైతాంగం ఎందుకు వీధులలోకి వచ్చి పోరాడుతున్నారు? ఎరువులను పోలీస్ స్టేషన్‌లో పెట్టి పంచే పరిస్థితి ఎందుకు వచ్చింది? ఇంతకంటే బాధాకరమైన, దారుణమైన పరిస్థితి ఇంకొకటి ఉందా అని ప్రశ్నిస్తున్నాను.
మ 1.20

అలాగే ముఖ్యమంత్రి గారు ప్రమాణ స్వీకారం చేశారు మే 14, 2004న. ఆ రోజు ఆయన ఒక మాట చెప్పారు. ఆయన ప్రమాణ స్వీకారం చేసే రోజున చెప్పిన మాటను నేను గుర్తు చేస్తున్నాను. ఈ క్షణం నుండి రాష్ట్రంలో రైతుల ఆత్మహత్యలు వుండవు అని చెప్పారు. ఆయన ఒక రాజ శాసనం చేశారు. ఏమి జరిగింది, ఏమి జరుగుతుంది ఈ రాష్ట్రంలో అని నేను అడుగుతున్నాను. ఎప్పుడైనా మీరు కనీసం ఆలోచన చేశారా అని నేను అడుగుతున్నాను. ఈ ప్రభుత్వం వచ్చిన నాలుగున్నర సంవత్సరాల కాలంలో ఐదు వేల మంది రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారు. ఏ విధంగా ఆ కుటుంబాలను ఆదుకున్నారు? మేము మీకు పేర్లతో సహా చనిపోయిన రైతులకు సంబంధించిన సమాచారాన్ని మీకు పంపిస్తే వారిలో ఎంతమంది రైతులను మీరు ఆదుకున్నారని నేను ప్రశ్నిస్తున్నాను. మీలాగా వేదికలెక్కి ఊరికే ఉపన్యాసాలు ఇవ్వలేదు. చంద్రబాబు నాయుడు గారు ముఖ్యమంత్రిగా వున్నప్పుడు ఆనాడు మీరు ప్రతిపక్ష నాయకుడిగా ఒక మాట చెప్పారు. కాలికి బలపం కట్టుకొని, చేతిలో మైకు పెట్టుకొని, ఊరూరా తిరిగి, వీధి వీధి తిరిగి, ఇంటింటికీ తిరిగి అయ్యా, తొమ్మిది సంవత్సరాల కాలంలో మూడు వేల మంది రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారని ఆనాడు ప్రచారం చేశారు. మీరు ఇవాళ మాట్లాడరేం? ఆనాడు మాట్లాడిన మీరు ఈ మూడు సంవత్సరాల కాలంలో, నాలుగు సంవత్సరాల కాలంలో ఐదు వేల మంది రైతులు ఆత్మహత్యలు చేసుకుంటే ఏమయిపోయింది మీ సానుభూతి? ఏమయ్యాయి మీ యొక్క మాటలు? మీరు అధికారంలోకి వచ్చిన తరువాత ఎంతమంది రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారు అని చెప్పి రాష్ట్రంలో వున్న అధికార యంత్రాంగాన్ని అంతా మీరు సమీకరిస్తే కేవలం

తొమ్మిది సంవత్సరాల కాలంలో తొమ్మిది వందల మంది రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారని చెప్పి ప్రభుత్వం లెక్కలు చెబితే, మీరు ప్రజల మీద తప్పుడు ప్రచారం చేసి ఆనాడు ప్రతిపక్ష నాయకుడిగా, ప్రతిపక్షంలో ఆనాడు ప్రభుత్వం మీద తప్పుడు ప్రచారం చేసినందుకు క్షమాపణ చెబుతారా అని నేను అడుగుతున్నాను. తప్పుడు ప్రచారాలు చేసి ఈనాడు మీరు అధికారంలోకి వచ్చిన తరువాత ఆ రైతన్నల కుటుంబాలు, ఆత్మహత్యలు చేసుకున్న కుటుంబాలు తల్లడిల్లుతూ వుంటే కనీసం వారిని ఆదుకొనే విధంగా ప్రభుత్వ యంత్రాగం ప్రయత్నం చేయకపోవడం చాలా బాధాకరమని చెప్పి కూడా నేను తెలియజేస్తున్నాను. అధ్యక్షా, ఇంకొక విచిత్రం ఏమంటే గతంలో మనం చూసేవాళ్లం. గతంలో ఆత్మహత్యలు చేసుకున్న కుటుంబాలు ఎవరని ఆలోచిస్తే వారు వాణిజ్య పంటలు వేసుకున్న రైతులు. వారు పంటలు వేసుకున్న తరువాత ధరలు లేకుండా వుండడం కారణం కావచ్చు వాణిజ్య పంటల రైతులు ఆత్మహత్యలు చేసుకున్న వారు. కాని ఇవాళ ఆత్మహత్యల జాబితాలో చెరకు రైతులు కూడా చేరారు, వరి రైతులు కూడా చేరారు. పంటలు వేసిన రైతులు కూడా ఈనాడు ఆత్మహత్యలు చేసుకుంటున్నారు. కనీసం ఒకసారి, ఒక్క క్షణం ముఖ్యమంత్రి గారిని ఆలోచించమని నేను అడుగుతున్నాను. ఎందుకు ఈ విధంగా వివిధ పంటలు వేసే అంటే అన్ని రకాల పంటలు అంటే అటు వాణిజ్య పంటలే కాదు, నీరుండి వ్యవసాయం చేసి వరి సాగుచేసే రైతు గానీ, చెరకు సాగుచేసే రైతు గానీ చనిపోతున్నప్పుడు కారణాలు ఏమిటని ఒక అన్వేషణ ఏమైనా చేశారా మీరు అని నేను అడుగుతున్నాను. ఆ విధంగా ప్రత్తి వేసిన రైతు కూడా ఆత్మహత్యల వైపు నెట్టివేసిన పరిస్థితికి కారణం మీ ప్రభుత్వం కాదా అని నేను అడుగుతున్నాను. మీరు, మీ ప్రభుత్వం కాదా అని చెప్పి నేను ప్రశ్నిస్తున్నాను. ముఖ్యమంత్రి గారు చాలా ఆర్భాటంగా ప్రారంభించారు హెల్ప్ లైన్ అని చెప్పి ఏ రైతు ఆపదలో వున్నా, రైతులారా మీరు ఆత్మహత్యలు చేసుకోవద్దు, ఇక్కడ మేము '' హెల్ప్ లైన్ '' అని పెట్టాము, దానికి ఫోన్ చెయ్యండి, మీ సమస్య పరిష్కారమవుతుంది, మిమ్ములను అన్ని విధాలా ఆదుకుంటామని చెప్పిన ముఖ్యమంత్రి గారు దాని గురించి మీరు సమీక్ష చేశారా అని నేను అడుగుతున్నాను. హెల్ప్ లైన్ సంగతి ఇప్పుడు ఎవరికీ తెలియదు, మర్చిపోయారు. హెల్ప్ లైన్ హెల్ప్ లెస్ అయిపోయింది. దానికి సమాధానం చెప్పే వాళ్లు లేరు. వాళ్లకు వున్న సమస్యల నుండి ఆదుకొనేవారు లేరు. కేవలం మీరు ఆర్భాటంగా ప్రభుత్వ పథకాలు లేదా ప్రకటనలు ప్రచారం చేసుకోవడంలో వున్న శ్రద్ధ నిజంగా ఆదుకోవడంలో లేదనే దానికి ఇంతకంటే సాక్ష్యం ఇంకొకటి కావాలా అని అడుగుతున్నాను. ఎందుకంటే ఇవాళ ఈ దేశంలో ఆత్మహత్యలు చేసుకున్న రాష్ట్రాలలో చూస్తే మనం రెండవ స్థానంలో వున్నాము అనేది వాస్తవం కాదా? దాని గురించి ఆలోచన చేయవలసిన అవసరం వుంది. రాష్ట్రంలోని సమస్యల మీద ఈనాడు తెలుగుదేశం పార్టీ రాజీ లేని పోరాటం చేస్తున్నాము. రైతుల సమస్యల మీద, రైతాంగం సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం మీద వత్తిడి తేవాలనే ఉద్దేశ్యంతో రైతు గర్జనలు లాంటి సభలు మేము ఏర్పాటు చేసుకోవడం జరిగింది. అంతే కాకుండా దేశంలో వున్న రాజకీయ పార్టీలు కావచ్చు, కమ్యూనిస్టు పారీలు కావచ్చు, ఇతర మిత్రులు కావచ్చు, దేశంలో వున్న ఏ రాజకీయ పార్టీలు అయినా ఎజెండాలో తీసుకొనే విధంగా ఈ రాష్ట్రంలో మేము మొదలుపెట్టిన ఉద్యమం పూర్తి స్థాయికి తీసుకువెళ్లి ప్రతి రాజకీయ పార్టీని, ప్రతి ప్రభుత్వాన్ని ఆలోచింప చేసే విధంగా మేము చేయడం జరిగింది. ఎందుకంటే కేంద్రములో వున్న యుపిఏ ప్రభుత్వం మీద వత్తిడి తీసుకువచ్చే విధంగా, రైతాంగం సమస్యలను పరిష్కారం చేసే విధంగా విధానాలు వుండాలని చెప్పి జాతీయ స్థాయి ఉద్యమానికి తెలుగుదేశం పార్టీ శ్రీకారం చుట్టింది. మా నాయకుడు చంద్రబాబు నాయుడు గారు అని కూడా నేను తెలియజేస్తున్నాను. ఎందుకంటే ఇవాళ మేము ఈ అసెంబ్లీ నుండి పార్లమెంటు వరకు కూడా రైతాంగం సమస్యల మీద రాజీలేని పోరాటాలు చేస్తున్నాము. మేము కోరేది ఒక్కటే. రైతుల పేరుతో వచ్చిన మీరు రైతాంగాన్ని పట్టించుకోకుండా మీ స్వార్థం, మీ యొక్క అవసరాలు పరిపాలనగా కొనసాగిస్తున్న పరిస్థితులలో రైతాంగం అల్లాడుతుంటే మేము బాధ్యత కలిగిన ప్రతిపక్షంగా రైతాంగాన్ని ఆదుకొనే విధంగా ముందుకు వెళుతున్న విషయాన్ని కూడా నేను

తెలియజేస్తున్నాను. ఈనాడు ఒక్క విషయం ఆలోచన చేయాలని చెప్పి తెలియజేస్తున్నాను. వ్యవసాయం చేసే ప్రతి ఒక్క రైతు మీద నాలుగు నుండి ఐదు వేల రూపాయల అప్పు వుంటుందని కేంద్ర మంత్రి శరద్‌పవార్ గారు చెప్పారు. అప్పుతో రైతు మిగుల్తున్నాడని చెప్పాడు. ఈనాడు కేంద్రములో మేము చేసిన ఉద్యమాలు కావచ్చు, వీటన్నింటి వల్ల కేంద్ర ప్రభుత్వం మీద అన్ని పక్షాలు కూడా పార్లమెంటులో వత్తిడి తీసుకువస్తే రుణ మాఫీ క్రింద ఆలోచన చేసే ప్రయత్నం చేయడం జరిగింది. రుణ మాఫీ క్రింద కేంద్ర ప్రభుత్వం ప్రకటన చేయడం జరిగింది. నేను చూశాను అధ్యక్షా, అదే చెప్పబోతున్నాను. రుణ మాఫీ మీద ప్రకటన చేసిన రోజున టి.వి. ఛానల్స్‌లో చూశాను. చాలామంది కాంగ్రెస్ పార్టీకి సంబంధించిన నాయకులు డ్యాన్సులు వేసిన వాళ్లు వున్నారు. స్వీట్లు పంచిన వాళ్లు వున్నారు. ర్యాలీలు చేసిన వాళ్లు వున్నారు. ర్యాలీలు చేసుకోవడం గానీ, స్వీట్లు పంచే నైతిక హక్కు మీకు ఎక్కడిది అని నేను అడుగుతున్నాను. ఎందుకంటే సభా నాయకుడిగా, ఈ రాష్ట్ర అధిపతిగా వున్న ముఖ్యమంత్రి గారు, ఎవరైతే కేంద్రములో రుణ మాఫీ పథకం చేసారో తెలిసిన పరిస్థితులలో, సమాచారం అందుకున్న పరిస్థితులలో మన వ్యవసాయ శాఖా మంత్రిని ఉన్నతాధికారులతో ఢిల్లీకి పంపించి మీరు రుణ మాఫీ వద్దు, ప్రతి రైతుకు కూడా ఐదు వేల రూపాయలు సబ్సిడీ మూడు సంవత్సరముల పాటు ఇద్దామనే ప్రతిపాదన పెట్టిన మాట వాస్తవం కాదా? అవునా,కాదా చెప్పవలసిన బాధ్యత ముఖ్యమంత్రి గారి మీద వుందని చెప్పి తెలియజేస్తున్నాను. ఇవాళ రైతులు అప్పులతో కూరుకుపోయి, రుణ సంక్షోభంలో వున్న పరిస్థితులలో కేంద్రం పాక్షికంగా రుణ మాఫీ ప్రకటన చేస్తున్న పరిస్థితులలో మీ బాధ్యత మాది అని చెప్పాలని నేను అడుగుతున్నాను. రుణ మాఫీని అందరి రైతులకు ఇవ్వాలని చెప్పి మేము, విపక్షాలు అందరమూ కూడా పోరాటం చేస్తున్న పరిస్థితులలో ఈ రాష్ట్ర ముఖ్యమంత్రిగా ఈ రాష్ట్ర రైతాంగం తరపున ఆ రుణ మాఫీని రైతులందరికీ వర్తింప చేసే విధంగా వత్తిడి చేయవలసిన బాధ్యత మీకు లేదా అని నేను అడుగుతున్నాను. ఆ బాధ్యతలు మీరు నిర్వర్తించకుండా తగుదునమ్మా అంటూ మీ వ్యవసాయ శాఖ మంత్రిని, మీ అధికారులను అక్కడకు పంపించి ఐదు వేల రూపాయలు ఇవ్వండి చాలు, మూడు సంవత్సరాల పాటు మనం ఇద్దామనే ప్రతిపాదన చేసిన మీకు సంబరాలు జరుపుకొనే హక్కు ఎక్కడిదని నేను అడుగుతున్నాను. స్వీట్లు పంచుకొనే హక్కు ఎక్కడిదని నేను ప్రశ్నిస్తున్నాను. ఇది మీ వల్ల అయింది కాదు, మేము చేసిన పోరాటం వల్ల అయింది. ఈనాడు రాష్ట్రం నుండి కేంద్రం వరకూ అన్ని రాజకీయ పక్షాలు కేంద్రం మీద వత్తిడి తీసుకుస్తే దిక్కు తోచని పరిస్థితులలో రేపు అధికారంలోకి రావాలంటే రుణ మాఫీని ప్రకటిస్తేనే వచ్చే అవకాశాలు వుంటాయి, లేకపోతే లేవు అని రుణ మాఫీని ప్రకటించారు గానీ, అయ్యా, శాసనసభలో మీరు తెలుసుకోవాలి దీని గురించి. ముఖ్యమంత్రి గారు తెచ్చారని చాలామంది అనుకుంటున్నారు. ఈ రాష్ట్రంలో, ఈ దేశంలో మరి 23,24 రాష్ట్రాలు వున్నాయి. రుణ మాఫీ వద్దని, ఐదు వేల రూపాయలు ఇవ్వమని చెప్పిన ఒకే ఒక ముఖ్యమంత్రి ఎవరైనా వున్నారంటే అది రాజశేఖర రెడ్డి గారే. అది కూడా ఆయనకే దక్కుతుంది. ఎందుకంటే కనీసం రైతాంగం తరపున ఆయన వారికి రుణ మాఫీ ఇవ్వాలని చెప్పవలసింది పోయి, మీరు ఐదు వేల రూపాయలు ఇవ్వండి చాలు అని మరీ అంత ఔదార్యం, అంత సున్నితమైన మనస్సు ఎవరికి వుంటుందని చెప్పి కూడా నేను తెలియజేస్తున్నాను.

( కాంగ్రెస్ శాసనసభ్యుల నుండి అంతరాయం )

అది కూడా చెబుతాము. ఐదు వేలుకూడా ఎందుకు, తొందర ఎందుకు అని నేను అడుగుతున్నాను. ఎందుకు ఈ ఆత్మవంచన అని నేను అడుగుతున్నాను. ఎవరి కోసం ఈ ఆత్మ వంచన అని నేను అడుగుతున్నాను. ఎందుకు ఈ ఆత్మ వంచన మీకు? మీకు మీరే చేసుకొని రైతాంగాన్ని ఆత్మవంచన చేసే ప్రయత్నం చేస్తున్నారు. ముఖ్యమంత్రి గారూ, దయచేసి అటువంటి ప్రయత్నం చేయవద్దని నేను విజ్ఞప్తి చేస్తున్నాను.

మ. 1.30

చాలా మంది సభ్యులు ఇక్కడ ఉన్నారు. మీరు రుణమాఫీ పథకాన్ని ప్రకటించారు. మనం గ్రామాలలో తిరుగుతున్నాము. రైతులు ఏమి చెబుతున్నారని అడుగుతున్నాను. 1997 మార్చి నుండి 2007 మార్చి వరకూ ఉన్న అన్ని రుణాలని పరిగణనలోకి తీసుకుంటామని చెప్పారు. నాకు విచిత్రంగా ఉంది. ప్రభుత్వం ఏదైనా పథకాన్ని ప్రకటిస్తే అన్ని బ్యాంకులూ ఒకే విధంగా అమలు చెయ్యాలి. ఈ రాష్ట్రంలో ఉన్న బ్యాంకులలో ఎస్.బి.ఐ ఒక విధంగా , ఆంధ్రా బ్యాంక్ ఒక విధంగా , యూనియన్ బ్యాంక్ ఒక విధంగా కోపరేటీవ్ బ్యాంక ఒక విధంగా అమలుచేస్తున్నాయి. ఇది ఏమి దురదృష్టం? ప్రభుత్వం ప్రకటించిన రుణ మాఫీ పథకం పై మీరు బ్యాంకులకు స్వేచ్చనిచ్చారా? మేము ప్రకటించాము, మీరు ఇష్టం వచ్చినట్లు అమలు చెయ్యండి, మీరు రైతులను ఎన్ని ఇబ్బందులైనా పెట్టండి అని ముద్ర వేసి సర్టిఫికేట్ ఇచ్చారా? మార్చి 1997 నుండి 2007 మార్చి వరకూ ఉన్న రుణాలు రద్దవుతాయనంటే ఆంధ్రా బ్యాంక్ వారు 2006 మార్చి వరకే పరిగణనలోకి తీసుకున్నారు. రాష్ట్రంలో లీడింగ్ బ్యాంక్‌గా ఉన్న ఆంధ్రాబ్యాంక్‌లో లక్షలమంది ఖాతాదారులున్నారు. వారందరూ అయ్యా! ప్రభుత్వం మార్చి వరకూ అంది, బ్యాంకులు డిసెంబర్ వరకూ తీసుకుంటున్నారు, మా పరిస్థితి ఏమిటని అడుగుతుంటే ప్రభుత్వం ఏ విధమైన చర్య తీసుకుందని అడుగుతున్నాను. కనీసం మీరు ప్రకటించిన పథకానికి అన్ని బ్యాంకులు ఒకే విధంగా అమలుజరిపించే సత్తా, సామర్థ్యం మీకు లేదా అని అడుగుతున్నాను. రుణ మాఫీ ప్రకటించాము, ప్రతి రైతుకి ఉన్న అప్పులు పోతాయని అనుకున్నారు. దీనికి మీరు లెక్కలు తియ్యండి, సభ ముందు పెట్టండి. ఎంత మంది రైతాంగానికి న్యాయం జరిగిందని అడుగుతున్నాను. నాకున్న సమాచారం ప్రకారం ఈ రాష్ట్రంలో ఒక కోటి ఇరవై లక్షల మంది రైతులుంటే వారిలో పేద రైతు కుటుంబాలు లక్ష దాకా ఉన్నాయి. కేవలం యాభై శాతం వరకే అమలయ్యే పరిస్థితి ఉంది. కేంద్రప్రభుత్వ నివేదికలు చెబుతున్నాయి. నేషనల్ సాంపిల్ సర్వే చెబుతుంది. ఆంధ్రప్రదేశ్‌లో ఉన్న రైతు, రుణ భారంతో క్రుంగిపోతున్నారని చెబుతుంది. ముఖ్యమంత్రి గారు కేంద్రప్రభుత్వం మీద ఎందుకు ఒత్తిడి తీసుకురారని చెబుతున్నారు. ప్రతి ఒక్క రైతుకీ రుణమాఫీ పథకాన్ని వర్తింపచెయ్యాలి. పది వేల కోట్ల రూపాయలు అవుతాయని చెబుతున్నారు. మన రాష్ట్రం యొక్క బడ్జెట్ లక్ష కోట్ల రూపాయలకు వెళ్లింది, వేల కోట్ల రూపాయలకు వెళ్లంది అని చెబుతున్నారు. ముఖ్యమంత్రి గారు! మీకు రైతులంటే ప్రాణం, రైతులమే ఊపిరి కాబట్టి బడ్జెట్‌లో 15 వేల కోట్ల రూపాయలు కేటాయించండని మిమ్మల్ని వేడుకుంటున్నాను. ప్రతి ఒక్క రైతు రుణం మాఫీ అవుతుంది. ఆ విధంగా బడ్జెట్‌లో కేటాయించండి. అప్పుడే ప్రతి రైతూ సంతోషంగా ఉంటాడని నేను విజ్ఞప్తి చేస్తున్నాను. ఆ విధంగా నిర్ణయం తీసుకోవాలని కోరుతున్నాను. ఈ అసమంజస రుణ మాఫీ వల్ల కౌలు రైతులు, ఇతర రైతులు దిక్కుతోచని స్థితిలో ఉన్నారు. కాబట్టి వారి యొక్క బాధను అర్థంచేసుకొని ఆ విధమైన నిర్ణయం తీసుకోవాలని నేను కోరుతున్నాను.

మేడమ్ డిప్యూటి స్పీకర్: నరేంద్రకుమార్ గారు! మిగతాది రేపు కంటిన్యూ చెయ్యండి.

The House is adjourned to meet again at 4.30 PM today.
(The House then adjourned at 1.34 PM to meet again at 4.30PM today)

**(The House met at 4.30 p.m. with the Hon'ble Chairman Sri Nadendla Manohar in the Chair)**

MR.CHAIRMAN: We can club all the three Bills and take up for consideration.

**ప్రభుత్వ బిల్లులు**

**2008, ఆంధ్రప్రదేశ్ విలువ ఆధారిత పన్ను (రెండవ సవరణ) బిల్లు**

**(2008/ఎల్.ఎ.బిల్లు నెం.23 )**

**2008, ఆంధ్రప్రదేశ్ స్థానిక ప్రాంతాలలోనికి మోటారు వాహనాల ప్రవేశం పై పన్ను (సవరణ) బిల్లు**

**(2008/ఎల్.ఎ.బిల్లు నెం.24 )**

**మరియు**

**2008, ఆంధ్రప్రదేశ్ వినోదపు పన్ను (సవరణ) బిల్లు**

**(2008/ఎల్.ఎ.బిల్లు నెం.25 ) (ఆమోదించబడినవి)**

1. The Andhra Pradesh Value Added Tax (Second Amendment) Bill, 2008 (L.A.Bill No.23 of 2008)
2. The Andhra Pradesh Tax on Entry of Motor Vehicles into Local Areas (Amendment) Bill, 2008. (L.A.Bill No.24 of 2008)
3. The Andhra Pradesh Entertainment Tax (Amendment) Bill, 2008.

SRI KONATALA RAMAKRISHNA, MINISTER FOR COMMERCIAL TAXES : Sir, allow me to move all the three Bills for taking into consideration.

MR.CHAIRMAN: Yes.

SRI KONATALA RAMAKRISHNA, MINISTER FOR COMMERCIAL TAXES :Sir, I beg to move:

"That the Andhra Pradesh Value Added Tax (Second Amendment) Bill, 2008 be taken into consideration."

"That the Andhra Pradesh Tax on Entry of Motor Vehicles into Local Areas (Amendment) Bill, 2008 be taken into consideration."

"That the Andhra Pradesh Entertainment Tax (Amendment) Bill, 2008 be taken into consideration."

CHAIRMAN: Motion moved. Now the question is:

"That the Andhra Pradesh Value Added Tax (Second Amendment) Bill, 2008 be taken into consideration."

"That the Andhra Pradesh Tax on Entry of Motor Vehicles into Local Areas (Amendment) Bill, 2008 be taken into consideration."

"That the Andhra Pradesh Entertainment Tax (Amendment) Bill, 2008 be taken into consideration."

Now objects and reasons.

శ్రీ కొణతల రామకృష్ణః అధ్యక్షా, ప్రస్తుతం ప్రవేశపెట్టిన బిల్లు నంబర్లు 23,24,25 చాలా రొటీన్‌గా చిన్న చిన్న సవరణలు. వీటికి పెద్ద చర్చ కూడా అవసరంలేదని నా భావన. మూడు బిల్లులు కలిపి ప్రవేశపెట్టేందుకు, చర్చకు అనుమతించినందుకు ధన్యవాదాలు. ఇవి చాలా చిన్న సవరణలు కావున ఎటువంటి చర్చ లేకుండా ఆమోదించవలసిందిగా గౌరవసభ్యులను కోరుతున్నాను. ఎందుకంటే వీటికి సంబంధించి డీలర్ డెఫినిషన్‌లో ఇన్‌పుట్ ట్యాక్స్, ఔట్‌పుట్ ట్యాక్స్‌కు సంబంధించి టర్నోవర్ డెఫినిషన్‌కు సంబంధించి కొద్దిగా క్లారిఫికేషన్ ఇవ్వడానికి సవరణలు పెట్టవలసివచ్చింది. వ్యాట్‌తోబాటు ఎస్ఈజడ్‌లకోసం కేంద్రంలో ఏవైతే ఉన్నాయో, వాటికి సంబంధించి ఏపీ వ్యాట్‌లో కూడా సంబంధించిన సవరణలు తీసుకరావడం జరిగింది. అంతే గాకుండా కొన్ని క్లారిఫికేషన్స్‌కు సంబంధించి ట్యాక్సేషన్‌లో ప్రాక్టికల్ ప్రాబ్లమ్స్ ఉంటే వాటికి సంబంధించి కూడా క్లారిఫికేషన్లు కూడా వీటిద్వారా సవరణ తీసుకరావడం జరిగింది.

బిల్లు నంబరు.24కు సంబంధించి ఎంట్రీ ఆఫ్ మోటార్ వెహికల్స్ ఇన్‌టు లోకల్ ఏరియా యాక్ట్ -1996లో గతంలో ఎంట్రీ ట్యాక్స్‌కు సంబంధించి వ్యాట్‌లో ఈ ట్యాక్స్ అడ్జస్ట్ చేసే విధంగా ఉంది. వీటితోబాటు సీఎస్‌టీలో కూడా వారు కట్టిన సీఎస్‌టీను అడ్జస్ట్ చేసి మిగిలినది తీసుకొనే విధంగా ఉంది. ఇది చాలా చిన్న వెసులుబాటు. ఇది కూడా ఎవరికీ ఇబ్బంది లేనిది.

బిల్లు నంబరు.25 ఎంటర్‌టైన్‌మెంట్ ట్యాక్స్ విషయంలో ట్యాక్స్ కలెక్షన్ స్ట్రిక్ట్‌గా ఎన్‌ఫోర్స్ చేయడానికి బేసిక్‌గా ఎంటర్‌టైన్‌మెంట్ ట్యాక్స్ రెవిన్యూ కూడా లోకల్ బాడీలకు వెళుతుంది కాబట్టి లోకల్ బాడీల రెవిన్యూను ప్రొటెక్ట్ చేయాలనే ఆలోచనతో రెవిన్యూ రికవరీ యాక్ట్ పరిధిలోకి తీసుకరావాలనే ఆలోచనతో జిల్లా కలెక్టర్‌కు ఉన్న అధికారాలన్నీ డిప్యూటీ కమీషనర్‌కు, మండల తహశీల్దారుకున్న అధికారాలను డీసీటీఓకు ఇస్తూ ఈ సవరణ తీసుకరావడం జరిగింది. దీనివల్ల ఎంటర్‌టైన్‌మెంట్ ట్యాక్స్‌కు ప్రొటెక్షన్ ఉంటుంది కాబట్టి ఎఫెక్టివ్‌గా ట్యాక్స్ రికవరీ చేయగలుగుతామని ఆర్ఆర్ యాక్ట్ పరిధిలోకి తీసుకరావడం జరిగింది. ముఖ్యంగా వీటికి సంబంధించి శాలియంట్ ఫీచర్స్ ఇవి. వీటిమీద సభ్యులు ఆమోదించవలసిందిగా మీద్వారా గౌరవసభ్యులను కోరుతున్నాను.

శ్రీ కె. కళా వెంకటరావు (ఉనుకూరు)ః అధ్యక్షా, బిల్లు నంబరు.23కు సంబంధించి పేజీ నంబరు 32లో బ్రెడ్ మరియు బేకరీ ఉత్పత్తుల తయారీలోఉపయోగించే జెల్‌ను కేవలం చిన్న చిన్న బేకరీలలో బ్రెడ్ మరియు బిస్కట్లు తయారుచేసేవారు ఉపయోగిస్తారు. వారు ఉపయోగించే వాటిమీద పన్ను విధించడంకోసం డిపార్టుమెంట్ క్లారిఫికేషన్ అడిగినట్లుగా ఇందులో అర్థమవుతుంది. దానిని మంత్రిగారు కొంచెం ఎలాబరేట్‌గా చెబితే బాగుంటుంది. ఎందుకంటే బిస్కట్ల తయారీ వ్యాపారం చాలా చిన్న చిన్న వ్యాపారులు తయారుచేస్తారు. వారిమీద పన్ను విధించకుండా ఉంటే బాగుంటుంది. మిగిలిన రెండు బిల్లులు రొటీన్‌గా వచ్చినవి కాబట్టి మా

పార్టీ తరఫున ఆమోదించడానికి మాకు ఏవిధమైన ఇబ్బంది లేదు. మొదటి బిల్లుకు సంబంధించి మంత్రిగారు క్లారిఫికేషన్ ఇవ్వాలి.

శ్రీ నోముల నర్సింహయ్య : అధ్యక్షా, మంత్రిగారు ప్రవేశపెట్టిన మూడు బిల్లులకు సంబంధించి చర్చ లేకుండా ఆమోదించవలసిందిగా మీద్వారా సభను కోరారు. అందుకు వారికి ధన్యవాదాలు చెప్పాలి. బిల్లు నంబరు 23కు సంబంధించినంతవరకు ఉద్దేశాలు, లక్ష్యాలు ఒక పార్ట్ మినహాయిస్తే కొంతవరకు మంచివే. ఎస్ఈజడ్‌లకు సంబంధించి ట్యాక్స్ మినహాయింపు కేవలం పెద్ద పారిశ్రామికవేత్తలకు మాత్రమే వ్యాట్ మినహాయింపు ఇస్తున్నట్లు కనిపిస్తుంది. ఇప్పటికే దాదాపు గ్లోబలైజేషన్ వచ్చిన తరువాత చిన్న వ్యాపారాలు మూతపడ్డాయి. ఆవిధమైన ప్రమాదముంటుందని ఇపుడు కనిపిస్తుంది. పెద్ద ఎస్ఈజడ్‌లకు సంబంధించి చిన్న వ్యాపారులకు ఇబ్బంది లేకుండా ఏదో ఒక విధమైన మార్గం ఆలోచించకపోతే చిన్న వ్యాపారులకు, సామాన్యులకు ఇబ్బంది కలుగుతుంది. ఇప్పటికే అర్బనైజేషన్ ఎక్కువ కావడంతో గ్రామాలలో పనులు దొరక్క పట్టణాలకు వలసలు పెరుగుతున్నాయి. మనం గ్రామ స్వరాజ్యం అంటున్నాం కాబట్టి ఎస్ఈజడ్ పేరుతో జనాన్ని ఒక చోట కేంద్రీకరించాలని చూస్తున్నారు తప్ప అలా చేయడంవలన ఎవరికి ప్రయోజనం ఉంటుంది. మా ప్రాంతంలో చెప్పినట్లుగా కాకులను కొట్టి గద్దలకు మేపినట్లుగా ఉంటుంది. అలా కాకుండా చూడాలని కోరుతున్నాను. ఇందులో హర్షించే అంశం కూడా ఒకటి ఉంది. రైతుల ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకొని కొబ్బరి మొదలైనవాటికి సంబంధించి నాలుగు శాతం ఉన్న పన్నును షెడ్యూలు-1లో చేర్చడానికి ఆలోచన చేశారని నాకు అర్థమయింది. అదే సరైనది అయితే సంతోషం .

అదే విధంగా మనం పంపుసెట్ల మార్కెట్‌కు వెళ్లి చూస్తే ఒరిజనల్ ఐఎస్ఐ మోటార్లను ఎవరూ కొనుగోలు చేయడంలేదు. అసెంబుల్డ్ మోటార్లనే తొంభై శాతం కొనుగోలు చేస్తున్నారు. పది శాతం మాత్రమే ఐఎస్ఐ మోటార్లను కొనుగోలు చేస్తున్నారు. పన్ను రెండింటికీ సమంగానే వేస్తున్నారు. దానితో అసెంబుల్డ్ మోటార్లను ఎక్కువగా వాడడంవలన రిపీటెడ్‌గా ఫెయిల్యూర్స్ వస్తున్నాయి. అదే ఒరిజినల్ ఐఎస్ఐ మోటార్లను వాడితే విద్యుత్ వినియోగం కూడా తక్కువై విద్యుత్ ఆదా అవుతుంది. అందుకని, రైతులకు ఒరిజినల్ మోటార్లను అందించినచో మెకానికల్ సమస్యలు కూడా రాకుండా ఉంటాయి కావున ఆ విధమైన ఆలోచన చేస్తే బాగుంటుంది. ప్రభుత్వానికి కూడా నష్టం రాదు. విద్యుత్ వినియోగం కూడా తగ్గించుకున్నవారమవుతాము. ఐఎస్ఐ మోటార్లమీద ట్యాక్స్ ఫ్రీ చేసి కానీ, తక్కువ ట్యాక్స్ విధిస్తే బాగుంటుందని నా అభిప్రాయం . మిగిలిన బిల్లు నంబరు.24కు సంబంధించి పెద్దగా చెప్పుకోదగినంతగా వ్యతిరేకించాల్సినది ఏమీ లేదు. వినోదపు పన్నును రాబట్టడానికి ప్రయత్నం చేస్తున్నారు. కానీ మంత్రిగారు చెప్పేటప్పుడు వినోదపు పన్నును చాలామంది ఎగవేస్తున్నారని చెప్పారు. కొన్ని చిన్న మున్సిపాలిటీలలో, పెద్ద గ్రామ పంచాయితీల్లో వారికి సంబంధం లేకుండా మనమే చేస్తున్నామా? సినిమా థియేటర్లలో సీట్లు తగ్గించడంవలన వినోదపు పన్నుకు గండి కొడుతున్నందున వారిమీద కఠినచర్యలు తీసుకోవాలి. వసూలు చేసిన పన్ను ప్రభుత్వానికి రావడంలేదు కావున వీటిపై మంత్రిగారు సమాధానం చెప్పాల్సిందిగా కోరుతున్నాను.
సా.4.40

డా.కె.నాగేష్ : అధ్యక్షా, ఈ మూడు బిల్లులను టిఆర్ఎస్ పార్టీ నూటికి నూరు పాళ్లు ఆమోదిస్తున్నది. ఎందుకంటే.....

ఛైర్మన్ : బిల్లు నెం.23 గురించి మీరేమన్నా చెప్పదలచుకుంటే చెప్పండి.

డా.కె.నాగేష్ : వాల్యు యాడెడ్ టాక్సు కానీ, వినోదపు పన్ను కానీ, బయట రాష్ట్రాల నుండి మన రాష్ట్రానికి వచ్చే వాహనాల మీద వేసే టాక్సు గానీ ఇవన్నీ మన రాష్ట్రానికి ఉపయోగపడతాయని భావిస్తూ ఈ బిల్లులను మేము పూర్తిగా ఆమోదిస్తున్నాం.

శ్రీ ఆర్.రవీంద్ర కుమార్ (దేవరకొండ) : అధ్యక్షా, బిల్లు నెం.23, 24, 25 లకు మా సిపిఐ పార్టీ తరపున మద్దతు తెలుపుతున్నాను. బిల్లు నెం.23కి సంబంధించి వ్యాట్ అనేది సెజ్‌లకు ఏ విధంగా అయితే మినహాయింపు ఇస్తున్నామో అదే పద్ధతిలో చిన్న, చిన్న వ్యాపారాలు చేసుకొనే చిరు వ్యాపారులకు సంబంధించిన వాటిలో కూడా ట్యాక్సు విషయంలో కొంచెం ఆలోచన చేయవలసిన అవసరం ఉంది. దానితో బాటు మేజర్ గ్రామ పంచాయతీల్లో గానీ, పట్టణాల్లో వ్యాపారం చేసుకొనే చిన్న వ్యాపారస్థులకు సంబంధించిన వాటిల్లో కూడా వ్యాట్ విషయంలో కొంచెం ఆలోచన చేసి ఈ బిల్లును కొంచెం సమగ్రంగా చేసి ఉంటే బాగుండేదని సిపిఐ పార్టీ తరపున ఆలోచన చేస్తూ ఈ మూడు బిల్లులకు మా పార్టీ వైపు నుంచి మేము పూర్తి మద్దతును తెలియజేస్తున్నాం.

శ్రీ పి.శశిధర్‌రెడ్డి (మెదక్) : సార్, బిల్లు నెం.24 మరియు 25 లను మేము పూర్తిగా స్వాగతిస్తున్నాం. ముఖ్యంగా బిల్లు నెం.23లో మాత్రం స్పెషల్ ఎకనమిక్ జోన్‌కి సంబంధించిన ప్రాంతాల్లో మినహాయింపు ఇచ్చారు చాలా సంతోషం. స్పెషల్ ఎకనమిక్ జోన్‌కి సంబంధించినవి మొత్తం కూడా మేజర్ పట్టణాలు లేదా చుట్టూ ఉన్న ప్రాంతాలకు పరిమితమై ఉన్నాయి. కానీ చిన్న, చిన్న మునిసిపాలిటీలు, మేజర్ గ్రామ పంచాయతీలో ఉన్నటువంటి చిన్న, చిన్న మధ్య తరగతి వ్యాపారస్థులకు కూడా వ్యాట్‌కు సంబంధించి మినహాయింపు ఇచ్చే విధంగా వారు చర్యలు తీసుకుంటే మన ప్రభుత్వానికి, మన పార్టీకి కూడా మంచి పేరు, ప్రతిష్టలు వస్తాయని తెలియచేస్తూ ఈ బిల్లు నెం.23, 24, 25 లను ఆమోదిస్తున్నాం.

శ్రీ ఎం.ఎ.గఫూర్ : అధ్యక్షా, నేను ఒక్క సజెషన్ చెబుతాను.

ఛైర్మన్ : బిల్లులకు సంబంధించి అయితేనే మాట్లాడండి.

శ్రీ ఎం.ఎ.గఫూర్ : చిన్న సలహా ఉంది సార్. బిల్లులకు సంబంధించి Entertainment Tax కి సంబంధించి ఒక ప్రాక్టికల్ ప్రాబ్లమ్ చెబుతున్నాను. సినిమా టాకీస్‌లలో సినిమా కొత్తగా రిలీజ్ అయినప్పుడు ఒక వారం రోజులు బాగా డిమాండు ఉంటుంది. ఆ సమయంలో నార్మల్ రేట్లు కాకుండా విపరీతమైన రేట్లకు అమ్ముతున్నారు. బ్లాక్ మార్కెటింగ్ వాళ్లే చేస్తున్నారు. కానీ మనమేమో మామూలు ట్యాక్సు వసూలు చేస్తున్నాం. యాజమాన్యమే రు.20/- టికెట్‌ని రు.60/-కి అమ్ముతున్నారు. కాబట్టి మంత్రి గారిని కోరేది ఏమిటంటే అటువంటి వాటిని చెక్ చేయడానికి ఏమన్నా ప్రొవిజన్ పెట్టండి. జనం సినిమా తొందరగా చూడాలనుకున్న కోరికను వారు సొమ్ము చేసుకొంటున్నారు. కాబట్టి సినిమా టాకీస్ యజమానులకు చెక్ ఉండాలి. దాని కొరకు మీరేమన్నా ప్రొవిజన్ క్రియేట్ చేస్తే బాగుంటుంది.

శ్రీ కొణతాల రామకృష్ణ : అధ్యక్షా, మీ ద్వారా గౌరవ సభ్యులకు అందరికీ ధన్యవాదాలు తెలియపరుస్తున్నాను. గౌరవ కళా వెంకట్రావు మాట్లాడుతూ చిన్న క్లారిఫికేషన్ అడిగారు. ఈస్ట్, జెల్, స్టార్

ఇవన్నీ కూడా 12.5 శాతం ట్యాక్సు పరిధిలో ఉండగా వాటిని ఇప్పుడు 4 శాతం ట్యాక్సు పరిధిలోకి తీసుకు వస్తున్నాం. దీని వలన బేకరీల వాళ్లకు బెనిఫిట్ అవుతుందనే ఆలోచనతోనే తగ్గించే ఎమెండ్‌మెంట్ చేశాము. ఇందులో ఏమీ పెంచేది లేదు, తగ్గించే కార్యక్రమమే జరుగుతుంది. ఇవి చిన్న, మరియు పెద్ద బేకరీలు అన్నిటికీ వర్తిస్తాయి. అదే విధంగా గౌరవనీయులైన నోముల నర్సింహయ్య గారు మాట్లాడుతూ SEZ లకు సంబంధించి ట్యాక్స్ తగ్గించాలని అడిగారు. వాస్తవానికి ఇప్పుడు కూడా ట్యాక్సు లేదు. జీరో రేటు క్రింద ఉంది దాన్ని మినహాయింపు క్రింద పెట్టాం. జీరో రేటెడ్ ఉండటం వలన ట్యాక్స్ కట్టకుండానే తిరిగి వాళ్లకు రిఫండ్ ఇచ్చే పరిస్థితి ఉంది. మినహాయింపులో ఉండటం వలన మన స్టేట్ రెవెన్యూ ప్రొటెక్ట్ అవుతుంది. SEZ అంటే బేసిక్‌గా ఇతర దేశాలకు ఎగుమతి చేసే వాళ్లకే తప్పితే అక్కడ తయారు అవుతున్న వస్తువులు మన దేశీయ మార్కెట్‌లో అమ్మే అవకాశం లేదు కనుక మన దేశంలో ఉన్న చిన్న, చిన్న ట్రేడర్స్‌కి దీని వలన ఎటువంటి ఇబ్బంది ఉండదు. ఇది యూనిఫామ్‌గా దేశమంతా చేస్తున్న విధానం కాబట్టి ఇందులో మనం డీవియేట్ అవడానికి అవకాశం కూడా లేదు. దీని వలన చిన్న ట్రేడర్స్ ఎఫెక్ట్ అయ్యే అవకాశం కూడా లేదు. వ్యాట్ వచ్చినప్పుడు చిన్న ట్రేడర్స్‌ని ప్రొటెక్ట్ చేయాలనే ఉద్దేశంతోనే మొదట రు.10 లక్షల టర్నోవర్ వరకూ థ్రెషోల్డ్ లిమిట్ పెట్టాం. అందువలన వారి వరకూ ట్యాక్సు లేదు. మనకు రు.40 లక్షల టర్నోవర్ వరకూ 1 శాతం ట్యాక్సు మాత్రమే ఉంది. ఏ కమొడిటీ రేట్లు ఉన్నా ఆ ట్యాక్సు రేట్లు వారికి వర్తించవు. వాళ్లకు 1 శాతం ట్యాక్సు మాత్రమే ఉంటుంది కాబట్టి చిన్న వ్యాపారస్థులకు ఏ విధమైన ఇబ్బంది ఉండదు.

గౌరవ సభ్యులు ఇంకొక విషయం అడిగారు, అగ్రికల్చర్ ఇంప్లిమెంట్స్‌కి సంబంధించి ఎక్కువ వెసులుబాటు కల్పిస్తే బాగుంటుందని అడిగారు. వాస్తవానికి ఇప్పుడు పెట్టిన బిల్లులో అగ్రికల్చర్ ఇంప్లిమెంట్లకు, స్ప్రేయర్లకు ఇప్పుడు ఉన్న కెపాసిటీల కంటే కెపాసిటీలను పెంచాము. ఇప్పుడు ఉన్న 25 హార్స్ పవర్ కెపాసిటీని ఇంకా పెంచడం జరిగింది. స్ప్రేయర్లకు సంబంధించిన కెపాసిటీ కూడా పెంచడం జరిగింది. చాలా వరకూ అగ్రికల్చర్ ఇంప్లిమెంట్లు అన్నింటికీ కూడా మీకు మినహాయింపు గానీ లేదా తక్కువగా 4 శాతం ట్యాక్సు పరిధిలోనే ఉన్నాయి. కేవలం ట్రాక్టర్సు వంటివి మినహాయిస్తే కోకోనట్ గానీ కోప్రా గానీ వీటికి గతంలో నాలుగు శాతం ట్యాక్సు ఉండగా ఇప్పుడు ట్యాక్సు కూడా వ్యవసాయానికి ఇబ్బంది లేకుండా పూర్తిగా తీసివేయడం జరిగింది. గఫూర్ గారు, నర్సింహయ్య గారు చెప్పిన విషయంలో ఎంటర్‌టైన్‌మెంట్ ట్యాక్సు విషయంలో గత సిస్టమ్‌లో కంటే ఇప్పటి సిస్టమ్‌లో ట్యాక్సు రేట్లు సేల్ ఆఫ్ టికెట్స్ ప్రకారం ట్యాక్సు పెట్టడం జరిగింది. ఆ విధంగా ట్యాక్సు కలెక్ట్ చేయడం జరుగుతున్నది. Enforcement లోగానీ, Tax evasion లో గానీ ఇంకా ఇప్పటికీ జరుగుతున్నది. ఎందుకంటే కొత్త సినిమా రిలీజ్ అయితే పాత సినిమా చూపించి తక్కువ ట్యాక్సు రేట్లు ఇచ్చే కార్యక్రమాలు అక్కడక్కడ జరుగుతున్నాయి, మా నోటీస్‌కు కూడా వస్తున్నది. వాటి మీద చర్య తీసుకొంటున్నాము. ఇంకా ట్రాన్స్‌పరెంట్‌గా చేయవలసిన అవసరం కూడా ఉన్నది. ఈ సిస్టమ్‌ని మరలా మార్పులు చేయాలని, ఎమెండ్‌మెంట్స్ తీసుకు రావాలనే ఆలోచనతో దీని మీద స్టడీ జరుగుతున్నది. దీనితోబాటు గఫూర్ గారి సూచన మేరకు ఎంటర్‌టైన్‌మెంట్ ట్యాక్సు విషయంలో కొత్త సినిమా రిలీజ్ అయినప్పుడు ఎక్కువ రేట్లు కలెక్ట్ చేస్తున్నారు. అది కూడా అనఫిషియల్‌గా కాకుండా మన ప్రక్కన ఉండే రాష్ట్రాలైన కర్నాటక గానీ, తమిళనాడు గానీ, మహారాష్ట్ర గానీ ఈ రకంగా టికెట్ రేట్లు పెంచుకొనే అవకాశం ఇస్తూ ఆ పెంచిన టికెట్ రేటు మీద ట్యాక్సు కలెక్ట్ చేసే విధంగా పర్మిషన్ ఇచ్చారు. ఆ విధంగానే అధికారికంగానే పక్క రాష్ట్రాలు ఇస్తున్నాయి కాబట్టి మన రాష్ట్రం లో కూడా ఇవ్వవలసి వచ్చింది. దీని వల్ల సామాన్యులకు సినిమా మొదటి, రెండవ వారాలలో చూసే వారికి ఎక్కువ డబ్బు పెట్టుకొని చూడాల్సిన పరిస్థితి వస్తుంది కాబట్టి దీనివల్ల సామాన్యులకు ఇబ్బంది కలుగుతున్నది కాబట్టి దీన్ని కూడా మార్పు చేయాలనే ఒక ఆలోచన కూడా ప్రభుత్వం

దృష్టిలో ఉంది. త్వరలోనే వీటికి సమగ్రమైన మార్పులు, చేర్పులు చేసి సభ ముందుకు తీసుకు రావడం జరుగుతుంది. శశిధర్‌రెడ్డి గారు మాట్లాడుతూ బిల్లు నెం.23 గురించి మాట్లాడారు.

సా 4.50

అధ్యక్షా, శశిధర్ రెడ్డి గారు కూడా బిల్లు నెం.23 గురించి మాట్లాడారు. యస్‌ఈజెడ్‌ల విషయంలో గానీ, అగ్రికల్చర్ విషయంలో గానీ తప్పనిసరిగా వీటికి సంబంధించి అన్ని చర్యలూ తీసుకుంటాము. చిన్న ట్రేడర్స్‌ని పూర్తిగా ప్రొటెక్ట్ చేసే విధంగా ఈ ప్రభుత్వం చర్యలు తీసుకుంటుంది. కాబట్టి ట్యాక్స్ రెవిన్యూకి సంబంధించి కూడా అన్ని రాష్ట్రాల కంటే ఎక్కువ ట్యాక్స్‌ను మనం కలెక్ట్ చేయగలుగుతున్నాము. అంటే ఇక్కడ ట్రాన్స్‌పరెంట్‌గా జరుగుతుంది కాబట్టి వెసులుబాటును ట్రేడర్స్‌కు ఇవ్వగలుగుతాము. ట్యాక్స్ కాంప్లియన్స్ కూడా బాగా పెరిగింది. దాని వలన ట్యాక్స్ రెవిన్యూ కూడా పెరిగిందంటే ట్యాక్స్ రేట్స్ కూడా పెంచడం వల్ల ఏ మాత్రం కూడా కాదు. అందువల్ల ఇదే సిస్టంను ఇంకా లిబరలైజ్ చేయడానికి కావలసినటువంటి అవకాశాలు కూడా ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ ఎక్కడ ఇబ్బంది వుంటే అక్కడ వెంటనే సవరించే కార్యక్రమాలు ఈ ప్రభుత్వం చేపడుతుంది. సభ్యులందరూ కూడా వీటిని ఏకగ్రీవంగా అంగీకరించినందున మరొక్కసారి మీద్వారా వారికి ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

శ్రీ పి. కేశవ్ : అధ్యక్షా, ప్రభుత్వానికి చిన్న సబ్‌మిషన్. ఇందులో ఏమీ లేదు.

( అంతరాయం )

నేను నిల్చుంటేనే ఎందుకు భుజాలు తడుముకుంటారు, ముందు రఘువీరారెడ్డి గారు. నేను మీలాగా అయితే మాట్లాడలేనండీ, అట్లా మాట్లాడదలచుకోలేదు కూడా. మీ ద్వారా ప్రభుత్వానికి చిన్న సబ్‌మిషన్ సార్. ఈ రోజు slightly, out of context అయితే కాదు సార్ ఇక్కడ. ట్రాన్స్‌పోర్టు బిల్లు రెఫరెన్స్ మధ్యలో ఒకటి ప్రభుత్వం దృష్టికి తేవాలని అనుకుంటున్నాను. ఈ యాక్సిడెంట్ క్లెయిమ్‌కి వెళ్లేటప్పుడు ఇప్పుడు మొత్తం No.of accidents Per Day విపరీతంగా పెరిగాయి. త్రీ వీలర్స్ గానీ, ఫోర్ వీలర్స్ గానీ పర్ డే చూసుకుంటే రాష్ట్రంలో 30,35 మంది పోయిన రోజులు కూడా వుంటున్నాయి. చిన్న చిన్న వాళ్లు బలైపోయి ఇన్సూరెన్స్ క్లెయిమ్‌కి కోర్టుకు వెళ్లినప్పుడు రెండు ప్రాబ్లమ్స్ వుంటున్నాయి. ఒకటి ఏమిటంటే ఈ మధ్య ఎనలైజ్ చేస్తే 75 శాతం కేసులలో ఆటో డ్రైవర్స్‌కి లైసెన్స్ లేదనేటటువంటి దాని వలన ఇన్సూరెన్స్ క్లెయిమ్ రాకుండా పోతుంది. దాని మీద స్ట్రెస్ పెట్టమని చెబుతున్నాము. Mainగా Government intervention ఎక్కడ అవసరమవుతుందంటే పది వేల రూపాయలు కోర్టు ఫీజుగా కట్టవలసి వస్తుంది. అందువలన రెవిన్యూ, ఫైనాన్స్ మినిష్టరు గార్లు ఇద్దరూ దీనికి సంబంధించి ఇన్‌వాల్వ్ కావాలి. ఇదే కర్నాటకలో అయితే ఎగ్జెంప్షన్ వుంది. తమిళనాడులో కూడా ఎగ్జెంప్షన్ వుంది. వీటిని ఎగ్జెంప్షన్ క్రింద ఆ స్టేట్ గవర్నమెంట్స్ కన్‌సర్న్‌డ్ కోర్టు ఫీజు ఎగ్జెంప్షన్ ఇవ్వడం జరిగింది. యాక్సిడెంట్ కేసులలో కోర్టుకు వెళ్లేటప్పుడు దయచేసి ట్రాన్స్‌పోర్టు మినిష్టరు గారు ఇనీషియేట్ తీసుకొని రెవిన్యూ మినిష్టరు గారిని, ఫైనాన్స్ మినిష్టరు గారిని కన్‌విన్స్ చేసి.......

( అంతరాయం )

సార్ సంబంధాలు మాకూ తెలుసు. అవసరం వచ్చినప్పుడేమో మీరు కంబైన్డ్ రెస్పాన్సిబిలిటీ అంటారు. ఇప్పుడు మాత్రం సమాధానం లేదు అంటారు. నేను ఏమి చెప్పాను? ట్రాన్స్‌పోర్టు మినిష్టరు గారు ఇనీషియేట్

తీసుకోవాలని అన్నాను. ఎప్పుడు బాధ్యతలు మోసుకుంటారో, ప్రజల అవసరాలకు ఎప్పుడు చేయిజారుస్తారనేటటువంటిది ఇక్కడే అర్థమవుతుంది. ప్రజలకు కష్టాలు వస్తే చేయి వదిలేస్తారు. మీకు ఆదాయం వచ్చేది అయితే భుజానికి మోసుకుంటారు. దయచేసి ప్రభుత్వం సార్, ఎంట్రీ ట్యాక్స్ దగ్గరకు వచ్చేటప్పటికి మీ ప్రభుత్వం ముందుకు వచ్చి ఏ రకంగా తన పన్నులను జాగ్రత్తగా వసూలుచేయాలో చూసుకుంటుంది. పేదవాడి కష్టాన్ని కొంత గుర్తించి ఆ ట్యాక్స్ రిలీఫ్ ఇవ్వడం వరకూ ప్రభుత్వం ముందుకు రావాలని నేను డిమాండ్ చేస్తున్నాను.

శ్రీ కొణతాల రామకృష్ణ : ఈ బిల్లుకు సంబంధించి ఈ డిపార్టుమెంటుకు సంబంధం లేకపోయినా మా కేబినెట్ సహచరులలో ట్రాన్స్‌పోర్టు మినిష్టరు గారు కూడా ఇక్కడే వున్నారు కాబట్టి ఆ రాష్ట్రాలలో ఎట్లా జరుగుతున్నాయో అవన్నీ స్టడీ చేసి తప్పనిసరిగా అటువంటి చర్యలు తీసుకోవలసి వస్తే తప్పనిసరిగా ఈ ప్రభుత్వం తీసుకుంటుంది.

CHAIRMAN: Motion moved. Now the question is:

"That the Andhra Pradesh Value Added Tax (Second Amendment) Bill, 2008(L.A. Bill No. 23 of 2008) be taken into consideration."

"That the Andhra Pradesh Tax on Entry of Motor Vehicles into Local Areas (Amendment) Bill, 2008 (L.A. Bill No. 24 of 2008) be taken into consideration."

"That the Andhra Pradesh Entertainment Tax (Amendment) Bill, 2008 (L.A. Bill No. 25 of 2008) be taken into consideration."

(PAUSE)

The Motion was adopted and the Bills were considered.

CHAIRMAN: Now, I shall put the clauses to vote.

**THE ANDHRA PRADESH VALUE ADDED TAX (SECOND AMENDMENT) BILL, 2008**

**Clauses 2-14, Clause 1, Enacting Formula and Long Title :**

CHAIRMAN: There are no amendments to the Clauses 2-14, Clause 1, Enacting Formula and Long Title and they are before the House. The question is:

" That Clauses 2 - 14, Clause 1, Enacting Formula and Long Title do stand part of the Bill. "

(PAUSE)

The motion was adopted and Clauses 2 - 14, Clause 1, Enacting Formula and Long Title were added to the Bill.

MINISTER FOR COMMERCIAL TAXES: (SRI KONATALA RAMAKRISHNA): Sir, I beg to move:

“That the Andhra Pradesh Value Added Tax (Second Amendment) Bill, 2008 be passed.”

CHAIRMAN: Motion moved. The question is:

“That the Andhra Pradesh Value Added Tax (Second Amendment) Bill, 2008 be passed.”

(PAUSE)

The motion was carried and the Bill was Passed.

THE ANDHRA PRADESH TAX ON ENTRY OF MOTOR VEHICLES INTO LOCAL AREAS (AMENDMENT) BILL, 2008.

**Clauses 2, Clause 1, Enacting Formula and Long Title :**

CHAIRMAN: There are no amendments to Clauses 2, Clause 1, Enacting Formula and Long Title and they are before the House. The question is:

" That Clauses 2 , Clause 1, Enacting Formula and Long Title do stand part of the Bill. "

(PAUSE)

The motion was adopted and Clauses 2, Clause 1, Enacting Formula and Long Title were added to the Bill.

MINISTER FOR COMMERCIAL TAXES: (SRI KONATALA RAMAKRISHNA): Sir, I beg to move:

“That the Andhra Pradesh Tax on Entry of Motor Vehicles into Local Areas (Amendment) Bill, 2008 be passed.”

CHAIRMAN: Motion moved. The question is:

“That the Andhra Pradesh Tax on Entry of Motor Vehicles into Local Areas (Amendment) Bill, 2008 be passed.”

(PAUSE)

The motion was adopted and the Bill was Passed.

THE ANDHRA PRADESH ENTERTAINMENT TAX (AMENDMENT) BILL, 2008

Clauses 2 and 3, Clause 1, Enacting Formula and Long Title

CHAIRMAN: There are no amendments to Clauses 2 and 3, Clause 1, Enacting Formula and Long Title and they are before the House. The question is:

" That Clauses 2 and 3, Clause 1, Enacting Formula and Long Title do stand part of the Bill. "

(PAUSE)

The motion was adopted and Clauses 2 and 3, Clause 1, Enacting Formula and Long Title were added to the Bill.

MINISTER FOR COMMERCIAL TAXES: (SRI KONATALA RAMAKRISHNA): Sir, I beg to move:

"That the Andhra Pradesh Entertainment Tax (Amendment) Bill, 2008 be passed."

CHAIRMAN: Motion moved. The question is:

"That the Andhra Pradesh Entertainment Tax (Amendment) Bill, 2008 be passed."

(PAUSE)

The motion was adopted and the Bill was Passed.

**The House is adjourned to meet again at 8.30 a.m. tomorrow, the 29th August, 2008.**

**(Then the House adjourned at 4.56 p.m. to meet again at 8.30 a.m. on Friday, the 29th August, 2008.)**